7-1Pg1exHMNWJQE.qxd:7-1Pg1exHMNWJQE.qxd 1/1/02 7:32 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM

**తమిళ అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్** 5లో

**ప్రశాంత్ కిశోర్ దీక్ష భగ్నం, రిమాండ్‌కు తరలింపు**

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

7-1-2025 మంగళవారం సంపుటి: 30 సంచిక: 340 పేజీలు: 16 వెల: 6.50



క్రాప్స్‌పేలోడ్‌లో మొలకెత్తిన అలసంద విత్తనాలు

## అంతరిక్షంలో మొలకెత్తిన అలసంద విత్తనాలు


ఇస్రో పరిశోధనకు రెక్కలొచ్చే రోజు సమీపంలోనే..

**శ్రీహరికోట (తడ), జనవరి 6 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఎప్పటి కప్పుడు సరికొత్త ప్రయోగాలు చేస్తూనే ఉంది. ప్రస్తుతం అంతరిక్ష కక్ష్యలోనే అలసంద విత్తనాలు ప్రవేశపెట్టి అవి మొలకెత్తడంతో శాస్త్రవేత్తలు సంబరపడుతున్నారు. గత నెల 30న శ్రీహరికోట నుంచి ప్రయోగించిన పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్లో రెండు స్పేడెక్స్ ఉపగ్రహాలతో పాటు మరో 24 పేలోడ్లను కక్ష్యలోకి చేర్చిన విషయం తెలిసిందే. ఈ 24 పేలోడ్లలో నాలుగవ నంబర్‌లో క్రాప్స్ (కాంపాక్ట్ రీసెర్చ్) అనే పేలోడ్ కూడా ఉంది. ఈ పేలోడ్‌లో తమకు తాము పరిభ్రమించకుండా రాకెట్ 4వదశలో ఏర్పాటు చేసిన పోయంలో అమర్చబడి ఉంటాయి. ఇందు >>2

# కొత్త వైరస్‌పై హైఅలర్ట్

## అన్ని ప్రభుత్వ ఆస్పత్రులలో ఐసోలేషన్ వార్డులను సిద్ధంగా ఉంచాలన్న సిఎం చంద్రబాబు

## ఇప్పటి దాకా ఎటువంటి అనుమానిత కేసులు రాలేదన్న అధికారులు



**విజయవాడ, జనవరి 6,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో హెచ్ఎంపీవీ (వైరస్) కేసులు వెలుగు చూడటంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈవైరస్ లక్షణాలకు సంబంధించి పూర్తి శాస్త్రీయ సమాచారంతో పాటు,వైద్యచికిత్స, నివారణ విధానాలపై అవగాహన కలిగి ఉండేలా వైద్యులకు ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ పూర్తి అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో హెచ్ఎంపీవీ కేసులు ఇప్పటివరకు ఒక్కటి కూడా నమోదు కాలేదని అధికారులు ముఖ్యమంత్రికి తెలియచేశారు. రాష్ట్రంలోకి కొత్తగా వచ్చి వెళ్లే వాళ్లపై దృష్టి పెట్టాలని, ఎక్కడ అనుమానం ఉన్నా పూర్తిస్థాయి పరీక్షలు జరపాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. గత రెండు రోజులుగా కర్నాటక మరియు గుజరాత్‌లో నమోదైన కొన్ని కేసులు మరియు సోషల్ మీడియాలో వ్యాపిస్తున్న వార్తల నేపథ్యంలో హెచ్.ఎం.పి.విపై టెలికాన్ఫరెన్స్‌లో అత్యంత జాగురకతతో వ్యవహరించాలని సీఎం చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో హెచ్.ఎం.పి.వి ప్రస్తుత పరిస్థితిపై భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై ఆరోగ్య మంత్రి, ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, సీ.హెచ్.ఎఫ్.డబ్ల్యూ ఆరోగ్య శాఖ అన్ని విభాగాధిపతులు. శాఖ సీనియర్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు ఇంటార్టక్ అయ్యారు.2001 నుండి ఈ వైరస్ ఉనికిలో ఉందని, మరణాల రేటు చాలా తక్కువగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. రాష్ట్రంలో సివియర్ అక్యూట్ రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్ (SARI) మరియు ఇన్‌ఫ్లుయెంజా లైక్ ఇన్‌ఫెక్షన్ కేసుల్లో పెరుగుదల లేదని.ఎటువంటి కేసులు నమోదు కాలేదని తెలిపారు. ఈ వైరస్ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు ముఖ్యమంత్రికి, ఆరోగ్యమంత్రి సత్యకుమార్ యాదవ్‌లకు తెలిపారు. అక్యూట్ రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్. ఇన్‌ఫ్లుయెంజా లైక్ ఇన్‌ఫెక్షన్ కేసులపై అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వా >>2




## వ్యాపిస్తున్న హెచ్ఎంపివి

**మూడు కేసులు నమోదు**

**అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్రం**

**న్యూఢిల్లీ, జనవరి 6:** ఆసియా అగ్రదేశం చైనాలో వెలుగులోకి వచ్చిన హెచ్ఎంపివి వైరస్ ఇపుడు భారత్‌లోకి ప్రవేశించింది. చైనాకు పొరుగుననే ఉన్న మరికొన్ని దేశాలకు ఈ వైరస్ విస్తరించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా శీతలప్రాంతం ఉన్న దేశాల్లో ఈవైరస్ వ్యాపిస్తోంది. చైనాలో కట్టుదిట్టమైన చర్యలుచేపట్టినప్పటికీ వైరస్ విస్తరిస్తోంది. అదే వైరస్ ఇపుడు భారతలో కూడా వెలుగులోకి వచ్చింది. మొత్తం మూడుకేసు >>2



## నేటి నుంచి సంక్రాంతి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,జనవరి 6,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజలు నూతన సంవత్సరంలో ఆనందోత్సహాలతో జరుపుకునే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే నేటి నుంచి సంక్రాంతి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07078 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 7న మంగళవారం రాత్రి 8గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి బుధవారం ఉదయం 8గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. 13న నాందేడ్ నుంచి కాకినాడటౌన్‌కు వెళ్లే నెంబర్ 07487ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2.25గంటలకు నాందేడ్ నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 8.10గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కాకినా టౌన్ నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 07488ఎక్స్‌ప్రెస్ ఈ నెల 7,14వ >>2

# సంపద సృష్టించి సంక్షేమం

**కుప్పం, జనవరి 6 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతి కుటుంబాన్ని పైకి తేవాలన్నదే తన లక్ష్యమని రాష్ట్రంలో స ంపద సృష్టించి ప్రజలకు స ంక్షేమ పథకాలు అందిస్తామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. రెండు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా సోమవారం కుప్పం ద్రవిడ వర్సిటీలో స్వర్ణకుప్పం విజన్ డాక్యుమెంట్ 2029ను సిఎం చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రజలు, మేధావులు, యువత, విద్యార్థులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. తాను లక్ష్యాల సాధనకు వెనుకాడనని పేర్కొన్నారు. రాష్ట్రంలో రూపాయి అవినీతి జరిగినా వదిలిపెట్టేది లేదన్నారు. ఐదేళ్ల వైఎస్సార్సీ విధ్వంసకపాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేశారని విమర్శించారు. అభివృద్ధి ఆపేసి ప్రజల్ని ఆణిచే ప్రయత్నాలు చేశారన్నారు. భూ కబ్జాలు, బలవంతంగా భూములు లాక్కోవడం, 22ఎలో భూములు నమోదు చేయడం వంటి చర్య లకు పాల్పడ్డారన్నారు. తమకు వస్తున్న సమస్యల్లో 50-60శాతం భూసమస్యలపైనేనన్నారు. త్వరలోనే రైతుల భూ సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. తాను, ప్రధాని మోడీ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముగ్గురూ కలసి ఎన్నికలకు వస్తే ప్రజలు తమపై నమ్మకంతో 93శాతం ఓట్లతో గెలిపించారన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటైన ఏడు నెలల్లోనే రాష్ట్రానికి 4-5లక్షల కోట్ల పెట్టుబడులు,5లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఇది ప్రభుత్వంపై ఉన్న విశ్వాసంతో సాధ్యమైందన్నారు. రాజధాని అమరావతిని లైన్‌లో పెట్టామని, పోలవరం ప్రాజెక్టు పనులు సైతం చేస్తున్నామన్నారు. తనకు అధికారులనుంచి హార్డ్‌వర్క్ అవసరం లేదని స్మార్ట్ వర్క్ ఉంటే చాలని సిఎం పేర్కొన్నారు.

**ప్రధాని మోడీ నేతృత్వంలో భారత్ నెంబర్‌వన్ :** ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో వికసిత భారత్ లక్ష్యాలతో 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే నెంబర్‌వన్ అవుతుందని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. దేశ విదేశాల్లో సైతం భారతీయులు నెంబర్‌వన్‌గా ఉంటారన్నారు. యుఎస్‌ఎలో ఆ దేశస్తుల తలసరి ఆదాయం 60 వేలు ఉంటే, భారతీయులది 1.20లక్షలుగా ఉందన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు తాను విజన్ 2047కు శ్రీకారం చుట్టానన్నారు. హైదరాబాద్‌ను హైటెక్ సిటీ, ఐటి పరిశ్రమలతో తాను అభివృద్ధి చేశాక ఇప్పుడు మహానగరం అయిందని తెలంగాణకు వచ్చే ఆదాయం హైదరాబాద్‌నుంచే వస్తోందన్నారు. 2014-19మధ్య సిఎజిఆర్ 13.5శాతం ఉంటే వైఎస్సార్సీ పాలనలో నాలుగుశాతానికి తగ్గిందన్నారు. తద్వారా రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు.

**ప్రతి నియోజకవర్గానికి ఓ విజన్ రూపకల్పన :** రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి ఓవిజన్ రూపకల్పన చేస్తామని సిఎం చంద్రబాబునాయుడు ప్రకటించారు. అలాగే ప్రతి ఇంటికో పారిశ్రామికవేత్త తయారు కావడమే తన విజన్ అని పేర్కొన్నారు. శాసనసభ్యులు తమ నియోజకవర్గాల్లో అందుబాటులో ఉండాలని వారి సమస్యలు పరిష్కరిస్తే ప్రజల అభిమానంతో శాశ్వతంగా ఎమ్మెల్యేలుగా ఉండవచ్చన్నారు. అందుకు కుప్పం నియోజకవర్గం ఉదాహరణ అన్నారు. ఇక్కడ తెదేపా జెండా తప్ప మరొకటి ఇంతవరకు ఎగరలేదనే విషయం గుర్తుచేశారు. నిర్దిష్ట ఆశయాలతో డా॥ >>2




సోమవారం కుప్పం ద్రవిడ వర్సిటీ ఆడిటోరియంలో స్వర్ణకుప్పం విజన్ డాక్యుమెంట్-2029ను ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు, తదితరులు

**లక్ష్యాల సాధనకు వెనుకాడను**

**రూపాయి అవినీతి జరిగినా వదలను..**

**7నెలల్లోనే 5లక్షల కోట్ల పెట్టుబడులు: సిఎం చంద్రబాబు**

**స్వర్ణకుప్పం విజన్ డాక్యుమెంట్-2029 లాంఛనంగా ప్రారంభం**

## రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 4,14,40,447

**పురుషులు 2,02,88,543**

**మహిళలు 2,10,81,814**

**జాబితా విడుదల చేసిన ఇసి**

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో 2025 జనవరి 1వ తేదీ నాటికి తుది ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ విడుదల చేశారు. రాష్ట్రంలో మొత్తం 4,14,40,447 మంది ఓటర్లు ఉన్నారు. అందులో మహిళా ఓటర్ల సంఖ్య 2,10,81,814 మందిగా నమోదు కాగా పురుష ఓటర్ల సంఖ్య 2,02,88,543గా నమోదు అయ్యింది. సర్వీసు ఓటర్ల సంఖ్య 66,690గా ఉంది. థర్డ్ జండర్ ఓటర్ల సంఖ్య 3400గా ఉన్నారు. రాష్ట్రంలోని పోలింగ్ కేంద్రాల సంఖ్య 46,397కు పెరిగింది.

గత ఏడాదితో పోలిస్తే 232 పోలింగ్ కేంద్రాల పెరుగుదల నమోదు అయ్యింది. గత జాబితాతో పోలిస్తే 1819 ఏళ్ల మధ్య ఉన్న ఓటర్ల సంఖ్య 5,14,646 గా నమోదు అయ్యారు. ఈ మేరకు ఓటర్ల తుది జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి విడుదల చేసారు.

## పిల్లల్ని హత్యచేసి దంపతుల ఆత్మహత్య.. 5లో

బెంగళూరులో ఐటి భార్యాభర్తల విషాద ఉదంతం

## పొగమంచు ప్రమాదం శ్రీవారి భక్తులపైకి దూసుకెళ్లిన 108 అంబులెన్స్

**ఇద్దరు మహిళలు మృతి**

**ముగ్గురికి గాయాలు**

**చంద్రగిరి, జనవరి 6 ప్రభాతవార్త:** దట్టమైన పొగుమంచు కమ్ముకోవడంతో కానరాని శ్రీవారి భక్తులపైకి 108 అంబులెన్స్ దూసుకెళ్ళిన దుర్ఘటన సోమవారం వేకువజామున నరశింగాపుం-ఏ.రంగంపేట మధ్యన చోటుచేసుకున్నది. వివరాల్లోకెళితే మదనపల్లికి చెందిన వ్యక్తి గుండెపోటుకు గురవడంతో 108 అంబులెన్స్‌లో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలిస్తున్నారు. అదేవిధంగా అన్నమయ్యజిల్లా, రామసముద్రం మండలం, చంపాలపల్లికి చెందిన రెడ్డెమ్మ(40), లక్ష్మమ్మ (45), యశోద, తులశమ్మ, రమేష్ కాలి నడకన తిరుమల శ్రీవారి దర్శనార్థం వస్తున్నారు. తిరుపతి-మదనపల్లి జాతీయ రహదారి నరశింగారం-ఏ.రంగంపేట మధ్యన నడచి వస్తుండగా వెనుక నుండి వేగంగా వచ్చిన 108 అంబులెన్స్ పొగమంచులో ముందు వెళ్తున యాత్రికులను గుర్తించేలోపునే దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో రెడ్డెమ్మ, లక్ష్మమ్మ అక్కడికక్కడే మృతి చెందారు. మిగినలి ముగ్గురు గాయాలపాలయ్యారు. సమాచారం >>2

# ఇంటి నిర్మాణానికి కొత్త పాలసీ

**అన్ని అనుమతులు ఒకే పోర్టల్ నుంచి**

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:**ఇల్లు కట్టుకోవాలన్నా, లే అవుట్లకు అనుమతులు కావాలన్నా ఇకపై రోజుల తరబడి వేచి చూడాల్సిన పని లేదు. కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం అంతకన్నా లేదు. కూటమి ప్రభుత్వం సింగిల్ విండో విధానం ద్వారా భవన నిర్మాణాలకు అన్నిరకాల అనుమతులు ఒకే పోర్టల్ నుంచి పొందే వెసులుబాటు కల్పిస్తోంది. స్థిరాస్తి వ్యాపారానికి ఊరట కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వైఎస్సార్సీపీ పాలనలో కుదేలైన భవనాలు, లేఅవుట్ల అనుమతులు సులభతరం చేసింది. భవన నిర్మాణాలకు అన్ని రకాల అనుమతులు సింగిల్ విండో విధానం ద్వారా ఒకే పోర్టల్ నుంచి పొందే వెసులుబాటు కల్పిస్తోంది. గత వైఎస్సార్సీపీ ఐదేళ్ల హయాంలో పట్టణాభివృద్ధి సంస్థ అను >>2

# భద్రతా దళాల వాహనం పేల్చివేత

**చర్ల : జనవరి 6, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా కుత్రు పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేలి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టి వాహనంలో తిరుగు ప్రమాణం అయిన భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు శక్తివంతమైన ఐఈడి బాంబ్ ను పేల్చడంతో వాహనంలో ఉన్న ఎనిమిది మంది డిఆర్జీ జవాన్లతోపాటు వాహన డ్రైవర్ మృతిచెందారు. మరో ఆరుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన సమయంలో వాహనంలో పదిహేను ప్రమాణిస్తున్నట్లు తెలిసింది. మావోయిస్టులు అమర్చిన ఐఈడితో బలగాలు ప్రమాణిస్తున్న వాహనం నుజ్జునుజ్జు అయ్యింది. ఆప్రాంతంలో భారీ గొయ్యి పడింది.గాయపడిన బలగాలను హుటాహుటిని జీజాపూర్ జిల్లా వైద్యశాలకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు.ఈ ఘటనపై బస్తర్ రేంజి డిఐజి సుందర్ రాజ్ మాట్లాడుతూ మావోయిస్టు దాడిలో తొమ్మిది మంది మృతిచెందారని ఘటనా ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ జరుగుతుందని ఆయన అన్నారు. ఘటనకు గల కారణాలపై అన్వేషిస్తున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు. కాగా యేడాది కాలంగా ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టులపై >>2



**చత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల పంజా**

**9 మంది జవాన్లు మృతి**

**ఆరుగురికి తీవ్రగాయాలు, ఒకరి పరిస్థితి విషమం**

# రాజకీయాలకు అతీతంగా విద్య

**చాగంటి సలహాలతో నైతిక విలువలపై పాఠ్యాంశాలు, ఉండి అభివృద్ధికి రఘురామ చేస్తున్న కృషి భేష్:మంత్రి లోకేష్**




సోమవారం ఉండి నియోజకవర్గంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి లోకేష్. చిత్రంలో డిప్యూటీ స్పీకర్ రఘురామ

**భీమవరం: జనవరి 6,ప్రభాతవార్త:** విద్యార్థులు భవిష్యత్ మార్గ నిర్దేశకులు అని, పాఠశాల విద్య నుండే ఉన్నతంగా చదివి మంచి భవిష్యత్తుకు ఏర్పరచుకోవాలని రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.సోమవారం ఉండి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, శంకు స్థాపన చేశారు. ఈ సంధర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ విద్యను రాజకీయాలకు అతీతంగా ఉంచేందుకే విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా మన చరిత్రను, సంస్కృతిని గుర్తుచేసేలా విద్యా రంగంలో విశేష సేవలందించిన వ్యక్తుల పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టి,వాటిని సమర్థవంతంగా ముందుకు తీసుకెళుతున్నామని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా విద్యారంగాన్ని తీర్చిదిద్దాలన్నదే తమ అభిమతం అన్నారు. విద్యా వ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచాలని నేను మొదటి నిర్ణయం తీసుకున్నాను అన్నారు. నేను మంత్రి అయిన వెంటనే రాజకీయ నాయకుల ఫోటోలు, రంగులు తీసేయమని ఆదేశాలు జారీ చేసానన్నారు. స్కూల్స్‌లో ఒక్క జాబ్ మేళాలు తప్ప ఇతర ఏ కార్యక్రమాలు నిర్వహించకూడదు అని నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. 108 ఏళ్ల చరిత్ర కలిగి ఇటీవల ఆధునీకరించిన ఉండి జెడ్పిహై స్కూల్ భవనంతోపాటు బ్యాడ్మింటన్, టెన్నిస్ కోర్టులను మంత్రి లోకేష్ ప్రారంభించారు. హైస్కూలునుంచి గ్రామంలోకి రూ.18లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఉండి హైస్కూలు నుంచి పెదఅమిరంలో దివంగత రతన్ టాటా విగ్రహాన్ని ఆవిష్కరించారు. తర్వాత రతన్ టాటా మార్గ్‌గా నామకరణం చేసిన భీమవరం - ఉండి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. సాగి ప్రసాదరాజు సౌజన్యంతో 35లక్షలతో వాటర్ ప్లాంట్‌ను మంత్రి లోకేష్ వేదికపై నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన అమిరంలోని ఎస్ఆర్ కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ 108ఏళ్ల చరిత్ర కలిగిన ఈ స్కూలు ప్రారంభోత్సవానికి రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. మనసున్న మహారాజు పీవీజీ రాజు విద్యాభివృద్ధి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేసారన్నారు. ఆయన >>2

## ఆరులేన్ల హైవేకి రూ.963.93 కోట్లు

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం రోడ్ల అనుసంధానం చేసే దిశలో కార్యచరణ చేపట్టింది.అన్ని ప్రధాన జాతీయ రహదారులను రాష్ట్ర రాజధాని అమరావతికి అనుసంధానం చేసే దిశలో అడుగులు వేస్తోంది.ఇందులో భాగంగా అన్ని జాతీయ రహదారులను అనుసంధానం చేసి.రాజధానికి రాష్ట్రం పరిధిలోని అన్ని కీలక ప్రాంతాల నడుమ దూరాభారం తగ్గించాలను కుంటుంది.ఈ క్రమంలో కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో పథకానికి అవకాశం కల్పించింది. ఏపీ ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పలు జాతీయ రహదారుల విస్తరణకు ఇటీవల కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదే క్రమంలో తాజాగా అనకాపల్లి -అనంతపురం ఎన్ హెచ్ 16 కారిడార్‌ను ఎన్ హెచ్ 516డి లో షీలా నగర్ జంక్షన్ ను >>2

7-1pg2exHMNWJQE.qxd:7-1pg2exHMNWJQE.qxd 1/1/02 7:35 AM Page 1





సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయిన మైక్రోసాఫ్ట్ సిఈఓ సత్య నాదెళ్ల

# భద్రతా దళాల వాహనం పేల్చివేత

>> అక్కడి బీజేపీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుంది. ఈ క్రమంలో అనేక ఎన్ కౌంటర్లు జరిగాయి. ఇప్పటికి వరకు జరిగిన ఎదురుకాల్పుల్లో 200 మంది వరకు మావోయిస్టులు చనిపోగా మరో 180 మందిని అదుపులోకి తీసుకున్నారు. బస్తర్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులపై భద్రతా బలగాలు క్రమక్రమంగా పట్టు సాధిస్తున్నాయి. పదుల సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోతున్నారు. మరోవైపు మావోయిస్టులకు పట్టున్న ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన బేస్ క్యాంపుల నిర్మాణాలు చేపట్టి మావోయిస్టుల అణిచివేతకు నిత్యం కూంబింగ్ ను ముమ్మరం చేసారు. ఐజీవల మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాలైన కొండపల్లి జీడిపల్లి కవురుగట్ట గ్రామాలలో నూతన క్యాంపుల నిర్మాణం చేపట్టి అడవిని జల్లెడ పడుతున్నారు. అబూజ్ మడ్ అటవీ ప్రాంతంలో ఆదివారం జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందగా మరో జవాన్ చనిపోయాడు. ఈ ఘటన జరిగి ఇరవై నాలుగు గంటలు గడవకముందే కుత్రు అటవీ ప్రాంతంలో మందుపాతర పేల్చి సంచలనం కలిగించారు. ఏదాది కాలంలో మావోయిస్టులు అనేక దఫాలు భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపిన పెద్దగా నష్టపోయిన సందర్భాలు లేవు బేస్ క్యాంపులపై రాకెట్ లాంచర్లతో దాడులు చేసిన వాటిని భద్రతా బలగాలు వాకకుకున్నా తిప్పికొట్టాయి. కుత్రు ఘటనలో భద్రతా బలగాలపై మావోయిస్టులు మెరుపు దాడికి తెగ పైచేయి సాధించాయని చెప్పవచ్చు.

## శ్రీవారి భక్తులపైకి దూసుకెళ్లిన 108 అంబులెన్స్

>> అందుకున్న చంద్రగిరి సిఐ సుబ్బరామిరెడ్డి సంఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి, బాధితుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పవిత్రమైన వైకుంఠ ఏకాదశి రోజున శ్రీవారిని దర్శించుకుందుకు వస్తున్న భక్తులు ప్రమాదానికి గురై మరణించడం పట్ల చూపరులను కంటతడిపెట్టించింది. పోలీసులు కేసునమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

# నేటి నుంచి సంక్రాంతి ప్రత్యేక రైళ్లు

>> తేదీల్లో సాయంత్రం 6.30గంటలకు కాకినాడ టౌన్ నుంచి బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం 3.10గంటలకు నాందేడ్ చేరుకుంటుంది. చర్లపల్లి నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07033ఎక్స్‌ప్రెస్ ఈ నెల 7,9,13,15,17వ తేదీల్లో సాయంత్రం 7.30గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 5.50గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నర్సాపూర్ నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07034 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 8,10,14,16,18తేదీల్లో రాత్రి 8గంటలకు నర్సాపూర్ నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 8గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. ఈ నెల 8,11,15వ తేదీల్లో చర్లపల్లి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 02764ఎక్స్‌ప్రెస్ చర్లపల్లి నుంచి సాయంత్రం 6.55గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.15గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో తిరుపతి నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 02763ఎక్స్‌ప్రెస్ ఈ నెల 9,12,16వ తేదీల్లో సాయంత్రం 4.55గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 6గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది.

కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07655ఎక్స్‌ప్రెస్ ఈ నెల 9,16వ తేదీల్లో సాయంత్రం 5.30గంటలకు కాచిగూడ నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.30గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుపతి నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07656 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 10,17వ తేదీల్లో రాత్రి 8.5గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 9.30గంటలకు కాచిగూడ చేరుకుంటుంది.

# కొత్త వైరస్‌పై హైఅలర్ట్

>> నికి సాంకేతిక సలహాలు అందించడానికి. తదుపరి నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలకు మైక్రోబయాలజిస్ట్, పీడియాట్రీషియన్లు, పల్మోనాల జిస్ట్, నివారణా వైద్య ప్రొఫెసర్లతో టాస్క్ ఫోర్స్ నిపుణుల కమిటీ ఏర్పాటు చేయబడింది సీఎం చంద్రబాబు వివ రించారు. సమీక్షలో, హెచ్ఎంపీవీ ఒక సాధారణ కాలానుగుణ వ్యాధి. స్వల్పమైనదని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రికి అధికారులు స్పష్టంగా వివరించారు. ఇది ఒక నిర్దిష్ట వైరస్ కాబట్టి, పరీక్షల కోసం, ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖా మంత్రి వైరస్‌ను పరీక్షించడానికి యూనిప్లెక్స్ కిట్లను కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ బోధనా. జిల్లా ఆసుపత్రులలో 20 పడకల ఐసోలేషన్ వార్డులను సిద్ధంగా ఉంచాలని. అవసరమైతే వాటిని పెంచుతామని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల అన్ని ప్రాంతాలలో ఆటో శానిటైజర్ డిస్పెన్సర్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. హెచ్ఎంపీవీ వైరస్‌పై అనుసరించవలసిన కార్యాచరణ ప్రణాళికలపై భారత ప్రభుత్వం విస్తృత సలహాను జారీ చేస్తుందని ఆ సలహా అందిన వెంటనే, దానిని రాష్ట్రంలో అనుసరిస్తామని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. అన్ని ఆసుపత్రులలో నిరంతరాయమైన ఆక్సిజన్ సరఫరా, ఆక్సిజన్ పైప్‌లైన్‌లు, లిక్విడ్ ఆక్సిజన్ సరఫరా ప్లాంట్ల లభ్యతను నిర్ధారించు కోవడానికి మాక్ డ్రిల్ నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు.

# వ్యాపిస్తున్న హెచ్ఎంపివి

>> లు నమోదయినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. కర్ణాటక రాజధాని బెంగలూరు బాప్టిస్ట్ ఆసుపర్తిలో 3,8 నెలల వయసున్న ఇద్దరు చిన్నారులకు ఈ వైరస్ సోకింది. అలాగే గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో కూడా ఒకరికి ఈ వైరస్ సోకినట్లు ఐసిఎంఆర్ నిర్ధారించింది. అయితే ఈకేసులేవీ విదేశాలనుంచి భారత్‌కు వచ్చినవారిలో వెలుగుచూసినవి కావని, ఇక్కడే ఉద్భవించినదని చైనా, మలేసియా మరే ఇతర దేశంతో సంబంధంలేదని భారత్‌ప్రకటించింది. దేశవ్యాప్తంగా శ్వాసకోశ వ్యాధుల పరంగా ఐసిఎంఆర్ పర్యవేక్షణలోభాగంగా ఈరెండుకేసులు వెలుగులోకి వచ్చాయని కేంద్రం వెల్లడించింది. భారత్‌తోసహా ప్రపంచంలోని పలుదేశాల్లో ఈవైరస్ వ్యాప్తిలో ఉందని అనేక కేసులు కూడా నమోదయ్యాయని అయితే ఆందోళన చెందేస్థాయిలో లేదని వెల్లడించింది బెంగళూరులో మూడునెలల చిన్నారి వైరస్‌నుంచి రికవరీ అయి డిశ్చార్జికాగా మరో చిన్నారి చికిత్స పొందుతోంది. రాజస్థాన్‌కు చెందిన రెండునెలల బాలుడు శ్వాసకోశ సమస్యలతో అహ్మదాబాద్‌లోని ఆసుపత్రిలోచేరితే వైద్యులు హెచ్ఎంపివి పాజిటివ్‌గా గుర్తించారు. గతేడాది డిసెంబరు 26నే గుర్తించినా ప్రైవేటు ఆసుపత్రి ఆలస్యంగా ప్రకటించిందని అహ్మదాబాద్‌మున్సిపల్ వైద్యాధికారి బావిన్ సోలంకి తెలిపారు. ప్రస్తుతం ఐసొలేషన్‌లో ఉంచినట్లు తెలిపారు. అయితే ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని అటు కర్ణాటక వైద్యఆరోగ్యమంత్రి దినేశ్‌గూండూరావు, గుజరాత్ ఆరోగ్యమంత్రి రిషికేష్ పాటిల్‌లు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. వైరస్ వెలుగులోకి వచ్చిన దేశాల్లో ఈ కుటుంబాలు ప్రయాణాలుచేయలేదని తెలిపారు.

ఫ్లూ, ఇతరశ్వాసకోస ఇన్ఫెక్షన్ల తరహాలోనే ఉంటాయని చెపుతున్నారు. దగ్గు, జ్వరం, ముక్కుదిబ్బడగా అనిపించడం శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివికనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువ ఉంటే బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీస్తుంది. వ్యాధిలక్షణాలు కనిపించేందుకు మూడునుంచి ఆరురోజులు పడుతుందని వైద్యఆరోగ్యశాఖ వెల్లడించింది. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు ఈవైరస్ బారినపడే అవకాశాలు ఎక్కువ. చైనాలో హ్యూమన్ మెటానిమోవైరస్(హెచ ఎంపివి)తోపాటు పలు శ్వాసకోశ వ్యాధులు విజృంభిస్తున్నాయన్న ప్రచారంతో భారత్ అప్రమత్తం అయింది. డైరెక్టరేట్ ఆఫ్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన జాయిం ట్‌మానిటరింగ్‌గ్రూప్ సమావేశం నిర్వహించింది. శీతాకాలంలో చోటుచేసుకున్న మార్పులకారణం గానే చైనాలో ఇన్‌ఫ్లుయేంజా ఆర్ఎస్‌వీ, హెచ్ఎంపివితరహా వైరస్‌లు వస్తున్నట్లు జెఎంజీ స్పష్టంచేసింది. భారత్ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ముందస్తుచర్యల్లోభాగంగా ఇప్పటికే పరీక్షలు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. కేంద్ర ఆరోగ్యసేవల డైరెక్టర్‌జనరల్ డాక్టర్ అతుల్‌గోయల "మాట్లాడుతూ ఆందోళన అవసరంలేదని, సీజనల్ శ్వాసకోశ సంబంధితకేసులు ఎదుర్కొనేందుకు అవసరమైన వైద్య సామగ్రి పడకలు ఇతర వసతులతో భారత్‌లోని ఆసుపత్రులు సంసిద్ధంగా ఉన్నాయన్నారు.

# ఇంటి నిర్మాణానికి కొత్త పాలసీ

>> మతులు లేకుండా విచ్చలవిడిగా లేఅవుట్లు వెలిశాయి. స్థిరాస్తి వ్యాపారులు, భవన నిర్మాణ యజమానులు, బిల్డర్లు అనుమతులు పొందాలంటే ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకు తోడు లక్షలు సమర్పించుకోవాల్సి వచ్చేది. ఈ నేపథ్యంలో వీటన్నింటినీ రూపు మాపడం ద్వారా పారదర్శక సేవలు అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. వైఎస్సార్సీపీ పాలనలో కుదేలైన భవనాలు, లేఅవుట్ల అనుమతులు సులభతరం చేసింది. భవన నిర్మాణాలకు అన్నిరకాల అనుమతులు సింగిల్ విండో విధానం ద్వారా ఒకే పోర్టల్ నుంచి పొందే వెసులుబాటు కల్పిస్తోంది. గత వైఎస్సార్సీపీ ఐదేళ్ల హయాంలో పట్టణాభివృద్ధి సంస్థ అనుమతులు లేకుండా విచ్చలవిడిగా లేఅవుట్లు వెలిశాయి. స్థిరాస్తి వ్యాపారులు, భవన నిర్మాణ యజమానులు, బిల్డర్లు అనుమతులు పొందాలంటే ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకు తోడు లక్షలు సమర్పించుకోవాల్సి వచ్చేది. అదనంగా కొన్నిచోట్ల స్థానిక ప్రజాప్రతినిధులకు ప్లాట్లు సైతం కానుకలు అందజేయాల్సిన దుస్థితి. ఈ నేపథ్యంలో వీటన్నింటినీ రూపు మాపడం ద్వారా పారదర్శక సేవలు అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. లే అవుట్లు, భవన నిర్మాణ అనుమతులు సులభతరం చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేయడంతో నిర్మాణదారులు, లేఅవుట్ యజమానులకు కొండంత ఊరటగా చెప్పుకోవచ్చు. అనుమతుల కోసం పట్టణాల్లో కార్యాలయాలు చుట్టూ తిరిగే పనిలేకుండా పోయింది. ఆన్‌లైన్ ద్వారా సింగిల్ విండో విధానంలో అనుమతులు తీసుకునే వెసులుబాటు కల్పించడంతో వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఐదు అంతస్తుల భవనాలకు అనుమతులన్నీ ప్రభుత్వ గుర్తింపు కలిగిన సర్వేయర్లే ఇవ్వనున్నారు. భవన నిర్మాణ ప్లాను దరఖాస్తును సర్వేయర్లు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి నిర్ణీత ఫీజు చెల్లిస్తే వెంటనే అనుమతులు వచ్చేస్తాయి. పునాది దశ నుంచి సర్వేయర్లే పూర్తి బాధ్యత వహించాలి. బిల్డర్లు ముందుగా పొందిన అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడితే పట్టణ ప్రణాళిక అధికారులు సర్వేయర్ లైసెన్సును రద్దు చేస్తారు. అదనంగా క్రిమినల్ కేసులు పెట్టేందుకు అవకాశం ఉంది.

తిరుపతి, నాయుడుపేట, శ్రీకాళహస్తి, గూడూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట జాతీయ రహదారులకు దగ్గరగా ఉండడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకుంది. దీంతో ఆయా పట్టణాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి.



సోమవారం పలు వాణిజ్యసంఘాల ప్రతినిధులతో బడ్జెట్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

# అంతరిక్షంలో మొలకెత్తిన అలసంద విత్తనాలు

>> లో ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించిన క్రాప్స్ పేలోడ్‌లో 8 అలసంద విత్తనాలను పంపించి ఉన్నారు. త్రివేండ్రంలోని విక్రమ్ సారాబాయ్ స్పేస్ సెంటర్ ఈ పరిశోధన అభివృద్ధి చేసింది. సూక్ష్మ గురుత్వాకర్షణ వాతావరణంలో మొక్కల ఎదుగుదలపై అధ్యయనం చేయడం దీని ప్రధాన ఉద్దేశం. ఈ ప్రయోగం జరిగిన కొన్నిరోజులకు క్రాప్స్‌లో ఉన్న 8 విత్తనాలు మొలకలెత్తినట్లు ఇస్రో గుర్తించింది. వాటికి త్వరలోనే ఆకులు కూడా వస్తాయని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. అంకురోత్పత్తిని ఎప్పటికప్పుడు కెమెరాతో చిత్రీకరిస్తున్నారు. ఆక్సిజన్, కార్బన్‌డయాక్సైడ్ గాఢతను కొలవడం, నేల తేమ పర్యవేక్షణకు కూడా ఇందులో కొన్ని ఏర్పాట్లు ఉన్నాయి. సుదీర్ఘ అంతరిక్ష యాత్రలకు ఇటువంటి పరిశోధన మేలవుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు. ముఖ్యంగా వ్యోమగాములు తమ ఆహారాన్ని రోదశిలోనే ఉత్పత్తి చేసుకోవాల్సి ఉంటుంది. అలసంద విత్తనాలు తమిళనాడులో కరకామనిఅని కూడా పిలు స్తారు. ఇవి ప్రస్తుతం మొలకలెత్తాయని, రెండు ఆకుల దశకు చేరుకునే వరకు ఈ ప్రయోగం కొనసాగుతుందని శాస్త్రవేత్తలు చెప్పారు. ఇవి ప్రస్తుతం ఒకపెట్టెలోఉండి తమ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్నాయి.

**9 నుంచి స్పేడెక్స్ పరిశోధన:** అంతరిక్షంలోని ఉపగ్రహాల అనుసంధానం కార్యక్రమం ఈ నెల 9 నుంచి మొదలవుతుందని ఇస్రో సోమవారం ప్రకటించింది. గత నెల 30న ప్రయోగించిన రెండు స్పేడెక్స్ ఉపగ్రహాల డాకింగ్ కార్యక్రమాన్ని ఈ నెల 7 నుంచి జరుగుతుందని మొదట ప్రకటించారు. అయితే మరికొన్ని కీలక సునిశితమైన పరిశోధనల అనంతరం రెండురోజుల తర్వాతే ఇస్ట్రాక్ భూకేంద్రం నుంచి శాస్త్రవేత్తలు పరిశోధనలు చేయనున్నారు.

# సంపద సృష్టించి సంక్షేమం

>> అంబేద్కర్, మహాత్మాగాంధీ, పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్, వాజ్‌పేయి తదితరులు అనుకున్న లక్ష్యాలు సాధించారన్నారు. 1995లో తాను సిఎం అయ్యాక మాజీ ప్రధానులు దేవేగౌడ, గుజ్రాల్, వాజ్‌పేయిలతో కలసి కమ్యూనికేషన్ విప్లవం తెచ్చానని పేర్కొన్నారు.

**పేదరికం లేని సమాజంకు కుప్పం నుంచే పునాది :** రాష్ట్రంలో పేదరికం లేని సమాజం కోసం కుప్పం నుంచే పునాదులు వేస్తున్నట్లు సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. పి4భాగస్వామ్యంతో దీన్ని సాధించేలా చర్యలు చేపడ్తామన్నారు. గుర్తింపు కలిగిన వ్యక్తులు, ఆర్థికంగా ఎదిగిన వారు జన్మభూమి కోసం పనిచేయాలని సిఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించడం తమ బాధ్యత అన్నారు. ఫిజికల్, వర్చువల్ విధానాల్లో యువతకు చేతినిండా పని కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో జనాభా పెరుగుదలకు ప్రజలు ఆలోచించాలని సూచించారు.

**నదుల అనుసంధానంతో నీటిభద్రత :** రాష్ట్రంలో నదుల అనుసంధానం చేపడితే నీటిభద్రత ఉంటుందని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2014-19లో గోదావరి-కృష్ణానదులు అనుసంధానం చేశామన్నారు. ప్రస్తుతం 80వేల కోట్లతో గోదావరి - పెన్నా నదుల అనుసంధానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది 4వేల టిఎంసిల జలాలు గోదావరి నుంచి సము ద్రానికి తరలిపోయాయన్నారు. రైతులకు సమస్యలు ఉన్నాయని రైతుల ఆదాయం పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కుప్పానికి గండికోట నుంచి నీళ్లు తెస్తామన్నారు. రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయడంతో పాటు సుపరి పాలన అందిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రం ప్రకృతి వ్యవసాయానికి చిరునామాగా మారిందన్నారు. ఐదేళ్ల కాలంలో 50లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం సాగయ్యేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని వాహనాలను ఎలక్ట్రిక్‌గా మార్చుతామన్నారు. అలాగే వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 150 సేవలను ప్రజలకు అందించేలా త్వరలో శ్రీకారం చుడతామని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ప్రభుత్వ విప్‌లు డా॥ కంచర్ల శ్రీకాంత్, థామస్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, శాసనసభ్యులు పులివర్తినాని, అమరనాథరెడ్డి, గురజాల జగన్మోహన్, భానుప్రకాష్, మురళీమోహన్, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, కడ పి.డి. వికాస్ మర్మత్ పాల్గొన్నారు.

# ఆరులేన్ల హైవేకి రూ.963.93 కోట్లు

>> కలుపుతూ ఆరు లైన్ల యాక్సెస్ కంట్రోల్డ్ హైవే నిర్మాణానికి దాదాపు 1000 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్టు కేంద్రం ప్రకటించింది.

ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఏపీని ప్రగతి పథంలో నడిపించేందుకు ప్రయత్నం చేస్తున్న కేంద్రం వరాల జల్లు కురిపిస్తుంది. ఇప్పటికే పలు రైల్వే మార్గాలను విస్తరిస్తున్న కేంద్రం జాతీయ రహదారుల విస్తరణ విషయంలో కూడా ఏపీకి సమాచారం అందించింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోడ్డు కనెక్టివిటీని పెంచేందుకు కేంద్రం పలు కీలక నిర్ణయాలను తీసుకుంటుంది. రహదారి నిర్మాణాలకు సంబంధించి పలుచోట్ల విస్తరణ పనులకు కేంద్ర ఆమోదం తెలిపింది. ఏపీలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు పనులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో రోడ్డు కనెక్టివిటీ, రైల్వే కనెక్టివిటీని పెంచడం ద్వారా రాష్ట్ర పురోగతికి కేంద్రం దోహదం చేసేందుకు కేంద్రం వీలు కల్పించింది.

మొత్తం 963.93 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్టు పేర్కొన్న కేంద్రం 12.66కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ లేన్ సబ్బవరం గ్రామానికి తూర్పున మొదలై షీలానగర్ జంక్షన్ లోని ప్రస్తుత పోర్టు రోడ్డులో గెయిల్ ఆఫీస్ దగ్గర ముగుస్తుందని పేర్కొంది. ఇక ఈ కారిడార్ తో అనకాపల్లి నుంచి ఆనందపురం వరకు ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా ఉంటాయని అంటున్నారు.

# రాజకీయాలకు అతీతంగా విద్య

>> ఆస్తులు దానం చేసి ఎన్నో స్కూల్స్ ఏర్పాటు చేసారన్నారు. **దేశాభివృద్ధిలో రతన్ టాటా కీలకపాత్ర:** ఒక వ్యాపార వేత్తగా ఉండి కంట్రీ ఫస్ట్ అనే నినాదానికి కట్టుబడి చివరి వరకు పనిచేసిన వారు రతన్ టాటా. భారతీయ కంపెనీల సమర్థను ప్రపంచానికి చాటిన గొప్ప పారిశ్రామిక వేత్త, విజనరీ రతన్ టాటా. 2014 హుద్ హుద్ తుపాను సమయంలో టాటా ట్రస్ట్ సిఇఓకు నేను ఫోన్ చేస్తే 30సెకన్లలో 3కోట్లు సమకూర్చారు. డబ్బివ్వడం గొప్ప కాదు, మాకు ఎటువంటి ప్రచారం అవసరం లేదన్నారు. **అవిశ్రాంత పోరాట యోధుడు ట్రిపుల్ ఆర్:** ఉండి నియోజకవర్గం నా గుండెల్లో ఉంటుంది. ఇక్కడి ప్రజలు చూపించే ప్రేమ నేను అప్పటికీ మర్చిపోలేను. మన ఫైర్ బ్రాండ్ ట్రిపుల్.ఆర్ అంటే రియల్, రెస్పాన్సిబుల్, రెబల్. ఐదేళ్లు ఎలా పోరాడారో చూసారు కదా. రాజద్రోహం కేసు పెట్టి కొట్టినా వెనక్కి తగ్గలేదు. కొన్ని సందర్భాల్లో నేను రఘురామతో విభేదించాను. చంద్రబాబు అరెస్టు సమయంలో నాకు ట్రిపుల్ ఆర్ అండగా నిలబడ్డారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ, శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంట పద్మశ్రీ, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, రాష్ట్ర ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఏపీ ఎస్ సిపిసి చైర్ పర్సన్ పీతల సుజాత, శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, మద్దిపాటి వెంకట్రాజు, సొంగ రోషన్ కుమార్, బడేటి రాధాకృష్ణ (చంటి), ఎం.ధర్మరాజు, భీమవరం ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు అంగరరామ్మోహన్, మాజీ శాసన సభ్యులు గన్ని వీరాంజనేయులు, సర్పంచ్ కె.సౌజన్య, స్కూల్ ఎడ్యుకేషన్ రీజనల్ జాయిన్ డైరెక్టర్ నాగమణి, డీఈవోఇ.నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.రామలక్ష్మి ్మ, తదితరులు పాల్గొన్నారు.



ఉండి నియోజక వర్గంలో టాటా విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి లోకేష్

## వారం - వర్జ్యం

తేది : 07-01-2025, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
అష్టమి సా. 4.27
రేవతి సా. 5.49
వర్జ్యం : మ. 12.42-2.13
దు.ఉ. 9.01-9.46,
2) రా. 10.22-11.07
రాహుకాలం - మ. 3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** మీరు క్రొత్తగా మొదలు పెట్టిన వ్యాపారాలు వృద్ధిలోనికి తీసుకురావడానికి కృషి ముమ్మరం చేస్తారు.

**వృషభం :** దూరప్రాంతాలలో నున్న వ్యక్తుల నుండి విలువైన వస్తువులు, బహుమతులు అందుతాయి.

**మిథునం:** ఎదుటివారు తాము చేసిన చిన్నిపాటి సహాయాలను భూతద్దంలో చూపి గోరంతగా చెబుతారు.

**కర్కాటకం:** మితిమీరిన మంచితనం పనికిరాదని అనుభవపూర్వకంగా తెలుసు కుంటారు.

**సింహం:** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురుకాగలవు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

**కన్య :** వాహనాలు, స్థలాల కొనుగోలు యత్నాలు ఫలించవు. ఆరోగ్య సమస్యలు చికాకు పరుస్తాయి.

**తుల :** దూరపు బంధువుల నుంచి అందిన సమాచారం కొంత ఊరట కలిగిస్తుంది.

**వృశ్చికం:** నిరాశ, నిస్పృహల మధ్యకాలం వెళ్ళదీస్తారు. చిన్ననాటి మిత్రుల నుండి సాయం పొందుతారు.

**ధనుస్సు:** సోదరుల, సన్నిహితులతో అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు. జాగ్రత్త అవసరం.

**మకరం:** ఊహాలోకాలలో విహరిస్తారు. అద్భుతాలు సాధించాలని ఉవ్విళ్లూరుతారు.

**కుంభం:** స్వయం కృతాపరాధములను సరిదిద్దుకునే ప్రయత్నాలు చేయమని సన్నిహితుల నుండి మందలింపులను ఎదుర్కొంటారు.

**మీనం :** నూతన వస్త్రాలను కొనుగోలు చేస్తారు. కొత్తవారితో పరిచయాలు ఏర్పడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కాలి, హైదరాబాద

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/01/2025
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:28
1st Prize Rs.100000/- 369909
2nd Prize Rs.7000/- 16345
3rd Prize Rs.3500/-
20425 23757 26021 40117 71955
77214 77459 78188 79449 85015
4th Prize Rs.200/-
0818 2569 5478 5820 8118
8481 9087 9590 9807 9962
5th Prize Rs.100/-
0705 1195 2015 4135 4158
6218 7800 9628 9925 9984
6th Prize Rs.50/-
0232 1863 3779 5379 7052 8271
0261 1915 3954 5474 7194 8436
0423 2196 4081 5674 7221 8446
0574 2296 4202 5795 7264 8451
0837 2346 4275 6056 7300 8759
0864 2378 4359 6081 7546 8829
0893 2602 4437 6176 7617 8912
0909 2649 4489 6236 7655 8956
0948 3139 4500 6406 7682 9022
1091 3236 4595 6416 7699 9140
1106 3327 4678 6432 7812 9142
1120 3500 4679 6509 7881 9306
1213 3557 4908 6731 7957 9356
1465 3605 4948 6935 7966 9692
1739 3630 5106 6951 8023 9908
1758 3692 5120 6980 8051
1856 3759 5230 7048 8222

SINGAM SERIES Dr No:28
1st Prize Rs.100000/- 459974
2nd Prize Rs.7000/- 62676
3rd Prize Rs.3500/-
03040 10905 13550 15756 32043
49545 55757 57911 87270 93953
4th Prize Rs.200/-
0732 1970 2385 4579 4630
4860 6542 7502 7853 8751
5th Prize Rs.100/-
1406 2274 2880 3836 4623
4743 7054 7609 8002 8098
6th Prize Rs.50/-
0010 1324 3319 4537 5889 7493
0105 1393 3329 4562 6004 7642
0129 1409 3353 4563 6010 7841
0263 1542 3436 4626 6123 7956
0521 1652 3497 4634 6180 7985
0608 1763 3697 4651 6240 8195
0666 2003 3728 4706 6469 8404
0796 2010 3765 4739 6524 8698
0827 2349 3769 4898 6610 8721
0832 2497 3803 4919 6656 8931
0951 2705 3830 4974 6668 8991
0960 2802 3831 5186 6903 9163
1025 2852 3942 5190 6961 9809
1092 2981 3956 5233 7049 9823
1166 3062 3963 5285 7254 9924
1253 3215 4147 5420 7352
1294 3287 4520 5424 7414

KUIL SERIES Dr No:28
1st Prize Rs.100000/- 732703
2nd Prize Rs.7000/- 45441
3rd Prize Rs.3500/-
00548 18115 58804 64982 65740
71381 71895 78084 94159 95216
4th Prize Rs.200/-
1030 1640 2076 2673 3383
3498 3755 4256 6039 6356
5th Prize Rs.100/-
0178 1508 2208 3455 3952
4267 6365 7721 9316 9361
6th Prize Rs.50/-
0020 1311 3639 5587 6814 8898
0052 1380 4124 5659 6849 9258
0137 1455 4250 5735 6882 9441
0415 1572 4261 5780 6914 9442
0515 1669 4294 5908 6916 9458
0626 1953 4327 5980 7044 9494
0700 2039 4372 6032 7050 9553
0769 2056 4606 6207 7143 9562
0795 2143 4621 6277 7490 9581
0829 2211 4648 6319 7511 9734
0847 2345 4692 6323 7531 9789
0874 2688 4739 6375 7649 9859
0889 2718 4956 6384 7835 9922
1074 3305 5111 6505 8177 9939
1090 3312 5220 6507 8647 9972
1102 3449 5392 6654 8766
1224 3594 5426 6763 8787

ROSA SERIES Dr No:28
1st Prize Rs.100000/- 877717
2nd Prize Rs.7000/- 57550
3rd Prize Rs.3500/-
00710 06301 07221 13508 20178
20475 26891 30625 46935 72214
4th Prize Rs.200/-
0840 1970 1981 2336 2338
6901 6979 8305 8943 8993
5th Prize Rs.100/-
0119 1828 2392 2762 3400
4847 5670 8308 9179 9538
6th Prize Rs.50/-
0162 1121 3550 5036 6308 8444
0165 1157 3604 5091 6406 8467
0190 1179 3748 5308 6413 8478
0284 1429 3749 5377 6575 8962
0335 1534 3787 5381 6744 8973
0360 1547 3791 5406 6749 9214
0420 1643 3917 5495 6989 9246
0461 1673 4008 5505 7037 9381
0463 1801 4040 5578 7063 9446
0481 1898 4045 5669 7089 9499
0603 1982 4138 5776 7251 9512
0646 2188 4194 5788 7314 9583
0674 2580 4337 5793 7407 9588
0753 2818 4418 5995 7558 9635
0813 3130 4590 6182 7813 9728
0986 3267 4793 6266 8153
1045 3321 5028 6273 8419

DEAR SERIES Dr No:28
1st Prize Rs.100000/- 739516
2nd Prize Rs.7000/- 18433
3rd Prize Rs.3500/-
00659 12449 13073 42982 43242
64602 73834 89925 92838 93671
4th Prize Rs.200/-
0355 0420 2834 5514 5917
6224 6827 6895 9583 9826
5th Prize Rs.100/-
1213 1656 2521 3571 4377
4791 6638 8506 8939 9010
6th Prize Rs.50/-
0243 2438 3855 5444 6533 8441
0318 2525 4115 5454 6670 8522
0336 2574 4116 5456 6688 8594
0467 2610 4143 5558 7010 8683
0491 2673 4276 5723 7045 8794
0624 2911 4283 5766 7116 8891
0641 3214 4380 5803 7226 8959
0692 3222 4401 5840 7243 9135
0791 3574 4515 5964 7251 9172
1012 3609 4695 6055 7311 9365
1160 3614 4811 6141 7352 9566
1269 3628 4891 6153 7469 9688
1323 3629 4896 6157 7577 9749
1925 3701 4996 6292 7854 9770
2102 3718 5224 6456 8150 9919
2166 3735 5232 6479 8289
2181 3773 5373 6509 8317

THANGAM SERIES Dr No:28
1st Prize Rs.100000/- 365321
2nd Prize Rs.7000/- 31663
3rd Prize Rs.3500/-
00178 04173 09828 13652 26854
61834 67226 68231 79399 86087
4th Prize Rs.200/-
1783 2471 3360 4241 5195
6769 8562 9087 9177 9792
5th Prize Rs.100/-
0029 0412 1404 2858 5426
5758 7501 7806 8015 9049
6th Prize Rs.50/-
0074 1842 3108 4347 6374 7953
0086 2093 3124 4431 6524 8004
0168 2098 3381 4613 6693 8027
0244 2203 3408 4615 6703 8115
0296 2207 3477 4700 6906 8262
0431 2243 3560 4765 7038 8981
0495 2259 3584 4785 7233 9224
0525 2298 3597 5000 7324 9258
0633 2391 3631 5163 7402 9293
0640 2393 3658 5314 7459 9318
0650 2492 3677 5350 7566 9553
0655 2552 3723 5466 7573 9556
0807 2568 3790 5555 7755 9730
0908 2759 3823 5616 7767 9771
1093 2786 3862 5658 7781 9873
1354 2841 4035 5666 7813
1700 2927 4315 6072 7889

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/01/2025
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:28
1st Prize Rs.100000/- 652280
2nd Prize Rs.7000/- 39251
3rd Prize Rs.3500/-
06392 12115 24393 25648 32463
32961 67738 80218 83199 92072
4th Prize Rs.200/-
0089 0267 3070 3206 3359
6072 6257 6927 7821 9795
5th Prize Rs.100/-
1042 1080 2277 2657 3208
5121 5978 8803 9368 9708
6th Prize Rs.50/-
0046 1377 3281 4532 6748 7934
0048 1423 3285 4979 6832 8028
0083 1691 3498 5036 7131 8163
0084 1726 3525 5064 7285 8515
0130 1729 3582 5078 7360 8585
0152 1981 3587 5221 7413 8768
0173 2131 3631 5239 7485 8915
0295 2401 3650 5548 7501 8960
0301 2692 3780 5605 7503 9279
0309 2709 3829 5696 7520 9570
0441 2731 4085 5707 7545 9594
0827 2793 4211 5851 7562 9739
0965 2962 4272 5865 7611 9788
1023 3057 4394 5903 7638 9849
1093 3167 4419 6145 7670 9870
1200 3202 4477 6534 7754
1239 3237 4492 6617 7885

NALLANERAM SERIES Dr No:28
1st Prize Rs.100000/- 226267
2nd Prize Rs.7000/- 15872
3rd Prize Rs.3500/-
32677 36924 40591 41378 45248
73379 73970 85472 88344 89017
4th Prize Rs.200/-
0873 0900 2130 2209 3256
3858 8060 8252 9323 9495
5th Prize Rs.100/-
0583 1766 2805 4642 6111
6829 7245 9434 9735 9782
6th Prize Rs.50/-
0069 1218 3777 4798 6647 8440
0155 1397 3847 4861 6908 8508
0180 1561 3853 4877 6946 8608
0232 1865 3855 4937 7299 8986
0268 1881 3909 4976 7431 8999
0277 1884 3919 5080 7790 9101
0400 2067 3935 5239 7856 9179
0429 2640 3951 5359 8087 9214
0481 2672 3952 5552 8128 9221
0513 2827 3981 5627 8171 9299
0521 2927 4278 5758 8194 9425
0585 3025 4358 5812 8213 9446
0610 3218 4447 5943 8278 9662
0784 3222 4492 6184 8307 9753
0813 3273 4494 6258 8323 9765
0920 3390 4755 6503 8365
0981 3424 4756 6542 8398

KUMARAN SERIES Dr No:28
1st Prize Rs.100000/- 652421
2nd Prize Rs.7000/- 44345
3rd Prize Rs.3500/-
12569 57110 63594 74074 82882
88922 89853 90213 96359 99148
4th Prize Rs.200/-
0142 0656 4624 5006 5147
5779 6810 6845 7651 8071
5th Prize Rs.100/-
1598 1915 2058 3436 3908
4659 5138 8560 9614 9878
6th Prize Rs.50/-
0000 1636 3888 5402 7066 8597
0002 1683 4154 5619 7067 8661
0015 1756 4222 5654 7208 8695
0182 1825 4237 5710 7241 8829
0323 2261 4250 6049 7429 8881
0410 2349 4265 6075 7519 8900
0557 2449 4310 6102 7545 8942
0560 2594 4521 6126 7558 9052
0779 3263 4572 6133 7585 9251
0786 3482 4797 6194 7728 9366
0835 3546 4964 6353 7747 9490
1015 3648 5003 6358 8018 9654
1137 3672 5020 6534 8098 9670
1274 3723 5059 6539 8254 9836
1308 3750 5137 6633 8277 9991
1321 3808 5314 6964 8462
1354 3844 5343 7040 8506

VISHNU SERIES Dr No:28
1st Prize Rs.100000/- 434192
2nd Prize Rs.7000/- 54421
3rd Prize Rs.3500/-
03901 11096 24999 36192 46822
48729 50361 66388 74974 90382
4th Prize Rs.200/-
0593 1336 1721 4367 4453
4977 7161 8700 8886 9791
5th Prize Rs.100/-
0284 0297 1470 2065 2656
4674 5099 6928 7613 9498
6th Prize Rs.50/-
0018 2047 4201 5907 6894 8543
0207 2141 4401 6010 6926 8552
0221 2380 4486 6014 7120 8619
0271 2530 4742 6163 7148 8680
0386 2626 4888 6199 7228 8701
0707 2721 4923 6222 7245 8737
0987 2759 5105 6243 7408 8904
1315 2844 5158 6248 7698 9166
1458 3034 5205 6454 7818 9339
1486 3101 5298 6520 7861 9501
1490 3270 5386 6602 7931 9621
1756 3319 5419 6622 8095 9654
1846 3513 5649 6637 8110 9769
1879 3523 5702 6672 8276 9911
1907 3633 5815 6814 8288 9991
1921 3915 5821 6859 8416
2039 3939 5840 6885 8493

SWARNALAXMI SERIES Dr No:28
1st Prize Rs.100000/- 761287
2nd Prize Rs.7000/- 83490
3rd Prize Rs.3500/-
15465 26226 26668 37319 37788
48138 59105 59488 61619 72493
4th Prize Rs.200/-
1152 2792 3275 4890 5697
7195 7586 8403 8571 9257
5th Prize Rs.100/-
2823 2867 2951 4042 4504
6698 7205 8528 8969 9209
6th Prize Rs.50/-
0001 1825 3183 5386 7127 8499
0116 1866 3918 5452 7149 8554
0153 1981 3987 5681 7225 8582
0317 2121 4057 5778 7320 8588
0609 2230 4247 5826 7366 8624
1059 2248 4251 6059 7601 9166
1080 2317 4490 6208 7687 9275
1148 2320 4495 6238 7766 9395
1162 2444 4596 6382 7888 9465
1170 2478 4605 6493 7969 9547
1278 2498 4640 6497 8063 9790
1374 2591 4741 6648 8094 9796
1498 2626 4757 6686 8307 9898
1553 2705 5036 6838 8358 9904
1609 2831 5143 6905 8372 9950
1744 2883 5211 7004 8383
1775 3032 5227 7117 8471

LION SERIES Dr No:28
1st Prize Rs.100000/- 469204
2nd Prize Rs.7000/- 82213
3rd Prize Rs.3500/-
14797 25153 25402 25693 36467
47407 47748 58636 69652 71598
4th Prize Rs.200/-
0496 0670 1824 3300 4054
5392 5599 6361 8198 9769
5th Prize Rs.100/-
0856 1494 2048 3729 4529
4571 6897 7867 8642 9845
6th Prize Rs.50/-
0186 1838 3450 4555 6042 7989
0371 1897 3560 4906 6086 8098
0392 2258 3652 4955 6132 8287
0454 2323 3680 4964 6264 8384
0540 2344 3768 5122 6327 8397
0654 2396 3818 5416 6431 8637
0756 2445 3842 5509 6437 8829
0879 2562 4057 5514 6486 8856
1134 2597 4064 5545 6679 8929
1165 2797 4066 5582 6786 9102
1362 2885 4083 5793 6845 9126
1487 3032 4142 5803 6990 9209
1524 3067 4185 5807 6994 9247
1630 3153 4202 5928 7473 9527
1701 3190 4266 5935 7522 9821
1710 3332 4274 6015 7638
1835 3355 4298 6023 7675

07-01Pg3exHMNWJQERTC.qxd:07-01Pg3exHMNWJQERTC.qxd 1/1/02 6:41 AM Page 1



### ఆ పదిరోజులు టిక్కెట్, టోకెన్లు ఉంటేనే

# వైకుంఠద్వారదర్శనం!

**- సిఫార్సులు స్వీకరించరు**

**-10న 'మాజీ'లకు దర్శనాలు 'నో' !**



**తిరుమల,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలు జరిపించుకునే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనానికి టిక్కెట్లు, టోకెన్లు ఉన్న భక్తులనే అనుమతించేలా టిటిడి చర్యలు తీసుకుంది. ఆ రోజుల్లో ఎలాంటి సిఫార్సు లేఖలు కూడా స్వీకరించరు. వైకుంఠ ఏకాదశిపర్వదినం(జనవరి 10న) ఒక్కరోజు మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ టిటిడి ఛైర్మన్లు, మాజీ బ్యూరోక్రాట్లుకు దర్శనాలు లేవని టిటిడి ప్రకటించిన విషయం విదితమే. వీరికి వైకుంఠ ద్వాదశి జనవరి 11వతేదీ నుండి తొమ్మిదిరోజులు(జనవరి 19వరకు) వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తారు. గోవిందమాల భక్తులు కూడా దర్శన టిక్కెట్లు, టోకెన్లు ఉంటేనే ఆలయంలోనికి అనుమతిస్తారు. ఈనెల 10వతేదీ నుండి 19వరకు పదిరోజులు ప్రోటోకాల్ విఐపిలకు మినహాయించి మరెవ్వరికీ విఐపి దర్శనాలు ఉండవు .శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలకు సమయం సమీపిస్తోంది. ఇందుకు సంబంధించి టిటిడి అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి జనవరి 10వతేదీ, ద్వాదశిని 11వతేదీ నిర్ణయించారు. కలియుగవైకుంఠవాసుడు కొలువైన ఆలయంలో 10వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు వైకుంఠద్వారం తెరచుకోనుంది. భక్తులకు సంతృప్తికర దర్శనం చేయించేలా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వయంగా పర్యవేక్షిస్తూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పదిరోజులపాటు దాదాపు 7లక్షల మంది భక్తులు ఆరోజుల్లో వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా చూడనున్నారు. దర్శన టిక్కెట్, టోకెన్లు లేని భక్తులను ఆలయం లోపలకు అనుమతించరు. రాజ్యాంగపరిధిలోని ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే పరిమితంగా బ్రేక్ దర్శనాలు జారీచేస్తారు. భారీ క్యూలైన్లు నివారించి గరిష్ట సంఖ్యలో భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలు చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు కేటాయించిన టైమ్‌స్లాట్ టోకెన్లలో నిర్ధేశిత సమయానికే క్యూలైన్లలోనికి చేరుకోవాలని సూచిస్తున్నారు. 3వేలమంది యువ శ్రీవారిసేవకులను, అవ సరమైన మేరకు స్కౌట్స్,గైడ్స్‌ను నియ మించుకుని వారి సేవలను క్యూలైన్ల నిర్వ హణకు వినియోగించుకొంటున్నారు.

ఇప్పటికే ఆన్‌లైన్‌లో సామాన్యభక్తులకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం 1.40లక్షలు టిక్కెట్లు, శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలను రోజుకు 2వేల టిక్కెట్లు పదిరోజులకు 19,500వేల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో భక్తులు అందుకున్నారు. భక్తులు శ్రీవాణి ట్రస్ట్‌కు 10వేల రూపాయలు విరాళమిచ్చినా 300 రూపాయలు దర్శన టిక్కెట్లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అందరికీ మహాలఘులో వైకుంఠద్వార దర్శనం కల్పిస్తారు. 10వతేదీ ఉదయం స్వర్ణరథం, 11న ఉదయం చక్రస్నాన మహోత్సవం జరుగుతాయి.

## పేర్ని నాని ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

**విజయవాడ జనవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి:** రేషన్ బియ్యం మాయం వ్యవహారంలో వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నాని దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పేర్నినాని ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దంటూ గతంలో జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను 8వ తేదీ వరకు పొడిగించింది. పిటిషన్‌పై తదుపరి విచారణను 7వ తేదీకి వాయిదా వేసింది.

రేషన్ బియ్యం మాయం కేసులో పేర్ని నానిని ఏ 6 గా చేరుస్తూ మచిలీపట్నం తాలూకా పీఎస్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. నాని ఆదేశాల మేరకే లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. కేసు నమోదైన నేపథ్యంలో ఆయన పరారీలో ఉన్నారు.

# తిరుమల సమాచారం

## నేడు కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం

### - విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు



**తిరుమల,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం తిరుమల ఆలయంలో నిర్వహించడం ఆనవాయితీ. నేటి ఉదయం ఆలయంలో మహాయజ్ఞంలా ఆలయ శుద్ధి చేపడతారు. ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు ఆనందనిలయంలోని మూలవిరాట్టు సన్నిధి నుండి మహాద్వారం వరకు, ఉప ఆలయాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధిచేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు. అనంతరం స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివేదనలు పూర్తయిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు. ఈ సందర్భంగా విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు.

## రాష్ట్రవ్యాప్తంగా పోలీసు కానిస్టేబుల్ పోస్టుల భర్తీ తేదీల్లో స్వల్ప మార్పులు

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా పోలీసు కానిస్టేబుల్ పోస్టుల భర్తీ తేదీల్లో స్వల్ప మార్పులు చేస్తున్నట్లు పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు ఛైర్మన్ రవి ప్రకాష్ తెలిపారు. వైకుంఠ ఏకాదశి, శాంతి భద్రతల సమస్యల కారణంగా ఈనెల 8 నుంచి 10 వరకు జరగనున్న దేహదారుఢ్య పరీక్షలు భర్తీ ప్రక్రియను కొన్ని జిల్లాల్లో వాయిదా వేస్తున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో ఈనెల 8న జరగాల్సిన దేహధారుఢ్య పరీక్షలను 11వ తేదీకి మార్చినట్లు తెలిపారు. అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో ఈనెల 17, 18, 20వ తేదీల్లో హాజరుకావచ్చని అభ్యర్థులకు సూచించారు. షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 30 న ప్రారంభమైన పోలీసు కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు ఫిబ్రవరి ఒకటి వరకు కొనసాగుతాయి.

## సోషల్ మీడియా పోస్టులపై అంబటి వాదనలు.. కౌంటర్‌పై పోలీసులకు ఆదేశాలు

**విజయవాడ జనవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి:** సోషల్ మీడియాలో వైఎస్ జగన్, ఆయన కుటుంబ సభ్యులపై టీడీపీ నాయకులు పెట్టిన పోస్టులపై పోలీసులు కేసు నమోదు చేయకపోవడాన్ని మాజీ మంత్రి అంబటిరాంబాబు సవాల్ చేశారు. ఈ క్రమంలో ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నేడు పిటిషన్‌పై విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా హైకోర్టు అంబటి రాంబాబు తానే స్వయంగా వాదనలు వినిపించారు. వాదనల సందర్భంగా అంబటి పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో సోషల్ మీడియాలో పెట్టిన అసభ్య పోస్టులపై ఐదుసార్లు ఫిర్యాదులు ఇచ్చాను. నా ఫిర్యాదులతో పోలీసులు కేసు నమోదు చేయలేదన్నారు. దీంతో పోలీసులు తరపు న్యాయవాది వాదిస్తే తమకు ఎలాంటి సమాచారం లేదని కోర్టుకు తెలిపారు. దీంతో, ధర్మాసనం, కౌంటర్ దాఖలు చేయమని పోలీసులు తరపున న్యాయవాదిని ఆదేశించింది. నిన్న నాలుగు ఫిర్యాదులపై కేసు నమోదు చేసినట్లు సమాచారం ఇచ్చారని కోర్టుకు అంబటి రాంబాబు తెలిపారు. ఇదిలా ఉండగా అంబటి రాంబాబు పిటిషన్‌లోని కీలక అంశాలు ఇవే. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌ను కించపరుస్తున్నారు.

నాపైన, నా కుటుంబ సభ్యులపైనా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అసభ్యంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. సోషల్ మీడియాలో పోస్టుల పైన పోలీసులకు వేరువేరుగా పిర్యాదులు ఇచ్చాను. నేను ఇచ్చిన ఫిర్యాదులపై కేసులు నమోదు చేయలేదు. అధికార పార్టీ నేతలు ఫిర్యాదు చేస్తే ప్రతిపక్ష నాయకులపై వెంటనే కేసులు పెడుతున్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు పట్ల పోలీసుల వివక్షత చూపిస్తున్నారు.

నా ఫిర్యాదుల అధారంగా కేసు నమోదు చేసేలా పోలీసులు ఆదేశించండి అని పేర్కొన్నారు.

## అబ్దుల్ అజీజ్ ఇంటికి పుదుచ్చేరి సిఎం రంగస్వామి

**నెల్లూరు, జనవరి 6, ప్రభాతవార్త-వైద్యం** నేను వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ కావడంతో పుదుచ్చేరి ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ అధినేత, ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి ఇంటికి వచ్చి కలిశాడని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్, తెలుగుదేశం నెల్లూరు జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. సోమవారం నగరంలోని హరినాధపురంలో ఉన్న షేక్ అబ్దుల్ నివాసానికి ఉదయం 10గంటలకు చేరుకున్నారు. గతంలో అబ్దుల్ అజీజ్‌కి రంగస్వామికి సాన్నిహిత్యం, స్నేహసంబంధాలు ఉండటంతో ప్రస్తుతం అబ్దుల్ అజీజ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అవడంతో ఆయనకి శుభాకాంక్షలు తెలిపేందుకు నెల్లూరుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారిరువురు ఎంత ఉల్లాసంగా పలు విషయాలపై పిచ్చాపాటి చర్చించుకున్నారు. అనంతరం అల్పాహార విందు గావించారు. మా ఇద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యం వల్ల అభినందనలు తెలిపేందుకు ముఖ్యమంత్రి వచ్చినట్లు అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ తను వక్ఫ్‌బోర్డు ఛైర్మన్‌గా ఎన్నిక కావడంతో ముఖ్యమంత్రికి తనకి ఉన్న సాన్నిహిత్యం వల్ల తనను అభినందించేందుకు యానాంకు వెళ్లే దారిలో నెల్లూరులోని తన నివాసానికి వచ్చారని అజీజ్ తెలిపారు. అందరం కలిసి అల్పాహారం సేవించామని, చంద్రబాబు ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ఆంధ్ర రాష్ట్ర ప్రజల అదృష్టమని చంద్రబాబు అడ్మినిస్ట్రేషన్ చాలా బాగుంటుందని రంగస్వామి కొనియాడారు అని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ అజీజ్ సోదరుడు జలీల్ ఉన్నారు.

## రైల్వే లోకో రన్నింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

**- రన్నింగ్ క్యాడర్ ఖాళీలను భర్తీ చేయాలి - నిరసనగళం విప్పిన రైల్వే మజ్దూర్ యూనియన్**

**గుంతకల్లు రైల్వే,జనవరి 6,ప్రభాతవార్త** దీర్ఘకాలంగా రైల్వే లోకో రన్నింగ్ సిబ్బంది ఎదర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ డిమాండ్ చేసింది. లోకో రన్నింగ్ సిబ్బంది దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం క్ర్యూలాబీ కార్యాలయాల వద్ద నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని మజ్దూర్ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు స్థానిక రైల్వే స్టేషన్‌లోని క్ర్యూలాబీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నిరసన ప్రదర్శనలో యూనియన్ ఎల్ఆర్ఎస్ బ్రాంచి కార్యదర్శి యస్ఎం భాషా తదితరులు మాట్లాడుతూ కరువు భత్యం గత ఏడాది జూలై నుంచి యాభై శాతం దాటినందుకు పర్యవసానంగా రన్నింగ్ సిబ్బంది 25శాతం మైలేజ్ అలవెన్సును మూలవేతనంలో విలీనం చేసి తదనుగుణంగా కరువు భత్యాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పదేళ్లకుపైగా ఒకేగ్రేడ్‌పేలో పనిచేస్తున్న సిబ్బందికి ఎంఎసిపి నిబంధనల మేరకు తక్షణమే తదుపరి గ్రేడ్‌పే ఉన్నతి కల్పించాలని కోరారు. రైలింజన్‌లలో అమర్చిన సిసికెమెరాలను తొలగించాలని ప్రయాణికుల రైళ్లు,సరుకు రవాణా రైళ్ల సంఖ్య పెరుగుతున్నా అందుకు సరిపడా సిబ్బంది సంఖ్య మాత్రం పెరుగకపోవడంతో సిబ్బందిపై పనిభారం పెరిగిందన్నారు. ఆదాయపు పన్ను విధానాన్ని సమీక్షించి రన్నింగ్ సిబ్బందికి సంబంధించిన ఆదాయపు పన్ను విధానాన్ని సవరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఆర్ఎస్ బ్రాంచి కోశాధికారి నరేష్,సిసిఎస్ డెలిగేట్‌లు ఎస్‌హెచ్ రహిమాన్(సీనియర్),రూప్లానాయక్,మజ్దూర్ యూనియన్ సీనియర్ నాయకులు శ్యాంసన్,రమణ,చంద్రారెడ్డి,అధిక సంఖ్యలో లోకో రన్నింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



రైల్వే లోకో రన్నింగ్ సిబ్బంది సమస్యలపై నిరసన వ్యక్తం చేస్తున్న రన్నింగ్ సిబ్బంది

## విద్యార్థుల వినూత్న ప్రతిభా ప్రదర్శనలు

### - పాలిసెట్ 2024-25 స్టేట్ మీట్ ప్రారంభం

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లోని వివిధ పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించే సాంకేతిక ప్రదర్శన పాలిసెట్2024- 25" స్టేట్ మీట్ ను విజయవాడ లో సోమవారం సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు . బి. గణేష్ కుమార్, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా . బి. గణేష్ కుమార్ మాట్లాడుతూ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ"ఈ సాంకేతిక ప్రదర్శన 2018 సంవత్సరం లో ప్రారంబించడం జరిగిందని, డిప్లొమా విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించడానికి సంవత్సరానికి రెండు సార్లు నిర్వహించడం జరగుతుందని తెలియజేసారు. గత డిసెంబర్‌లో వారం రోజుల పాటు , ప్రాంతీయ టెక్ ఫెస్ట్ లు పూర్వపు 13 జిల్లాల ప్రధాన కార్యాలయాలలో నిర్వహించడం జరిగిందని, అందులో భాగంగా 1302 ప్రాజెక్టులు ప్రదర్శించబడితే, ప్రతి ప్రాంతం నుండి 15 నుంచి 20 ప్రాజెక్టులను ఎంపిక చేయగా మొత్తంగా 249 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేయబడ్డాయని ఆయన తెలిపారు. విజేత ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిష్ణాతులైన అధ్యాపకులు, వ్యవస్థాపకులు మరియు టెక్నోక్రాట్స్ ద్వార చేయబడుతుందని తెలిపారు. ప్రాంతీయ స్థాయిలో పోటీని తట్టుకుని విజేతగా ఎన్నికవడం ఎంత కష్టమో, రాష్ట్ర స్థాయి పోటీని తట్టుకుని విజేతగా నిలవడం మరింత కష్టమని, ఈ స్థాయి వరకు చేరుకున్న విద్యార్థులను, పరికరాలను తయారు చేయడంలో వారికి సహకరించిన డిప్లొమా అధ్యాపకులను శ్రీ. బి. గణేష్ కుమార్ అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలలో ఎక్కువ సంఖ్య లో విద్యార్థులు పాల్గొని సమాజానికి ఉపయోగపడే నాణ్యమైన పరికరాలను తయారుచేయాలనీ, ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తున్న సాంకేతిక విభాగం ప్రధాన కార్యదర్శి, శ్రీ.కోన శశిధర్ కు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ ప్రదర్శనలో భాగంగా 243 ప్రాజెక్టులను 124 స్టాళ్ళలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టులను, సౌరశక్తి, రిమోట్ సెన్సింగ్ వంటి అత్యాధునిక సాంకేతికల సహాయంతో తయారు చేయడం జరిగింది. విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను డైరెక్టర్ శ్రీ. బి. గణేష్ కుమార్ పరిశీలిస్తూ విద్యార్థులతో మాట్లాడుతూ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ యొక్క ప్రత్యేకతలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తయారు చేసిన పరికరాలు, వాటి పని తీరు, వాటిని ఏర్పాటు చేయడం లో గల ముఖ్య ఉద్దేశ్యాన్ని అడిగి తెలుసుకుంటూ 33/11 సబ్ స్టేషన్ మోడల్ ను పరిశీలించారు. విద్యార్థుల ప్రదర్శనలో భాగంగా నదిపై ఏర్పాటుచేసిన బ్రిడ్జ్ నాలుగు వైపులా రోడ్డును కలిపేలా తిప్పేలా చేసిన ప్రాజెక్టు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ ఈవెంట్ లో భాగంగా 13 అత్యుత్తమ ప్రాజెక్టులకు బహుమతి అందచేస్తామన్నారు. రానున్న రోజుల్లో టెక్ ఫెస్ట్ కు మరింత ప్రోత్సాహం అందజేస్తామన్నారు.



పాలిటెక్నిక్ టెక్నో ఎస్ట్‌ను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు బి. గణేష్ కుమార్

## సైబర్ నేరగాళ్లను గుర్తించేందుకు 'గోల్డెన్ అవర్'లో స్పందించండి

### - నేర సమాచారం అందించేందుకు 1930 టోల్‌ఫ్రీ నెంబరు

**విజయవాడ,జనవరి 6,ప్రభాతవార్తప్రతినిధి:** సైబర్ నేరగాళ్ళను గుర్తించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత పకడ్బంది చర్యలు చేపట్టారు.నేరం జరిగిన గంటలోపు సమాచారం అందిస్తే,నేరగాళ్ళను అదుపులోకి తీసుకునే దిశలో కార్యచరణ చేపట్టారు.గంటలోపు సమాచారాన్ని అందించే విషయంలో " గోల్డెన్ అవర్" అనే పేరిట నేరస్తులను కార్యక్రమం చేపట్టారు.సాధారణంగా రోడ్డు ప్రమాదాలకు గురైన వారి ప్రాణాలు కాపాడేందుకు "గోల్డెన్ అవర్ ఎంతో కీలకం. అలాగే సైబర్ నేరాల బాధితులు పోగొట్టుకున్న డబ్బు తిరిగి పొందడానికి, నేరగాళ్లను పట్టుకోవడానికి కూడా "గోల్డెన్ అవర్ అంతే ముఖ్యం. సైబర్ నేరం జరిగిన గంటలోగా బాధితులు పోలిసులకు ఫిర్యాదు చేయాలి. అప్పుడు కోల్పోయిన డబ్బును తిరిగి రాబట్టగలిగే అవకాశాలు ఎక్కువ. రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలలో సైబర్ నేరాలపై టోల్‌ఫ్రీ నంబరుకు 11,97,969 ఫిర్యాదులు అందాయి. 1,598 కేసులు నమోదయ్యాయి. రూ.1,402 కోట్లను బాధితులు పోగొట్టుకున్నారు. పలువురు నేరం జరిగిన మొదటి గంటలోపు ఫిర్యాదు చేయడంతో రూ.274 కోట్లు (19.54 ) ఖాతాల్లో నుంచి నేరగాళ్లకు పోకుండా పోలీసులు స్తంభింపచేయగలిగారు. కొంత సొత్తును తిరిగి బాధితులకు ఇప్పించగలిగారు. ఆలస్యం చేస్తే అంతే : సైబర్ నేరాల్లో కోల్పోయిన డబ్బుకు రికవరీ శాతం చాలా తక్కువగా ఉంటుంది. దీనికి ప్రధాన కారణం, సైబర్ నేరగాళ్లు ఆ డబ్బును కాజేసిన గంటల వ్యవధిలో వివిధ పేర్లతో ఉన్న వందల ఖాతాల్లోకి, ఇవ్యాలెట్లలోకి మళ్లిస్తారు. తరువాత అక్కడి నుంచి మళ్లీ వేరే ఖాతాల్లోకి పంపి చివరికి తిగిలీల ద్వారా డబ్బును డ్రా చేస్తారు. లేదంటే ఆ డబ్బును క్రిప్టో కరెన్సీగా మార్చేసుకుంటారు. నిందితులు డబ్బు మళ్లించిన ఖాతాలు కూడా వివిధ రాష్ట్రాల్లో ఉంటాయి. దీంతో వాటిని గుర్తించినా రికవరీ సాధ్యం కావట్లేదు. సైబర్ మోసానికి గురైన వెంటనే బాధితులు ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెల్ (ఐ4సీ) నిర్వహిస్తున్న 1930 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేయాలి.

## మృత్యుంజయునికి ప్రత్యేకాభిషేకాలు

**శ్రీకాళహస్తి, జనవరి 6 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది.భోళాశంకరుని దర్శనంతో భక్తులు సంబరపడ్డారు.ఆలయంలో భాళాశంకరుని దర్శనానికి భక్తులు తహ తహ లాడారు. సోమ వారం ఆలయం భక్తులతో కళ కళ లాడింది. ఉదయం అభిషేకాలకు విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.సోమవారం ఓ వైపు మృత్యుం జయునికి అభిషేకాలు,

మరో వైపు స్వామి అమ్మవార్ల కళ్యాణం కార్యక్రమాలతో ఆలయంలో సందడి చోటు చేసుకుంది.రోజు రోజుకు స్వామి అమ్మవార్ల నిత్య కళ్యాణానికి ప్రాధాన్యత పెరుగుతుంది. గతంలో ఆలయమే నిత్యకళ్యాణం నిర్వహించేది. కానీ నేడు దానిని కూడా ఆర్జిత సేవగా మార్చారు.

## కూటమి ప్రభుత్వంతో రైతుల కుటుంబాల్లో సంక్రాంతి సందడి : మంత్రి నాదెండ్ల

**సచివాలయం జనవరి 6,ప్రభాతవార్త : ధాన్యం** సేకరించిన 24గంటల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం తెలిపారు.ఆదివారం నాటికి 27లక్షల మెట్రిక్‌టన్నులు సేకరించామని చెప్పారు.ధాన్యం సేకరణపై మంత్రి వివరించారు. 4,15,066మంది రైతుల నుంచి ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సేకరించాం,వైకాపా హయాంలో కేవలం 2లక్షల మంది రైతులు నుంచే ధాన్యం కొన్నారు.ధాన్యం సేకరించిన 24గంటల్లో రైతులు ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నామన్నారు.రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.6,083కోట్లు జమచేశామన్నారు. వైకాపా హయాంలో ధాన్యం డబ్బులు కూడా సక్రమంగా ఇవ్వలేదు.రైతుల కుటుంబాల్లో కూటమి ప్రభుత్వం సంక్రాంతి సందడి తెచ్చింది అన్నారు.

## ఎడిబి రోడ్డు ప్రమాదంలో యువకుల మృతి బాధాకరం

**- డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ - జనసేన తరపున మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం**



**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏడీబీ రోడ్డుపై ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి బాధాకరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.తన కార్యాలయం నుంచి సోమవారం ఒక ప్రకటనను విడుదల చేసారు.కాకినాడ – రాజమహేంద్రవరం నగరాల మధ్య ఉన్న ఏడీబీ రోడ్డు ఛిద్రమైపోయింది. గత అయిదేళ్ళల్లో ఈ రోడ్డు గురించి పట్టించుకోలేదు. పాడైపోయిన ఈ రోడ్డును బాగు చేస్తున్నారు. ఈ దశలో ఏడీబీ రోడ్డుపై చోటు చేసుకున్న ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను. కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన శ్రీ ఆరవ మణికంఠ, శ్రీ తోకాడ చరణ్ శనివారం రాత్రి ద్విచక్రవాహనంపై ఇళ్లకు వెళ్తున్నారు. బైక్ మీద వెళ్తున్న ఆ యువకులను వేగంగా వస్తున్న వాహనం ఢీ కొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ఆ యువకులు మృతి చెందారు. శ్రీ మణికంఠ, శ్రీ చరణ్ కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను.

కాకినాడ – రాజమహేంద్రవరం నగరాల మధ్య ప్రయాణానికి ఎంతో కీలకమైన రహదారి ఏడీబీ రోడ్డు. గత ప్రభుత్వం ఈ రోడ్డును విస్తరణ, పునర్నిర్మాణం గురించి పట్టించుకోలేదు. కనీస నిర్వహణ పనులు కూడా చేపట్టలేదు. సరైన విద్యుత్ దీపాలు కూడా లేవు. ఫలితంగా ప్రమాదాలు పెరిగాయి. అయిదు నియోజకవర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగపడే రోడ్డు ఇది. రెండు నగరాల మధ్య ప్రయాణాల కోసం ప్రజలు ప్రత్యామ్నాయ రోడ్ల మీద వెళ్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏడీబీ రోడ్డు పనులు చేపట్టింది. ఈ దశలో చోటు చేసుకున్న ప్రమాదం బాధాకరం.

ఈ ప్రమాదంలో మరణించిన యువకులు గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ వేడుక నుంచి తిరిగి ఇళ్లకు వెళ్తున్న సమయంలో దుర్మరణానికి గురయ్యారు. ఇళ్లకు సురక్షితంగా వెళ్ళండి అని ఆ వేడుకలో ఒకటికి రెండుసార్లు చెప్పడమైంది..జనసేన పార్టీ తరఫున మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తాము. ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందించే ఏర్పాట్లు చేయాలని నా కార్యాలయ అధికారులకు స్పష్టం చేశాను. ఇక నుంచి పిఠాపురం నియోజక వర్గ పర్యటనలకు ఏడీబీ రోడ్డు మీదుగానే రాకపోకలు సాగించాలని నిర్ణయించుకున్నాను.


**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**

(పూర్వపు) ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం : యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ,
అంథేరీ ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంథేరీ (ఈస్ట్), ముంబై-400093

NIWAS HOUSING FINANCE

**స్వాధీనతా ప్రకటన [నిబంధన 8(1) మరియు (2)]**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్టు (యాక్ట్) 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క (నిబంధన 3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను నెరవేర్చే నిమిత్తం ఇందులో పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి ఋణగ్రహీత(లు) నోటీస్‌లో పేర్కొన్న మొత్తాన్ని సదరు నోటీస్ స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీస్ జారీ చేసారు.
ఋణగ్రహీత(లు) ఇట్టి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి, దిగువ సంతకందారు NHFPL అధీకృత అధికారి అయినందున సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులను క్రింద పేర్కొనబడిన ప్రతీ ఆస్తి ఎదురుగా ఉన్న తేదీ స్వాధీనం చేసుకొన్నారని ఇందుమూలముగా నోటీస్ ఇవ్వబడమైనది.
చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క సబ్ సెక్షన్ (8) నియమాల ఏర్పాట్లు ఋణగ్రహీత దృష్టికి తీసుకురావడం ఏమనగా అందలి నిర్దేశితాలను అనుసరించి ఋణగ్రహీత లభ్యంగా గల సమయంలోగా తనఖా పెట్టబడిన ఆస్తులను తిరిగి పొందవచ్చును.
ప్రధానంగా ఋణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా తెలుపబడిన ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఒకవేళ అలా జరిపిన పక్షంలో NHFPL వారికి దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు వడ్డీ మరియు ఆపై ఇతర ఛార్జీలు మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

| ఋణ ఖాతా నంబరు | ఋణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేదీ | స్వాధీనతా స్టేటస్ |
|---|---|---|---|---|
| LNVIZLAP-08230034588 | 1. నవీన్ పట్నాల (ఋణగ్రహీత) 2. పట్నాల సత్యవతి (సహ-ఋణగ్రహీత) | రూ.842074/- (రూపాయలు ఎనిమిది లక్షల నలభై రెండు వేల డెభై నాలుగు మాత్రమే) తేదీ: 23-సెప్టెంబర్-2024 | 02-01-2025 | సింబాలిక్‌గా స్వాధీనం |

ఆస్తి కలిగి ఉన్నది : అనకాపల్లి మునిసిపాలిటీ-531001, అనకాపల్లి SRO, అనకాపల్లి గ్రామం, మంగళ వీధి, వార్డ్ నం.89, అస్సెట్ నం.6853/11, S.నం.864, ఇ.నం.9-8-24 ఆస్తి మొత్తం అదంతా.

| ఋణ ఖాతా నంబరు | ఋణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేదీ | స్వాధీనతా స్టేటస్ |
|---|---|---|---|---|
| LNANP0HL-04220024564 | 1. గోవింద గడి (ఋణగ్రహీత) 2. రాము గడి (సహ-ఋణగ్రహీత) 3. భాస్కర్ రావు గడి (సహ-ఋణగ్రహీత) | రూ.5,13,859/- (రూపాయలు ఐదు లక్షల పదమూడు వేల ఎనిమిది వందల యాభై తొమ్మిది మాత్రమే) తేదీ: 17-జులై-2024 | 02-01-2025 | సింబాలిక్‌గా స్వాధీనం |

ఆస్తి కలిగి ఉన్నది : విశాఖపట్నం జిల్లా-531050, చోడవరం SRO, రవికమతం మండలం, మారుపాక గ్రామం & పంచాయతీ, సర్వే నం.135/2, అస్సెట్ నం.241, మరియు ఇ.నం.2-72 కలిగి ఉన్న ఆస్తి మొత్తం అదంతా.

| ఋణ ఖాతా నంబరు | ఋణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేదీ | స్వాధీనతా స్టేటస్ |
|---|---|---|---|---|
| LNANPLAP-05230031319 | 1. లక్ష్మీరావు యల్లబిల్లి (ఋణగ్రహీత) 2. సత్యప్రసన్న యల్లబిల్లి (సహ-ఋణగ్రహీత) | రూ.6,39,365/- (రూపాయలు ఆరు లక్షల ముప్పై తొమ్మిది వేల మూడు వందల అరవై ఐదు మాత్రమే) తేదీ: 15-మే-2024 | 02-01-2025 | సింబాలిక్‌గా స్వాధీనం |

ఆస్తి కలిగి ఉన్నది : అనకాపల్లి జిల్లా-531036, చోడవరం సబ్-రిజిస్ట్రార్, చోడవరం గ్రామ పంచాయతీ యొక్క పరిధిలోని మరియు చోడవరం గ్రామం యొక్క చోడవరం నుంచి చీడికాడ రోడ్ వరకు S.నం.66-1 రోడ్ లీడ్స్ తూర్పు వైపు గ్రామకంఠం ద్వారా కవర్ అయిన వార్డ్ నం.16, బ్లాక్ నం.16, ఇందిరా కాలనీలో దుర్గాలమ్మ గోర్నా దగ్గర ఇ.నం.16-543 కలిగిన ఆస్తి మొత్తం అదంతా.

ప్రదేశం : విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్
తేదీ : 07.01.2025

సం/ అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

వార్త

కాలం డబ్బుతో సమానం అంటుంటారు. కాదు, అది అంతకంటే విలువైనదే. కాలం అంటే జీవితం.

-నెపోలియన్

# మంచుతెర!

ప్రపంచవ్యాప్తంగా ప్రధాన దేశాల్లో మంచుకురుస్తోంది. ఇండియాలోనేకాదు ఇప్పుడుఅమెరికాలోనూ భారీ మంచుతుఫాన్ ముప్పు పొంచి ఉంది. ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో భారీస్థాయిలో మంచుకురవడంతో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇలాంటి వాతావరణ పరిస్థితులరీత్యా ఈ దశాబ్దపు అతిపెద్ద మంచు తుఫానుగా అంచనా వేస్తున్నారు. ఇంతటి తీవ్రత మునుపెన్నడూ అమెరికా ప్రజలు అనుభవించలేదు. దాదాపు పదిహేనుకుపైగా రాష్ట్రాలలో, ఆరు కోట్ల మందిపై ప్రభావితం చూపుతుందని నేషనల్ వెదర్ సర్వీసు వెల్లడించింది. అమెరికాలో ఈ జనవరి తీవ్ర శీతల మాసంగా 'అక్యువెదర్' సంస్థ పేర్కొంది. పోలార్ వెర్టెక్స్ కారణంగా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడతాయని ముందే వాతావరణ హెచ్చరికలున్నందున ప్రజలను ఇంటి నుండి బయటకు రాకుండా ఆయా ప్రభుత్వాలు కట్టడి చేశాయి. ఇప్పటికే ఈ తీవ్రస్థాయిలో మంచుకురుస్తున్న యూరప్‌లో కూడా విమాన, రైళ్లరాకపోకలు స్తంభించాయి. జర్మనీ, బ్రిటన్‌లో హిమపాతం బీభత్సంగా కురుస్తోంది. ఆయా దేశాల్లో ఎన్నో ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రయాణాలు చేయరాదని ప్రభుత్వాలు ఆంక్షలు విధించే పరిస్థితి ఏర్పడింది. ఇంగ్లాండ్‌లో ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా ఎనిమిదో హెచ్చరిక జారీచేశారు. జర్మనీలో 'బ్లాక్ ఐస్' హెచ్చరికలు జారీ అయ్యాయి. దేశంలో క్రమంగా చలి గాలులు పెరుగుతున్నాయి. తాజాగా ఉత్తరాది రాష్ట్రాల్లో మంచుకురుస్తోంది. హిమాలయ పర్వత శ్రేణుల్లో ఆలయ గోపురాలతో సహాచెట్లు, చేమలు కూడా మంచు గడ్డలతో పేరుకుపోయాయి. కాశ్మీర్‌లోయలో కూడా అంతే. భారీ వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. ఉత్తరాదిన ఒకపక్క శీతల గాలులు, మరోపక్క మంచు పొగ జనజీవనాన్ని అతలాకుతలం చేస్తోంది. మంచు నిండిపోవడం వల్ల ముందు దారి కానరాక ఎక్కడికక్కడ వాహనాలు ఆగిపోయాయి. దీంతో పర్యాటకులు మంచులో చిక్కుకుపోయి గజగజలాడుతున్నారు. చలి మంటలు వేసుకున్నా ఎక్కడా ఉపశమనం కనిపించట్లేదు. కొండ ప్రాంతాల్లో జీరో కన్నా తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సురక్షి త ప్రాంతాల నుంచి ముందుకు కద లద్దని పర్యాటకులకు ప్రభుత్వాలు హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నాయి. పర్యాటకులు హిమపాతాన్ని వీక్షి ం చేందుకు ఆయా ప్రాంతాలకు తరలివెళ్తుంటారు. కొండ ప్రాంతాల్లో విపరీతమైన మంచు కురుస్తుందని హెచ్చరి కలు ఉన్నా పర్యాటకులు రావడం ఆగడం లేదు. చలి గాలిలో కాశ్మీరు సుందర దృశ్యాలు పర్యాటకులకు రమణీ యంగా కనిపిస్తుంటే, ఢిల్లీ నగరాన్ని ఆవహించిన పొగ మంచు ప్రాణాంతకంగా పరిణమిస్తోంది. ఆయా ప్రాంతా లను పొగమంచు తెల్లదుప్పటిలా కప్పేసింది. జమ్మూ కాశ్మీర్‌లో 270కిలోమీటరు హైవే పొడవునాభారీ హిమపాతం కారణంగా మూసివేశారు. కాశ్మీరు డాల్ సరస్సు ఇప్పటికే గడ్డకట్టుకునిపోయింది. పర్యాటకుల సంఖ్య బాగా తగ్గిపోయింది. జమ్ము కాశ్మీర్లో 40 రోజుల పాటు ఉండే చిల్లైకాలన్‌గా పేర్కొనే శీతాకాలంలోశ్రీనగర్ లో తొలినాడే రికార్డు స్థాయిలో కనిష్ఠ ఉష్ణోగ్రత మైనస్ 8.5 డిగ్రీల సెల్సియస్‌గా భారత వాతావరణ శాఖ నమోదు చేసింది. సరిగ్గా 50ఏళ్ల క్రితం1974 డిసెంబరు నెలలో శ్రీనగర్‌లో 10.3 డిగ్రీలు నమోదు అయ్యింది. అప్పట్లో పోల్చిచూస్తే ఇప్పుడు కాస్త నయమే. అందుచే తనే ఇక్కడి ప్రజలకు వాతావరణం మీద ఒక అవగాహన ఉంది. ఢిల్లీలో మంచుపొగ, కాలుష్యాల వల్ల నగరంలో కానీ, ఉత్తరాది ప్రాంతంలోకానీ ప్రజలకు ఇంట్లోంచి బయటికి వచ్చే పరిస్థితి లేదు. ఢిల్లీ విమానాశ్రయంలో దిగే విషయంలో విమానాల పైలట్లకు దారి కానరావడం లేదు. జీరో విజిబిలిటీ వలన టేక్ ఆఫ్, ల్యాండింగ్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా విమానాలు బయ లుదేరలేదు. దేశీయ, అంతర్జాతీయ విమానాల రాకపోక లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ రీత్యా ఢిల్లీలో స్కూళ్లన్నీ మూసివేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లపై ప్రభుత్వం నిషేధాలు విధించారు. ఇక ఢిల్లీ కాలుష్యం సంగతి సరేసరి! ఇక ఇండియాలో ఉత్తర భారతదేశమం తా దట్టమైన పొగమంచు కమ్మేయడం వలన ముందు దారి కానరాక రవాణా స్తంభించిపోయింది. ఢిల్లీ నుంచి అమృత్‌సర్, కోల్‌కత్తా, చండీగఢ్, లఖ్‌నవుకి వెళ్లాల్సిన 200కుపైగా విమానాలు ఆలస్యంగా బయలుదేరాయి. జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో మంచు రీత్యా పలు విమానాలు రద్దయ్యాయి. పాఠశాలలకు కళాశాలలకు సెలవులు ప్రకటించారు. తాజాగా తెలుగు రాష్ట్రాల్లో మంచు పరిస్థితి దాదాపు మంచు దుప్పటి కప్పుకున్నట్లే ఉంది. ఆదిలాబాద్ జిల్లా అర్లీ (టి)లో 5.9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. చలితీవ్రత ఒక్కసారిగా పెరిగిపోయి ఏజెన్సీ గ్రామాలు వణికిపోతున్నాయి. మరోవారం రోజులపాటు ఇక ఉష్ణోగ్రతలు కొనసాగే అవకాశాలు ఉన్నాయని వాతావరణ కేంద్ర హెచ్చరికలు ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఉదయం వేళ పొగమంచు కురిసే అవకాశం ఉంది. శీతల గాలుల ప్రభావంతో సాంక్రమిక వ్యాధులు పెచ్చుమీరే పరిస్థితులు కనపడుతున్నాయి. కొన్ని జిల్లాలలో సాధారణ ఉష్ణోగ్రతల కన్నా 2 నుంచి 4 డిగ్రీల ఉష్ణోగ్రతలు పడిపోయినందున ముందు జాగ్రత్తగా ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌లు జారీ చేశారు. చలిజ్వరాలు విస్తృతంగా సాగుతున్నందున ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల్ని అప్రమత్తం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రచారం చేయాలి. వైద్య ఆరోగ్య సౌకర్యాలు అందుబాటులో

మాట్లాడడానికి ముందు శ్రద్ధగా వినాలి. రాయడానికి ముందు బాగా ఆలోచించాలి.



ప్లినీ

లక్ష్యం మీద చూపించే శ్రద్ధ, దాన్ని సాధించే సాధనా విధానాల మీద కూడా చూపించినప్పుడే లక్ష్యసిద్ధి జరుగుతుంది.



అరిస్టాటిల్

# రాజ్యాంగ మౌలికతత్వానికి దూరమవుతున్నామా?

**'ఆలస్యం' అనే కారణంగా పిటిషన్‌లను కొట్టి వేయడం, న్యాయశీలతను పరిశీలించకపోవడం అనేది రాజ్యాంగ మౌలికతత్వాన్ని ప్రదర్శిస్తున్నదా? అనేది అత్యున్నత న్యాయస్థానం తేల్చాల్సి ఉన్నది. రాజేష్ కుమార్‌దారియా కేసులో వికలాంగుల కోటాను సమాంతరంగా భర్తీ చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ రిజర్వేషన్ కోటాను వర్టికల్‌గా భర్తీ చేయడాన్ని హైకోర్టు డివిజన్ బెంచ్‌లో సవాలు చేస్తూ వేసిన మరో పిటిషన్‌ను కూడా హైకోర్టు కొట్టివేయడం గమనార్హం. అట్లే పరీక్ష 'కీ' లో తప్పులు ఉన్ననూ నియామక ప్రక్రియను కొనసాగించవచ్చా? అనే విషయంలో కూడా అత్యున్నత న్యాయస్థానమే స్పష్టతను ఇచ్చి న్యాయవ్యవస్థ స్వతంత్రతను ఏకీకృత లక్షణాన్ని కాపాడవలసిన ఆవశ్యకత ఉన్నదని న్యాయ నిపుణులు కోరుతున్నారు.**

**భాస్కర్ యలకంటి**

తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్1 నోటిఫికేషన్ వెలువడ్డప్పటి నుండి వివాదాలు చుట్టుముడుతూనే ఉన్నాయి. నియామక ప్రక్రియలో భాగంగా జీవో 55కు బదులుగా తెచ్చిన కొత్త జీవో 29మీద దాఖలైన వివిధ కేసులను కొట్టివేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇటీవల ఇచ్చిన తీర్పు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పిటిషన్ల ఆలస్యంగా వేయడాన్ని తప్పుపడుతూ జస్టిస్ సుజోయ్ పాల్, జస్టిస్ జి.రాధారాణి ధర్మాసనం మొత్తంగా దాఖలైన ఏడు పిటిషన్లను కొట్టివేసింది. రూల్ ఆఫ్ రిజర్వేషన్ల ప్రిలిమ్స్‌లోనూ, మెయిన్స్‌లోనూ వర్తింపచేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ధర్మాసనం ఇరుపక్షాల వాదనలను పూర్తిస్థాయిలో విన్నతర్వాత 'ఆలస్యం' అయ్యిందనే కారణంతో అన్ని పిటిషన్లను కొట్టివేయడం విస్మయాన్ని కలిగించిందని పలువురు న్యాయకోవిదులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో 'ఆలస్యం' కారణంగా న్యాయ పరిశీలన చేయాలా?వద్దా? అనే సరికొత్త అంశం తెరపైకి వచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత 2022 లో తొలిసారిగా గ్రూప్1 నోటిఫికేషన్ విడుదల కావడం, ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించడం, అది కాస్త లీకేజీ కారణంగా రద్దవ్వడం, ఆ తర్వాత నిర్వహించిన రెండవ ప్రిలిమ్స్ సైతం నిబంధనలు పాటించలేదనే కారణంతో మళ్లీ అది రద్దు కావడం జరిగింది. తిరిగి ప్రిలిమ్స్ నిర్వహించమని కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ రాష్ట్రంలో కొత్తగా కొలువుతీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దుచేసి 2024 ఫిబ్రవరిలో మరో 60పోస్టులను అదనంగా కలిపి మొత్తం 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ విడుదలచేసింది. పాత నోటిఫికేషన్లోని జీవో 55స్థానంలో జీవో 29ను తీసుకురావడం జరిగింది. జీవో 55ద్వారా రిజర్వేషన్ల వారీగా 1:50 చొప్పున మెయిన్స్‌కు ఎంపిక జరగగా జీవో 29 ద్వారా మొత్తం పోస్టులకు 1:50 చొప్పున మెయిన్స్‌కు ఎంపిక చేస్తూఆయా రిజర్వేషన్లలో తక్కువగా ఉన్న అభ్యర్థులను అదనంగా తీసుకోవడం జరిగింది. ఓపెన్ కేటగిరిలో ఎంపికయిన రిజర్వేషన్ అభ్యర్థులను రిజర్వేషన్ కేటగిరీ కింద పరిగణించరాదని సౌరవ్ యాదవ్ కేసులో పేర్కొనగా, అన్ని స్థాయిలలో సామాజిక రిజర్వేషన్లు అమలుపరచాలని దీపేందర్ యాదవ్ కేసులో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. జీవో 29 సుప్రీంకోర్టు తీర్పులకు పూర్తిగా విరుద్ధంగాఉన్నదని పేర్కొంటూరాంబాబు అనే అభ్యర్థి హైకోర్టులో దాఖలుచేసిన పిటిషన్‌ను పరిశీలించి, క్షుణ్ణంగా ఇరువర్గాల వాదనలను విన్న తర్వాత కూడా తుది తీర్పులో 'న్యాయశీలత'ను వ్యక్తపరచకుండా 'ఆలస్యం'గా కోర్టును ఆశ్రయించారు అనే కారణంతో పిటిషన్లను కొట్టివేయడం జరిగింది. జీవో 29 విడుదల చేసినప్పుడు పబ్లిక్ డొమైన్‌లో పెట్టలేదని ప్రిలిమ్స్ ఫలితాలు వెలువడ్డ తర్వాతనే బహిర్గతం చేశారని, అప్పుడే దాని ప్రభావాన్ని అంచనా వేయగలిగామని, అప్పుడే న్యాయం కోసం కోర్టును ఆశ్రయించడం జరిగిందని అలాంటప్పుడు ఆలస్యమైనదని ఎలాభావిస్తామని పిటిషన్ తరపు న్యాయవాది వాదించిననూ దానిని పెద్దగా పరి గణలోకి తీసుకోకపోవడం గమనార్హం. పిటిషన్లు దాఖలైన సమయంలోనే ఆలస్యం అయినదా?లేదా? అనే విషయం సంబంధిత న్యాయమూర్తులకు తెలుసుకదా!



అలాంటప్పుడు ఇరుపక్షాల వాదనలు వినడం దేనికి? విన్న తర్వాత జీవో 29మీద నిర్ణయాన్ని వెలిబుచ్చకుండా తుది తీర్పులో 'ఆలస్యం' అనే మాట చేర్చి పిటిషన్‌లను కొట్టి వేయడంలో ఆంతర్యం ఏమిటని రాజ్యాంగ నిపుణులు సైతం ప్రశ్నిస్తున్నారు. ఆలస్యం అనేది రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ప్రతిబింబిస్తుందా! అనేది చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా 'ఆలస్యం'గా కోర్టులను ఆశ్రయించినంత మాత్రాన 'న్యాయ పరిశీలన'ను విస్మరించరాదని, ఆలస్యం అనే కారణంతో పిటీషన్‌ను కొట్టివేయరాదని జస్టిస్ దీపాంకర్ దత్త, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన సుప్రీంకోర్ట్ త్రిసభ్య ధర్మాసనం అంతకు ముందే తీర్పు వెలువరించింది. అంతేకాక రామ్ ఆథూర్ సింగ్ యాదవ్ వర్సెస్ ది స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ కేసులోనూ ప్రాథమిక హక్కులు, రాజ్యాంగం దృష్ట్యా'ఆలస్యం' 'ఉద్దేశ పూర్వక అలసత్వం' అనే కారణాలతో పిటిషన్లను కొట్టివే యరాదని డిసెంబర్ 4, 2024 న సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం తీర్పు వెలువరించింది. అంతకుముందు అశోక్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ కేసులోనూ, అభిమిత్ సిన్హా కేసులోనూ, మనీష్ కుమార్ షాహికేసులోనూ సుప్రీం కోర్టు ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈతీర్పులకు ఇటీవల తెలంగాణహైకోర్టు వెలువరించిన తీర్పు విరుద్ధంగా ఉన్నది. ఇలా విరుద్ధమైన తీర్పులు వెలువడిన నేపథ్యంలో తుదకు అత్యున్నత న్యాయస్థానం తీర్పే చెల్లుబాటు అవుతుందనేది రాజ్యాంగం తెలుపుతుంది. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పరిశీలనచేసి కిందిస్థాయి కోర్టులు తీర్పు ఇవ్వవలసిఉండేదని న్యాయకోవిదులు, రాజ్యాంగ నిపుణులు సైతం అభిప్రాయపడుతున్నారు. హైకోర్టులో చుక్కెదురైన అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి సిద్ధమవుతున్నారు. మరోపక్క 2011గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష 'కీ'లో దొర్లిన రెండుతప్పిదాల దృష్ట్యాఅప్పటికే మెయిన్స్ పరీక్షలు నిర్వహించబడి ఇంటర్వ్యూలు సైతం పూర్తి చేసుకుని సెలక్షన్ లిస్టు ప్రచురించిన తర్వాత కూడా జస్టిస్ జాస్తి చలమేశ్వర్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రక్రియను రద్దుచేస్తూ తిరిగి మెయిన్స్ పరీక్షలు నిర్వహించమని ఆదేశించింది. ఆ తీర్పులో 'కీ'లో తప్పిదాలు జరగడంవల్ల నియామక ప్రక్రియ సహేతుకంగా ఉండదని అభిప్రాయపడుతూ 'కీ'ని సరిచేసి మెయిన్స్ జాబితాను పునరుద్ధ రించి పరీక్షలు నిర్వహించమని పేర్కొంది. కానీ ఇటీవల జరిగిన గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష 'కీ' విషయంలో 14 తప్పులు దొర్లాయని అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించగా వాటిని ఏమాత్రం పరిశీలన చేయకుండా ఒకట్రెండు తప్పులు జరగడం సహజమని అంతమాత్రాన ప్రక్రియను ఆపలేమని ఆ పిటిషన్లను ఆదిలోనే కొట్టివేసింది. నియామక ప్రక్రియలో భాగంగా నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షలో దొర్లిన తప్పిదాల విషయంలో ఇలా విభిన్నమైన తీర్పులు వచ్చిన నేపథ్యంలో ఏదిసరైనదో వివరణ ఇవ్వాలని అటు అభ్యర్థులు, ఇటు సగటు పౌరులు మొరపెట్టుకుంటున్నారు. పైన పేర్కొన్నట్లు 'ఆలస్యం' అనే కారణంగా పిటిషన్‌లను కొట్టి వేయడం, న్యాయశీలతను పరిశీలించకపోవడం అనేది రాజ్యాంగ మౌలికతత్వాన్ని ప్రదర్శిస్తున్నదా?అనేది అత్యున్నత న్యాయస్థానం తేల్చాల్సి ఉన్నది. రాజేష్ కుమార్‌దారియా కేసులో వికలాంగుల కోటాను సమాంతరంగా భర్తీ చేయాలని సుప్రీంకోర్టుతీర్పు ఇచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ రిజర్వేషన్ కోటాను వర్టికల్‌గా భర్తీ చేయడాన్ని హైకోర్టు డివిజన్ బెంచ్‌లో సవాలు చేస్తూ వేసిన మరో పిటిషన్‌ను కూడా హైకోర్టు కొట్టివేయడం గమనార్హం. అట్లే పరీక్ష 'కీ' లో తప్పులు ఉన్ననూ నియామక ప్రక్రియను కొనసాగించవచ్చా? అనే విషయంలో కూడా అత్యున్నత న్యాయస్థానమే స్పష్టతను ఇచ్చి న్యాయవ్యవస్థ స్వతంత్రతను ఏకీకృత లక్షణాన్ని కాపాడవలసిన ఆవశ్యకత ఉన్నదని న్యాయ నిపుణులు కోరుతున్నారు. ●

# భారత్ ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీక కుంభమేళా

**రామ కిష్టయ్య సంగనభట్ల**

మహా కుంభమేళా భారతీయ ఆధ్యాత్మిక పరంపరకు ఒక నిలువుటద్దం. భారత దేశపు అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్స వం. ఇది సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సామాజిక ప్రాముఖ్యత కలిగిన మహాసమారోహం. కుంభమేళా గంగా నదీ తీరంలో జరిగే ప్రపంచంలోనే అతిపెద్ద మానవ సమూహం. 2025 లో జరగబోయే కుంభమేళా ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ (మునుపటి అలహాబాద్)లో 13 జనవరి 2025న ప్రారంభమై 26 ఫిబ్రవరి 2025తో ముగుస్తుంది. మహా కుంభ్ 2025 మేళాకు 400 మిలియన్ల మంది సందర్శకులు హాజరవుతారని అంచనా వేయబడింది. కుంభమేళా మూలాలను పురాణ కాలంవరకు అన్వేషించవచ్చు. హిందూ పురాణాల ప్రకారం, దేవతలు అసురులు అమృతాన్ని పొందేందుకు కలిసి సముద్ర మథనాన్ని నిర్వహించారు. అమృతపు కుంభం (పాత్ర)నుండి నాలుగు బిందువులు భూమిపై నాలుగుప్రదేశాల్లో పడ్డాయి. హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్, ప్రయాగ్‌రాజ్. ఈ నాలుగు ప్రదేశాలూ కుంభమేళా జరిగే పవిత్ర క్షేత్రాలుగా స్థిరపడ్డాయి. ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి ఈ మహామేళా జరగడం ఆధ్యాత్మిక, ఖగోళశాస్త్రపరమైన విశేషాలు కలిగివున్నది. ఖగోళ సంఘటనలు, గ్రహాలసంచారాలు కుంభమేళా తేదీలను నిర్ణయిస్తాయి. 2025 మేళా ముఖ్యమైన తేదీలు జనవరి 13 పూర్ణిమ సందర్భంగా, మొదటి రాజ స్నానం జరుగుతుంది. జనవరి 14 మకర సంక్రాంతి, జనవరి 29 మౌని అమావాస్య, ఫిబ్రవరి 03 బసంత్ పంచమి, ఫిబ్రవరి 12మాఘ పూర్ణిమ, ఫిబ్రవరి 26 మహా శివరాత్రి. ముఖ్యంగా గంగా, యమునా, సరస్వతి నదుల సంగమంలో స్నానం చేయడం అత్యంత పవిత్రంగా భావిస్తారు. ఇది పాప విమోచనకు దోహదపడు తుందని, మోక్షాన్ని ప్రసాదిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. ఇండియాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సాధువులు, నాగసాధువులు, ఆధ్యాత్మిక గురువులు ఈ మహాసమా రోహంలో పాల్గొంటారు. ఈ సాధువులు తమ ఆధ్యాత్మిక సాధనను ప్రదర్శించడం, భక్తులకు ఉపదేశాలు ఇవ్వడం ప్రత్యేక ఆకర్షణ. పండితులు, ఆధ్యాత్మిక గురువులు వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలపై ఆసక్తికర



మైన చర్చలు నిర్వహిస్తారు. ఈ చర్చలు భక్తులకు జ్ఞానం ప్రసాదిస్తాయి. ఈఉత్సవంలో సంగీతం, నృత్యం, నాటకాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఇది భారతీయ సంస్కృతిని ప్రపంచానికి తెలియజేయడంలో ముఖ్య పాత్రపోషిస్తుంది. 2025లో కుంభమేళా విశిష్టంగా గమనించ బడుతోంది. జ్యోతిష్య శాస్త్ర ప్రకారం, ఈ మేళా సమయంలో గ్రహస్థితులు తిథుల ప్రత్యేకత మహోన్నతమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తాయి. లక్షలాది భక్తులకు తాత్కాలిక నివాసాలు, భోజన వసతులు ఏర్పాటుచేయడం జరుగుతుంది. వైద్యసహాయం కోసం ప్రత్యేక ఆరోగ్యకేంద్రాలు ఏర్పాటుచేస్తున్నారు. భక్తుల రాకపోకల సౌకర్యార్థం రవాణా సేవలు మెరుగుపరుస్తున్నారు. భద్రత కోసం ప్రత్యేక పోలీసుబలగాలు, సీసీటీవీ కెమెరాలు, విపత్తు నిర్వహణ బృందాలు అందుబాటులో ఉంటాయి. ఈసారి కుంభమేళాలో డిజిటల్ టెక్నాలజీకి పెద్ద ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రత్యేక మొబైల్ యాప్‌లు, వెబ్‌సైట్‌లు ద్వారా సమాచారాన్ని అందిస్తున్నారు. భక్తులు తమ అవసరాలను ముందుగాప్లాన్ చేసుకునేలా టికెట్ సిస్టమ్ అమలుచేస్తున్నారు. కుంభమేళా విదేశీపర్యాటకులను కూడా ఆకర్షిస్తోంది. ఈ మహోత్సవం భారతీయ ఆధ్యాత్మికతను ప్రపంచానికి తెలియజేసే వేదికగానిలుస్తోంది. కుంభమేళా సమయంలో చుట్టుపక్కల వ్యాపారాలు, హోటళ్లు, పర్యాటక సేవలు ఫలవంతం అవుతాయి. ఇది స్థానిక ఆర్థికవ్యవస్థను ప్రోత్సహిస్తుంది. కుంభమేళా వివిధజాతులు, భాషలు, ప్రాంతాలవారిని ఒకే వేదికపైకి తీసుకువస్తుంది. ఇది భారతీయ సమాజం ఐక్యతను ప్రతిబింబిస్తుంది. ఈసారి కుంభమేళాలో పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడం, నదీజలాల శుభ్రతను మెరుగుపరచడం వంటిచర్యలు చేపడుతున్నారు. మహాకుంభమేళా 2025 భారతదేశ ఆధ్యాత్మిక సంపదను ప్రతిబింబించే అద్భుతమైన ఉత్సవం. ఇది కేవలంహిందువుల ఉత్సవమేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్నఆధ్యాత్మిక ప్రియులను ఆకర్షించే వేదిక. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేసే ఈఉత్సవంలో పాల్గొనడం ప్రతిఒక్కరి జీవితానుభవాన్ని మరింత భక్తితోనింపుతుంది. 'కుంభమేళా భారతదేశపు ఆధ్యాత్మికత, ఐక్యత, విశ్వభావనల ప్రతీక. మహాకుంభమేళా భారతీయ ఆధ్యాత్మికతనుప్రపంచానికి చాటి చెబుతుంది. ●

# మార్కెటింగ్ వ్యవస్థలో ధరల నియంత్రణ అవసరం


**డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు**

పారిశ్రామికవేత్తలు వ్యాపార కార్పొరేట్లుగా అంతర్జాతీయ మార్కెట్లు వారివే జాతీయ మార్కెట్లు వారివే. ఇప్పుడు మనదేశంలో స్థానిక మార్కెట్లు కూడా వారికే అన్నట్లుగా కేంద్ర ప్రభుత్వం రూపకల్పన చేస్తున్నది. స్థానిక మార్కెట్లంటే సంతలు. ఇవి ప్రజల సాంప్రదాయ మార్కెట్లు. అంటే స్థానిక అవసరాల కోసం స్థానిక వస్తు ఉత్పత్తిని స్థానిక ప్రజల అవసరాల కోసం తయారుచేసి సమీపంగా ఉండే టౌన్లో చుట్టుపక్కల పల్లెలవారు వారానికి ఒక్కసారి టౌన్‌కు వచ్చి వారి వ్యవసాయ ఉత్పత్తులను అమ్మి వచ్చిన ఆదాయంతో తమకు కావలసిన ఆహార పదార్థాలు ఇతర వస్తువులు కొనుక్కోవడం శతాబ్దాలుగా జరుగుతున్న మన సంస్కృతి వారసత్వం. స్థానిక అవసరాల రీత్యా అతి తక్కువ ధరలతో స్థానిక వస్తుఉత్పత్తులను అమ్ముకోవడం ఇది ఆన్లైన్ వ్యాపారం కాదు. ధరల్లో హెచ్చుతగ్గులుండవచ్చును. వాటి నియంత్రణ కోసం కార్పొరేట్లో అవసరంలేదు. అలాంటి మార్కెట్లు కార్పొరేట్లకు అప్పగించడం సమంజసమా? ప్రపంచ మార్కెట్ను శాసించుతున్న కార్పొరేట్లకు పేదప్రజల సంతలు(మార్కెట్లు) కూడా వదలకుండా ఆధునీకీకరణ పేరుతో కార్పొరేట్లకు అప్పగించడం ఏ తరహా ఆర్థిక రాజకీయనీతి ?పల్లెవాసుల సంస్కృతులను మరిచి వారు వారానికి ఒకసారి దగ్గరలో ఉన్న టౌన్‌కు వచ్చి తమ పండ్లు కూరగాయలు పాలు ఆకు కూరలో అమ్ముకొని తద్వారా వచ్చిన ఆదాయంతో ఆ టౌన్ లో తమకు కావలసిన వాటిని కొనుక్కొని జీవనం సాగించడం ఆనవాహితీ. అలా వారం వారం సంతల వ్యాపారం సన్నకారు చిన్నకారు రైతులకు రైతు కూలీలకు జీవనాన్ని అలా కొనసాగిస్తూ బ్రతికేస్తున్నారు. అలాంటి సంతలను కూడా కార్పొరేట్లకు అప్పగించడం గ్రామీణ స్వయం పోషకత్వాన్ని దెబ్బతీయటమే. అర్థశాస్త్రంలో సాంప్రదాయ ఆర్థిక శాస్త్రవేత్తలు 19 శతాబ్దం ప్రారంభంలోనే ఒకే వస్తువు ఒకే ధర ఒకే మార్కెట్ అని దీనినే సంపూర్ణమైన పోటీ ఉన్న మార్కెట్ అని సప్లై, డిమాండ్‌లు సమానమవుతాయని సంపూర్ణ ఉద్యోగితకూడా సాధించబడుతుందని నమ్మినారు. అలా ఎన్నడు జరగలేదు. ఆ తర్వాత మార్కెట్లన్నీ అసంపూర్ణమైనవే. ఏకీకృత మార్కెట్లు ఎక్కడ ఏర్పడలేదు. పూర్తిగా విఫలమైనాయి. ఈ ఆర్థిక సిద్ధాంతాలను పాలకులు పరిగణలోకి తీసుకోకుండా భారతదేశంలోని వేలాది సంతలను ప్రైవేటు రంగంలోకి తీసుకొచ్చి ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి)మోడల్ ద్వారా కార్పొరేట్ల వశం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుంది. ఇప్పుడు రాష్ట్రాలకు పంపిన జాతీయ ఏకీకృత మార్కెట్ విధానం ప్రకారం గ్రామీణ మార్కెట్లను ఆధునిక వ్యవసాయ కేంద్రాలుగా



మలచాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. దీని లక్ష్యం మార్కెట్లకు మౌలిక వసతులు రైతుల ఆదాయాన్ని పెంచడమేనని చెప్పబడుతున్న ఈ ప్రతిపాదన వెనుక గ్రామీణ ప్రజలజీవన విధానం దెబ్బతీసే కుట్రపూరిత పథకం దాగిఉంది. రైతులు చిన్న వ్యాపారులు, సంతలు ద్వారా తమ ఉత్పత్తి చేసిన పూలు, పాలు, పండ్లు కూరగాయలు ఆకు కూర గ్రామీణ పిండి వంటలు చిరుతిండ్లు చేతి వృత్తి ఆధారిత వస్తువులు గ్రామీణ పట్టణ నగర ప్రాంతంలోని వినియోగదారులకు వారంలో రోజుకు ఒక వీధిలో నేరుగా విక్రయిస్తారు. కానీ నేడు కేంద్ర ప్రభుత్వం ఈ సంతలను ప్రైవేటు రంగంలోకి తీసుకొచ్చి ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి) మాడల్ ద్వారా కార్పొరేట్ల వశం చేయడానికి పూనుకుంది. ఇందుకు గ్రామీణ మార్కెట్లో మౌలిక వసతులు లేవని ధరల నిర్ధారణ వ్యవస్థ ఏకీకృతంలేదని పేర్కొంది. కానీ ఇదేజరిగితే గ్రామీణ ప్రజల ఆర్థికవ్యవస్థను కార్పొరేట్ ఆధీనంలోకి నెట్టివేయడమేతప్ప మరొకటికాదు. మార్కెట్లోకి కార్పొరేట్ల రంగప్రవేశం వల్ల పెద్దఎత్తున స్థానిక చిన్న వ్యాపారులు రైతులు తమ ఉపాధిని కోల్పోయే ప్రమాదంఉంది. ఇప్పటివరకు సంప్రదాయంగా అడవుల్లో సేకరించిన ఉత్పత్తులను సంతల్లో అమ్మడం ద్వారా గిరిజనులు తమ జీవితాన్ని సాగిస్తున్నారు. అయితే ఇకపై యూజర్ చార్జీలు లైసెన్స్ ఫీజులు భారంతో ఈ గిరిజన సమూహాలు మరింతగా దెబ్బతింటాయి. ఇప్పటికే వినియోగదారులు కార్పొరేట్ సంస్థల కబంధహస్తాల్లో చిక్కి అధిక ధరలకు బలవుతున్నారు. ఈ కార్పొరేట్ వ్యవస్థ గ్రామీణ స్థాయిలోకి చేరితే కోట్లాదిమందికి ఉపాధిపోతుంది. అంతేకాకుండా నిత్యవసర వస్తువుల ధరలు పెరగడం ఈ వస్తువుల ధరలో కార్పొరేట్ కబంధహస్తాల్లో ఉండడం జరుగుతుంది. తద్వారా గిరిజనులు గ్రామీణులస్వయంపోషకత్వం పోతుంది. స్థానిక సంతల ప్రైవేటీకరణ వలన స్థానిక ప్రజల జీవన విధానం దెబ్బతింటుంది. ఈ విధానం వలన స్థానిక అభివృద్ధికన్నా కార్పొరేట్ల ప్రయోజనాలకు ప్రాముఖ్యత ఉంటుంది. గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న అసలు సమస్యలైనా అధికధరల నియంత్రణ, సాంకేతిక మద్దతు మధ్యవర్తుల దోపిడీ నివారణవంటి అంశాలను ప్రభుత్వాలు పట్టించుకోవు. గ్రామీణ మార్కెటింగ్ వ్యవస్థలో ధరల నియంత్రణ లేదు. మధ్యవర్తుల దోపిడీ ఎక్కువగా ఉన్నది. దీనిని నివారించేందుకు సాంకేతిక నైపుణ్యాన్ని ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దీనికితోడు గ్రామీణ మార్కెటింగ్ వ్యవస్థనుకార్పొరేట్ల చేతికిస్తే గ్రామీణ జీవితాన్ని అస్తవ్యస్తం చేసినట్లు అవుతుంది. సంతలను అభివృద్ధిచేసి గ్రామీణ ప్రజలహక్కులను కాపాడే దిశగా చర్యలు తీసుకోవాలి. సంతలు కేవలం ఆర్థిక కేంద్రాలు కాదు అవి గ్రామీణ సాంస్కృతిక సామాజిక జీవనానికి చిహ్నాలు. వాటిని కార్పొరేట్ ఆధీనంలోకి తీసుకెళితే ఈ సంప్రదాయాలను కోల్పోవాల్సి వస్తుంది. అందుకే ప్రభుత్వం ఈ విధానాన్ని పునః పరిశీలించి స్థానిక ప్రజల హక్కులను గ్రామీణ జీవితాన్ని కాపాడే దిశగా పనిచేయాలి. ప్రజాస్వామ్యంలో ఆర్థిక విధానాలు కొంతమంది బడా కార్పొరేట్ల లాభాల కోసం కాదు. సమాజంలోని ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ●

# ప్రజావాక్కు



### ప్రత్యేక రైళ్లు నడపాలి

సంక్రాంతి, దసరా పండుగల్లో హైద్రాబాద్‌నుండి ఆంధ్ర ప్రాంతాలకు రైళ్లలో ప్రయాణించే వారికి ఎప్పుడూ ప్రాణ సంకటమే. జనరల్ కంపార్ట్మెంట్లు అన్నీ నిండిపోయి, జనాలు స్లీపర్ కోచ్‌లలో ఎక్కుతున్నారు. మధ్యనున్న దారిలోనూ, టాయిలెట్ల ముందులోపల కూడా నిండి పోవడమేకాక అర్ధరాత్రి దాటాక మధ్యదారులలో పడుకుంటున్నారు. అదీకాక బెర్తులమీద కొచ్చికూర్చుంటున్నారు. ఎ.సి. మూడవ తరగతిలోకి కూడా వచ్చి చేరుతున్నారు. టికెట్ ఎగ్జామినర్లు కంట్రోల్ చేయలేని స్థితి ఏర్పడుతోంది. వాష్‌రూమ్‌కు వెళ్లాలనికొంచెం దారివ్వమని ఆడవారు సిగ్గు విడిచిఅడిగినా వారు కదలరు. ప్రతీసారీ ఇదేతంతు. సందట్లో సడేమియా లాగ జేబుదొంగలు బెడద మరొకటి. సంక్రాంతికి రైళ్లన్నీఫుల్. సౌకర్యాలు మాత్రం నిల్.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### అవినీతి ఛాయలు!

రాష్ట్రంలో మంత్రుల పేషీల్లోనే అవినీతి ఆరోపణల కథనాలు పత్రికల్లో వస్తున్నాయి. గత ప్రభుత్వం పూర్తిగా అవినీతిలోకూరుకుపోయి ప్రజాతిరస్కారానికి గురయింది. మరి కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం పై ఆరు నెలల్లోనే అవినీతి ఆరోపణలు రావడం ప్రజా తీర్పును అవహేళన చేయడమే! అవినీతి విషయంలో ముఖ్యమంత్రి ఉదాసీనంగాఉంటే ప్రజావిశ్వాసాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు వైకాపా నేతలను కూటమి పక్షాలు కండువాలు కప్పి నేర్చుకుంటున్న వైనం ప్రజల్లో కూటమి పక్షాలపై వ్యతిరేకత పెంచుతుంది! ఈ పోకడలకు తెర దించకపోతే మట్టి కరవడం ఖాయం!

- జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

### జీవనది గోదావరిని పరిరక్షించాలి

జీవనదిగోదావరిని కాలుష్యం నుండి పరిరక్షించాలి. నదీ జలాలు కలుషితం కాకుండా గోదావరి నదిజలాలు కాలుష్య నివారణ కాకుండా ప్లాస్టిక్‌అస్థికలను నిమజ్జనం అంతే కాకుండా సబ్బులతో షాంపూలతోవ్యర్థపదార్థాలతో ప్రజలకు అసౌకర్యం కల్పించిన వారు ఇస్తున్నారు కలుషితమై గోదావరి నది జలాలు కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజలు జీవనధులను కాపాడాలి.

-సింగు లక్ష్మీనారాయణ చింతకుంట, కొత్తపల్లి, కరీంనగర్

### నిర్వాసితులకు ఉపాధి మార్గం చూపండి!

కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు దాదాపు వెయ్యి కోట్ల రూపాయల పరిహారం వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం అభినందనీయం. పోలవరం పల్లెల్లో సంక్రాంతి శోభ సంతరించుకుంది అనడంలో అతిశయోక్తి లేదు. అలాగే నిర్వాసితులకు తగు శిక్షణఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పించాలి. గత వైకాపా ప్రభుత్వం పరిహారం ఇవ్వకపోగా, అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు నా దగ్గర ప్రింటింగ్ మెషీన్ లేదని చేతులెత్తేశారు? పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి నిర్మాణం శరవేగంగా పూర్తి చేయాలి. అప్పుడే కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేయడానికి వెసులుబాటు

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### హాస్టల్లో అరాచకాలు

మొన్న సిఎంఆర్ హాస్టల్‌లో విద్యార్థినుల వాష్‌రూమ్లో కెమెరాలు ఏర్పాటు చేసిన ఘటన కలకలం రేపింది. దాని మీద ఇంకా ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలియదు. నిన్న మహబూబ్ నగర్ జిల్లాలో అటువంటి మరో సంఘటన జరిగింది. ఇది ముమ్మాటికీ దారుణం. మహిళల మాన ప్రాణాలను కాపాడే విధంగా ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకుంటున్నామన్నమళ్లీ ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడం విచారకరం. కాలేజీలు కూడా భద్రతా ఏర్పాట్లు గట్టిగాచేయడం లేదని ఈరెండు సంఘటనలూ తెలియ చేస్తున్నాయి. కాలేజీలకు ఫీజుల మీద ఉన్న యావ విద్యార్థినుల మాన ప్రాణాల పై లేవా? రేపు మరొకరు ఇదేవిధంగా కాలేజీలోకి ప్రవేశించి వారిని ఏదైనా చేసినా పట్టించుకునే స్థితిలో లేదు యాజమాన్యం. కావునా ఇకనైనా ప్రభుత్వం ఈ కాలేజీలపై గట్టి చర్యలు తీసుకోవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికిందరాబాద్

### మీడియాపై నియంత్రణ అవసరం

రానురాను మీడియా, ఇన్స్టాగ్రాములు, అర్థంపర్థం లేని డిబెట్లు, చిల్లర అతి జుగుప్సా కరమైన పోస్టులతో మనుషుల కర్ణాలు, కళ్లు ఎంత కలుషితం అవుతున్నాయో. నాయకులు, సినిమా వాళ్లు నోరులు అదుపుతప్పి మాట్లాడడం దానికి ప్రతిస్పందనల పోస్టులు, ఇదే అదనుగా ప్రతీ టీవీ ఛానల్‌లో డిబెట్లు ముందు ఆ దౌర్భాగ్య సంఘటనల పనికిమాలిన ఎనాలిసిస్‌లు డిబేట్లు ఆఖరికి పాల్గొన్న ప్రముఖులు వారి ఉనికినే మరిచి తిట్లు ఆ తరువాత ముదిరితే ముష్టి యుద్ధాలు. ప్రభుత్వాలు ఇప్పటికైనా మీడియను వాడుకొనక కఠినమైన చర్యలు తీసుకోవాలి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

7-1Pg5.qxd:7-1Pg5.qxd 1/1/02 6:01 AM Page 1



# ప్రసంగించకుండానే అసెంబ్లీనుంచి గవర్నర్ వాకౌట్!

## తమిళనాడులో పెరుగుతున్న గవర్నర్ వర్సెస్ స్టాలిన్ సర్కార్ అంతరాలు



**చెన్నై,జనవరి 6:** తమిళనాడు అసెంబ్లీలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సభ్యుల తీరుపై గవర్నర్ ఆగ్రహంతో వాకౌట్ చేసారు. ఉభయ సభలనుద్దేశించి అసెంబ్లీలో గవర్నర్ ఆర్ఎన్ రవి ప్రసంగించకుండానే సభనుంచి వెళ్లిపోయారు. కొత్త సంవత్సరంలో తొలిసారి జరిగిన అసెంబ్లీ సమావేశాలనుద్దేశించి గవర్నర్ ఉభయ సభల నుద్దేశించి ప్రసంగించాల్సి ఉంది. జాతీయ గీతాన్ని అవమానించారని, రాజ్యాంగాన్ని కించ పరిచారని పేర్కొంటూ గవర్నర్ అసెంబ్లీనుంచి వెళ్లిపోయారు. సమావేశాలు ఉదయం 9.29 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వ అధికార గీతాన్ని ఆలపించాల్సి ఉంది. వెనువెంటనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సభ వెల్‌లోకి వచ్చి ఈ అంశాన్ని లేవనెత్తారు. అదే క్రమంలో ఎఐఎడిఎంకె ఎమ్మెల్యేలు కూడా సభలోకి దూసుకువచ్చి నిరసన నినాదాలు చేసారు. అంతే కాకుండా బ్యాడ్జిలు చేతపట్టుకుని నిరసన తెలిపారు. ఈక్రమంలో గవర్నర్ స్పందిస్తూ సభలో తనకు ఎలాంటివి వినిపించడంలేదని, ఈతరుణంలో ఇక్కడ తానుండటం అనవసరమని పేర్కొంటూ అసెంబ్లీ నుంచి 9.32 గంటలకే వెళ్లిపోయారు. గవర్నర్ వెళ్లిపోయిన తర్వాత స్పీకర్ ఎం అప్పావు గవర్నర్ ప్రసంగం తమిళ వెర్షన్‌ను చదివి వినిపించారు. వాస్తవానికి ఈప్రసంగాన్ని రాష్ట్రప్రభుత్వమే రూపొందిస్తుంది. ఆ తర్వాత సభనుంచి ఎఐఎడిఎంకె ఎమ్మెల్యేలు మొత్తం ఒకేసారి వెళ్లిపోయారు. బిజెపి, పిఎంకె, కాంగ్రెస్ సభ్యులు కూడా వేరువేరు అంశాలపై వాకౌట్‌లు చేసారు. భారత రాజ్యాంగం, మన జాతీయ గీతం మరోసారి అవమానానికి గురయ్యాయని జాతీయ గీతాన్ని గౌరవించడం అనేది ప్రథమ కర్తవ్యమని రాజ్యాంగాన్ని సైతం గౌరవించాల్సిందేనని రాజ్‌భవన్ ప్రకటన విడుదలచేసింది. గవర్నర్ వచ్చిన వెంటనే తమిళ గీతాన్ని మాత్రమే ఆలపించారని ముందు జాతీయ గీతం ఆలపించాల్సి ఉండగా తమిళగీతం ఆలపించారని అన్నారు. ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్, స్పీకర్ అప్పావులు జాతీయ గీతం ఆలపించేటట్లు చూడాలనికోరారు. వారి తిరస్కరణతోనే గవర్నర్ సభనుంచి తీవ్ర ఆందోళనతో వాకౌట్ చేసినట్లు తెలుస్తోంది. తమిళనాడు అసెంబ్లీలోని నిబంధనలప్రకారం రాష్ట్ర ప్రభుత్వ అధికారిక గీతాన్ని ముందు ఆలపించి సభను ప్రారంభిస్తారు. అసెంబ్లీ ముగిసేరోజున జాతీయ గీతం ఆలపించడం సాంప్రదాయంగా వస్తోంది. అయితే ఈ సంఘటన గవర్నర్, తమిళనాడు ప్రభుత్వానికి మధ్య ఉన్న అంతరాలను మరింతగా పెంచిందని పార్టీల నాయకులు పేర్కొంటున్నారు.స్పీకర్ అప్పావు గవర్నర్ ప్రసంగాన్ని చదివిన తర్వాత జలవనరుల మంత్రి దురైమురుగన్ కొన్ని అంశాలను సభలో వివరించారు. కొన్ని రాష్ట్రాల్లో అయితే గవర్నర్‌ప్రసంగం కూడా ఉండదని అయినా తాము గవర్నర్ సాంప్రదాయాన్ని కొనసాగించామని అన్నారు. 2023 జనవరి 9నాటి సంఘటనలను దురైమురుగన్ గుర్తుచేస్తూ గవర్నర్ ఆమోదించిన ప్రసంగంనుంచి కాకుండా కొన్ని భాగాలను చదవకుండా ప్రసంగించారని గుర్తుచేసారు. ఈ ఏడాది కూడా గవర్నర్ ప్రసంగించకుండానే సభనుంచి వెళ్లిపోయారని గుర్తుచేసారు. గవర్నర్ చర్యలను మంత్రి దురైమురుగన్ ఖండించారు. గత ఏడాది పూర్తి వివరణ ఇచ్చిన తర్వాత కూడా గవర్నర్ మళ్లీ అదే అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రసంగించేందుకు నిరాకరించారని అన్నారు. కేవలం గవర్నర్ ఆమోదించిన ప్రసంగాన్ని మాత్రమే సభలో చదివేలా తీర్మానించాలంటూ సభలో దురైమురుగన్ తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టారు. ఈ తీర్మానం మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది.

# బిదూరి వ్యాఖ్యలపై కన్నీరు పెట్టిన సిఎం అతిశి



**న్యూఢిల్లీ, జనవరి 6:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి అతిశి నియోజకవర్గం కల్కాజీ నుంచి పోటీచేస్తున్న బిజెపి అభ్యర్థి రమేష్ బిదూరి చేసిన వ్యాఖ్యలపై ఆప్ ముఖ్యమంత్రి అతిశి మొర్లేనా కన్నీటి పర్యంతమయ్యారు. బిజెపినేతల కుటిల రాజకీయాలు ఏస్థాయిలో ఉన్నాయో తెలుస్తోందన్నారు. గడచిన పదేళ్లుగా ఎంపిగా కొనసాగిన రమేష్ కల్కాజి నియోజకవర్గానికి ఏంచేసాడో చెప్పాలని ఆమె డిమాండ్ చేసారు. ఆయన చేపట్టిన పనులను చూపించి ఓట్లు అడగాలని నా తండ్రిని దూషించి ఓట్లు లబ్దిపొందాలనుకోవడం భ్రమ మాత్ర మేనన్నారు. రమేష్ వ్యాఖ్యలపై స్పందించిన అతిశి మహిళలపట్ల బిజెపినేతల వైఖరి ఏమిటో తెలియజేస్తోందన్నారు. రమేష్ బిదూరి తన ప్రచారంలో అతిశి తన ఇంటిపేరును మర్లేనా నుంచి సింగ్‌కు మార్చేసుకుందని ఎద్దేవా చేసారు. కొంతకాలం క్రితమే తన ఇంటిపేరును అతిశి వదులుకున్నారు. ఈ మర్లేనా తన ఇంటిపేరును సింగ్‌గా మార్చుకుని ఆ తర్వాత మళ్లీ మార్చేసుకుందని అన్నారు. కేజ్రీవాల్ అయితే కాంగ్రెస్‌తో వెళ్లే ప్రసక్తిలేదని తన పిల్లలమీద ప్రమాణంచేసాడని, మరోపక్క మర్లేనా తండ్రులను మార్చేస్తోందని, గతంలో ఆమె మర్లేనాగా ఉందని, ఇపుడు ఆమె సింగ్ అయిందని ఇదీ వారి వ్యక్తిత్వం అని రమేష్ బిదూరి విమర్శలు చేసారు. అంతేకాకుండా అతిశి మర్లేనా కుటుంబం అఫ్జల్‌గురుకు విధించిన మరణశిక్షపై క్షమాభిక్ష ప్రసాదించాలని పిటిషన్ వేసారని, అనేక మంది భారతీయ సైనికుల మృతికి కారణమైన ఉగ్రవాదికి క్షమాభిక్ష పెట్టాలని కోరిన వ్యక్తుల కుటుంబ ప్రతినిధి నేడు ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్నారన్నారు. ఢిల్లీప్రజలు ఇపుడు ఎవరికి ఓటు వేయాలో వారే నిర్ణయించుకోవాలన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. తనను గెలిపిస్తే నియోజకవర్గంలో రోడ్లను ప్రియాంక గాంధీ బుగ్గల్లా మెరిపిస్తానని చెప్పారు. అంతేకాకుండా తానుచేసిన వ్యాఖ్యలను సమర్థించుకుంటూ గతంలో లాలూప్రసాద్ యాదవ్ హేమమాలిని నుద్దేశించి చేయలేదా అంటూ ఎదురు ప్రశ్నలు వేసారు. ఎవరైనా తన వ్యాఖ్యలకు నొచ్చుకుని ఉంటే విచారం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. రమేష్ బిదూరి వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం యువజన కాంగ్రెస్ కార్య కర్తలు పెద్ద సంఖ్యలో బిదూరి నివాసం వద్దకు చేరి నిరసన ప్రదర్శన చేసారు. బిదూరి నేమ్‌ప్లేట్‌పై నల్లటి రంగును పోసారు. ప్లకార్డులతో పెద్ద పెట్టున నిరసన నినాదాలు చేసారు.

గతంలో బిఎస్‌పి ఎంపి డానిష్ ఆలీపైనా ఇదే విధంగా వ్యాఖ్యలు చేసి వివాదాస్పదుడయ్యారు. ఒక పార్లమెంటు సభ్యుడికి ఈ వైఖరి తగదని అన్ని పార్టీలనుంచి భారీ విమర్శలు వచ్చాయి.

# పిల్లల్ని హత్యచేసి దంపతుల ఆత్మహత్య

## బెంగళూరులో ఐటి భార్యాభర్తల విషాద ఉదంతం



**బెంగళూరు, జనవరి 6:** ఐటి హబ్‌లో పని చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దంపతులు తమ ఇద్దరు పిల్లలను చంపి ఆ తర్వాత వారుసైతం ఆత్మహత్యచేసుకున్న దారుణ సంఘటన నగరంలో వెలుగులోకి వచ్చింది. సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌పరిధిలో ఈసంఘటన జరిగింది. 38 ఏళ్ల అనూప్‌సాఫ్ట్‌వేర్ నిపుణుడుగా పనిచేస్తున్నారు. యుపికి చెందిన అనూప్ తన 35 ఏళ్ల రాఖీ ఇద్దరు పిల్లలు అనుప్రియ, ప్రియాంశలతో బెంగలూరులోనే ఉంటున్నారు. ఏంజరిగిందో ఏమోకానీ మొత్తం కుటుంబం అంతరించిపోయినట్లు తెలుస్తోంది. ఇంటికి వచ్చే పనిమనిషి ఈ ఉదంతంచూసి పోలీసులకు సమాచారం ఇచ్చింది. వారి పెద్దకుమార్తె అనుప్రియ దివ్యాంగురాలు కావడంతో వారికి ప్రత్యేక అవసరాలు తీర్చాల్సి వస్తోంది. ఒకప్రైవేటు కంపెనీలో అనూప్ సాఫ్ట్‌వేర్ కన్సల్టెంట్‌గాపనిచేస్తున్నాడు. శనివారం రాత్రి వరకూ అన్ని పరిస్థితులు సజావుగానే ఉన్నాయని, దంపతులిద్దరూ సంతోషంగానే ఉన్నారని పనిమనిషి చెప్పింది. ఆత్మహత్యలు రెండూ కూడా సోమవారం ఉదయం ఇంటి పనికోసం వచ్చిన పనిమనిషి తలుపులు తట్టినా స్పందన రాకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చింది. కుమార్తె పరిస్థితికి వారు తీవ్ర ఆందోళన మానసిక వత్తిడికి గురయి ఈనిర్ణయానికి వచ్చారని భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ముందు వారి పిల్లలకు విషం ఇచ్చి ఆ తర్వాత వారిద్దరూ కూడా ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కుటుంబానికి ముగ్గురు పనిమనుషులున్నారు. అనూప్ వారిని సోమవారం ఉదయాన్నే రావాలని కూడా కోరారు. పాండిచ్చేరికి వెళ్లాలని త్వరగా రావాలని చెప్పినట్లు సమాచారం. సిబ్బంది వారి ప్రయాణంకోసం ప్యాకింగ్ కూడా చేసారు. ముగ్గురిలో ఇద్దరిని వంటకోసం ఏర్పాటు చేసుకోగా మరొకరిని పిల్లల బాగోగులకోసం నియమించారు. ప్రతి ఒక్కరికీ 15వేల వంతున జీతాలు చెల్లిస్తున్నారు. వారి కుటుంబం ఆర్థికంగా ఎంతోమెరుగ్గా ఉండటంతో ఎలాంటి ఆర్థిక బాధలు కూడా లేవు. గత ఏడాది ఆగస్టులో కూడా ఇలాంటి సంఘటనే జరిగింది. 31 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తన భార్యనుఇద్దరు కుమార్తెలను చంపివేసి తానుసైతం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కడుగోడి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. మృతిచెందిన టెక్కీని వీరార్జున విజయ్‌గా గుర్తించారు. ఆతడు ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చాడు. తన భార్య హైమావతిని ఇద్దరు పసికందులను చంపి తాను ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇదే బెంగళూరులో మరొక 24 ఏళ్ల టెక్కీ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హీలియం గ్యాస్‌ను పీల్చి ఆత్మహత్యచేసుకున్నట్లు తేలింది. ఎక్కువగా బెంగళూరు ఐటి హబ్‌లోనే ఈ ఆత్మహత్యలు వెలుగులోకి వస్తున్నాయి. మానసిక ఒత్తిడి, ఆర్థికబాధలు కొంత అయినప్పటికీ ఉద్రేకపూరితమైన నిర్ణయాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు పోలీసులు భావిస్తున్నారు.



## ముస్సోరిలో ముఖ్యమంత్రి సతీసమేతంగా పర్యటన!

**డెహ్రాడూన్, జనవరి 6:** పర్యాటకరాష్ట్రంగా భాసిల్లుతున్న ఉత్తరాఖండ్‌లో వివిధ ప్రాంతాలనుంచి వస్తున్న పర్యాటకులకు అందుతున్న సౌకర్యాలగురించి వాకబుచేసి వారికి అనుగుణంగా వసతులు తీర్చిదిద్దే లక్ష్యంతో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కరసింగ్ దామి స్వయంగా రంగంలోకి దిగారు. ఇందుకోసం సకుటుంబసపరివారంగా ఆయన ఉత్తరాఖండ్‌లోని ముస్సోరీలోని అనేక ప్రాంతాలను పర్యటించారు. భార్యగీత, కుమారులు దివాకర్,ప్రభాకర్‌లతో కలిసి ఆయన ఝూరిపాని వద్దకు కాలినడకన వెళ్లి మొత్తంపరిస్థితులను పరిశీలించారు. క్షేత్రస్థాయి పరిస్థితులు తెలుసుకోవడం ముందు మనకు ఎంతో అవసరమని అందువల్లనే పర్యాటకులు, పాదచారులకు ఎదురవుతున్న సమస్యలను తెలుసుకునేందుకే తాము ఈ పర్యటన చేస్తున్నట్లు సీఎం ధామి వెల్లడించారు. అంతేకాకుండా సమాచార శాఖ డైరెక్టర్‌జనరల్ బన్సీ దర్‌తివారిని కూడా తక్షణ చర్యలుచేపట్టాలని ఆదేశించారు. ప్రకృతిసుందరప్రాంతం కావడంతో ఉత్తరాఖండ్‌కు పర్యాటకుల తాకిడి ఎక్కువగానే ఉంటుంది. అక్కడి నివాసితులతోపాటు పర్యాటకుల సమస్యలను కూడా తెలుసుకుని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకునేందుకు ముఖ్యమంత్రి పర్యటన దోహదంచేసిందని సమాచార శాఖ డైరెక్టర్‌జనరల్ తెలిపారు. అంతేకాకుండా ముస్సోరి పర్యటనలోనే సీఎం ధామి అక్కడకు వస్తున్నపర్యాటకులతో స్వయంగా ముచ్చటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నేను పుష్కరసింగ్‌ధామి అని ఈ రాష్ట్రప్రజలకు ముఖ్యసేవకుడినని పరిచయం చేసుకున్నారు. ఈప్రకృతి సౌందర్యాలను పర్యాటకులకు మరింతచేరువచేసేవిదంగా ముస్సోరి డెహ్రాడూన్ అభివృద్ధి ప్రాధికారసంస్థ చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. ట్రెక్కింగ్ మార్గం కూడా ఆధునీకరించాలని ఆదేశించారు. ప్రాథమిక సౌకర్యాలయిన సీటింగ్ ప్రాంతాలు, ఆహారం, శీతలపానీయలు, రెస్ట్‌రూమ్‌లు వంటివికూడా ఏర్పాటుచేయాలని ఉన్నవాటిని ఆధునీకరించాలని కోరారు. దేశవిదేశాలనుంచి వచ్చే పర్యాటకులకు అనువైన వాతావరణం కల్పించాలని ఆయన కోరారు.

# తూర్పు సముద్రంలోకి ఉత్తర కొరియా క్షిపణుల ప్రయోగం



**సియోల్, జనవరి 6:** ఉభయ కొరియా దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రికత్తలతో వారి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. దీనికితోడు ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ తన చర్యలతో దక్షిణ కొరియాను కవ్విస్తున్నారు. ప్రస్తుతం దక్షిణ కొరియాలో రాజకీయ గందరగోళం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడి పరిస్థితులు తెలుసుకోవడానికి అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు. ఈ సమయంలో ఉత్తర కొరియా తూర్పు సముద్రంలోకి బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించినట్లు దక్షిణ కొరియా పేర్కొంది.

2025లోనూ ఉత్తర కొరియా ఆయుధ పరీక్షలను కొనసాగిస్తోందని ద సౌత్ జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ తెలిపారు. అయితే ఎన్ని క్షిపణులు ప్రయోగించింది, అవి ఎంత దూరం వెళ్లింది మాత్రం స్పష్టంగా వెల్లడించలేదు. దేశంలో తలెత్తిన రాజకీయ సంక్షోభం, ఉత్తర కొరియా నుంచి అణుముప్పు, ఇతర అంశాలపై ఆంటోని బ్లింకెన్‌తో దక్షిణ కొరియా చర్చిస్తున్న సమయంలో క్షిపణి ప్రయోగాలు జరగడం గమనార్హం. ఈ ప్రయోగాలను జపాన్ కూడా ధ్రువీకరించింది.

ఉభయ కొరియా దేశాల మధ్య ఎన్నో యేళ్లుగా ఉద్రికత్తలు కొనసాగుతున్నాయి. గతేడాది బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం, వరుసగా పాంగ్యాంగ్ క్షిపణి పరీక్షలు చేయడం, చెత్త బెలూన్లు పంపడం వంటి కిమ్ కవ్వింపు చర్యలతో రెండు కొరియా దేశాల మధ్య సంబంధాలు పూర్తిగా దిగజారాయి.

# ప్రశాంత్‌కిశోర్ దీక్ష భగ్నం

### అంబులెన్స్‌లో తరలించిన పోలీసులు
### బెయిల్ బాండ్ తిరస్కరించిన పీకే
### 14రోజులు జ్యుడిషియల్ కస్టడీకి తరలింపు



**పాట్నా, జనవరి 6:** బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ జన్‌సు రాజ్‌పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్‌కిశోర్ ఆమరణ నిరాహారదీక్షను పోలీసులు భగ్నంచేసారు. ఆయన్ను సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు పాట్నా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే పాట్నాలోని గాంధీ మైదాన్‌నుంచి పీకేను బలవంతంగా అంబులెన్స్‌లో ఎక్కించి ఎయిమ్స్‌కు తరలించారు. కాగా దీక్షాశిబిరం నుంచి ప్రశాంత్‌కిశోర్‌ను నిరాహారదీక్ష స్థలంనుంచి వెళ్లేందుకు నిరాకరించడంతో బలవంతంగా తరలిస్తుండగా ఆతని మద్దతుదారులు అడ్డుకునేప్రయత్నం చేసారు. వారు వందేమాతరం నినాదాలు చేస్తుండగానే ప్రశాంత్‌కిశోర్‌ను పాట్నా పోలీసులు తీసుకెళ్లారు. అంతకుముందు ప్రశాంత్‌కిశోర్ సహా ఆతని 150 మంది మద్దతుదారులపై పాట్నాపోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. చట్టవిరుద్ధమైన ఆందోళనగా చెప్పారు. పాట్నా హైకోర్టు ఆదేశాల ప్రకారం గర్దానిబాగ్‌లోని నిర్దేశిత స్థలంలో కాకుండా వేరే ప్రదేశంలో ధర్నాను అనుమతించకూడదని తెల్చిచెప్పింది. కానీ ప్రశాంత్‌కిశోర్ గాంధీ మైదాన్‌లో నిరసనకు దిగడంతో అరెస్టు చేయాలని ఆదేశాలు జారీచేసింది. పాట్నా రూరల్‌పోలీస్ స్టేషన్‌కు ప్రశాంత్‌కిశోర్‌ను తరలించారు. అక్కడినుంచి ఎస్కార్టుగా ఆయన్ను చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. కిశోర్‌కు బెయిల్ మంజూరుచేసిన మేజిస్ట్రేట్ మళ్లీ ఇలాంటివి పునరావృతం కాకూడదని హెచ్చరించారు. అంతేకాకుండా 25 వేల రూపాయలు పూచీకత్తు సమర్పించాలని ఆదేశించారు. అయితే ప్రశాంత్‌కిశోర్ బెయిల్ బాండ్‌ను తిరస్కరించారు. దీనితో ఆయన్ను 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. న్యాయమూర్తి ఆదేశాలతో పాట్నా పోలీసులు కిశోర్‌ను నగరంలోని బ్యూర్ సెంట్రల్ జైలుకు తరలించారు.

కాగా డిసెంబరు 13న బిపిఎస్‌సి నిర్వహించిన ప్రిలిమినరీ పోటీపరీక్షను రద్దు చేయాలనే డిమాండ్‌తో అభ్యర్థులు గత 20 రోజులుగా ఆందోళన చేస్తున్నారు. వారికి మద్దతుగా జన్‌సురాజ్ చీఫ్ పికే జనవరి2వ తేదీ నుంచి ఆమరణ దీక్షచేపట్టారు. నిషేధిత ఉత్తర్వులను ప్రశాంత్‌కిశోర్ ఉల్లంగించారని ఆయనపై పోలీసులు కేసులునమోదుచేసారు. పదేపదే జిల్లాయంత్రాంగం విజ్ఞప్తిచేసినా ఆమరణదీక్షకు ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా ప్రారంభించారని అధికారులు వెల్లడించారు. అలాగే కోర్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ జైలు ఆవరణలో కూడా తాను నిరాహారదీక్షను కొనసాగిస్తానని, ఆతర్వాతపరిస్థితులకు తాను భయపడనని పికే అన్నారు. నా ఆందోళన శాంతియుతంగా జరుగుతోందని, నేనేమీ తప్పులు చేయలేదని శాంతియుత ధర్నాలు, నిరవధిక దీక్షలుచేయడం అనేది మా హక్కని ఆయన అన్నారు. పోలీసుల వైఖరి అనుచితంగా ఉందని, మెడికల్ చకప్‌కు తాను నిరాకరించానని, కోర్టుకువెల్లేముందు ఫతుహా కమ్యూనిటీ ఆసుపత్రిలో తనకు వైద్యపరీక్షలు చేయాలనిచూసారన్నారు. బిపిఎస్‌సి పరీక్షలు రద్దుచేసేంతవరకూ తాను ఆందోళన కొనసాగిస్తానని అన్నారు. బీహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వంపైనే మాపోరాటం అంతా అని ఆయన అన్నారు. కాగా 4.83 లక్షలమంది అభ్యర్థులు 70వ కంబైన్డ్ పోటీపరీక్షకు హాజరయ్యారు. బీహార్ వ్యాప్తంగా 922 కేంద్రాల్లో ఈపరీక్షనిర్వహించారు. అభ్యర్థులు మాత్రం ఈపరీక్షను రద్దు చేయాలని, ప్రశ్నాపత్రం లీక్‌చేసారని, అనేక అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఆందోళన కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే.

# బంగ్లాదేశ్ మాజీ పిఎం హాసీనాపై రెండో అరెస్టు వారెంట్



**ఢాకా, జనవరి 6:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హాసీనాపై ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ (ఐసిటి) సోమవారం మరో వారెంట్ జారీ చేసింది. ఆమెతోపాటు మరో 12 మంది పేర్లను కూడా దీనిలో చేర్చింది. దేశంలో పలువురి అదృశ్యాలు, హత్యలకు సంబంధించి ఈ వారెంట్ జారీ అయింది. వారిని కోర్టు ఎదుట ప్రవేశపెట్టడానికి ఫిబ్రవరి 12వ తేదీ వరకు గడువు విధించింది. హాసీనా రక్షణ సలహాదారు మేజర్ జనరల్ (రిటైర్డ్) తారిక్ అహ్మద్ సిద్ధిఖీ, మాజీ ఐజి జెనజీర్ అహ్మద్, మాజీ నేషనల్ టెలికమ్యూనికేషన్ మానిటరింగ్ సెంటర్ డిజి జియావుల్ అహ్సాన్ వీరిలో ఉన్నారు. హాసీనా భారత్‌కు వెళ్లిపోయిన నాటి నుంచి ఆమెపై జారీ అయిన రెండో వారెంట్ ఇది. తాజాగా వారెంట్ జారీ చేసిన ఐసిటి తర్వాత ఇంటర్‌పోల్ సాయం కూడా కోరింది. హాసీనాపై తొలి వారెంట్ గతేడాది అక్టోబరులో జారీ అయింది. దీనిలో ఆమెతోపాటు 45 మందిని నిందితులుగా చేర్చారు. నాడు నవంబరు 18 నాటికి తమ ఎదుట హాజరుపర్చాలని ఆదేశాలు జారీ చేశారు. కానీ, అవి అమలు కాలేదు.

విద్యార్థి ఉద్యమం ముగిసిన తర్వాత కొత్తగా ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం ఓ హామీ ఇచ్చింది. ఉద్యమంలో ఆందోళనకారుల ప్రాణాలు తీసిన వారిని ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ ఎదుట హాజరుపరుస్తామని పేర్కొంది హాసీనా దేశం వీడిన తర్వాత హింస చెలరేగడంతో బంగ్లాదేశ్‌లో దాదాపు 230 మంది ప్రాణాలు కోల్పోయారు. జూలై మధ్యలో విద్యార్థి ఉద్యమం ప్రారంభం నుంచి చూస్తే దాదాపు 600 మంది ప్రాణాలు కోల్పోయారు.


### ఇతర దేశాల రాజకీయాల్లో ఎలాన్ మస్క్ జోక్యం

# నార్వే ప్రధానమంత్రి జోనాస్ తీవ్ర ఆక్షేపణ



**ఓస్లో, జనవరి 6:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ వివిధ దేశాల రాజకీయాల గురించి తన అభిప్రాయాలు తెలియజేస్తుంటారు. ఇటీవల జరిగిన అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయంతో కీలక పాత్ర పోషించారు. తాజాగా బ్రిటన్ రాజకీయాల వైపు దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో నార్వే ప్రధాని జోనాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ప్రపంచ కుబేరుడు, ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ అమెరికా బయటి దేశాల రాజకీయాల్లో జోక్యం చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. తన సామాజిక మాధ్యమాన్ని విస్తృతంగా వినియోగించుకునే సౌలభ్యం మస్క్‌కు ఉంది. ఆయన దగ్గర ఆర్థిక వనరులు భారీ స్థాయిలో ఉన్నాయి. అలాంటి వ్యక్తి ఇతర దేశాల అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడం మంచి పరిణామం కాదు' అని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నార్వే రాజకీయాల్లో మస్క్ జోక్యం చేసుకునే పరిస్థితి ఉంటే.. అన్ని పక్షాలకు చెందిన నాయకులంతా కలిసికట్టుగా ఆయన ప్రయత్నాలకు దూరంగా ఉండాలన్నారు. ఇటీవల కాలంలో మస్క్ బ్రిటన్ రాజకీయాల గురించి ఎక్కువగా స్పందిస్తున్నారు. అక్కడి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ విపక్షం రీఫామ్ యుకెకు మద్దతు తెలుపుతున్నారు. ఆ పార్టీకి భారీగా విరాళం ఇచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఆ పార్టీ నేతగా ఎవరు ఉండాలో కూడా తాజాగా మస్క్ పోస్టు పెట్టారు. రిఫామ్‌యుకెను నడిపించే సామర్థ్యం లేనందున నైజెల్ ఫరేజ్ ఆ పదవి నుంచి దిగిపోవాలని, జైలులో ఉన్న బ్రిటిష్ ఆందోళనకారుడు టామీ రాబిన్‌సన్‌కు తాను మద్దతు ఇస్తున్నట్లు పేర్కొన్నాడు.

# పాక్‌లో బెలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఆత్మాహుతి దాడి 47 మంది మృతి



**బెలూచిస్థాన్, జనవరి 6:** పాకిస్థాన్ సైన్యంపై బలోచ్ లిబరేషన్ ఆర్మీ భారీ ఆత్మాహుతి దాడికి పాల్పడింది. ఈ ఘటనలోనలుగురు సైనికులే మరణించారని ఇస్లామాబాద్‌చెపుతుంటే బిఎల్యే మాత్రం 47 మంది సైనికులను మట్టుబెట్టామని ప్రకటించింది. మరో 30 మంది తీవ్రంగా గాయపడినట్లు వెల్లడించింది. ఇప్పటికే ఈ దాడికి సంబంధించిన విడియోలు, చిత్రాలు ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యాయి. బలోచిస్తాన్‌లోని తుర్బత్‌వద్ద నుంచి పాక్‌సైనిక కాన్వాయ్ బిఎల్యేలోని మాజిద్‌బ్రిగేడ్‌కు చెందిన ఆత్మాహుతి దళ యూనిట్ నిర్వహించినట్లుప్రకటించింది. బిఎల్యేప్రతినిది జైనాద్ బోలచ్ మాట్లాడుతూ బెహ్మన్ ఏరియా తుర్బత్‌కు 8 కిలోమీటం దూరంలో సాయంత్రం 5.45 గంటలకు ఈ దాడి జరిగిందని వెల్లడించారు. ఐదు బస్సులతోపాటు ఏడు సైనిక వాహనాలతో వస్తున్న కాన్వాయ్‌పై దాడిచేసినట్లు జైనాద్ వెల్లడించారు. ఈ వాహనాలు కరాచీనుంచి తుర్బత్‌లోని ఫ్రాంటియర్‌కోర్ ప్రధాన కార్యాలయానికి వెళుతున్నాయని చెప్పారు. సైన్యంలోని వివిధ విభాగాలయిన ఎంఐ 309, ఎఫ్‌సి 117, ఎఫ్‌సి ఎస్ఐయు ఎఫ్‌సి 326 వింగ్, ఎఫ్‌సి 81 వింగ్, రిటైర్డ్ ఆర్మీ కెప్టెన్‌ప్రస్తుతపోలీస్ అధికారి జోహైబ్ మొహసిన్‌లు ఉన్నారు.ఈ దాడిలో బస్సు పూర్తిగా ధ్వంసం అయింది. ఇతర వాహనాలుకూడా పాక్షికంగా దెబ్బతిన్నట్లు వెల్లడించింది. ఒక సైనిక వాహనం కూడా పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపింది. ఇక తమ ఇంటెలిజెన్స్ వింగ్ అయిన జిరాబ్ సమన్వయంచేయడంతో ఈ దాడిచేయగలిగామన్నారు. తమ దళానికి చెందిన బహర్ అలీ ఈ ఆత్మాహుతి దాడిచేసినట్లు ప్రకటించారు. ఆతడు 2017లో బిఎల్యేలో చేరగా 2022నుంచి మాజిద్ బ్రిగేడ్‌కోసం పనిచేస్తున్నట్లు వెల్లడించింది. స్థానిక రవాణాచేసే వ్యాపారులు పాక్‌సైన్యానికి ఎలాంటి వాహనాలు అందించినా వాటిని దహనంచేస్తామని ప్రకటించారు. తాముప ఆక్‌సైన్యం ప్రభుత్వ ఏజెంట్లకు బలోచిస్తాన్ హైవేలను రక్షణేలేకుండా మార్చేస్తామని చెప్పారు.

## రాజీనామా దిశగా ట్రూడో!

### సొంతపార్టీలోనే పెరుగుతున్న అసమ్మతి



**టొరంటో, జనవరి 6:** కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడోపై దేశవ్యాప్తంగా ప్రజల్లో వ్యతిరేకత పెరిగిపోవడంతో లిబరల్‌పార్టీ ఎన్నికల్లో గెలిచే అవకాశాలు గణనీయంగా తగ్గిపోయాయి. దీనితో పార్టీ అద్యక్షపదవికి రాజీనామాచేయాలని జస్టిన్ ట్రూడో భావిస్తున్నారని ఆదేశ అంతర్జాతీయ పత్రికలు విశ్లేషిస్తున్నాయి. ఇప్పటికే కన్సర్వేటివ్‌పార్టీ నేత పియర్రె పెయిలీవ్రే ప్రజాభిప్రాయ సర్వేల్లోట్రూడో కంటే చాలా ముందున్న సంగతి తెలిసిందే. ఇక పార్టీ పదవికి ట్రూడో తన రాజీనామాను ఎప్పుడు ప్రకటిస్తారనే అంశం కచ్చితంగా తెలియదని లిబరల్ నేతలు చెపుతున్నారు. పార్టీ కాకస్ మీటింగ్‌కు ముందే ఈప్రకటన రావచ్చన్న బలమైన అంచనాలున్నాయి. అయితేప్రధాని పదవికి రాజీనామాచేస్తారా లేదా కొత్తనేత ఎంపిక జరిగేవరకూ కొనసాగుతారా అనేది స్పష్టం కావడం లేదు. కొందరు నాయకులు కూడా ట్రూడోతో భేటీ అయ్యారు. తాను పార్టీకి రాజీనామా చేయకపోతే ఎంపీలే కాకస్ మీటింగ్‌లో తనను సాగనంపే అవకాశం ఉందని ఆయన బలంగా నమ్ముతున్నారు.

# ఇరు రాష్ట్రాల సరిహద్దు వివాదంలో మృతదేహం

**న్యూఢిల్లీ, జనవరి 6:** పోలీసుల నిర్వాకం వల్ల రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి మృతదేహం కొన్ని గంటలపాటు రోడ్డుపైనే ఉన్న హృదయవిదారక ఘటన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ సరిహద్దు ప్రాంతంలో చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన ప్రకారం రాహుల్ అహిర్వార్ అనే వ్యక్తి ఉపాధికోసం ఢిల్లీకి బయలుదేరి వెళుతుండగా మధ్యప్రదేశ్‌లోని హర్పాల్‌పూర్ పోలీసుస్టేషన్ పరిధిలో ఓ వాహనం ఢీకొని చనిపోయాడు. దీన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి వచ్చిన ఉత్తరప్రదేశ్ పోలీసులు ప్రమాదాన్ని పరిశీలించి ఇది మధ్యప్రదేశ్ పరిధిలోకి వస్తుందని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ప్రమాదం జరిగిన ప్రాంతం ఉత్తరప్రదేశ్‌లోని మహోబ్‌కాంత్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందని మధ్యప్రదేశ్ పోలీసులు కూడా అక్కడి నుంచి వెళ్లిపోయారు. పోలీసుల తీరుతో ఆగ్రహించిన స్థానికులు రోడ్డుని దిగ్బంధించి ఆందోళన చేపట్టారు. పోలీసులపై ఉన్నతాధికారులు కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎట్టకేలకు నాలుగు గంటల తర్వాత ఘటనా స్థలానికి తిరిగి వచ్చిన మధ్యప్రదేశ్ పోలీసులు మృతదేహాన్ని శవపరీక్షకు తరలించారు.

07-01pg6exHMNWJQEP.qxd:07-01pg6exHMNWJQEP.qxd 1/1/02 6:43 AM Page 1



# సమర్థవంతంగా శాప్ విధులు ప్రణాళికాబద్ధంగా క్రీడల అభివృద్ధి

## శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు



క్రీడాశాఖాధికారులతో శాప్ ఛైర్మన్ సమావేశం

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:**సమర్థవంతంగా శాప్ విధులు నిర్వహిసూ్త ప్రణాళికాబద్ధంగా క్రీడల అభివృద్ధి చేస్తామని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు స్పష్టం చేసారు. సోమవారం శాప్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్లో శాప్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా శాప్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడాభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. ఆయా జిల్లాల్లో శాప్, ఖేలో ఇండియా, కేంద్రప్రభుత్వ నిధులతో చేపడుతున్న మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాలు, క్రీడావికాస కేంద్రాలు, స్పోర్ట్స్ ఎరీనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. క్రీడాభివృద్ధి పనులకు సంబంధించి పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి నివేదించాలన్నారు. డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీలపై దృష్టి సారించాలని, ఆయా జిల్లాల్లో జరుగుతున్న పనుల విషయంలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్స్, ఖేలో ఇండియా గేమ్స్, ఏషియన్ గేమ్స్ నిర్వహించే విధంగా ఆయా జిల్లాల్లో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించడం మనందరి బాధ్యతని గుర్తుచేశారు. ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడం, అంతర్జాతీయస్థాయి క్రీడాకారులను తయారు చేయడమే సీఎం చంద్రబాబునాయుడు గారి ఆశయమన్నారు. సీఎం ఆశయాలకు అనుగుణంగా సమష్టి కృషితో పనిచేయాలని ఆయన సూచించారు. క్రీడాకారుల భవిష్యత్తే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, దానికి అనుగుణంగా క్రీడా సంఘాలు, శాప్ అధికార యంత్రాంగం సమన్వయం చేసుకుని క్రీడాకారులకు అన్ని విధాలుగా తోడ్పాటునందించాలన్నారు.

# ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై సమగ్ర వివరాలను అందించాలి

## - అధికారులను కోరిన ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా



**ఒంగోలు, ప్రభాతవార్త** :ఎస్సీ ఉపకులాల వారీగా సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితిగతులపై ఖచ్చితమైన గణాంతకాలతో సమగ్ర వివరాలను అందించాలని ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమీషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా అధికారులను కోరారు. ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా ఏకసభ్య కమీషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో జిల్లాకు సంబంధించి ఎస్సీలలోని ఉపకులాల వారీగా జనాభా, వారి స్థితిగతులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జిల్లాలోని ఎస్సీ ప్రజల గణాంకాలను ఏకసభ్య కమీషన్ ఛైర్మన్‌కు వివరిసూ్త, పూర్వపు ప్రకాశం జిల్లాలో మొత్తం 56 మండలాలు ఉన్నాయని, అందులో ప్రస్తుత ప్రకాశం జిల్లాలో 38 మండలాలు, బాపట్ల జిల్లాలో 13 మండలాలు మరియు నెల్లూరు జిల్లాలో 5 మండలాలు ఉన్నాయని వివరించారు. 2011 జనాభా గణన ఆధారంగా పూర్వపు ప్రకాశం జిల్లాలో జనాభా మొత్తం 33,97,448 కాగా, అందులో ఎస్సీ జనాభా మొత్తం 7,87,861 ఉన్నారని వివరించారు. అందులో పురుషులు 3,97,242, స్త్రీలు 3,90,619 ఉన్నారు. ఎస్సీ అక్షరాస్యత జనాభా మొత్తం 4,10,946 కాగా, అందులో పురుషులు 2,40,551, స్త్రీలు 1,70,395 ఉన్నారన్నారు. ఎస్సీ అక్షరాస్యత శాతం మొత్తం 59.75శాతం కాగా, అందులో పురుషుల శాతం 69.50శాతం, స్త్రీల శాతం 49.86 శాతంగా ఉందని జిల్లా కలెక్టర్ వివరించారు. ఏకసభ్య కమీషన్ పర్యటనను పురస్కరించుకుని జిల్లా అధికారుల నుండి సేకరించిన సమాచారం ప్రకారం ఉద్యోగులలో ఎస్సీలోని అన్ని ఉప కులాలు కలిపి మొత్తం 36,669 మంది ఉన్నారని, అందులో మాలకులములో 21,739, మాదిగ కులములో 14,770 మరియు ఇతర ఉపకులాలు 160 మంది ఉన్నారని వివరించారు. రాజకీయంగా మున్సిపాలిటీలలో మాల కులంలో 23 మంది, మాదిగ కులంలో 13 మంది వివిధ పదవులలో ఉన్నారని, అలాగే పంచాయతీలలో మాల కులములో 1,386 మంది, మాదిగ కులములో 1,867మంది, ఇతర ఉప కులాల్లో 5 మంది వివిధ పదవులలో ఉన్నారని జిల్లా కలెక్టర్, కమీషన్‌కు వివరించారు. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ప్రభుత్వం ఎస్సీ ఉప కులాల సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులపై అధ్యయనానికి ఏర్పాటు చేసిందన్నారు.

# విద్యుత్‌ఛార్జీల ప్రతిపాదనలపై నేటి నుండి ప్రజాభిప్రాయసేకరణ

**తిరుపతి,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఎస్‌పిడిసిఎల్)2025-26 ఆర్థిక సంవత్సరానికి సమర్పించిన విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై జనవరి 7నుండి 10వరకు నాలుగురోజులు ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని ఎస్‌పిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణా మండలి (ఏపిఈఆర్‌సి)బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని జనవరి 7,8,,10తేదీల్లో పలుచోట్ల నిర్వహిస్తుందన్నారు. జనవరి 7,8తేదీల్లో రెండురోజులు విజయవాడలోని ఎ కన్వేన్షన్ సెంటర్‌లో, 10వతేదీ కర్నూలులోని రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి కార్యాలయంలో ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. ఈ మూడురోజుల్లో ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నేరుగా, మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4.30గంటల వరకు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా వినియోగదారులు, అభ్యంతరదారులు తమ సూచనలు, అభ్యంతరాలను వెల్లడించవచ్చని తెలిపారు. ఏపిఇఆర్‌సి ఛైర్మన్ ఇన్‌ఛార్జి ఠాకూర్ రామ్‌సింగ్ ఆద్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం ద్వారా అభ్యంతర దారులు తమకు సమీపంలోని విద్యుత్ సర్కిల్ కార్యాలయాల నుండిగానీ, డివిజనల్ కార్యాలయాల నుండి టారిఫ్ ప్రతిపాదనలపై అభిప్రాయాలను తెలియజేయవచ్చని తెలిపారు. వినియోగదారుల తమ మొబైల్/ట్యాబ్, ల్యాప్టాప్, డెస్క్‌టాప్‌లలో హెచ్‌టిటిపిఎస్://ఎలివీవెంట్స్.కామ్/ఏపిఇఆర్‌సి పబ్లిక్‌హియరింగ్ లింక్ ద్వారా ఈ కార్యక్రమం ప్రత్యక్షప్రసారాన్ని వీక్షించవచ్చన్నారు.

# రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదలీకి సమాయత్తమవుతున్న ప్రభుత్వం

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఉపాధ్యాయుల బదిలీకి చర్యలు చేపట్టేందుకు సమాయత్తమవుతుంది. రాష్ట్రంలో టీచర్ల బదిలీల ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యల నేపథ్యంలో శాశ్వత పరిష్కారం దిశగా అడుగులేస్తోంది. ఇందులో భాగంగా త్వరలో అసెంబ్లీలో ఓ చట్టం చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందాక ఇక ఏటా వేసవిలో టీచర్లను బదిలీ చేస్తారు. అయితే ఇందుకు ప్రస్తుతం ఉన్న బదిలీల నిబంధనలే వర్తింపచేస్తారు. రాష్ట్రంలో విద్యాసంస్థల్ని గాడిన పెట్టేందుకు పలు సంస్కరణలు అమలు చేస్తున్న కూటమి సర్కార్ ఇందులో అత్యంత కీలకమైన టీచర్ల బదిలీల వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకుంటోంది. ఇప్పటివరకూ టీచర్ల బదిలీలు ఎప్పుడు జరుగుతాయో తెలియక గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రభుత్వాలు హఠాత్తుగా టీచర్ల బదిలీలు చేపట్టడం లేదా పూర్తిగా వదిలేయడం చేయడం వల్ల స్కూళ్లలో విద్యాబోధన దెబ్బతింటోంది. దీంతో టీచర్ల బదిలీలకు ఓ చట్టం చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. రాష్ట్రంలో ఇష్టారాజ్యంగా జరుగుతున్న టీచర్ల బదిలీలతో ఎదురవుతున్న సమస్యలకు పరిష్కారంగా ఇకపై వేసవిలోనే ఈ బదిలీలు ఉండేలా చేసేందుకు ప్రత్యేక చట్టం చేయబోతున్నారు. ఈ మేరకు ఉపాధ్యాయ సంఘాలతో విద్యామంత్రి నారా లోకేష్ ఇప్పటికే పలు దఫాలుగా చర్చించారు. అనంతరం వారం రోజుల్లో ముసాయిదా చట్టం తీసుకురావాలని నిర్ణయించారు. ఇది వచ్చాక దీనిపై తిరిగి టీచర్లతో పాటు భాగస్వాములందరి నుంచి అభిప్రాయాలు తీసుకుంటారు. అనంతరం వచ్చే బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీలో ప్రవేశపెడతారు. ఈ చట్టం అమలులోకి వస్తే ఇకపై ఏటా వేసవిలో మాత్రమే బదిలీలు జరుగుతాయి. అలాగే తప్పనిసరి బదిలీలకు టీచర్లకు 8 ఏళ్లు, ప్రధానోపాధ్యాయులకు 5 ఏళ్ల సర్వీసును ప్రామాణికంగా తీసుకుంటారు. ఏటా మే 31వ తేదీని కటాఫ్ తేదీగా పరిగణించి సర్వీసును లెక్కిస్తారు. అయితే ఈ బదిలీలకు విద్యా సంవత్సరాలను బదిలీలకు ప్రామాణికంగా తీసుకోవాలని టీచర్లు కోరుతున్నారు.

# రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పెరిగేలా నిబంధనలు సరళతరం: మంత్రి పి.నారాయణ

## - బిల్డర్లు, డెవలపర్లు నిబంధనలు పాటించి ప్రభుత్వానికి సహకరించాలి



రెరాలో పెండింగ్ దరఖాస్తులపై మంత్రి నారాయణ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న దృశ్యం

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మంత్రి పి.నారాయణ రెరా అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టడంపై మంత్రి ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పెరగాలనేది సీఎం లక్ష్యమన్నారు..దానికనుగుణంగానే నిబంధనలు సరళతరంమంత్రి నారాయణ చేస్తున్నామన్నారు విజయవాడ పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్ లో ఉన్న రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రెరా) కార్యాలయంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి,రెరా ఛైర్మన్ కన్నబాబు,రెరా సభ్యులు, అధికారులతో కలిసి మంత్రి ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.క్రెడాయ్,నరెడ్కో ప్రతినిధులతో పాటు బిల్డర్లు,డెవలపర్లు,ప్రజల నుంచి మంత్రి నారాయణ స్వయంగా వినతులు స్వీకరించారు...ప్రతి దరఖాస్తుకు సంబంధించి పూర్తిగా వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు పెండింగ్ లో ఎందుకు పెట్టాల్సి వచ్చిందో అధికారులను వివరణ అడిగారు మంత్రి...ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.

రేరా అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెరాలో అనుమతుల కోసం నెలల తరబడి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి పలువురు బిల్డర్లు, డెవలపర్లు తీసుకొచ్చారు. ఎనిమిది నెలలుగా ఎందుకు దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే దరఖాస్తురాదులను వేధింపులకు గురి చేస్తునట్లు మంత్రికి ఫిర్యాదు చేశారు.

ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తున్నారని కొంతమంది అధికారుల తీరుపై మండిపడ్డారు. అంశాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై మంత్రి నారాయణ ఆరా తీశారు. రెరా అధికారులతో నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు.

# నగరంలో యువకుడి దారుణ హత్య

**నెల్లూరు క్రైం, జనవరి 6, ప్రభాతవార్త :** చిన్నపాటి వివాదం చిలికి చిలికి ముదిరి ఒక యువకుడి ప్రాణం పోయేలా చేసింది. వేదయపాలెం స్టేషన్ పరిధిలోని కొండాయపాలెం వద్ద సోమవారం తెల్లవారుజాము సమయంలో గంటా అభిషేక్ (22) అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. వేదయపాలెం పోలీసులు తెలిపిన సమాచారం మేరకు గంటా ఉదయ్ కుమార్, గంటా అభిషేక్‌లు అన్నదమ్ములు. వీరి నివాసం పక్కనే గంప దాసు అతని కుటుంబ సభ్యులు నివసిస్తుంటారు. మద్యానికి బానిసైన దాసు తరచూ వీధిలో గట్టిగట్టిగా కేకలు వేస్తూ ఉంటాడు. ఈ కోవలోనే ఆదివారం అర్ధరాత్రి దగ్గరగా కేకలు వేస్తున్న దాసును ఉదయ్ కుమార్ మందులించాడు. ఈ సమయంలో వారి మధ్య మాట పెరిగి స్వల్ప ఘర్షణకు దారి తీసింది. అప్పటికి సద్దుమణిగినట్లు కనిపించినప్పటికీ దాసు తన బంధువులైన శ్రీనివాసులు, శ్రీకాంత్ లను వెంటపెట్టుకొని వచ్చి వారితో పాటు అక్కడే ఉన్న తన అత్త, భార్యలతో కలిసి మారణాయుధాలతో ఉదయ్ కుమార్ అభిషేకు, వారి స్నేహితుడు ప్రవీణ్ కుమార్ పై దాడి చేశారు. ఈ దాడిలో తీవ్ర గాయాల పాలైన అభిషేక్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఉదయ్ కుమార్ కు స్వల్ప గాయాలు కాగా తీవ్ర గాయాల పాలైన ప్రవీణ్ కుమార్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# భక్తుల ఆరోగ్యభద్రతే టిటిడి ప్రథమ లక్ష్యం

## - అదనపు ఇఒ చౌదరి



**తిరుమల.జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చే యాత్రికుల ఆరోగ్యభద్రతకు భరోసా కల్పించడం టిటిడి ప్రథమ లక్ష్యమని ,తిరుమలలోని హోటళ్ళ యజమానులు భక్తులకు నాణ్యతాప్రమాణాలతో ఆహారం అందించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి చెప్పారు. హోటళ్ళ యజమానులతో సోమవారం సాయంత్రం తిరుమలలో సమావేశం నిర్వహించారు. తిరుమలలోని అన్ని హోటళ్ళు, ఫాస్టుపుడ్ కేంద్రాలు నాణ్యత,పరిశభ్రత, శుచికి ప్రాధాన్యతనివ్వాలన్నారు. అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, దుకాణాదారులందరికీ ఎన్ఓసి జాబితా సిద్ధంచేయాలని, చెక్‌లిస్ట్ ఇవ్వాలని అన్నారు. యాత్రాకుల భద్రతే ప్రధాన అజెండాగా టిటిడి ఖ్యాతిని నిలబెట్టాలని వెంకయ్యచౌదరి పునరుద్ఘాటించారు.

# పుస్తకం పఠనం ద్వారా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సిద్ధిస్తుంది

## మంత్రి కందుల దుర్గేష్



పుస్తక ప్రియుల పాదయాత్రలో మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** పుస్తక పఠనం ద్వారా సంపూర్ణ విజ్ఞానం వస్తుందని, సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సిద్ధిస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.గత అయిదురోజులుగా విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహిస్తోన్న 35వ పుస్తక మహోత్సవాన్ని సోమవారం మంత్రి దుర్గేష్ సందర్శించారు. ఈ సందర్భంగా చెరుకూరి రామోజీరావు పేరుతో ఏర్పాటు చేసిన సాహిత్య వేదికపై పుస్తకంతో తనకున్న అనుభవాలను పంచుకున్నారు. అంతకుముందు సిద్ధార్థ కళాశాల ప్రాంగణం నుండి ఇందిరాగాంధీ స్టేడియం వరకు కొనసాగిన పుస్తక ప్రియుల పాదయాత్రలో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. పుస్తక పాదయాత్రలో పాల్గొన్న తొలి మంత్రిని అని చాలా మంది అన్నారని తెలుపుతూ బయటి ప్రపంచానికి పుస్తక పఠన ఆవశ్యకతను తెలిపేందుకు నడవడం తన విద్యుక్త కర్తవ్యమన్నారు. తద్వారా పుస్తక పఠనంపై పలువురికి ఆసక్తి కలుగుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. పుస్తక పఠనం తగ్గిపోతున్న క్రమంలో ముప్పును గ్రహించి రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో పుస్తక మహోత్సవం నిర్వహించాల్సిన అవసరం ఉందన్న మంత్రి దుర్గేష్ తక్షణమే ఆ కర్తవ్యాన్ని నిర్వహించాలన్నారు. భాష, కళలు, సంస్కృతి పట్ల ప్రత్యేక అభిమానమున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో భాషా వికాసం, కళా, సాంస్కృతిక వికాసం, పుస్తక వికాసం జరుగుతుందని మంత్రి దుర్గేష్ ఉద్ఘాటించారు. ఇందుకు ప్రతి ఒక్కరం సహకరిద్దామని పిలుపునిచ్చారు.అద్భుతంగా చదివే లక్షణమున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ పుస్తక మహోత్సవాన్ని ప్రారంభించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ కు పలు పుస్తకాలు బహుకరించి ఘనంగా నిర్వాహకులు సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పుస్తక మహోత్సవంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మారుతున్న సామాజిక పరిస్థితుల్లో, వస్తున్న సాంకేతిక విప్లవంలో కంప్యూటర్లు, ఫోన్లు తదితర పరికరాల రూపంలో ప్రపంచం అరచేతిలో ఆవిష్కరించబడుతోందన్న మాట వాస్తవమన్నారు. అయినప్పటికీ ఏదేని ఒక విషయానికి సంబంధించిన సమగ్ర సమాచారం రావాలన్నా, పూర్వాపరాలు తెలియాలన్నా, విశ్లేషించాలన్నా, సంపూర్ణ అవగాహన కల్పించే విషయంలో పుస్తకాన్ని తలదన్నే పరికరం రాలేదన్న విషయాన్ని గ్రహించాలన్నారు. నూటికి నూరు శాతం పుస్తకాలు బాగా చదివే వారికి సంపూర్ణ విజ్ఞానం వస్తుందన్నారు. ఏ రంగంలోని వ్యక్తులైనా పుస్తకాలు బాగా చదివి ఉంటే వారి విజ్ఞానం, సమస్యను గ్రహించే పద్ధతి, ఆ సమస్యకు పరిష్కారం చూపించే నేర్పు భిన్నంగా ఉంటుందని ఉదహరించారు. పుస్తకాలు బాగా చదివే వ్యక్తులు అద్భుతంగా రాణించారని పేర్కొన్నారు. ఉదాహరణకు తానే పుస్తకాలు చదవడం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకున్న విషయాన్ని విద్యార్థులకు వివరించారు. పుస్తక పఠనం మానేస్తే చరిత్ర సమాప్తమవుతుందని, పుస్తక పఠనం కొనసాగించడం ద్వారా చరిత్ర అంతకంతకూ పెరుగుతుందని తెలిపారు. పుస్తక పఠనానికి వయసుతో సంబంధం లేదన్నారు. డిజిటల్ ఎడ్యుకేషన్, కంప్యూటర్ విద్య అవసరమే కానీ వాటితో పాటు పుస్తకపఠనం అలవరుచుకోవాలని, ఆకలింపు చేసుకునే విధానాన్ని అలవరుచుకోవాలని తద్వారా భవిష్యత్ లో ఏ రంగంలోనైనా నాయకత్వ లక్షణాలు పుణికిపుచ్చుకున్న వాళ్లవుతారని తెలిపారు.భవిష్యత్ లో ఏదేని కంపెనీలో ఉద్యోగం కోసం వెళ్లినప్పుడు గ్రూప్ డిస్కషన్ అనే ప్రక్రియలో ఏదైనా విషయాన్ని చెప్పదలుచుకుంటే కచ్చితంగా పుస్తకం చదివిన నేపథ్యం ఉంటేనే రాణించగలుగుతారన్నారు. వ్యక్తిత్వాన్ని నిర్మించే పుస్తకాలు చదవడం ద్వారా ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని సూచించారు. దేశాన్ని ఉత్తమంగా మలుపుతిప్పే పౌరులుగా ఎదగాలన్నదే తమ కోరిక అని మంత్రి పేర్కొన్నారు.

# ప్రధాని మోడీ పర్యటనలకు వందల కోట్లు వృథా!

## రాష్ట్రానికి ప్రధాని ఏం చేశారు?: పిసిసి ఉపాధ్యక్షుడు శివాజీ

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన కోసం రాష్ట్ర ప్రభుత్వం వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని తగలేస్తోందని ఏపీసీసీ ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ ఆరోపించారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగుల జీతాలకే డబ్బులు లేవంటూనే రాష్ట్రానికి ఏ ఒక్క మేలు చేయని మోదీ మెప్పు కోసం సీఎం, డిప్యూటీ సీఎంలు వెంపర్లాడటం దురదృష్టకరం. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకించి ఉత్తరాంధ్ర ప్రజానీకానికి మోదీ ఏం ఒరగబెట్టబోతున్నారు? ఓ పక్క ఆంధ్రులకు గర్వకారణమైన వేలాదిమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనోపాధిగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటు సంస్థలకు దోచిపెట్టడానికి సిద్ధపడుతూ... అనకాపల్లి జిల్లాలో మరో స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం నయవంచన తప్ప మరొకటి కాదు. జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని, ముడిసరుకు కొరతతో ఉత్పత్తి తగ్గిందని, ప్లాంట్ దివాలా తీసే స్థాయిలో ఉందని, కేంద్రం తక్షణ ఆర్థిక సహాయం ప్రకటించి స్టీల్ ప్లాంట్ ను ఆదుకోవాలని విశాఖ స్టీల్ కార్మికులు 1400 రోజులుగా ఉద్యమాలు చేస్తుంటే... ముఖ్యమంత్రి చంద్రబాబు గారు మోదీతో మిట్టల్ స్టీల్ గురించి చర్చించడం మన దౌర్భాగ్యం. మిట్టల్ పెట్టబోయే ప్లాంట్ కి ఇనుప ఖనిజం కొరత లేకుండా చూడాలట. ఇదెక్కడి న్యాయం? విశాఖ స్టీల్‌కు సొంత గనులు ఇవ్వాలని ఏన్నాడైనా డిమాండ్ చేశారా? విశాఖ స్టీల్ ప్లాంట్ భూములు, రైతుల నుంచి సారవంతమైన భూములను కొట్టేసేందుకు కుట్రలు జరుగుతున్నాయి. మోదీకి అనుకూల కార్పొరేట్ సంస్థలకు చౌకగా అమ్మే కుట్రలు జరుగుతూనే ఉన్నాయి. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ లేదంటూనే రూపాయి సహాయం చేయకుండా ప్లాంట్ ను చంపేసే కుట్ర కేంద్రం చేస్తూనే ఉంది. 243 మంది పనిచేసే కర్ణాటక స్టీల్ ప్లాంట్ కు రూ.15వేల కోట్ల సహాయం అందించిన మోదీకి .. 26 వేల మంది పనిచేసే విశాఖ స్టీల్ ను ఆదుకోవడానికి మనసు రావడంలేదు. ఇద్దరు ఎంపీలున్న జేడీఎస్ పార్టీ రూ.15వేల కోట్లు నిధులు రాబట్టుకుంటే.. ఢిల్లీలో ఎన్డీఏ సర్కారు ఏర్పాటు కు కారణమైన టీడీపీ జనసేన పార్టీలు మోదీకి సలాం కొట్టడం మన దౌర్భాగ్యం. 18 మంది ఎంపీలు కేంద్రానికి గులాంగిరి చేస్తున్నారు. ఇది నిజంగా సిగ్గు చేటు.

# పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా అమరావతి చాప్టర్ నూతన అధ్యక్షురాలిగా డా. జి అనిత

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా - అమరావతి చాప్టర్‌కు నూతన ఛైర్మన్ గా అసోసియేట్ ప్రొఫెసర్, డిపార్ట్మెంట్ ఆఫ్ జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్స్, నాగార్జున యూనివర్సిటీ ఎన్నికైనారు. డా. జి. అనిత, సోమవారం ఆన్ లైన్ పద్ధతిలో జరిగిన పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా అమరావతి చాప్టర్ సర్వ సభ్య సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది.ఈ ఎన్నికల్లో డా. జి. అనిత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి వై బాబ్జీ ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన పి ఆర్ యస్ ఐ అమరావతి చాప్టర్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో జె రాజేంద్ర కుమార్( కె యల్ యూనివర్సిటి) వైస్ ఛైర్మన్ గా, కౌటిల్య సోషియో పొలిటికల్ కన్సల్టెన్సీ సర్వీసెస్ వారుకందాడై పార్థసారధి కార్యదర్శిగా ఎంపికయ్యారు. కార్పొరేట్ కమ్యూనికేషన్స్, డివిజనల్ మేనేజర్, పి బషీర్ జాయింట్ సెక్రటరీగా, , రీసెర్చ్ స్కాలర్, నాగార్జున యూనివర్సిటీ వారు కోశాధికారిగా ఓలివా ఎరమల ఎంపికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మధురవాణి, రవిశంకర్, శయన శుశీల్ కుమార్ డా. టైటస్ నిర్మల్ కుమార్ ఎన్నికయ్యారు ఇక ఫౌండర్ ఛైర్మన్, అమరావతి చాప్టర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ వియస్ ఆర్ నాయుడు సలహాదారుగా నియమితులైనారు. నూతన ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వి యస్ ఆర్ నాయుడు చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన రాజధాని క్షేత్రంలో పి ఆర్ యస్ ఐ చాప్టర్ ప్రారంభం నుండి నేటి వరకూ ఎంతో పురోగతి సాధించిందని తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలను నిర్వహించామని అయితే కోవిడ్ కారణంగా ఏర్పడిన ఇబ్బందులతో పురోగతి లో కొంత వెనుకబడ్డామని వివరించారు. నూతన కార్యవర్గ సభ్యులు పి ఆర్ యస్ ఐ ను సరికొత్త శిఖరాలను చేర్చేందుకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు, వాణిజ్య సంస్థలలో పి ఆర్ ప్రాముఖ్యత పెంచేందుకు కార్యక్రమాలను చేపట్టాలని కోరారు.

# దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి



హైకోర్టు న్యాయమూర్తికి దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జనవరి 6, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను సోమవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్ హరినాథ్ దంపతులు దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,00,116లను సోమవారం విజయవాడకు చెందిన మార్తి అలేఖ్య పేరిట విరాళంగా మార్తి రామబ్రహ్మం ఆలయాధికారులకు అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మవారి ఆలయంలో సోమవారం హైదరాబాద్‌కు చెందిన శ్రీ తుంబుర సంగీతాలయం ఆచార్యులు దుర్గామైత్రేయి నేతృత్వంలో అలివేణి, రేఖ, వాణి, అరుణ, రేణుక, వీణ, పద్మావతి లు వక్రతుండ మహాకాయ, గణేశ రారావేణు, తందనాన, మహాకనకదుర్గ, శ్యామలేమీనాక్షి, నిత్యానందకరి, నీలకందర దేవ, వరలీల గాన, తలంబ్రాల, దేవదేవ లకు అద్భుత వీణానాదంపై పలికించి దుర్గమ్మవారికి నీరాజనాలందించారు.

# ప్రజాసేవే ముఖ్యం.. పదవులు కాదు

## - ప్రజలకు సరైన సేవ అందించలేక వైదొలిగా - మాజీ సిఎం కిరణ్ కుమార్‌రెడ్డి

**నెల్లూరు, జనవరి 6, ప్రభాతవార్త:** రాజకీయాలలో పదవులు శాశ్వతం కాదని, ప్రజా సేవ చేస్తేనే ప్రజ గుండెల్లో చిరస్థాయిగా స్థానం సంసాదించుకోవచ్చని మాజీ ముఖ్యమంత్రి, భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని భారతీయ జనతా పార్టీ, నెల్లూరు జిల్లా కేంద్ర కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తన హయాంలో నెల్లూరు జిల్లాలో అభివృద్ధి కొరకు తీసుకున్న చర్యలను వివరించారు. నెల్లూరులోని మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశానని, ఆత్మకూరులో వంద పడకల ఆసుపత్రి, రెండు రెవెన్యూ డివిజన్లతో పాటు జిల్లాలో రెండు మున్సిపాలిటీల స్థాపనలను ఆయన ప్రస్తావించారు. నేను ముఖ్యమంత్రి హయాంలో చేపట్టిన మెడికల్ కాలేజీ, ఆసుపత్రి అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించారు. పదవులు పొందడం, కోల్పోవడం నుదుటి రాతే తప్ప మన చేతుల్లో లేదని, పదవిలో ఉన్నప్పుడు ప్రజలకు సేవ చేయడమే ముఖ్యమని ఆయన అన్నారు. తనకు ఎమ్మెల్సీ లేదా ఎమ్మెల్యే సీటు ఇవ్వబోతున్నారన్న ప్రచారాన్ని ఖండించారు. తన హోదాకు తగిన ప్రశ్నలు అడగాలని సూచించారు. జీవితంలో ఏ పదవి శాశ్వతం కాదు, కేవలం మాజీ అనేది మాత్రమే శాశ్వతం అని చమత్కరించారు. తగిన సమయంలో బీజేపీ నాయకులుగా ప్రజల ముందుకు వస్తామని, జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్ విభజన త్వరలోనే జరగనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. కృష్ణా జలాల విషయంలో గతంలోనే చంద్రబాబును కలిసి చర్చించానన్నారు. నేను ముఖ్యమంత్రి పదవి ఎవరిని అడగలేదని, దాని కోసం ఎవరికి కప్పు టీ కూడా ఇవ్వలేదని నల్లారి తెలిపారు. పదవి వచ్చినప్పుడు ప్రజలకు ఎలా మేలు చేయాలనేది ఆలోచించాలని, ప్రజలకు మేలు చేయాలనే తలంపుతోనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశానని ఆయన ఉద్ఘాటించారు. పార్టీ బాగుంటుందని అనేక సార్లు అధిష్టానానికి వారు పెడచెవిన పెట్టారన్నారని, వాళ్లు వినకపోవడంతోనే నేను మీడియా ముందుకు వచ్చానని కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. నరేంద్ర మోడీని మూడు నెలల ముందు కలిసి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేదని ఆయన తెలియజేశారు. ఇప్పటికి కృష్ణా జలాలకు సంబంధించి ఇరు రాష్ట్రాలకు సమస్య ఉందని, ఆంధ్రప్రదేశ్‌కు పోలవరం ఒక వరమని చెప్పారు. పోలవరం పనులను త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. 23 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, 7 లక్షల 20వేల ఎకరాల కొత్త ఆయకట్టు, 900 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి పోలవరంతోనే సాధ్యం అవుతుందని అన్నారు. పక్క రాష్ట్రాలతో త్వరగా ఒప్పందాలు పూర్తి చేసుకోవాలని, కృష్ణా జలాల్లో ఏపీ, తెలంగాణాలకు జరిగిన అన్యాయంప నేను సీఎంగా ఉన్నప్పుడు సుప్రీంకోర్టులో స్టే తెచ్చానని, ఆ స్టే ఇప్పటికి అలాగే ఉందని పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్ర ఇద్దరు ముఖ్యమంత్రులు కలిసికట్టుగా కృష్ణా జలాల వినియోగంపై దృష్టి సారించాలని నల్లారి సూచించారు. అమరావతిని త్వరగా పూర్తి చేసుకోవాలని, ఎంత వేగంగా అభివృద్ధి చేస్తే అంతకంటే వేగంగా నిధులు ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు.





## ఎయిర్పోర్ట్ అభివృద్ధికి అడ్వైజరీ కమిటీని ఏర్పాటుచేసిన ఎంపీ శ్రీభరత్

వివరాలు 8లో..



### కనీవినీ ఎరుగని రీతిలో
# ప్రధాని పర్యటన ఏర్పాట్లు
### వ్యవసాయ శాఖమంత్రి అచ్చంనాయుడు వెల్లడి

**విశాఖపట్నం, జనవరి, 06, ప్రభాతవార్త**

ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా ప్రధాని మోదీ విశాఖ పర్యటనకు వస్తున్నారని, ఆయన పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను కనివిని ఎరుగని రీతిలో చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడు చెప్పారు. స్థానిక ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ప్రధాని సభ ఏర్పాట్లను ఆయన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ తో కలిసి సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అచ్చం నాయుడు మాట్లాడుతూ, గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా కుప్పకూల్చిందని, వెంటిలేటర్ పై ఉన్న ఆంధ్ర ప్రదేశ్కు ప్రధాని మోదీ ఆర్థిక సాయం అందించి తిరిగి కోలుకునే విధంగా చేశారని చెప్పారు. గత ఎన్నికల్లో కూటమి పార్టీలకు ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు

- మిగతా 8 లో..





### ప్రధాని పర్యటనపై
# మంత్రుల సమీక్ష..
### మంత్రులు నాదెండ్ల, అనిత, ఎంపీ సీఎం రమేష్



**అనకాపల్లి, జనవరి, 06, ప్రభాతవార్త**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశాఖ పర్యటన పగడ్బందీగా ఉండాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత, ఎంపీ సీఎం రమేష్ అధికారులను ఆదేశించారు. బుధవారం ప్రధాని విశాఖ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మంత్రులు సోమవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ బహిరంగ సభకు తీసుకువెడుతున్న ప్రతి ఒక్కరిని తిరిగి సురక్షితంగా వారి గ్రామంలో దింపేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆర్.టి.సి. బస్సుల పర్యవేక్షణకు సంబంధించి కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని ఆర్.టి.సి. అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగులో యిబ్బందులు రాకుండా సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు భోజనం సక్రమంగా, సమయానికి అందేవిధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, అందరూ సహకారంతో మోదీ పర్యటన విజయవంతం చేద్దామన్నారు. హెూం, విపత్తుల నిర్వహణ శాఖామంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ మండలాల నుండి వచ్చే వాహనాలు ట్రాఫిక్ నియంత్రణపై ముందస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని, రూటుమ్యాపు తయారుచేసుకోవాలని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రజలకు యిబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాహనాలను ముందుగా నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం పార్కింగు ప్రదేశానికి పంపించాలన్నారు. విశాఖపట్నం అధికారులతో సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. పార్లమెంటు సభ్యులు సి.ఎం. రమేష్ మాట్లాడుతూ ప్రదానమంత్రి నరేంద్ర మోడీకి ఘనస్వాగతం పలకడానికి పూర్తి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. బాద్యతలు కేటాయించిన సిబ్బంది ప్రజలను సమీకరించి జాగ్రత్తగా తీసుకురావాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. శాసనసభ్యులు మాట్లాడుతూ దూర ప్రాంత ప్రజలకు యిబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలను ఎక్కడ బస్సు ఎక్కితే అక్కడే దిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సభాస్థలానికి పలు మార్గాలలో చేరుకొనేవిధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని, లేకపోతే చివరి

వివరాలు 8లో..



## మోడీ పర్యటనతో ఉత్తరాంధ్రలో ఉత్తేజం

వివరాలు 8లో..

### నేటి నుంచి ఏపీఈఆర్సీ
# ప్రజాభిప్రాయ సేకరణ
### ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్ వెల్లడి



**విశాఖపట్నం, జనవరి, 06, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం మంగళవారం, బుధవారం రెండు రోజులపాటు విజయవాడ లోని 'ఏ' కన్వెన్షన్ సెంటర్ లో జరగనుందని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపారు. ఏపీఈఆర్సీ ఇన్ ఛార్జ్ చైర్మన్ ఠాకూర్ రామసింగ్, పివిఆర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ సంస్థల ప్రతిపాదనలకు సంబంధించిన సూచనలు, అభ్యంతరాలు, అభిప్రాయాలను వీడియో కాన్ఫరెన్స్(వర్చువల్) ద్వారా స్వీకరిస్తారని పేర్కొన్నారు. విజయవాడ కేంద్రంగా వర్చువల్ పద్ధతిలో ఏపీఈఆర్సీ నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణలో ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని ప్రజలు పాల్గొనేందుకు అవసరమైన ఏర్పాట్లను సంస్థ ఇప్పటికే పూర్తి చేసిందన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ లో పాల్గొని విద్యుత్ పంపిణీ సంస్థల ఛార్జీల ప్రతిపాదనల పై అభిప్రాయాలను తెలియచేసేందుకు సంస్థ పరిధిలోని వినియోగదారులు తమ సమీప విద్యుత్ పర్యవేక్షణ ఇంజినీరు (ఎస్ఈ), ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఈఈ)

వివరాలు 8లో..

### హెచ్.ఎం.పి.వి వైరస్ పట్ల
# అప్రమత్తంగా ఉన్నాం
### సేఫ్టీ ప్రోటోకాల్ విడుదల చేసాం - ఐ.సి.ఎం.ఆర్ ల్యాబ్స్ ని సిద్ధం చేస్తున్నాం
### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడి

విశాఖపట్నం, జనవరి 6, ప్రభాతవార్త:

బెంగుళూరులో ఇద్దరు చిన్నారులకు హెచ్.ఎం.పి.వీ వైరస్ సోకిన సమాచారం అందిన వెంటనే మన రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలియజేశారు. సోమవారం ఆయన విశాఖలో మాట్లాడుతూ, ఈ వైరస్ పై కేంద్ర ప్రభుత్వం కూడా అప్రమత్తమైందని తెలిపారు. ఇప్పటికే మన రాష్ట్రంలో వైద్య శాఖ అధికారులు అప్రమత్తం చేయటమే కాకుండా, ఈ వైరస్ వ్యాప్తిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు వైద్య బృందాన్ని కూడా నియమించామని చెప్పారు. ప్రస్తుతానికి మన రాష్ట్రంలో హెచ్ఎంపివి వైరస్ ప్రమాదఘంటికలు లేవని, అయినా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి తెలియజేశారు. కాగా ఈ వైరస్ కు సంబంధించి సేఫ్టీ ప్రోటోకాల్ కూడా విడుదల చేశామని ఐసిఎంఆర్ ల్యాబ్ లను పూర్తిస్థాయిలో వినియోగంలో తీసుకువచ్చామని మంత్రి వివరించారు.



### ఆక్వారంగ సమస్యలపై
# పరిశోధనలకు గీతం ఆసక్తి
### గీతం సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ



**విశాఖపట్నం, జనవరి, 06, ప్రభాతవార్త**

గడిచిన మూడు దశాబ్ధాలలో దేశంలోని ఆక్వా రంగం గణనీయంగా అభివృద్ధి చెందిందని, అయితే నాణ్యతా ప్రమాణాలను పాటించడంలో ఇబ్బందుల కారణంగా నేడు సవాళ్ళను ఎదుర్కొంటోందని ముఖ్యంగా మితిమీరిన యాంటీ బయాటిక్ల వినియోగం, వ్యర్థాల శుద్ధి, నీటి నాణ్యతలో లోపాల వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బయోకెమిస్ట్రి డివిజన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వర్క్షాప్లో ఆయన ప్రసంగించారు. ఆక్వా సాగు ఎంతో సున్నిత మైనదని వాతావరణ మార్పులకు, చెరువులలో నీటి నాణ్యత, మందుల వాడకంలో జాగ్రత్తలు వహించకపోతే

వివరాలు 8లో..



# మినిస్టర్... వెరీ సింపుల్

అధికారం ఉన్నా ... కొందరు భేషజాలకు పోరు. ఈ తరహాలో కొద్దిమంది నాయకులు కనిపిస్తుంటారు.. ప్రధాని మోదీ కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు విశాఖపట్నం చేరుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సోమవారం ఉదయం స్థానిక గురుద్వార జంక్షన్ వద్ద రోడ్డు పక్కన టిఫిన్ చేశారు. సాధారణ పౌరులతో ఆయన సంభాషిస్తూ అల్పాహారం తీసుకున్నారు. ఈ దృశ్యం పలువురిని ఆకట్టుకుంది.

### గాంధేయ మార్గం ద్వారా రైల్వేజోన్ సాధించడం దేశ చరిత్రలోనే
# గొప్ప పోరాటం
### అఖిల భారత రైల్వే ఉద్యోగుల మాజీ ఉపాధ్యక్షుడు చలసాని గాంధీ



వివరాలు 8లో..

### మోదీ సభకు 'జన సైనికులు'
# తరలి రావాలి
### విశాఖ జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గాల వారీగా సమావేశాలు



- మిగతా 8 లో..

# గీతంలో ఫైజర్ బిఎస్సీ కెమిస్ట్రీ కోర్సు ప్రారంభం



**విశాఖపట్నం, జనవరి, 06, ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర జిల్లాలలోని గ్రామీణ ప్రాంతాలలో బాలికల అభ్యున్నతి కోసం ప్రపంచ ప్రఖ్యాత ఔషధ పరిశ్రమ ఫైజర్ హెల్త్ కేర్ ఇండియా లిమిటెడ్ సంస్థ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో కలిసి నిర్వహిస్తున్న బిఎస్సీ కెమిస్ట్రీ కోర్సు లో ప్రవేశానికి బాలికలను వివిధ గ్రామాలకు వెళ్లి స్వయంగా ఎంపిక చేసుకుని ఉద్యోగంతో పాటు గీతం ద్వారా బిఎస్సీ కెమిస్ట్రీ కోర్సులో ప్రవేశం కల్పించడం చేస్తున్నారు. ఫైజర్ అటానమస్ టీమ్స్ (ప్యాట్)పేరిట బిఎస్సీ కెమిస్ట్రీ కోర్సులో ప్రవేశం పొందిన బాలికలకు ఉద్యోగంతో పాటు డిగ్రీ పూర్తి చేసేంతవరకు ఫైజర్ కంపెనీ సహాయం అందించనున్నది. కాగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 4వ బ్యాచ్ శిక్షణ ప్రారంభ ఈసందర్భంగా ఫైజర్ విశాఖ అధిపతి మురళీధర శర్మ మాట్లాడుతూ 175సంవత్సరాల చరిత్ర గల ఫైజర్ సంస్థ ప్రపంచ ఫార్మశీ రంగంలో 5వ స్థానంలో ఉందని కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ తయారీ ద్వారా ఎందరో ప్రజల ప్రాణాల కాపాడామన్నారు. గీతంతో కలిసి నిర్వహిస్తున్న బిఎస్సీ కెమిస్ట్రీ కోర్సులో ఇప్పటి వరకు 350 మంది గ్రామీణ బాలికలకు అవకాశం కల్పించామన్నారు. ఈకోర్సులో ప్రవేశం పొందే ప్రతి ఒక్కరు 10 సంవత్సరాలలో నాయకత్వ లక్షణాలతో బహుముఖ ప్రజ్ఞతో వ్యవహరించే విధంగా గీతంతో సంయుక్తంగా కలిసి కోర్సును రూపొందించామన్నారు. గీతంలోని మౌలిక సదుపాయాలు అంతర్జాతీయ స్థాయిలో న్నాయని ప్రశంసించారు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై గౌతమ్‌రావు మాట్లాడుతూ బాలికా విద్యకు ఫైజర్ సంస్థ ఇస్తున్న ప్రాధాన్యత అభినందనీయమన్నారు. పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని కోర్సులకు రూపకల్పన చేయడంలో గీతం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. విద్యాలయాలకు పరిశ్రమలకు మధ్య ఏర్పడే సంబంధాల నైపుణ్యం గల మానవ వనరులను దేశానికి అందించడంలో సహాయ పడతాయన్నారు. స్థానిక పరిశ్రమలకు అవసరమైన మేధో సహకారాన్ని అందించడానికి గీతం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌రసాయన శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎన్ వి ఎస్ వేణుగోపాల్ మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా తాము కోర్సులు రూపొందిస్తున్నామబని పేర్కొన్నారు. కేంద్ర పరిశోధన సంస్థల సహాకారంతో రూ.1.23కోట్ల విలువైన పరిశోధనా ప్రాజెక్టులు నిర్వహణలో ఉన్నాయని వెల్లడిరచారు. గీతం ప్రొఫెసర్‌ల పర్యవేక్షణలో బిఎస్సీ కెమిస్ట్రీ కోర్సును అభ్యసించడం విద్యార్థినులకు మంచి అవకాశం అన్నారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె వేదవతి, కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ పి మురళీధర్ ఫైజర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేసిన ఎంపీ శ్రీభరత్

**విశాఖపట్నం, జనవరి, 06, ప్రభాతవార్త**

విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాలు మరింత మెరుగవ్వడం కోసం కొత్త ఎయిర్‌పోర్ట్ అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేసినట్లు విశాఖ ఎంపీ శ్రీభరత్ ప్రకటించారు. ఎయిర్‌పోర్ట్ సౌకర్యాలను పటిష్టపరచడం, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం, పరిశ్రమలు, టూరిజం, టెక్నాలజీ రంగాల అభివృద్ధి లక్ష్యంగా ఈ కమిటీ పని చేయనుంది. ఈ కమిటీలో వివిధ రంగాలకు చెందిన ఐదుగురు ప్రముఖులను ఎంపీ నామినేట్ చేశారు. సోమవారం జరిగిన ఏర్‌పోర్ట్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఎంపీ శ్రీభరత్ కొత్త కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కమిటీ ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాలను సజావుగా నిర్వహించి, ప్రయాణికులకు మరింత సౌకర్యాలు అందించేందుకు చొరవ చూపుతుంది. విశాఖనగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

**నామినేట్ కమిటీ సభ్యులు వీరే**

ఈ కమిటీ సభ్యులుగా ఫ్లూయంట్ గ్రిడ్ ఎండీ అండ్ ఛైర్మన్ మురళీ కృష్ణ, షోర్ ఫ్రంట్ రిసార్ట్ అధినేత కుమారి సంజన, సివి ఇన్ఫ్రా డైరెక్టర్ సీవీ ప్రద్యుమ్న, రామబ్రహ్మం సన్స్ అండ్ లిమిటెడ్ డైరెక్టర్ కంచర్ల రాం ప్రసాద్, దసపల్ల సీఈవో వెంకట కృష్ణ, సింబయోసిస్ టెక్నాలజీస్. సీఈఓ ఓ.నరేష్ కుమార్ నియమితులయ్యారు.

**రాధిక గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ మన్వేందర్ మోర్**

ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, కమిటీ సభ్యులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, ఎయిర్‌పోర్ట్ సౌకర్యాలను మరింత మెరుగుపరచాలి. అలాగే, విశాఖపట్నం నగర అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేయాలని సూచించారు. ఈ అడ్వైజరీ కమిటీ ద్వారా విశాఖ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి మరింత వేగంగా పురోగమించుతుందని, ఇది నగర ప్రాధాన్యతను పెంచుతుందని ఎంపీ శ్రీభరత్ అభిప్రాయపడ్డారు.

## మోడీ పర్యటనతో ఉత్తరాంధ్రలో ఉత్తేజం

**విశాఖపట్నం, జనవరి, 06, ప్రభాతవార్త**

దేశ ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ పర్యటనను విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎంఎల్ఏ పల్లా శ్రీనివాసరావు కోరారు. సోమవారం స్థానిక వి.ఎం.ఆర్.డి.ఎ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంఎల్ఏ లు, ఎం ఎల్ సి లతో ప్రధాని పర్యటన పై సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ బహిరంగ సభలో పాల్గొనే ముందు జరిగే రోడ్ షో కి పెద్ద ఎత్తున పార్టీ కేడర్ తరలిరావాలని, ఆ దిశగా నాయకులు సమాయత్తం చేయాలని కోరారు. మోడీ విశాఖ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మంగా తీసుకుందని చెప్పారు. అనంతరం పలు అంశాలపై సమీక్ష చేశారు. ఎంఎల్ఏ లు వెలగపూడి రామకృష్ణ బాబు, గణబాబు, మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలకమైన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారని అందుకు కేడర్ మొత్తం తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఎం ఎల్ సి లు చిరంజీవి రావు, దువ్వాడ రామారావు, వి.ఎం.ఆర్.డి.ఎ ఛైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ , ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులకు పలు కీలక బాధ్యతలు అప్పగించారు.

## గాంధేయ మార్గం ద్వారా రైల్వేజోన్ సాధించడం దేశ చరిత్రలోనే గొప్ప పోరాటం

### అఖిల భారత రైల్వే ఉద్యోగుల మాజీ ఉపాధ్యక్షుడు చలసాని గాంధీ

**విశాఖపట్నం, జనవరి, 06, ప్రభాతవార్త**

క్రమశిక్షణ చర్య పోలీసు కేసు లాఠీ చార్జి రక్తపాతం వంటివి ఏవీ లేకుండా గాంధేయ మార్గంలో రైల్వే జోన్ సాధించడం దేశ చరిత్రలోనే గొప్ప పోరాటంగా నిలిచిపోతుందని అఖిల భారత రైల్వే ఉద్యోగుల సమాఖ్య మాజీ ఉపాధ్యక్షులు ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి హెచ్ఎంఎస్ మాజీ ఆంధ్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలసాని గాంధీ అన్నారు. చిన్న విత్తుగా ప్రారంభం అయిన ఆందోళన రైల్వే కార్మిక సంఘాలు మీడియా ప్రజా ప్రతినిధుల కీలక పాత్రలో ఉద్యమ రూపు దాల్చి మహా వృక్షంగా ఎదిగి విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రారంభోత్సవానికి దారి తీసిందని తెలిపారు. అఖిల పక్షం నాయులతో రైల్వే ఈస్ట్ కోస్ట్ కోస్ట్ రేల్వే (భువనేశ్వర్) ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర అన్యాయానికి గురైందని అఖిలపక్షం నాయకులతో రైల్వే జోన్ సాధన సమితి ఏర్పాటు అయ్యిందన్నారు. ఈజోన్ వల్ల వాల్తేర్ డివిజన్ కార్మికులు 23వేల నుంచి 17వేలకు తగ్గగా భువనేశ్వర్ ఖుర్దాలలో 13వేల నుంచి 20వేలకు ఉద్యోగులు పెరిగారని, వాల్తేరు డివిజన్ హక్కుల సాధన కోసం ప్రారంభం అయిన ఆందోళన రైల్వే జోన్ సాధన ఉద్యమంగా రూపాంతరం చెందిందని వివరించారు. అవ్వగానే కార్యకలాపాలు ప్రారంభించడానికి అవసరమైన భవనాలు ఇప్పటికే విశాఖలో సిద్ధంగా ఉన్నాయన్నారు. ఏపీ రైల్వే సమస్యలు కోసం మాట్లాడదానికి జనరల్ మేనేజర్ స్థాయి అధికారి రాష్ట్ర ముఖ్యమంత్రి అందుబాటులో ఉంటారన్నారు. ప్రతీ రైల్వే జోన్ కి ప్రత్యేక బడ్జెట్ ఉంటుందని అందువల్ల నాలుగు డివిజన్ల అభివృద్ధి సాధ్యం అవుతుందని తెలిపారు. నవ్యాంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం నేపథ్యంలో దక్షిణ కోస్తా రైల్వే ఆదాయ సముపార్జనలో దేశంలోనే మూడో స్థానంలో నిలిచే అవకాశం ఉందని తెలిపారు. 12వేల మంది కార్మికులతో వాల్తేర్ డివిజన్ మెఉత్తం 71డివిజన్ లలో ఉద్యోగ సంఖ్యా పరంగా 40వ స్థానంలో ఆదాయంలో 10స్థానాల్లో ఉంటుందన్నారు. దక్షిణ మేనేజర్ ని తక్షణమే ఆఫీసర్ ఆన్ దక్షిణ కోస్తా రైల్వేకి కాబోయే జనరల్ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ గా నియమించాలని అందుబాటులో ఉన్న కార్యాలయాలలో జోనల్ రైల్వే కార్యకలాపాలు మెఉదలు పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కనీవినీ ఎరుగని రీతిలో ప్రధాని పర్యటన ఏర్పాట్లు

మొదటి పేజీ నుంచి

ఇచ్చారని, ఐదు కోట్ల మంది ప్రజాహితం కోసం ప్రభుత్వం పని చేసి వారి రుణం తీర్చుకుంటామని చెప్పారు. మోడీ సభకు రెండు లక్షల మంది పైగా జనం హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు మంత్రి అచ్చం నాయుడు వివరించారు. ఉత్తరాంధ్రలోని వివిధ ప్రాంతాల నుంచి మోడీ సభకు వచ్చే వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. వివిధ జిల్లాల నుంచి సభా ప్రాంగణానికి వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిల్లాల వారీగా ఎన్క్లోజర్లు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రధాని సభ నభూతో నభవిష్యతి అన్న రీతిలో జరుగుతుందంటల్లో ఏమాత్రం సందేహం లేదని అచ్చం నాయుడు చెప్పారు.

**డబుల్ ఇంజన్ సర్కార్ అంటే ఏమిటో చూపిస్తాం**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, డబల్ ఇంజిన్ సర్కార్ అంటే ఏమిటో చూపిస్తామని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ఎన్ డి ఏ సర్కార్ ఇప్పటికే రాష్ట్రానికి అవసరమైన భారీ ప్రాజెక్టులను కేంద్రం మంజూరు చేసిందని, ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్న వివిధ ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతంలో లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన చెప్పారు. ఐదేళ్లలో గత ప్రభుత్వం రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని మంత్రి ఆరోపించారు. మళ్లీ రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, గణబాబు ఎమ్మెల్సీ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. విశాఖపట్నం జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుంటున్నట్లు తెలిపారు. సమావేశంలో శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణమూర్తి, సుందరపు విజయకుమార్, పంచకర్ల రమేష్ బాబు, కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, లోకం నాగమాధవి, అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంటు కార్పొరేషను చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, రోడ్డు డెవలప్మెంటు కార్పొరేషను చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, కొప్పులవెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషను చైర్మన్ పి.వి.జి. కుమార్, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, రెవిన్యూ డివిజినల్ అధికారులు షేక్ ఆయిషా, వివి రమణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటనపై మంత్రుల సమీక్ష..

నిముషాలలో ట్రాఫిక్ లో చిక్కుకొనే అవకాశం ఉందన్నారు. ప్రజలను మధ్యలో దింపివేయకుండా నిర్దేశిత పార్కింగుకు వాహనం వెళ్లే విధంగా అధికారులు, పోలీసులు సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ప్రతి బస్సుపై మండలం, గ్రామం, బాధ్యుని ఫోన్ నెంబరు ఏర్పాటుచేయాలని తెలిపారు. జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ కార్యక్రమ ఏర్పాట్లను వివరించారు. జిల్లా నుండి 840 బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నలభైరెండు వేల మందిని సమీకరించడం జరుగుతుందని, వారిని బస్సులలో పంపించడం జరుగుతుందని, ప్రతి బస్సుకు ఇద్దరు సిబ్బందిని బాధ్యులుగా నియమించడం జరిగిందని, గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పర్యవేక్షణ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. బస్సులు గ్రామంలో 5గంటలకు ఏర్పాటుచేయడం జరుగుతుందని, 9 గంటలకు బయలుదేరి, మధ్యాహ్నం ఒంటిగంటకు చేరేవిధంగా ప్రణాళిక రూపొందించడంజరిగిందని తెలిపారు. బస్సులో అల్పాహార ప్యాకెట్ అందించడం జరుగుతుందని, భోజనం బస్సువద్ద యివ్వడం జరుగుతుందని తెలిపారు. సభ అనంతరం రాత్రి 8 గంటలకు బయలు దేరి 10 గంటలకు ప్రజలను మరల వారి గ్రామంలో దింపేవిధంగా ఏర్పాట్లు చేసి, సిబ్బందిని నియమించినట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. మొత్తం ప్రక్రియను కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నుండి

## నేటి నుంచి ఏపీఈఆర్సీ ప్రజాభిప్రాయ సేకరణ

కార్యాలయాల్లో సంప్రదించి ఏపీఈఆర్సీ వారి అనుమతితో పాల్గొనవచ్చున్నారు. ప్రతీరోజు ఉదయం 10.30 గంటల నుంచి ఒంటిగంట వరకు నేరుగానూ, రెండు గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరగనున్న ప్రజాభిప్రాయ సేకరణలో వినియోగదారులు, అభ్యంతరదారులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు https://eliveevents.com/apercpublichearing వెబ్ లింక్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని(లైవ్ స్ట్రీమింగ్) వీక్షించే అవకాశాన్ని ఏపీఈఆర్సీ అధికారులు కల్పించారని తెలిపారు.

## ఆక్వారంగ సమస్యలపై పరిశోధనలకు గీతం ఆసక్తి

నష్టాలు ఎదురవుతాయాన్నారు. గీతంలోని నీటి నాణ్యత ప్రయోగశాలల ద్వారా ఆక్వా పరిశ్రమ రంగానికి నాణ్యత ప్రమాణాల విషయంలో సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఎయు %-%అవంతి ఆక్వా కల్చర్ స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్ డైరక్టర్ డాక్టర్ ఎ.కె.రెడ్డి మాట్లాడుతూ 1970లో ప్రారంభమైన ఆక్వా రంగం నేడు 2.21లక్షల హెక్టార్లకు విస్తరించిందని తెలిపారు. రొయ్య విత్తనాన్ని వివిధ దేశాల నుంచి దిగుమతి చేసుకుని సాగు చేయడం వల్ల వివిధ సమస్యలు ఎదురయ్యాయని వివరించారు. ఆక్వా రంగంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం ద్వారా విజయం సాధించవచ్చునన్నారు. ప్రభుత్వం తరుపున నమూనా హేచరీలను అభివృద్ధి చేసి ఆక్వా రంగం బలోపేతానికి శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎయు %-%అవంతి ఆక్వా కల్చర్ స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్ కోఆర్డి నేటర్ డాక్టర్ కె.ఫణి ప్రకాశ్ మాట్లాడుతూ తమ సెంటర్‌లోని 5 ప్రయోగ శాలల ద్వారా ఇప్పటి వరకు 650 మంది శిక్షణ అందించామని తెలిపారు. ఆక్వా రంగంలోని వారికి అవసరమైన శిక్షణ ఇస్తామన్నారు. అఖిలభారత ష్రింప్ అసోసియేషన్ కార్యదర్శి పి.వి.నాగేశ్వరరావు రొయ్యల సాగులో ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. కార్యక్రమంలో గీతం జీవ శాస్త్రాల విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్, గీతం నిపుణులు ప్రొఫెసర్ అనీమా ఎస్.దధిచి, డాక్టర్ పి.షణ్ముఖానందు, డాక్టర్ పి.కిరణ్మయి పాల్గొని గీతం ప్రయోగ శాలల ద్వారా ఆక్వా రంగం పరిశోధనలకు గల అవకాశాలను వివరించారు. ఈ సందర్భంగా ఆక్వా రంగం పరిశ్రమల ప్రతినిధులు గీతంలోని మూర్తి ప్రయోగ శాలలను సందర్శించారు.

### జెసిఐ విశాఖ నైట్స్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు

## స్వీయ రక్షణ శిక్షణా తరగతులు



**ఆరిలోవ, జనవరి, 06, ప్రభాతవార్త**

స్థానిక 10వ వార్డ్ తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెసిఐ విశాఖ నైట్స్ స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినులకు స్వీయ రక్షణపై శిక్షణ తరగతులను నిర్వహించారు.సుమారు 200 మంది విద్యార్థినులకు నిర్వహించిన శిక్షణ ద్వారా విద్యార్థినులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం,అత్యవసర పరిస్థితుల్లో తమను తాము రక్షించుకోవడంలో మెలుకువలను తెలియజేసామని తెలిపారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ జెసిఐ సాయి లక్ష్మి మాట్లాడుతూ..నేటి సమాజంలో బాలికలకు, మహిళలకు రక్షణ లేని పరిస్థితులలో అనుకూల సమయాలలో గుండె ధైర్యంతో తమను తాము ఎలా రక్షించుకోవాలో విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు. కరాటే,కుంగ్ఫూ వంటివి స్వీయ రక్షణలో భాగమని, తెలియని వ్యక్తులతో చనువుగా ఉండరాదని, గుడ్ టచ్,బ్యాడ్ టచ్ ల గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగిందన్నారు.విద్యార్థి దశలో కేవలం చదువు,క్రీడల మీద మాత్రమే దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులు ఉద్దేశించి వ్యాఖ్యానించారు.తమ జెసిఐ ద్వారా విద్యార్థినిలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మాజీ ఆర్మీ ఉద్యోగి పిటీ ఉపాధ్యాయులు మహేశ్వరరావు మార్గ నిర్దేశకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జెసిఐ హెచ్ జిఎఫ్ కిరణ్ పోలిపల్లి, జేఎఫ్ఎం సంతోష్ నెమ్మాని,ఆదిత్య సాయి అన్నెపు, జేఎంఎఫ్ కాళిక తదితరులు సహాయ సహకారాలు అందించినట్లు తెలియజేశారు.




## నివసించే ప్రాంతంలో గ్రాఫైట్ సెరామిక్స్

**విశాఖపట్నం, జనవరి, 06, ప్రభాతవార్త**

ఇంట్లో మరింత ఆహ్లాదకరంగా ఉండేందుకు గ్రాఫైట్ సిరామిక్స్ గ్యాలరీ ఆవిష్కరించబడింది. సోమవారం స్థానిక రామా టాకీస్ రోడ్ సెంటర్ లో ఎక్సెల్ వరల్డ్, పేరిట మొట్ట మొదటి ఇంకా ఆవిష్కరించారు. గుజరాత్ రాష్ట్రం లోని మోర్బీ ప్రాంతంలో ఉత్పత్తులను ఈ గ్యాలరీలో అందుబాటులో ఉంచుతారు. ల్యాబ్ నిపుణుల పర్యవేక్షణలో నిర్వహిస్తుంటుంది. ఉపరితలం (సర్ఫేస్ ) అభివృద్ధి కోసం కావలసిన ముడి పదార్థాలు, ఇంకులను స్పెయిన్ నుండి కంపెనీ దిగుమతి చేసుకుంటుంది. సంస్థ యొక్క చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ మొదట ఆర్కిటెక్ట్ ఇంటీరియర్ డిజైనర్‌గా ఉన్నారు , ఇప్పుడు అందమైన సొగసు నిండిన టైల్స్ తయారీలో ఉత్పత్తులను అభివృద్ధి పరచు పారిశ్రామికవేత్త. చిట్టచివరి వినియోగదారు సైతం విలాసవంతమైన టైల్స్ జీవనశైలి లో చిరస్మరణీయమైన అనుభవం పొందేలాగా గ్రాఫైట్ ఉత్పత్తులను సృష్టిస్తారు.

### ఎల్వి ప్రసాద్‌లో విజయవంతంగా

## ప్లాక్ బ్రాకీథెరపీ ప్రక్రియ

**ఆరిలోవ, జనవరి, 06, ప్రభాతవార్త**



విజయవాడలోని ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రిలో కోడే వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలో డాక్టర్ అనసువ గంగూలీ కపూర్ తన బృందంతో కలిసి ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటిసారిగా ప్లాక్ బ్రాకీ థెరపీ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. కంటి క్యాన్సర్ చికిత్సలో ప్లాక్ బ్రాకీ థెరపీ ఒక అత్యాధునిక ప్రక్రియ. బ్లాక్ థెరపీ కొరాయి డల్ హెమనిజ యోమా, రెటీనాల్ వాస్కులర్ ట్యూమర్లు తో పాటు ఇతర కంటి ఉపరితల సోమర్ల వంటి ఇంట్రాక్యులర్ ట్యూమర్ల కొరకు ప్రధానంగా ఉపయోగించబడే ఒక అధునాతన చికిత్స. చిన్న లేదా మధ్యస్థ పరిమాణ ఇంట్రా ఆక్యులర్ ట్యూమర్లలో కంటి గోళం ఉదాహరణ లేదా లేజర్ ఫోటోకా గులేషన్ లేదా దహిక చికిత్సల వంటి మొదటి శ్రేణి చికిత్సలు నిరుపయోగకరమైనప్పుడు రెటీనో బ్లాస్టోమా రీఫ్రాక్టరీ కేసులలో దీన్ని తరచూ ఉపయోగిస్తారు. మల్టీ డిప్లినరీ బృందం అందరూ కలిసి వారు స్థిరమైన కట్టుబాటు శ్రద్ధతో అనాయస సహకారం వలన ప్రక్రియ విజయవంతమయ్యింది.

## ఫ్రెండ్స్ వనితా వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం

**మధురవాడ, జనవరి, 06, ప్రభాతవార్త**

ఫ్రెండ్స్ వనితా వాకర్స్ క్లబ్ ప్రమాణ స్వీకరోత్సవం జరిగింది. నూతన అధ్యక్షులురాలుగా వాకర్ కె జ్యోతికమల ఎన్నికైయ్యారు. ఈకార్యక్రమంలో తన టీమ్ ఉపాధ్యక్షులుగా భ్రమరాంబ సెక్రటరీ పద్మజ.జాయింట్ సెక్రటరీ సుజాత ట్రెజరర్ విజయలక్ష్మీజాలీవాకర్‌గా రాజ్యలక్ష్మీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లులుగా రాధరాణి పుష్పలత, రాజేశ్వరి చిన్నారి విజయ రత్నమాల , లక్ష్మీ అపర్న రోజ వీరందరిచే డిస్ట్రిక్ 101 గవర్నర్ కె ద్వారకానాథ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ జనరల్ ఐజక్ ఆర్‌సి శుభ రంగారావు, రోశిరెడ్డి , చక్రవర్తి మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సభ్యులకు ఆమె ధన్యవాదములు తెలియజేశారు.

## ఘనంగా స్క్విడ్ గేమ్ సీజన్ 2 నిర్వహణ

**విశాఖపట్నం, జనవరి, 06, ప్రభాతవార్త**

నెట్ఫ్లిక్స్ రికార్డ్ బ్రేకింగ్ సిరీస్ స్క్విడ్ గేమ్ రెండవ సీజన్ కోసం సీగ్రమ్స్ రాయల్ స్టాగ్ కలాబరేట్ చేసింది. ఈ కొలాబరషన్ రాయల్ స్టాగ్ వారి లివ్ ఇట్ లార్జ్ సిద్ధాంతాన్ని సునాయాసంగా మేళవించి ప్రపంచ వ్యాప్తంగా లక్షలాదిమందిని సమెత్మాహితులను చేసిన అంతర్జాతీయ గ్లోబల్ కల్చరల్ ఒరవడిలో ప్రేక్షకులకు ఒక లార్జర్ దాన్ లైఫ్ అనుభవాన్ని అందించింది. కె డ్రామా , యువతరాన్ని ఎంతగానో అకట్టుకుంటున్నది. అందువలన సాంస్కృతికంగా వర్తించే యువజనలను ఆకట్టుకునే విషయాలపై ప్లే చేయగలిగేందుకు ఈ అనుబంధం బ్రాండుకు వీలు కల్పిస్తుంది తద్వారా అనుబంధం ఆశయాలను కూడా దయల్ ఆప్ చేయగలుగుతుందని కొలామబరేషన్ను గురించి మాట్లాడుతూ పెర్నాడ్ రికార్డు ఇండియా జనరల్ మేనేజర్ జోయ్దీప్ బసూరాయ్ అన్నారు. నెట్ఫ్లిక్స్ వారి స్క్విడ్ గేమ్తొరాయిల్ స్టాగ్ వారి అనుబంధం కారణంగా బ్రాండ్ కె సంస్కృతిపట్ల యువతరానికి ఉన్న వీరాభిమానాన్ని ఇమోషనల్ అనుభంధాన్ని పెంచి, బ్రాండ్ , యువసాంస్కృతిక భాగాన్ని అందిపుచ్చుకోగలుగుతుందన్నారు.

### సింహాద్రినాథుని నిత్యాన్నదాన పథకానికి

## రూ.లక్ష విరాళం



**సింహాచలం, జనవరి, 06, ప్రభాతవార్త**

శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి శాశ్వత నిత్య అన్న ప్రసాద పథకమునకు గాజువాక శ్రీహరిపురం నకు చెందిన జి వెంకన్న బాబు దంపతులు లక్ష రూపాయలు విరాళముగా పర్యవేక్షణ అధికారి విక్రమ్ కు అందజేశారు. వీరికి లక్ష రూపాయలు విలువగల బాండును దాతకు అందజేశారు. తదుపరి వీరికి స్వామివారి దర్శనం అనంతరము పేద పండితులచే వేద ఆశీర్వచనం ఇచ్చి స్వామివారి ప్రసాదాలను , స్వామివారి చిత్రపటం అందజేశారు

## సింహాద్రి అప్పన్న ఆలయంలో పగల్పత్ సేవ తిరువీధిలో ఊరేగుతున్న స్వామి



**సింహాచలం, జనవరి, 06, ప్రభాతవార్త**

శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామి ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా అదివారం స్వామికి పగల్పత్ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాతసేవ, ప్రభాత ఆరాధనలు పూర్తిచేసి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవే రులతో సర్వాభరణాలతో శోభాయ మానంగా అలంకరించి బంగారు తొళ్ళక్కియాన్లో అధిష్ఠింపజేశారు. షోడశోపచారాలు సమ ర్పించిన తరువాత ఆస్థాన విద్వాంసుల నాదస్వరాలపనలు, పండితుల మంత్రోచ్ఛరణల నడుమ బేడ మండపం లో తిరువీధి ఉత్సవాన్ని జరిపారు. మార్గంలో దిక్పాలకులకు పూజలు చేశారు. భక్తుల హరినామస్మరణతో ఆలయం మార్మోగింది. తరువాత ఆస్థానమండపంలో ప్రత్యేక వేదికపై స్వామి అమ్మవార్లను అధిష్ఠింపజేసి స్థానాచార్యులు టి పి రాజగోపాల్ సారథ్యంలో అధ్యాపకులు నాలాయిర దివ్య ప్రబంధ పారాయణ చేశారు

## ఆంజనేయస్వామి ఆలయానికి విరాళం

**ఆనందపురం, జనవరి, 06, ప్రభాతవార్త**



ఆనందపురం మండలంలోని పెద్దపాలెం అభయాంజనేయ స్వామి ఆలయానికి ఇదే గ్రామానికి చెందిన నీటి సంఘం మాజీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేష్ ఆలయ ధర్మకర్త బావిశెట్టి ప్రసాద్ కు రూ.30 వేల విరాళాన్ని సోమవారం అందించారు. వెంకటేష్ తల్లిదండ్రులు కూరాకుల సంజీవరావు అప్పలకొండమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఆలయానికి విరాళంతో పాటు పంచాయతీకి చెంది ఉత్తమ సేవలు అందిస్తున్న ప్రముఖ వైద్యుడు ఏ.కృష్ణారావు, ధనలక్ష్మి సొసైటీ డైరెక్టర్ వై. అజయ్ శేఖర్, స్టేట్ బ్యాంక్ మేనేజర్ ఎం.గోవిందరావు, కింగ్ ఫ్యూయల్ అధినేత ఎన్. రేవంత్ కుమార్ రాజు, శ్రీరామ్ ఫైనాన్స్ ఏజీఎం కూరాకుల వాసులతో పాటు పంచాయితి పరిధిలో గల ప్రస్తుత సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులతో పాటు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన అధి కారులు సంఘ సేవకులకు సన్మానాలు చేసి ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా కురాకుల వెంకటేష్ మాట్లాడుతూ తల్లిదండ్రుల పేరిట ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా గ్రామాభివృద్ధి కోసం సొంత నిధులతో వివిధ పనులు చేపడుతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి సభ్యులు కోరాడ వెంకట్రావు, మాజీ సర్పంచ్ మరుపిల్ల చిన్నయ్య పాత్రుడు, సర్పంచ్ బావిశెట్టి రాజు వీఆర్వోల సంఘ జిల్లా అధ్యక్షుడు పోతిన వెంకట అప్పారావు, ఎంపిటిసి మాజీ సభ్యుడు గుండు నానాజీ, కూరాకుల మురళి, కూరాకుల ఈశ్వరరావు పాల్గొన్నారు.

### మోదీ సభకు 'జన సైనికులు'

## తరలి రావాలి

**విశాఖపట్నం, జనవరి, 06, ప్రభాతవార్త**

ప్రధాని మోదీ విశాఖ పర్యటనను విజయవంతం చేయడానికి జనసైనికులు పెద్ద ఎత్తున తరలి రావాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. జనసేన పార్టీ నగర కార్యాలయంలో దక్షిణ నియోజవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ 8 వ తేదీన జరిగే సభను , రోడ్డు షోను విజయవంతం చేయాలని తెలిపారు. జనసేన పార్టీ తరఫున రోడ్ షోలో అధికంగా పాల్గొనాలని, మోదీ పర్యటన గుర్తుండిపోయే విధంగా జనసేన శ్రేణులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం నియోజకవర్గాల వారీగా సమావేశం నిర్వహించి, దిశా,నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్యేలు, వివిధ నియోజకవర్గాల ఇన్చార్జులు, కార్పొరేటర్లు, జనసేన పార్టీ వీర మహిళలు, జనసైనికులు వివిధ హోదాలో ఉన్న జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండండి

**అగనంపూడి, జనవరి, 06, ప్రభాతవార్త**

అగనంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరయ్య విద్యాలయం అగనంపూడి శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు, సత్ప్రవర్తనతో ఉజ్వల భవిష్యత్తుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథి దువ్వాడ పోలీస్ స్టేషన్ శాంతి భద్రత విభాగం సర్కిల్ ఇన్పెక్టర్ కె మల్లేశ్వరరావు మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. సీఐ కే మల్లేశ్వరరావు అక్కయ్య జి సుధీర్‌బాబు సన్మానించారు. దివ్యజ్యోతి భవన్ ఇంచార్జి బీకే రామకోటి సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ ప్రేరణ అసోసియేషన్ ఫర్ సోషల్ సర్వీస్ సంస్థ కార్యదర్శి బి శ్రీనివాసరావు కాలేజీ లెక్చరర్స్ ఎం శ్రీదేవి పివి రత్నం శివకుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్ ముత్యం లక్ష్మికి ఆర్థిక సాయం



చోడవరం, జనవరి 5, ప్రభాతవార్త

చోడవరానికి చెందిన ప్రముఖ అథ్లెటిక్ 85 ఏళ్ల ముత్యం లక్ష్మి ఈనెల 27న కేరళలో జరిగిన జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికయ్యారు. ఆమె వెళ్లేం దుకు ఆర్థిక సంస్థ లేకపోవడంతో ఆది వారం చోడవరంలో నిర్వహించిన సిడి విఎం వారి సద్భావ రక్తదాన శిబిరం వద్దకు వచ్చి కేరళ వెళ్లేందుకు సహకార అందించాలని కోరారు. దీంతో స్పందిం చిన నిర్వాహకులు రక్తదాతలు సుమారు 20000 రూపాయలు అప్పటికప్పుడే విరాళంగా అందించి ఆమె క్రీడా స్ఫూర్తికి సహకరించారు. ఇప్పటికే ఆమె రాష్ట్ర జాతీయ స్థాయిలో అనేక బంగారు పతకాలు సాధించడంతోపాటు ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా బంగారు పతకాన్ని సాధించిన తో పాటు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో సద్భావ టీం ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సత్కరించి కేరళ వెళ్లేందుకు తగు సహకారం అందించారు దీంతో క్రీడాకారుని లక్ష్మీ ఆనందం వ్యక్తం చేస్తూ దాతలను అభినందించారు.

## ప్రధాని మోదీ విశాఖ పర్యటన విజయవంతం చేద్దాం..




నక్కపల్లి,జనవరి 5, ప్రభాతవార్త

ప్రధాని మోదీ విశాఖ పర్యటన విజయవంతం చేద్దామని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఈనెల 8న ప్రధాని విశాఖ పట్నం రానున్న నేపథ్యంలో పాయకరావుపేట నియోజకవర్గ కూటమీ నేతలు, అధికారులతో నక్కపల్లి మండలం సారిపల్లపాలెం మంత్రి స్వగృహం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కుతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధానమంత్రి మోదీ శంకుస్థాపన చేయరున్నారని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధికి ఎంత గానో దోహదపడతాయన్నారు. మూడుసార్లు ప్రధానీ అయినా ప్రజాధారణ తగ్గని నాయుకులు నరేంద్ర మోదీ అని, మోదీ విశాఖపట్నం రావడం మన అందరి అదృష్టమని చెప్పారు.ఎక్కడ ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు వేస్తున్నామన్నారు. గత ఐదు సంవత్సరాలు పాయకరావుపేట నియోజకవర్గంలో ఒక్క కంపెనీ కూడా రాలేదని గుర్తు చేశారు. కనీసం పెండింగ్‌లో ఉన్న బిల్లులు కూడా క్లీయర్ చేయలేదన్నారు. పాయకరావుపేట నియోజక వర్గంలో బల్క్ డ్రగ్ పార్క్,స్టీల్ ప్లాంట్ రాబోతున్నాయని, బల్క్ డ్రగ్ పార్క్,స్టీల్ ప్లాంట్ రాకతో పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు రానున్నాయని హెూం మంత్రి అనిత తెలిపారు. సమావేశంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్తు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్, పాయకరావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ కన్వీనర్ గెద్దం బుజ్జి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు, నక్కపల్లి మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, టిడిపి, వెద్దిరెడ్డి చిట్టిబాబు, అమలకంటి అబద్ధం, కురం దాసు నూకరాజు, కొప్పిశెట్టి బుజ్జి, కొప్పిశెట్టి కొండబాబు, దేవర సత్యనారాయణ, వైబోయిన వెంకటరమణ, గింజల లక్ష్మణరావు, మెరుగు నాగేశ్వరరావు, అయినం పూడి అప్పలరాజు, గొట్టివాడ బాబ్జి, బీజేపి కోసూరు శ్రీనివాసరావు, పోలినాటి నానాజీ, పాకలపాటి రవివర్మ, జనసేన నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## అశ్వ వాహనంపై గరుడ చలవాసుడు..

నక్కపల్లి,జనవరి 5, ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలోని ఉపమాక క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం స్వామి వారి తిరువీధి సేవ ఘనంగా జరిగింది. అశ్వ వాహనంపై గరుడాచల వాసుడు మాడవీధులలో ఊరేగుతూ భక్తులకు అపురూప దర్శనం ఇచ్చారు. పల్లకిలో గోదా దేవి అమ్మవారిని అలంకరించి తిరువీధి సేవ నిర్వహించారు. ఊరేగింపు తర్వాత ఆలయం లో తిరుప్పావై పాశుర విన్నపం చేశారు. భక్తుల గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రసాదాలు పంపిణీ చేశారు.

## హెూం మంత్రి అనితను కలిసిన ఐటీడీపీ నాయకులు



నక్కపల్లి,జనవరి 5, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గ ఐటీడీపీ నాయకులు రాష్ట్ర హెూం మంత్రి అనితని మర్యాద పూర్వకంగా సోమవారం మర్యాద పూర్వకంగా క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ పర్యటన సంబంధించి వారు తీసుకోవాల్సిన బాధ్యతలపై వారితో మంత్రి మాట్లాడారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 211 అర్జీలు

అనకాపల్లి, జనవరి 6, ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు వ్యక్తిగత, సామాజిక అంశాలపై 211 అర్జీలను అందజేసారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జిల్లా రెవిన్యూ అధికారి వై ఎస్ వి కె జి ఎస్ ఎల్ సత్యనారాయణరావు, గృహ నిర్మాణశాఖ ప్రోజెక్టు డైరెక్టరు శ్రీనివాసరావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజలు అందజేసిన అర్జీల సమస్యల గూర్చి సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడి అర్జీల పరిష్కారానికి ఆదేశాలు జారీచేసారు. పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో 211అర్జీలు రాగా అందులో రెవిన్యూ శాఖకు సంబంధించి 145, పంచాయతీరాజ్ 16, పోలీసుశాఖకు సంబంధించి 6, సర్వేశాఖకు సంబంధించి 6, మునిసిపల్ 4, సివిల్ సప్లయి 4, ఇతర శాఖలకు 30 అర్జీలు వచ్చాయి. పి.జి.ఆర్.ఎస్. అర్జీలపై పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకూడదని, అర్జీలు రీ ఓపెన్ కాకుండా, పెండింగు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రికి స్వాగత కార్యక్రమంలో అంతా భాగస్వాములు కావాలి



అనకాపల్లి, జనవరి 6, ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధికి నిధులు, ప్రోజెక్టులు అంది స్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రజలు పెద్దఎత్తున హాజరై ఘనస్వాగతం పలకాలని, రాష్ట్ర ప్రజల తరపున ధన్య వాదాలు తెలియ జేయాలని ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. జనవరి 8వ తేదీన విశాఖపట్నం ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లుపై జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో అధికారులతో సమీక్షా సమావేశం అనంతరం మీడియా సమావేశంలో హెూం, విపత్తుల నిర్వహణ శాఖామంత్రి వంగలపూడి అనిత, పార్ల మెంటు సభ్యులు సి.ఎం.రమేష్, శాసనసభ్యులతో కలిసి పాల్గొన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జిల్లాకు రూ.90వేల కోట్ల ప్రోజెక్టులు మంజూరు చేసి, గ్రీన్ ఎనర్జీ, బల్క్ డ్రగ్ పరిశ్రమలకు శంఖుస్థాపన చేయనున్నారని తెలిపారు. జిల్లాలో పరిశ్రమలు వలన ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలని, ఉపాధి అవకాశాలు మెరుగుపడాలన్నారు. రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న ప్రధానమంత్రి, ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలకడానికి పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందని, రాష్ట్రప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలియజేయ డానికి ప్రజలు తరలిరావాలన్నారు. బిజెపి, టిడిపి, జనసేన కలిసి పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడతాయని తెలిపారు.

## చోడవరం మండలంలో పర్యటించిన ఎమ్మెల్సీ రఘువర్మ



చోడవరం, జనవరి 6, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ఎమ్మెల్సీ పి.రఘువర్మ సోమ వారం చోడవరం మండలంలో విస్తృతంగా పర్యటించారు. సందర్భంగా మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల లో ఉన్న ఉపాధ్యాయులు ను కలిసి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 117 జీవో రద్దు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి కృషి చేయాలన్నారు. బదిలీలలో అందరికీ న్యాయం జరిగే విదంగా నిబంధనలు ఉండాలన్నారు. కేజీబీవీ వారికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, మోడల్ స్కూల్ వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్ దుర్గాప్రసాద్ ఉపాధ్యక్షుడు ఎం మహాలక్ష్మి నాయుడు, మండల ఏపీటీఎఫ్ అధ్యక్షుడు గొల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మల్లేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్లు డివివి రమణి, పి వరలక్ష్మి, బి ఉషారాణి, కే ధనలక్ష్మి, టీవీ రమణ, నిష్టల శర్మ, కే శ్రీనివాస్, ఎల్కే రావు, జి శ్రీనివాసరావు, జీవికె విశ్వనాథం, పి రవీంద్ర, ఎస్ ప్రభాకర్, ఎస్కే శ్రీను, వి.చిరంజీవి,వీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖడైరీ పాడిరైతులకు బోనస్ పంపిణీ

మాకవరపాలెం, జనవరి 6 ప్రభాతవార్త



సంక్రాంతి పండుగకు పాడి రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని బోనస్ అందిస్తున్నట్లు విశాఖ డైరీ డైరెక్టర్ సూర్యనారాయణ అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని రాచపల్లి శివారు ఎర్రకన్నపాలెం పాల రైతులకు బోనస్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డైరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ మాట్లాడుతూ విశాఖ డైరీ ఆధ్వర్యంలో పాడి రైతులకు అవసరమైన ఎన్నో సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా ఆరోగ్యపరంగా, విద్యాపరంగా విద్యార్థులకు, పాడి రైతుల కుటుంబాలకు డైరీ ఆధ్వర్యంలో ఎన్నో ప్రోత్సాహకాలు అందించడం జరుగుతున్నారు. ఎర్రకన్నపాలెం పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం పాడి రైతులకు సంక్రాంతి సందర్భంగా బోనస్ క్రింద రూ, 2,21,883 రైతులకు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నర్సీపట్నం డైరీ మేనేజర్, సూపర్వైజర్ శంకర్రావు, ఎరకన్నపాలెం పాలసొసైటీ అధ్యక్షులు పైలకొండ బాబు, సొసైటీ వేతన కార్యదర్శి కొల్లి లచ్చబాబు, పాల ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పు చేశాడు.. తప్పించారు.. అది హెూంమంత్రి నిజాయితీ: "బోడపాటి"



నక్కపల్లి,జనవరి 5, ప్రభాతవార్త

రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత తప్పు చేసిన తన వ్యక్తి గత సహాయకుడ్ని విషయం తెలిసిన మరుక్షణమే తప్పించడం జరిగిందంటే రాష్ట్ర హెూంమంత్రి అనిత తప్పు చేస్తే క్షమించరు అనటానికి నిదర్శనమని, అదే హెూం మంత్రి అనిత నిజాయితీ అని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు అన్నారు. సోమవారం నక్కపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని, అందులో భాగమే ఈ ప్రాంతానికి పరిశ్రమలు రావడం అని అన్నారు తప్పు చేసిన తన వ్యక్తిగత సహాయకుడ్ని నేరుగా ఆమె ప్రకటించారంటే అనితమ్మ ఎంత నిజాయితీ గల వ్యక్తితో తెలుసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోనే అహర్నిశలు కష్టపడుతున్న వ్యక్తి హెూమ్ మంత్రి అనితమ్మ అని అటువంటి హెూం మంత్రిని ఇష్టానుసారంగా మాట్లాడాలని చూస్తే క్షమించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో వాటిని పరిరక్షించేందుకు హెూం మంత్రి అనితమ్మ చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు అభినందించిన సందర్భాలు ఉన్నాయని శివ దత్తు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి, తెలుగుదేశం పార్టీకి నష్టం కలిగించే వ్యక్తులు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు ఉంటాయని, ఆ సందర్భంలో కుటుంబ సభ్యులైన క్షమించేది లేదని ఆమె ప్రకటించిన ప్రకటన ఎవరైనా ప్రకటించగలరా అని శివదత్తు అన్నారు. అనితమ్మ కాబట్టి ధైర్యంగా చెప్పగలిగారని, ఇప్పటికైనా పూర్తిస్థాయిలో వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదని శివ దత్తు సూచించారు. జనసేన పార్టీ జిల్లా, మండల నాయకులు ఆకేటి గోవిందరావు, కురందాసు అప్పల రాజు, పాము గణేశ్వరరావు, యలమంచిలి చంద్రరావు, నక్కపల్లి రాజు, స్వామి తదితరులు ఉన్నారు.

## పైడిపాలలో స్వామిత్వ (సంయుక్త) సర్వే

మాకవరపాలెం, జనవరి 7, ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం పైడిపాల గ్రామంలో స్వామిత్వ (సమగ్ర) డిజిటల్ సర్వే ప్రారంభించారు. ఈ మేరకు సోమ వారం పైడిపాలలో సర్వే కార్యక్రమాన్ని ఎంపీడీవో సీతామహాలక్ష్మి ప్రారంభించారు. చేపట్టిన ఈ సర్వే ప్రకారం గ్రామంలోని అన్ని నివాస గృహాలు, ఖాళీ స్థలాలు, భవనాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి కార్డులో నమోదు చేస్తారు. నివాస గృహాలు యొక్క చుట్టుకొలతలు లెక్కించి, రికార్డులో పొందు పరచడమే కాకుండా, సర్వే చేసిన ప్రతి అంశము డిజిటల్ చేయడం జరుగుతుందని సచివాల ఇంజనీరింగ్ అధికారి సునీల్ తెలియజేశారు. దీంతో గ్రామంలోని ప్రతి ఇల్లు వ్యాసార్థం, చుట్టుకొలతలు, మొదలైనవి రికార్డులో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సీతామహాలక్ష్మి మాట్లాడుతూ గతంలో తూటిపాల గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే స్వామిత్ర డిజిటల్ సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పైడిపాల సచివాలయ సర్వేర్ భాను, పలువురు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చోడవరం వాసవి యువతకు క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణం

చోడవరం, జనవరి 6, ప్రభాతవార్త:



చోడవరంలో వాసవి యూత్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఘనంగా 2025 సంవత్సరాల సంబంధించి ఈ పాలకవర్గం ఈ సందర్భంగా ఎన్నికైన నూతన సభ్యులతో అనకాపల్లి జిల్లా గవర్నర్ ఇన్సులేషన్ ఆఫీసర్గా, అంతర్జాతీయ వాసవి క్లబ్ కార్యవర్గ సభ్యులు కలగర్ల శేషగిరి రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రమాణ స్వీకారం చేయించారు. రీజినల్ చైర్మన్ పి అశోక్, జూన్ చైర్మన్ కొల్లూరు మణికుమార్, తదితరులు వైస్ గవర్నర్ పాల్గొన్నారు. విత్ క్లబ్ నూతన అధ్యక్షునిగా పెన్నం రాజు, సెక్రటరీగా విన్నకోట రాజేష్, ట్రెజరర్ గా అగ్రేపు శ్రీనివాస్ ప్రమాణ స్వీకరణ చేశారు. అనంతరం పాత సభ్యుల నుంచి బాధ్యతలు చేపట్టారు. తదుప వైస్ ప్రెసిడెంట్, కే సి జి యఫ్ ఇంచార్జ్, క్లబ్ డైరెక్టర్స్ కూడా ప్రమాణ స్వీకారం చేశారు. నూతన క్లబ్ సేవా కార్యక్రమంలో భాగంగా పేదవారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమ%శీ%లో యూత్ సభ్యులు శ్రేయోభిలాషులు హాజరయ్యారు.

## హెూంమంత్రి అనితమ్మను విమర్శిస్తే ఊరుకునేది లేదు: టిడిపి నాయకులు..

నక్కపల్లి,జనవరి 5, ప్రభాతవార్త



రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితమ్మ వద్ద పనిచేసిన వ్యక్తిగత సహాయకుడ్ని తప్పు చేశాడని తెలిసిన మరుక్షణమే విధుల్లో నుంచి తప్పించడం జరిగిందని, అటువంటి మా మంత్రిని విమర్శిస్తూ మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని ఆ అర్హత కూడా మీకు లేదని పాయకరావుపేట నియోజకవర్గం చెందిన టిడిపి నాయకులు హెచ్చరించారు. నక్కపల్లిలో సోమవారం టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పెద్దిరెడ్డి చిట్టిబాబు, మాజీ జెడ్పిటిసి కురందాసు నూకరాజు, అమలకంటి అబద్ధం, జనార్ధన్ లతోపాటు పలువురు స్థానిక విలేకరులతో సంయుక్తంగా మాట్లాడారు. రాష్ట్ర మాజీ మంత్రి అమర్నాథ్ వాస్తవాలు తెలియకుండా మాట్లాడటం దారుణమని, మీరు పని చేసిన సందర్భంలో స్వేచ్ఛ లేకుండా ఐదేళ్లపాటు మంత్రిగా పనిచేశారని, అటువంటి మీరా మాట్లాడేది అని వారన్నారు. ఒక ఎమ్మెల్సీ దళితులపై అమానుషంగా వ్యవహరించిన సందర్భంలో ఎటువంటి చర్యలు తీసుకున్నారు ఆనాటి మీ ప్రభుత్వం తీరు అందరికీ తెలిసినదేనని, మీరా అనితమ్మను విమర్శించేదని అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం ఉన్నప్పుడు మహిళపై జరుగుతున్న అనేకమైన సంఘటనలపై పెద్ద ఎత్తున పోరాడిన వ్యక్తి అనితమ్మ అని, ఆమెను ప్రశ్నించడానికి విమర్శించడానికి మీకు అర్హత లేదని అన్నారు. ఆధారాలు లేని ఆరోపణలు చేసి మీ పార్టీ అధినేత దగ్గర మెప్పు పొందాలని చూస్తే నిప్పు పొందండి గాని ఎటువంటి ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పైన ఉన్న గౌరవంతో తెలుగు దేశం పార్టీలో నేను సభ్యుడిగా ఉండాలని ముందుకొచ్చి సభ్యులుగా చేరారని, దీనిని కూడా విమర్శిస్తున్నారు అంటే మీరు ఎంతవరకు సమర్థులో అర్థమవుతుందని అన్నారు. పార్టీ నాయకులు జానకి శ్రీను, మెరుగు నాగేశ్వరరావు, దార్ల కృష్ణ, గొట్టివాడ బాబ్జి, సాది రెడ్డి రమేష్, ఓసిపల్లి సత్యం, ఉన్నారు.




## మంత్రి నాదెండ్ల దృష్టికి పలు సమస్యలు

నక్కపల్లి,జనవరి 5, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన రాష్ట్ర పౌర సరఫరాల మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ దృష్టికి సివిల్ సప్లై కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బోడపాటి శివదత్త ఆధ్వర్యంలో మర్యాదపూర్వక కలిసిన జనసేన పార్టీ నాయకులు పాయకరావు పేట నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులకు ఎదురవుతున్న సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి ఆగేటి గోవిందరావు, ఉప్మాక నాయకులు యలమంచిలి చంద్రావు, బంగారి రాజులు ఉన్నారు.

## జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీలలో చోడవరం విద్యార్థులకు పథకాల పంట



చోడవరం, జనవరి 6, ప్రభాతవార్త

ఇటీవల నెల్లూరులో అమీర్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన ఆల్ ఇండియా చిల్డ్రన్ ఆర్ట్ కాంపిటేషన్‌లో చోడవరం చిత్రకళా నిలయంలో శిక్షణ పొందిన పలువురు విద్యార్థులు పథకాలు సాధించారు. వారిలో మాదుగుల గ్రామానికి చెందిన పుట్టా రోహిత్ గోల్డ్ మెడల్ సాధించగా, చోడవరం కు చెందిన కె.భార్గవ్,కె.అఖిల్ కూడా పథకాలు సాధించారు. అలాగే తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై పట్నం శ్రీ ధర్శిని కళాకూడం 20వ వార్షికోత్సవం సందర్భంగా జాతీయ చిత్రలేఖనం పోటీలలో కూడా చోడవరం గ్రామానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు కూడా పథకాలు సాధించారు. వారిలో కె.చైతన్య ఉత్తమ ప్రతిభ కనబరచి గోల్డ్ మెడల్ సాధించగా, గ్రామానికి చెందిన మరో ఐదుగురు విద్యార్థులు కె.మోక్షత్, కె. అఖిల్, టి.భార్గవ్, జి.వర్షనీ, సి.హెచ్.ప్రవలిక కూడా పథకాలు సాధించారు. ఈ కాంపిటేషన్‌లో పాల్గొన్న మిగతా విద్యార్థులకు పార్టిపేషన్ సర్టిఫికేట్ లు నిర్వహకులు అంద చేసారు. ఈ సందర్భంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న, మరలా మరోసారి జాతీయ స్థాయిలో చిత్రలేఖనం పోటీలలో గుర్తింపు తెచ్చిన చోడవరం చిత్రకళా నిలయం వ్యవస్థాపకులు బొడ్డేటి సూర్యనారాయణకు, అమీర్ ఆర్టె అకాడమీ ఆధ్వర్యంలో నెల్లూరులో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిత్రలేఖనం పోటీలలో గ్రామానికి మంచి పేరు తెచ్చి పెడుతున్న సూర్యనారాయణ మాష్టారుకు స్థానిక ప్రేమ సమాజం సభ్యులతో పాటు పలువురు ప్రముఖులు అభినందించారు.

## సిహెచ్ నాగపురంలో 14 ఫైనాన్స్ ఖర్చుపై విచారణ జరగాలి..

గొలుగొండ, జనవరి 6, ప్రభాతవార్త



సిహెచ్ నాగ పురం పంచాయతీలో 2013- 18 ఆర్థిక సంవత్సరంలో 14వ ఆర్థిక సంఘం నిధులు ఖర్చుపై విచారణ జరిపించాలని సర్పంచ్ ఎలమంచిలి రఘురామచంద్రరావు ఎంపీడీవో మేరీ రోజుకు ఫిర్యాదు చేశారు. ఎంపీపీ గజ్జలపు మణికుమారి ఆధ్వర్యంలో బిర్యాని ఎంపీ డీవోకు అందజేశారు. అనంతరం మాట్లాడు తూ 2013- 18 ఆర్థిక సంవత్సరంలో 14వ ఆర్థిక సంఘం నిధులు జమ ఖర్చులపై విచారణ జరిపిం చాలని డిమాండ్ చేశారు. సుమారు 40 లక్షలు మేర నిధులు దుర్వినియోగం అయ్యాయని తెలిపారు. అప్పట్లో గ్రామ సభలు నిర్వహించకుండానే, పాలకవర్గం తెలియకుండానే నిధులు ఖర్చు చేసిరని ఆరోపించారు. ఈ విచారణను గ్రామసభ ఏర్పాటు చేసి ప్రజల సమక్షంలోనే వివరాలు వెల్లడించాలని ఈ సందర్భంగా అధికారులను డిమాండ్ చేశారు ఐదు సంవత్సరాలు మేర నిధులు దుర్వినియోగం అయ్యాయని తెలియజేశారు విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

## భూమి సమస్యలు పరిష్కారానికే.. రెవెన్యూ సదస్సులు...

గొలుగొండ జనవరి 6, ప్రభాతవార్త



సాగు భూముల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై రెవెన్యూ సదస్సు ద్వారా ఫిర్యాదులు చేసుకోవాలని ఏ ఎల్ పురం సర్పంచ్ లోచుల సుజాత అన్నారు. గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొని రైతులు తరఫున అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఎప్పటినుంచో ఎదుర్కొంటున్న భూ సమస్యలకు ఈసారైనా పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే ఎన్నో దఫాలుగా రైతులు ఫిర్యాదులు చేస్తూ వస్తున్నారని అవి కేవలం అర్థమవుతున్నాయని అధికారులు పరిశీలించి రైతులకు న్యాయం చేయాలన్నారు. రెవెన్యూ అధికారులు రైతులు వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించార్ను.మండల సర్వే సత్యనారాయణ, ఆర్ ఐ నాగరాజు, రీ సర్వే డిటి కొండబాబు, విఆర్ఓ, రెవిన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలకు సహకరించండి : సిపిఐ మండల సమితి

గొలుగొండ,జనవరి 6, ప్రభాతవార్త



ప్రజా ఉద్యమాలకు దన్నుగా నిలుస్తున్న సిపి ఐ పార్టీకి సహకారం అందించాలని జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామినాయుడు పిలుపునిచ్చారు. ఏ.ఎల్.పురం వారం సంతలో విరాళాలు సేకరణలో పాల్గొని మాట్లాడుతూ వంద సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యంపై ఎదురుదాడి చేసి ఎర్రజెండా నీడలో ఎన్నో ప్రజా సంఘాలు నెలకొల్పి ప్రజా ఉద్యమంలో ఎన్నో ప్రాణ త్యాగాలు చేసి పురుడు పోసుకుంది భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని తెలిపారు. నేటి రాజకీయాలు ఖర్చుతో కూడుకున్న శక్తులుగా ఎదుగుతున్నాయి అన్నారు. ఎన్నో ప్రభుత్వాలు వచ్చినా ప్రజల పక్షాన నిలబడిన సిపిఐ పార్టీ అరెస్టులకు వెనుకాడదన్నారు. ఆదరక బెదరని ప్రజా ఉద్యమాలు చేస్తూనే ప్రజల గొంతుకై పోరాటాలు చేస్తుందన్నారు. కార్మిక శ్రమ జీవులు, చిరు వ్యాపారస్తులు, సాను భూతిపరులు విరాళంగా సహకరించాలి అని పిలుపునిచ్చారు. సిపిఐ మండల కార్యవర్గ సమితి సభ్యులు మేకా సత్యనారాయణ, మేకా భాస్కరరావు, జి.రాధాకృష్ణ, సత్యనారాయణ, బాబులు, సత్యనారాయణ, చిరంజీవి, అప్పలనాయుడు, సురేష్, ప్రసాద్, సన్యాసిరావు, దొరబాబు, అప్పారావు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 30 ఫిర్యాదులు

అనకాపల్లి, జనవరి 6, ప్రభాతవార్త



జిల్లా పోలీసు కార్యలయంలో ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదికకు వచ్చిన 30 ఫిర్యా దులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా అదనపు ఎస్పీ నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ ఎం దేవ ప్రసాద్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ డిఎస్పీ బి.అప్పారావు, ఎస్సై డి.వెంకన్న పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పేసా కమిటీ ఎన్నికలు



డుంబ్రిగుడ రూరల్, జనవరి 6, ప్రభాతవార్త

మండలంలోని సోవ్వా పంచాయతీ కేంద్రం వద్ద సోమవారం సర్పంచ్ పాండోయి సోయిత అధ్యక్షతన, ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసారధి ఆధ్వర్యంలో కరకవలస గ్రామంలో పేసా కమిటీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా గొల్లోరి గోపాల్, కార్యదర్శిగా మర్రి బికు నులను ఈ ఎన్నికల్లో ఏకగ్రీవంగా గెలుపొందిన వారికిఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసారధి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. గ్రామసచివాలయం ఉద్యోగులు నంద, సంజీవ్, ప్రజా ప్రతినిధులు, కమలాకర్, ఉపాధ్యాయులు సారథి,రత్నకుమారి, నాయకులు వైసిపి సీనియర్ నాయకుడు అశోక్‌కుమార్, కామరాజు, దామోదర్, అప్పలస్వామి,ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉపాధి హామీ పథకం ఉద్యోగుల డైరీలు ఆవిష్కరణ

రంపచోడవరం, జనవరి 6, ప్రభాతవార్త



ఏజెన్సీలోని ఎస్సీ ఎస్టీ ఉపాధి హామీ పథకం ఉద్యోగుల 2025 నూతన సంవత్సర డైరీని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్ప శ్రీ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలోని ఏడు మండలాల్లో ఉపాధి హామీ పథకం పనులు మంజూరైనవి ఎప్పటి కప్పుడు పనులు పూర్తి చేయించి ఆయా గ్రామాలకు ఉపయోగములోనికి తీసుకురావాలని ఆయన అన్నారు. ఏడు మండలాల్లోని గ్రామాలలో ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు లేనివారికి దరఖాస్తు చేసుకున్న వెంటనే జాబ్ కార్డులు మంజూరు చేయాలని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీ మాట్లాడుతూ ఏజెన్సీలోని మంజూరైన ఉపాధి పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి కుటుంబానికి జాబ్ కార్డులు ఉన్నవారికి ఉపాధి పనులు కల్పించాలని ఆమె అన్నారు. ఉపాధి హామీ పథకం ఏపీడి జి.శ్రీనివాస రావు, పిఎఓ ఎల్.రాంబాబు, ఉపాధి హామీ పథకం ఎపిఓలు సురేష్ కుమార్, సత్యనారాయణ, సాయిబాబా పాల్గొన్నారు.

## టిడిపి, వైసిపి భేదమెందుకు'నస'.. ఒక్కటైతేనే 'పీసా'



కొయ్యూరు, జనవరి 6, ప్రభాతవార్త

టిడిపి, బిజెపి, జనసేన, వైసిపి అనే బేధం లేకుండా, గ్రామాభివృద్ధికై ఏకతాటిపైకి రావాలనే భావించిన నేతలు, ఏకాభిప్రాయంతో పిసా ఎన్నికలను ఏకగ్రీవం చేశారు. జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, ఎంపీపీ బడుగు రమేష్ బాబు నేతృత్వంలో ఇరు పార్టీల నేతలు బి.శివ రామరాజు, సర్పంచ్ త్రినాధ్ మూర్తి పడాల్, కోసూరి రాంబాబు, ఆగూరు రాంబాబు తదితర ఇరుపార్టీ నేతలు కలిసి తుమ్మల బంధ, మంప ఎన్నికలను ఏకగ్రీవంగా ముగించారు. మంపలో సాగిన రామకృష్ణ వైస్ ప్రెసిడెంట్‌గా, ఇంగువ అనంతలక్ష్మి కార్యదర్శిగా, తుమ్మలబందలో ఆగూరు సత్తిబాబు వైస్ ప్రెసిడెంట్‌గా, గడుతూరి కొండబాబు కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇక కొయ్యూరులో ఎన్నిక అనివార్యమవగా వైస్ ప్రెసిడెంట్ గా వీరయ్య దొర, వసపరి బుజ్జిబాబు కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కాగా కొయ్యూరులో అనిసెట్టి చిరం జీవి, సర్పంచ్ మాకాడ బాలరాజు, ఎంపీటీసీ మల్లికార్జున్, తోటదొరబాబు, మేడిబోయిన సత్తిబాబు మేడి బోయిన చిన్న, బూర్గులయ్య, మొట్టడం అశోక్ తదితరులు పాల్గొన్నారు. కాగా కొండగోకిరిలో ఎన్నిక నిర్వహించగా, వైసీపీ మద్దతు దారులకు 236 ఓట్లకుగాను 236 ఓట్లురాగా, టిడిపికి ఒక్క ఓటు కూడా రాలేదు. వైస్ ప్రెసిడెంట్‌గా పల్లి సత్యనారాయణ, కార్యదర్శిగా మడకం గోపి ఎన్నికయ్యారు. ఇక తుల బాడలో ఆదివాసి గిరిజన సంఘంనుండి వైస్ ప్రెసిడెంట్‌గా కిల్లో శంకర్, కార్యదర్శిగా గెమ్మెలి రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా మారుమూల బూదరాళ్లలో కోరం లేక వాయిదా వేస్తున్నట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. అయితే ఈ నిర్ణయంపై టిడిపి నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ, కోరం ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగా వాయిదా వేశారంటూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## అంగన్వాడీల్లో 'ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్'డే

కొయ్యూరు, జనవరి 6, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెల 5వ తేదీన 'ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్'డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిడిపిఒ విజయ కుమారి తెలిపారు. ఇప్పటికే ప్రాజెక్టు పరిధిలోని సుమారు 150 అంగన్వాడి కేంద్రాల్లో ఈ కార్యక్రమం పూర్తి చేయబడిందన్నారు. ఇందులో భాగంగా సోమవారం కింటవానిపాలెం, సింగవరం కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రీ స్కూల్ పిల్లల తల్లులు, గ్రామస్తులు హాజరు అయ్యారన్నారు. ప్రీస్కూల్ పిల్లలకు కేంద్రంలో సిలబస్ ప్రకారం నంబరు కాన్సెప్ట్ గురించి తెలియజేయడానికి పిల్లలతోటే కూర గాయల మార్కెట్, కూరగాయల ధరలు పలికించటం జరిగిందన్నారు. ఈ విధంగా ప్రతినెల ఒక కాన్సెప్ట్ థీమ్స్ అన్నీ పిల్లలకు నేర్పించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు కొండమ్మ, కనకమహాలక్ష్మి, రెండు కేంద్రాల అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## మొదటిసారిగా ఆరోగ్యశ్రీ ప్రోత్సాహకం పంపిణీ

పాడేరు,జనవరి6,ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి చరిత్రలో మొట్ట మొదటిసారిగా ఆరోగ్యశ్రీ ఇన్సెంటివ్ ను సంబంధిత దాక్టర్లకు, నర్సులకు, ఎంఎన్ఒ, పారా మెడికల్ సిబ్బంది, ఆయా, తోటీలకు అందజేయడం జరిగింది. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. దినేష్ కుమార్ గారి పది లక్షల చెక్కును ఆసుపత్రి పర్యవేక్షకురాలు డా. విశ్వమిత్రకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ విభాగాన్ని ఎపివివిపి నుండి వైద్య విద్యకు మార్చిన అనంతరం ఈ విధానంలో ఇది అందుకున్న రూ.పది లక్షలను ఆరోగ్య శ్రీ కింద చికిత్స పొందిన రోగులకు సేవలందించిన ప్రతి ఆసుపత్రి ఉద్యోగికి వారి వారి కేడర్ ప్రకారం ప్రభుత్వ నిబంధనల మేరకు పంపిణీ చేయాలని ఆదేశించారు.పాడేరు ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఆరోగ్యశ్రీ ఇన్సెంటివ్ ను అందించడంలో చొరవ తీసుకున్న డా. విశ్వ మిత్ర గారిని కలెక్టర్ అభినందించారు. ఇక ముందు కూడా ఆరోగ్యశ్రీ ఇన్సెంటివ్ ను సంబంధిత దాక్టర్లకు, సిబ్బందికి పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు.

## మైనర్ బాలిక అత్యాచార ఘటనపై ప్రభుత్వం,అధికారులు స్పందించక పోతే..


పాడేరు, జనవరి 6, ప్రభాతవార్త



జిమాడుగుల గాంధీనగర్ ఆశ్రమ పాఠశాలలో అత్యాచార ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం అధికారులు స్పందించకపోతే న్యాయం జరిగే వరకూ నిరాహార దీక్షలు చేపడతామని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కృష్ణ, మహిళా సంఘం నేత కంబిడి లత కుమారి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిపై అత్యాచారం ఘటనపై బాధితల్లిదండ్రులు న్యాయం చేయాలని అనేక రూపాల్లో ఉద్యమాలు చేపడుతున్న, తల్లితండ్రులు తమ బాధ, సిగ్గు విడిచి, రోడ్డు మీద వచ్చి తమకు న్యాయం చేయాలని, అరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అధికారులు స్పందించకపోవడం చాలా దుర్మార్గమన్నారు. ఘటన జరిగి 15 రోజులు గడుస్తున్న అధికార యంత్రాంగం దానిమీద నోరు మెదపక్క పోవటం, కనీసం ఏం జరిగిందో విచారణ చేయలేని పరిస్థితులు అధికారులు ఉన్నారంటే, బలమైన రాజకీయ ఒత్తిడి అనే పరిస్థితి స్పష్టంగా అర్థమవుతుందని, వారన్నారు. ఇంత జరిగినా నిర్లక్ష్యంగా వ్యవహరించిన హెచ్ఎం, వార్డెన్లను సస్పెండ్ చేయకపోవటం. దీని వెనకాల రాజకీయ కుట్ర దాగి ఉందని వారు ఆరోపించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన హెచ్ఎం వార్డెన్ లను తక్షణమే సస్పెండ్ చేయాలని, లేనిపక్షంలో తమకు న్యాయం జరిగే వరకూ, ఐటీడీఏ ముందు నిరాహార దీక్షలు చేపడతామని తల్లితండ్రులు, విద్యార్థి సంఘాలు మహిళా సంఘాలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘ నేతలు శ్రీలత, వినీత్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థినులకు స్క్రీనింగ్ పరీక్షలు

రాజవొమ్మంగి, జనవరి 6, ప్రభాతవార్త



వాతంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత య.పి.పాఠశాలలో యం.ఎల్. హెచ్.పి.బి. లక్ష్మి 94 మంది విద్యార్థినులకు సోమవారం రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమంలో భాగంగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఎత్తు బరువు, బి.పి., హెచ్.బి. పరీక్షలను చేశారు. ఆరోగ్య జాగ్రత్తలను అవగాహనను కల్పించారు. వార్డెన్ ముర్ల శివసుధర్శిని, హెల్త్ అసిస్టెంట్ కంచెం శ్యామ్యూల్, ఉపాధ్యాయులు కోసూరి మహేశ్వరి, కోటం కన్నయ్యమ్మ, కె. వరహాలమ్మ, వై.బాలకృష్ణ, బోను, జె.మహేశ్వరి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కొత్త పోయిపల్లిలో తాగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు..



పాడేరు,జనవరి6,ప్రభాతవార్త

పెదబయలు మండలం పెదకోడాపల్లి పంచాయతి కొత్త పోయిపల్లి గ్రామాన్ని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కలెక్టర్ వద్ద పలు సమస్యలు ఏకరువు పెట్టారు. ముఖ్యంగా జేజేఎం కింద బోర్ మంజూరు అయినప్పటికీ కనెక్షన్లు ఇవ్వలేదని, తాగునీరు సరిపోవటం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. కలెక్టర్ స్పందిస్తూ అక్కడ ఉన్న ఊట నీటిని స్టోర్ చేసి పంపింగ్ ద్వారా సరఫరా చేయడానికి, మిగిలిన నీటిని సాగుకు మళ్ళించడానికి గల అవకాశాన్ని పరిశీలించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వాటర్ అండ్ సానిటేషన్ కమిటీల ఎన్నికలు ఒక వారంలోగా పూర్తీ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వర్షాకాలంలో చెరువు నిండి కిందన ఉన్న పొలాలు ముంపుకు గురవుతున్నాయని, దాని వల్ల నష్టపోతున్నామని కొందరు కలెక్టర్ దృష్టికి తేగా ఎన్ఆర్ఇజిఎస్ కింద ప్రవాహ మల్లింపుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న పాటశాల శిధిలావస్థకు చేరుకున్నందున నూతనంగా నిర్మిస్తున్న పాటశాల నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించారు. పాటశాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించడంతో పాటు విద్యార్థుల నైపుణ్యాన్ని పరిశీలించారు. పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఎక్కాలు చదివించడం, లెక్కలు చేయించడం చేసి సంతృప్తి వ్యక్త పరిచారు. బేస్ లైన్ పరీక్షలో సి గ్రేడ్ లో ఉన్న విధ్యార్థులతో లేకలు చేయించి, చదివించి వారు మెరుగుపడటం పట్ల అభినందించారు. గ్రామంలో 53 గృహాలుండగా 20 మంది డిగ్రీ చదువుకుని ఖాళీగా ఉండటాన్ని గుర్తించిన కలెక్టర్ వారికి అవసరమైన నైపుణ్య శిక్షణలు అందిస్తామన్నారు. అక్కడ అందరూ పివిటిజి తెగకు చెందిన వారే ఉన్నారని, ఎవరికీ స్వంత ఇల్లు లేదని తెలుసుకుని పిఎంఎవై కింద మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదే గ్రామంలో జరుగుతున్న పేసా గ్రామ సభ ఎన్నికల నిర్వహణను పరిశీలించిన కలెక్టర్ ఎన్నిక విధానాన్ని పరిశీలించి ఎటువంటి అవకతవకలు అవకాశం లేకుండా పారార్శకంగా నిర్వహించాలన్నారు. కొత్త పోయిపల్లి, వాకపల్లి గ్రామాలకు చెందిన 274 మంది ఓటర్లలో కోరం కు సరిపడా 93 మంది హాజరు కావడంతో ఉపాధ్యక్ష, కార్యదర్శిల ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో పాంగి భాస్కర రావు ఉపాధ్యక్షులుగా, పాంగి బాష్కర రావు కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమాలలో ఎంపిడిఓ పూర్ణయ్య, పేసా ఎన్నికల ప్రత్యేకాధికారి, పశుసంవర్ధక శాఖ ఎడి రాజా రవికుమార్, పోలింగ్ అధికారి వి. చలపతి రావు, సర్పంచ్ బట్టి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెహందీ పోటీలు

అరకులోయ, జనవరి 6, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో కళాశాలలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని మెహందీ పోటీలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే భరత్ కుమార్ నాయక్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.క.పుష్పరాజు అధ్యక్ష వహించారు. కన్వీనర్ పి సుందరి రాణి పర్యవేక్షణలో ఈ పోటీలను నిర్వహించగా, పోటీల్లో గెలు పొందిన విద్యార్థులకు సంక్రాంతి సంబరాల రోజు బహుమతి ప్రధానం ఉంటుందని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలియజేశారు. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ సభ్యులు వై.విజయలక్ష్మి, ఎం.అనిత కుమారి, కె అంబిక, ఎన్ఎస్ఎస్ పిఓ పి.నాగబాబు ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్ పాల్గొన్నారు. ఈ పోటీల్లో 15మంది విద్యార్థిని విద్యార్థులు పోటీపడ్డారు.

## పంచాయితీ పరిధిలో ప్రభుత్వ భూముల వివరాలివ్వండి..

గూడెంకొత్తవీధి జనవరి 6 ప్రభాతవార్త



మండలంలో జీకేవీది పంచాయితీ పరిధిలో ప్రభుత్వ భూముల వివరాలను సర్వే నెంబర్లతో సహా తమకు అందజేయాలని స్థానిక ఉపసర్పంచ్ పీసా ఉపాధ్యక్షులు కార్యదర్శులు డిమాండ్ చేశారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. పంచాయితీ పరిధిలో ప్రభుత్వ భూములు అన్యక్రాంతమవుతున్నాయని ప్రభుత్వ స్థలాలు ఎవరి ఆధీనంలో ఉన్నాయో తెలియని పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వ భూములను ప్రజా ప్రయోజనాల రీత్యా మాత్రమే వాడుకోవాలని కొంతమంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతుండడంతో పంచాయితీ అభివృద్ధికి తీరని నష్టమన్నారు.నిరుద్యోగుల కొరకు షాపులు నిర్మించి జీవనోపాధికి అవకాశాలు కల్పించాలన్న సొంత భూములంటూ కొంతమంది అడ్డుకుంటున్నారన్నారు. నిరుద్యోగ యువతకి అవకాశాలు కల్పించాలన్న ప్రభుత్వానికి సంబంధించిన భవనాలు నిర్మించాలన్న పంచాయితీ సర్పంచ్ పీసా కమిటీ సభ్యులుగా తెలుసుకోవాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. పంచాయితీ పరిధిలో ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఎంతుందో పూర్తి వివరాలు ఇవ్వాలని కోరారు. వైస్ సర్పంచ్ రాంబాబు,ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు,వైసిపి నాయకులు అరుణ్ కుమార్, పీసా కమిటీ ఉపాధ్యక్షులు లకే రామచంద్ర, పరమేశ్వరరావు, పీసా కమిటీ కార్యదర్శులు భూపతి,రవి గిరి తదితరులు పాల్గొన్నారు.

## వాతంగి పీసా కమిటీ గ్రామసభ మూడోసారి వాయిదా



రాజవొమ్మంగి, జనవరి 6, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం వాతంగి గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి అధ్యక్షతన ప్రత్యేకాధికారి, ఎం.పి.డి.ఓ ఎల్.యాదగిరేశ్వరరావు సమక్షంలో మూడోసారి నిర్వహించిన పీసా గ్రామసభ కొరమ్ లేక 10 తేదీకి వాయిదా పడినట్లు ఎన్నికల అధికారి డా.తరుణ్ కుమార్ వెల్లడించారు. వాతంగి పంచాయితీ లో గల కొమరాపురం, వాతంగి గ్రామాలకు చెందిన 1, 013 ఓటర్లలో 30 శాతం మంది పీసా గ్రామసభకు హాజరై వైస్ చైర్మన్, కార్యదర్శిని ఎన్నుకోవాల్సి వుంది. గత నెల 21 తేదీన 230 మంది, 28 తేదీన సభకు 180 మంది హాజరు కావడంతో కొరమ్ లేక వాయిదా పడిందని డా.తరుణ్ కుమార్ వెల్లడించారు. 6 తేదీ సభకు కొరమ్ లేకపోవడంతో పీసా సభకు వచ్చిన అర్జీదారులు 10 తేదీకి వాయిదా వేయమని ఎంపీడీఓని కోరారు. కొమరాపురం, వాతంగి గ్రామాలను వేర్వేరుగా పీసా గ్రామసభలు జరిపి కమిటీలను వేయాలని సర్పంచ్, ఎంపిడిఓ, ఎన్నికల అధికారికి అర్జీని స్థానికులు ఇచ్చారు. ఉన్నతస్థాయి అధికారులతో ఎంపీడీఓ యాదగిరేశ్వరరావు ఫోన్ లో రెండు గ్రామాల పీసా కమిటీల ఏర్పాటుపై అడుగగా అలా వీలుపడదని ఉన్నతస్థాయి అధికారులు అన్నట్లు సభలో ఎంపీడీఓవెల్లడించారు. 10 తేదీన సభకు సభ్యులు హాజరు అయ్యేలా సహకరించాలని మాజీ ఎంపిపి రెడ్డి రమణను యంపీడిఓ కోరారు. అర్జీతో బాటు జరిగిన విషయాలను పంచాయితీ తీర్మానంలో కార్యదర్శి శ్రీనివాస్ నమోదు చేసి సభకు హాజరైన వారికి చదివి వినిపించారు. సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, వైస్. ఎంపిపి జుర్రా రాజేశ్వరి, ఉపసర్పంచ్ రాళ్లగడ్డ అర్జున్, ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఎన్నికల అధికారి డా.తరుణ్ కుమార్, విఆర్వో చదల వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ జుర్రా జాన్ బాబు, మఠం నాగభూషణం, లొసుల సంతోషరావు, శెట్టిపల్లి చంద్రమౌళి, కాకూరి వెంకట్రావు, కతనపల్లి రాంబాబు, గ్రామస్తులు,సచివాలయ ఉద్యోగులు బండి రత్నకుమార్, యాట్ల కిరణ్మయి, చిచ్చుడి వెంకటేష్, గోము ధర్మతేజ, యాట్ల లోవకుమారి, వనపల సతీష్, పోలీస్ సిబ్బంది బందోబస్తు విధులను నిర్వహించారు. సోమవారం చెరుకుంపాలెం పీసా కమిటీ గ్రామ సభ నాలుగోసారి వాయిదా పడినట్లు సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు తెలిపారు. ఇదే పంచాయితీ వై కుంటాపురం గ్రామంలో ఒకే గిరిజన మహిళ ఉండటంతో అక్కడ కమిటీ ఎన్నికలు జరుగలేదని సర్పంచ్ నాగేశ్వరరావు వెల్లడించారు.

## 19న పాడేరు శ్రీమోదకొండమ్మ తల్లి సంక్రాంతి తీర్థ మహోత్సవాలు

పాడేరు,జనవరి6,ప్రభాతవార్త



పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటి నిర్వహించిన సమావేశంలో శాసన సభ్యులు మత్స్య రాస విశ్వేశ్వర రాజు అధ్యక్షతన ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహించే సంక్రాంతి మహోత్సవాలు ఈ ఏడాది కూడా జనవరి 19న నిర్వహించేందుకు ప్రకటించారు. భక్తులు వేసిన అమ్మవారు హుండీ కానుకలు లెక్కించారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి శాసన సభ్యులు మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ మోదకొండమ్మ అమ్మవారికి ఆనవయితీగా ప్రతి ఏడాది జరుపుకునే సంక్రాంతి మహోత్సవాలు ఈ ఏడాది ఈ నెల 19న నిర్వహించడానికి నిశ్చయించా మన్నారు. కావున ఈ మహోత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు అవుతూ విజయవంతం చేయాలని శాసన సభ్యులు కోరారు. తీర్థం రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలు, అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు, విద్యుత్ దీపాలంకరణతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదే విధంగా ఆ రోజు భక్తులు హాజరై అమ్మవారి తీర్థాన్ని పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆలయ కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు కోరారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు, మాజీ జెడ్పీ ఛైర్పర్సన్ వంజంగి కాంతమ్మ, మాజీ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు, గ్రామ పెద్దలు సాగిన గంగన్న పడాల్, పలాసి కృష్ణారావు, ఆలయ స్థల దాతలు లకే ఈశ్వరమ్మ, వర్తక సంఘం పెద్దలు, ఉడ త్రినాధ్, రామ మెడికల్ మూర్తి, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## చింతపల్లి డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

చింతపల్లి జనవరి 6 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాలు 262 మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభించాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ .ఎం .విజయ భారతి తెలిపారు. సోమవారం కళాశాల ప్రాంగణంలో చెన్నైకి చెందిన ఫాక్సన్, టాటా ఎలక్ట్రానిక్స్, జీకే, మదర్ సన్, షో మీ కంపెనీలు జాబ్ మేళాలు నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందన్నారు. విద్యార్హత మౌఖిక ఇంటర్వ్యూ ఆధారంగా అర్హులైన విద్యార్థులకు వివిధ కంపెనీలు ఉద్యోగాలు కల్పించే అన్నారు. ఎంపికైన నిరుద్యోగ యువత ఉద్యోగాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అలాగే మంగళవారం కూడా కళాశాలలో జాబ్ మేళాను కొనసాగిస్తామని 10 ఇంటర్ డిగ్రీ పీజీ డిప్లమో ఐటిఐ ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులు ఇంటర్వ్యూలకు నేరుగా హాజరు కావచ్చును అన్నారు. వివిధ కంపెనీల డైరెక్టర్లు ఎం గంగరాజు, టి సుధాకర్, ధనుంజయ్ ,వివిఏ రాజు, శ్యామ్ కుమార్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్ ,పాత్రుడు డాక్టర్ రమణ, కే. సంతోషి, కే .లీలావతి ,డాక్టర్ కేజియ, రవీంద్రనాయక్, జగదీష్ బాబు, టీ. జగత్ రాయ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజక్ట్ పూర్తైయ్యే వరకు అభివృద్ధిని కొనసాగించాలి




వి.ఆర్.పురం,జనవరి 6, ప్రభాతవార్త

పోలవరం ప్రాజక్ట్ ముంపు పేరిట ఆర్.అండ్.బి శాఖ అధికారులు మండలంలోని రహదారులను పట్టించుకోవటం లేదని, పోలవరం ప్రాజక్ట్ పూర్తైయ్యే వరకు రోడ్లు, వంతెనలు, భవనాల నిర్మాణం యధాతథంగా కొనసాగించాలని ఎంపిపి కారం.లక్ష్మి, జడ్.పి.టి.సి సభ్యులు వాళ్ళ.రంగారెడ్డిలు డిమాండ్ చేశారు. సోమవారం స్దానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కారం.లక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో స్దానిక ప్రజా ప్రతినిధులు రోడ్ల విషయమై అధికారులను నిలదీశారు. మండలంలోని ఆర్.అండ్.బి రోడ్లను గాలికి వదిలేశారని ఆరోపించారు. శ్రీరామగిరి సర్పంచ్ పులి.సంతోష కుమార్ మాట్లాడారు. అన్నవరం వాగుపై చప్ట కూలిపోయి అయిదేళ్ళ కావస్తున్నా, వాగు పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టటం లేదని అన్నారు. వాగు పై వంతెన లేని కారణంగా వి.ఆర్.పురం నుండి చింతూరు వెళ్ళే 35.కిమి రహదారి బస్సు రాకపోకలకు నోచుకోవడం లేదన్నారు. దీంతో ఆర్.టి.సి కి చెందాల్సిన సంపద ప్రవేటు వాహనాల పాలవుతుందన్నారు. తక్షణమే అన్నవరం బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలన్నారు.

**పాపికొండల రహదారి చూస్తే వెన్నులో వణుకు పట్టాల్సిందే: జడ్.పి.టి.సి రంగారెడ్డి...**

మండల కేంద్రం రేఖపల్లి నుండి ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన పాపికొండల ప్రాంతానికి వెళ్ళే 18.కిమీ రహదారిని పరిశీలిస్తే, అసలు ఆర్.అండ్.బి శాఖ అంటు ఉందా అనే సందేహం వ్యక్తమవుతుందని జడ్.పి.టి.సి రంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలోని పర్యాటక ప్రాంతాల్లో ఒకటిగా పేరొందిన పాపికొండల రహదారిని అంత నిర్లక్షం చేయటం తగదని ఆయన అన్నారు. తక్షణమే రేఖపల్లి నుండి పోచవరం వరకు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సర్పంచ్‌లు పూనెం.సరోజిని, వేట్టి.లక్ష్మి, సవలం.మారయ్య, సోడి.నరసమ్మ, ఎంపిటిసి లు బంధం.విజయలక్ష్మి, వడ్డాణపు.శారద, తహసీల్దార్ సరస్వతి, ఎంపిడిఒ శశిభూషణ్ రావు, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఎనిమిది ఎకరాల్లో గంజాయి సాగు ధ్వంసం..

పాడేరు,జనవరి6,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పోలీసుల బృందం, ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్మెంట్ (ఈగల్) ఇన్ స్పెక్టర్ జనరల్ ఆకే.రవికృష్ణ నాయకత్వంలో ఈగల్ ఎస్పీ నాగేష్ బాబు, అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, పాడేరు డీఎస్పి ప్రమోద్, పాడేరు సిఐ డీ.దీనబంధు, జి.మాడుగుల సిఐ శ్రీనివాసరావు, పెదబయలు ఎస్ఐకె. రమణ, రెవెన్యూ, అటవీశాఖ, ఎన్ సిఎన్బి సిబ్బంది, జిల్లా పోలీస్ సిబ్బంది సహకారంతో పెదబయలు మండలం పాతపాడు గ్రామం సమీపంలో గంజాయి సాగు జరుగుతున్న 8 ఎకరాల గంజాయి (కానబిస్) తోటలను ధ్వంసం చేశారు. గంజాయి అక్రమ సాగు నియంత్రణ కోసం చేపట్టిన ప్రాధాన్యమైన ఆపరేషన్. ఈ ఆపరేషన్లో డ్రోన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సేవలు, టూల్స్‌ను ఉపయోగించి ఈ గంజా సాగులను గుర్తించి గంజాయి సాగును ధ్వంసం చేయడానికి ఎంతోసహకరించాయి. పాడేరు జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐజి అకే రవి కృష్ణ మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో ఇప్పటి వరకు 2,000 ఎకరాలను డ్రోన్ సర్వే బృందం పర్యవేక్షించి,డ్రోన్ సేవల ద్వారా అక్రమ మాదకద్రవ్య ఉత్పత్తి పెరుగుతున్న ముప్పును ఎదుర్కొనే ప్రయత్నం కొనసాగు తోందనీ ఇందులో భాగంగా గంజాయి సాగుపై డ్రోన్ సహకారంతో ధ్వంసం చేయడం జరుగుతుం దన్నారు. ఈ ఏడాది పాతపాడు గ్రామం లో రాజ్మా కింగ్ బీన్స్, మిల్లెట్ వంటి ప్రత్యామ్నాయ పంటలను అందజేస్తున్నామన్నారు.అల్లూరి జిల్లా పోలీస్ విభాగం, స్థానిక గ్రామాలతో కలిసి మరింత శాశ్వతమైన, చట్టబద్ధమైన వ్యవసాయ పద్ధతుల వైపు మారేందుకు సహాయం చేయడంలో నిబద్ధంగా ఉంటుందనీ ఐజి అన్నారు. దీంతో ఈ విధంగా ప్రాంతం కోసం మెరుగైన భవిష్యత్తును నిర్ధారిస్తుందన్నారు. గంజాయి మహమ్మారిని నివారించడానికి చేస్తున్న ఈ చర్యలను ప్రజలందరూ అర్థం చేసుకొని, ఏమైనా డ్రగ్స్ సమాచారం ఉంటే 1972 నంబర్కు కాల్ చేసి, పోలీసు శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని ఐజి ఆకే.రవికృష్ణకోరారు. పాతపాడు గ్రామంలో గంజాయి సాగు ధ్వంసం చేసి అనంతరం ఆ మొక్కలను అక్కడే ఐజి,ఎస్పీలు,సిబ్బందితో కలిసి గ్రామస్తులతో ఐజి దగ్ధం చేయించారు. అనంతరం పాతపాడు గ్రామ ప్రజలతో సమావేధం ఏర్పాటు చేసి గంజా సాగు వల్ల గ్రామం, సమాజం భవిష్యత్తుకు ఏర్పడే హానిని వివరించడం జరిగిందనీ అంతేకాకుండా గ్రామస్తులు అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనకుండా ప్రతిజ్ఞ చేయించి, గ్రామానికి ప్రత్యామ్నాయ పంటలను అందించడానికి పోలీసు శాఖ సాయం అందించడానికి సిద్ధంగా ఉందని హామీ ఇవ్వడం జరిగిందనీ ఐజి ఆకె ఆకే.రవికృష్ణ పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎస్పీలు,డిఎస్పీ,సిఐ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగుల ఆన్లైన్ హాజరు తప్పనిసరి..



చింతపల్లి, జనవరి 6, ప్రభాతవార్త

గ్రామ సచివాలయం ఉద్యోగులు విధిగా ఆన్లైన్ హాజరు నమోదు చేసుకోవాలని స్థానిక ఎంపీడీవో యుఎస్ వి.శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గ్రామ సచివాలయం ఉద్యో గులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రధానంగా సచివాలయం పరిధిలో ఈ కేవైసీ, ఎన్పిసిఐ హౌస్ హెూల్డ్ సర్వేను వేగవంతం చేయాలన్నారు. ఏపీ ఈ సర్వర్ నగద వెంటనే జమ చేయాలన్నారు. మిస్సింగ్ సిటిజన్ ఉద్యోగులను సర్వేలో చేర్చారన్నారు. టీఎంఎఫ్ స్కూల్ శానిటేషన్ మరుగుదొడ్లు పరిశీలించాలన్నారు. ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## భూ సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు..




పాడేరు,జనవరి6,ప్రభాతవార్త

భూ సమస్యల సత్వర పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం పాడేరు మండలం గుత్తులపుట్టు గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ యంత్రాంగం మీ వద్దకే వచ్చి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తోందన్నారు. రెవెన్యూ పరమైన సమస్యలకు దరఖాస్తులు అందజేస్తే పరిష్కరి0చడం జరుగుతుందని, భూ సమస్యలు మ్యుటేషన్లు, ధృవ పత్రాలు జారీ చేయడానికి ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని స్పష్టం చేసారు. భూ సరిహద్దుల సమస్యలు, భూముల ఆక్రమణలు, కుల ధృవీకరణ పత్రాలు, ఫ్యామిలీ సర్టిఫికేట్లు జారీ చేస్తామన్నారు. రెవెన్యూ సదస్సులలో సమస్యలను అధికారులు దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది గ్రామ సభలలో అందుబాటులో ఉంటారని సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపడతారని కలెక్టర్ వివరించారు. మీ వద్దకే వచ్చి అర్జీలు తీసుకుని పరిష్కరించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూ సమస్యలు పరిష్కరించే అధికారం ఏజెన్సీలో సబ్ కలెక్టర్కు ఉందని, సబ్కలెక్టర్ తీర్పులో న్యాయం జరగ లేదనుకుంటే ఐటిడిఏ పి.ఓకు అప్పీలు చేసుకోవచ్చన్నారు. ఈ గ్రామ సభలో డిప్యూటి తహసిల్దార్, స్థానిక సర్పంచ్ ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన తోంకోట జాతర

హుకుంపేట, జనవరి 5, ప్రభాతవార్త

హుకుంపేట అనంతగిరి అరకు మండలాల సరిహద్దు గ్రామామైన తొమ్ కోట జాతర ఘనంగా ముగిసింది. ఆదివారం నుండి ప్రారంభమై సోమవారం వరకు ప్రత్యేక పూజలుతో ముగిసింది. ఏజెన్సీ ప్రాంతాల నుండి కాకుండా మైదాన ప్రాంతాల నుంచి మరియు ఒడిశా రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా అమ్మవారు వెలసి ఉండగా మరోవైపు భైరవమూర్తి నేనున్నానంటూ భక్తులకు ఎల్లప్పుడూ కంటికి రెప్పలా కాపాడుకుంటూ భక్తుల గుండెల్లో ప్రత్యేక స్థానం తోముకోట దేవాలయంకి ఉంది. సోమవారం అర్ధరాత్రి నుండి వెన్నుపోతు జంతు బలి ఇవ్వడంతో ప్రారంభమై భక్తులు సోమవారం రోజంతా మేకలు కోళ్ళ, జంతువులను బలి ఇస్తూ రోజంతా విందు భోజనాలతో ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తూ తమ భక్తి భావాలు చాటుకుంటారు.

# నారాయణపురం గ్రామంలో మంచినీటి సమస్య తక్షణమే పరిష్కరించాలి



చింతూరు జనవరి06 ప్రభాతవార్త

చింతూరు మండలం తుమ్మల గ్రామపంచాయతీ పరిధిలోని నారాయణపురం గ్రామంలో ఉన్న సోలార్ ట్యాంక్ మోటర్ రిపేర్ అవడంతో గత రెండు నెలలుగా నారాయణపురం గ్రామస్తులు మంచినీటి సమస్యతో బాధపడుతున్నారని, పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు స్పందించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, తక్షణమే మంచినీటి సమస్యను పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నారాయణపురం గ్రామంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. సిపిఎం మండల కార్యదర్శి పల్లపు వెంకట్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సీసం సురేష్‌లు మాట్లాడుతూ నారాయణపురం గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు గతంలో సోలార్ ట్యాంకులు వేసి పైపులైన్లు ఇవ్వడం జరిగిందని గత రెండు నెలలుగా వాటర్ ట్యాంక్ మోటారు రిపేర్ లో ఉందని అన్నారు. గ్రామస్తులు తుమ్మల గ్రామపంచా యతీ కార్యాలయానికి అనేకమార్లు తిరిగి పంచాయతీ కార్యదర్శికి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కి విన్నవించుకున్న సందర్భంగా పంచాయతీలో నిధులు లేవని, ఆ సమస్యను మీ పరిష్కారం చేయలేమని సమాధానం చెప్పినటువంటి పరిస్థితి ఉందని అన్నారు. గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసిన తర్వాత రాష్ట్ర సచివాలయం తర్వాత గ్రామ సచివాలయం ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటూ గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు వెనువెంటనే పరిష్కారం చేస్తామని చెప్తున్న సందర్భంగా ఎక్కడి సమస్యలు అక్కడ పేరుకుపోవడం అధికారులకు కనిపించడం లేదా అని అన్నారు.

# అడవికి కార్చిచ్చులు జరగకుండా ప్రజలు సహకరించాలి...!

కూనవరం, జనవరి 6, ప్రభాతవార్త

అడవికి నిప్పు పెట్టడం వలన జీవజాతులకు ముప్పు ఏర్పడుతుందని అలాగే పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని అడవిలో కార్చిచ్చులు జరగకుండా ప్రజలు సహకరించాలని అల్లూరి జిల్లా కూనవరం అటవీ శాఖ రేంజ్ అధికారి కరుణాకర్ అన్నారు. సోమవారం రోజున జగ్గవరం గ్రామంలో ఇందుకు సంబంధించి గ్రామస్తులతో అవగాహన సదస్సును నిర్వహించారు.

# ఉక్కు పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్



గాజువాక,జనవరి 06,ప్రభాతవార్త :


కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖకు విచ్చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి రాష్ట్రం తరపున అఖండ స్వాగతం పలుకుతున్నట్లు తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. పాత గాజువాక పార్టీ కార్యాలయం ఆవరణలో కూటమి ముఖ్య నేతలతో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ప్రధాని పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నట్లు తెలిపారు. నగరంలోని సంపత్ వినాయక ఆలయం నుంచి సభ జరిగే ఏయూ ఇంజినీరింగ్ గ్రౌండ్స్ వరకు దారిపొడవునా ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. కోట్లాది రూపాయలతో చేపట్టే అనేక ప్రాజెక్టులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో కలిసి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పై ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని ప్లాంట్ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఆర్థిక కష్టాల నుంచి ప్లాంట్ ను కాపాడిందీ ఎన్డీయే కూటమి అన్నది ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. మోదీ రాకతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారనున్నాయని తెలిపారు. అన్ని జిల్లాల నుంచి మోదీ సభకు జన సమీకరణ చేస్తున్నామని గాజువాక నుంచి బస్సుల ఏర్పాటుతో పాటు సభకు వెళ్ళేవారికి అన్ని సౌకర్యాలు కల్పించేలా ప్రణాళిక రూపొందించామన్నారు. నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జనసేన పీఏసీ సభ్యుడు కోన తాతారావు,భాజపా గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు,కూటమి కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్,దల్లి గోవింద్ రెడ్డి,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుచ్చా విజయ్ కుమార్ తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# నేడు ఉక్కు పరిరక్షణ కోసం 36 గంటల నిరాహారదీక్ష

గాజువాక,జనవరి 06,ప్రభాతవార్త :

విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం దీక్షా శిబిరం వద్ద విశాఖ ఉక్కు పరిరక్షణ కోరుతూ మంగళవారం ఉదయం 8 గంటల నుండి బుధవారం రాత్రి 8 గంటల వరకూ నిరాహార దీక్ష చేపడుతున్నట్లు పోరాట కమిటీ నాయకులు తెలిపారు. ఉక్కు ఉద్యోగులకు పూర్తి వేతనాలు చెల్లించాలని,విశాఖ ఉక్కును సెయిల్ లో విలీనం చేయాలని,సొంత గనులు కేటాయించాలని,ప్లాంట్ ను పూర్తి సామర్థం తో నడపడానికి ఆర్థిక సహకారం అందించాలనే డిమాండ్ లతో ఈ నిరాహారదీక్షను చేపడుతున్నామని పేర్కొన్నారు.

# విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలో కొనసాగేలా ప్రధాని మోదీ ప్రకటన చేయాలి



## విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

గాజువాక,జనవరి06,ప్రభాతవార్త:

విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలోనే కొనసాగేలా లేదా సెయిల్ లో విలీనం చేస్తున్నట్లు విశాఖ పర్యటనకు వస్తున్న ప్రధాని మోదీ స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బైకు ర్యాలీ నిర్వహించారు. కూర్మన్నపాలెం దీక్షా శిబిరం నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు ద్విచక్ర వాహనాలపై బయలుదేరి వెళ్లారు. అనంతరం అక్కడ బైఠాయించి నినాదాలు చేసారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ నుకలిసి ఈ నెల 8వ తేదీన విశాఖ వస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ ని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కలిసేలా అవకాశం కల్పించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్మికులు శ్రమించి ఉత్పత్తి సాధిస్తున్నా జీతాలు చెల్లించకుండా ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేటు కర్మాగారాలకు గనులు కేటాయిస్తున్న కేంద్ర ప్రభుత్వ రంగంలోని ఉక్కు పరిశ్రమకు మొండి చేయి చూపడం తగదన్నారు. ప్రధాని మోదీ స్పష్టమైన ప్రకటన చేసేవరకు ఉక్కు పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు డి. ఆదినారాయణ, రాజశేఖర్, జె. అయోధ్యరాం, యు.రామస్వామి, కె.ఎస్.ఎన్ రావు, వరసాల శ్రీనివాసరావు, నీరుకొండ రామచంద్రరావు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలన అందరి బాధ్యత

పాడేరు,జనవరి6, ప్రభాతవార్త:

జిల్లాలో గంజాయి సాగు నిర్మూలించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. గంజాయిని సమూలంగా రూపు మాపడానికి అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో గంజాయి నిర్మూలనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి సాగు నిర్మూలించిన గ్రామాలను అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. గంజాయి సాగు విడిచిపెట్టిన రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, ఉద్యానవన తోటలు అందిస్తామని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అటవీ శాఖ ఉద్యానవన శాఖ, విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న గంజాయి నిర్మూలన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నిరుద్యోగ గిరిజన యువతకు స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటు చేయడానికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గంజాయి నిర్మూలన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వీఆర్వోలు సచివాలయం సిబ్బంది గం జాయి సాగుపై ప్రత్యేక దృష్టి పెట్టి నివారణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. గంజాయి సాగును చూసి చూడనట్టు వదిలివేస్తే జిల్లాకు చెడ్డ పేరు వస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఈగల్ ఐజి ఆకె రవి క్రిష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు గంజాయి ,సాగు,రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈగల్ ఎస్పీ కే .నగేష్ బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి పి. బ్రహ్మోజీరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బి ఎస్ నందు, గిరిజన సంక్షేమ అధికారి ఎల్ .రజిని, డ్వామా పిడి విద్యాసాగర్, జిల్లా పంచాయతీ అధికారి బి.లవరాజు అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## CLASSIFIEDS

### CHANGE OF NAME

★ I, KASTURI SATYA SANTOSHI CHITTEMMA W/O KASTURI VAMSI BHUSHAN previously called KASTURI SATYA SANTHOSHI R/O 21-14-14,MOSQUE STREET, AVN COLLEGE DOWN, VIZAG, now changed my name from KASTURI SATYA SANTHOSHI to KASTURI SATYA SANTOSHI CHITTEMMA Henceforth I will be called as KASTURI SATYA SANTOSHI CHITTEMMA for all purposes. (Ro.No. 37425)

★ I, ARTHI CHAUDHARI W/O AVINASH CHAUDHARI previously called ARTHI AVINASH CHAUDHARI R/O FNO.301, SAROJINI DHAMAM, ANNAPURNA NAGAR, SRIHARIPURAM, VIZAG, now changed my name from ARTHI AVINASH CHAUDHARI to ARTHI CHAUDHARI Henceforth I will be called as ARTHI CHAUDHARI for all purposes. (Ro.No. 37433)

★ I, LANKA VENKATA DURGA W/O LANKA BABURAO, previously called LANKA KANNATHALLI R/O 6-40-14/1, LBS NAGAR, DRIVERS COLONY, GAJUWAKA, VIZAG, now changed my name from LANKA KANNATHALLI to LANKA VENKATA DURGA Henceforth I will be called as LANKA VENKATA DURGA for all purposes. (Ro.No.37434)

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



## బ్యాంక్ ఆఫ్ బరోడా

పెందుర్తి బ్రాంచ్, సుజాత నగర్ బస్టాప్ దగ్గర, 80 ఫీట్ రోడ్డు, పెందుర్తి, విశాఖపట్నం జిల్లా, ఆం.ప్ర-530051. ఫోన్ : 0891-2702897, ఇ-మెయిల్ : pendur@bankofbaroda.com

### ముందస్తు అమ్మకం ప్రకటన

ఋణగ్రహీత : శ్రీ గాడి సాంరాజు, తండ్రి. లేటు గాడి మూర్తి రాజు, నివాసం ఫ్లాట్ నెం.503, 4వ అంతస్తు, సంపత్ ప్యారడైజ్, చినముషిడివాడ, సుజాతనగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530051.

సహ-ఋణగ్రహీత : శ్రీ. గాడి రోహిత్ రాజ్, తండ్రి. గాడి సాంరాజు, నివాసం ఫ్లాట్ నెం.503, ...

...

40 అ॥ల వెడల్పు గల రోడ్డు. కొలతలు : తూర్పు వైపున :159'-3" అ॥లు లేదా 48.56 మీ॥లు, దక్షిణం వైపున : 141'-79" అ॥లు లేదా 43.22 మీ॥లు, పడమర వైపున : 147'-89" అ॥లు లేదా 45.08 మీ॥లు, ఉత్తరం : 145'-46" అ॥లు లేదా 44.34 మీ॥లు. నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.503 యొక్క హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : ఓపెన్ డక్ట్, పడమర : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, ఉత్తరం : ఫ్లాట్ నెం.504.

తేది : 06.01.2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
స్థలం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా



## బ్యాంక్ ఆఫ్ బరోడా

భోగాపురం బ్రాంచ్, డి.నెం.7-70, రాజుల వీధి, ఎన్.హెచ్-16 దగ్గర, భోగాపురం, విజయనగరం-535216. ఫోన్ : 08922-024066, ఇ-మెయిల్ : VJBHPU@bankofbaroda.com

### ముందస్తు అమ్మకం ప్రకటన

ఋణగ్రహీత : శ్రీ లేటు ముక్కదాల కొండలు మరియు శ్రీమతి ఎమ్. మేరీ ప్రియ, భర్త. లేటు ముక్కదాల కొండలు, ఇరువురి నివాసం బ్లాక్ నెం.57, వార్డు నెం.11, గొల్లవీధి, ఆదర్శనగర్, తగరపువలస, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531162. మరొక చిరునామా : నివాస డి.నెం. 8-57-110, గొల్ల వీధి, ఆదర్శనగర్, తగరపువలస, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531162.

అయ్యా !

విషయం : సర్ఫేసి యాక్టు 2002 నందు చెప్పబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) క్రింద జారీచేసిన 30 రోజుల ముందస్తు అమ్మకం ప్రకటన

...

తేది : 06.01.2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
స్థలం : భోగాపురం బ్యాంక్ ఆఫ్ బరోడా



## SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్మాల్ & మీడియం ఎంటర్‌ప్రైజెస్ సెంటర్ (కోడ్ - 05016), కలెక్టరేట్ కాంపౌండ్, విశాఖపట్నం - 530002.

### స్వాధీనతా ప్రకటన (Rule 8(1)) (చరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ...

...

తేది. 11.10.2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 48,53,720/- (అక్షరాల నలభై ఎనిమిది లక్షల యాభై మూడు వేల ఏడు వందల ఇరవై రూపాయలు మాత్రమే) + తేది. 12.10.2024 నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఎమ్ఇ సెంటర్, విశాఖపట్నం (కోడ్ - 05016), విశాఖపట్నం జిల్లా వారి ఛార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చరాస్తి వివరములు

షెడ్యూలు-ఎ: హైపోథికేషన్‌లో ఉన్న చరాస్తులు.

1. Goods carrier - Make : Ashok Leyland, Model Dost string LX FSD-2023 (Batch: MB1AA22E1RRPS9826/RPH062385P), Engine No : RPH052385P, Chassis No : MB1AA22E1RRPS9826. 2. Automatic Pet blow moulding Machine DSPA-1000, 3. 4000LPH RO Plant, 4. Cooling Chiller 5 Ton, 5. 20Ltr Cans (350), 6. 2HP Submersible Pump, 7. SS Storage Tank 2000 Lts SS (360), 8. Raw Water tank 10,000 Ltr.

తేది : 03-01-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



## బ్యాంక్ ఆఫ్ బరోడా

మహారాణిపేట బ్రాంచ్

డోర్ నెం.13-26-2, అపరూప ఆర్కేడ్, మహారాణిపేట, విశాఖపట్నం-530002. ఫోన్ : 0891-2706218, ఇ-మెయిల్ : vjvish@bankofbaroda.com

### ముందస్తు అమ్మకం ప్రకటన

...

తేది : 06.01.2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
స్థలం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా



## బ్యాంక్ ఆఫ్ బరోడా

సీతమ్మధార బ్రాంచ్

డి.నెం.50-53-11/8, రవి ప్లాజా, నార్త్ ఎక్స్‌టెన్షన్, సీతమ్మధార, విశాఖపట్నం. ఫోన్ : 0891-2552472, 2726035, ఇ-మెయిల్ : SAVSEE@bankofbaroda.com

### ముందస్తు అమ్మకం ప్రకటన

ఋణగ్రహీత : శ్రీమతి శ్రీముసిరి లక్ష్మి, భర్త. శ్రీముసిరి మహేష్, డి.నెం.6-173, ఫ్లాట్ నెం.102, ఉమా నిలయం, నరవ శివారు దగ్గర, జగ్గయ్యపాలెం గ్రామం, విశాఖపట్నం-530027.

...

తేది : 06.01.2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
స్థలం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా



## బ్యాంక్ ఆఫ్ బరోడా

మహారాణిపేట బ్రాంచ్

డోర్ నెం.13-26-2, అపరూప ఆర్కేడ్, మహారాణిపేట, విశాఖపట్నం-530002. ఫోన్ : 0891-2706218, ఇ-మెయిల్ : vjvish@bankofbaroda.com

### ముందస్తు అమ్మకం ప్రకటన

...

తేది : 06.01.2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
స్థలం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా

# అపుస్మా ఆత్మీయ సమ్మేళనం



విజయనగరం, జనవరి 6 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (అపుస్మా) విజయనగరం జిల్లా జనరల్ బాడీ సమావేశం సోమవారం స్థానిక సన్ స్కూల్‌లో జరిగింది. బీసెంట్ స్కూల్ ప్రతినిధి ఎం.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో అపుస్మా రాష్ట్ర అధ్యక్షుడు తులసీ ప్రసాద్, రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సుంకర శ్రీనివాసరావు, అపుస్మా రాష్ట్ర ప్రతినిధి, రాయలసీమ జిల్లాల శాసన మండలి సభ్యుడు ఎం.వి. రామచంద్రా రెడ్డి, అపుస్మా వ్యవస్థాపక సభ్యుడు, అపుస్మా కన్వీనర్ కె.వి.కృష్ణారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈసారి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ఉపాధ్యాయ శాసన మండలికి జరుగుతున్న ఎన్నికల్లో అపుసా ్మ నుంచి రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సుంకర శ్రీనివాసరావు పోటీ చేస్తున్నారని, మూడు జిల్లాల ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులందరూ ఆయన్నిగెలిపించి శాసన మండలికి పంపాల్సి న అవసరం ఎంతైనా ఉందని ముఖ్య అతిథులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్ర అధ్యక్షుడు కె.తులసీ ప్రసాద్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి అన్ని ప్రైవేటు విదా ్య సంస్థలు కలిసికట్టుగా పని చేసి సుంకర శ్రీనివాసరావుని గెలిపించాలన్నారు. సమావేశంలో సుమారు 150 మంది కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు. విశాఖ అపుస్మా అధ్యక్షుడు ఎం.సత్యనారాయణ, విజయనగరం అపుస్మా అధ్యక్షుడు ఎం.వి.ఆర్.కృష్ణాజీ, ప్రధాన కార్యదర్శి సి.హెచ్.వి రమేష్‌బాబు, పూర్వ కమిటీ అధ్యక్షురాలు ఎస్.వి.లక్ష్మి, కార్యదర్శి రవితేజ, గౌరవాధ్యక్షుడు అనిల్‌కుమార్, కోశాధికారి గీతాంజలి శ్రీనివాస్, స్థానిక అపుసా ్మ నాయకులు పల్లవి శేఖర్, లివింగ్ డాల్స్ శ్రీనివాస్, ఫోర్ట్ సిటీ మధు పాల్గొని సభలో ఏకగ్రీవంగా సుంకర శ్రీనివాసరావుకు మద్దతు పలికారు.

# రైతుల పాలిట వరంగా మారిన సదస్సులు

## డిప్యూటీ తహాశీల్దార్ సన్యాసినాయుడు




వేపాడ, జనవరి 6 ప్రభాతవార్త

రెవెన్యూ సదస్సులు రైతులపాలిట వరంగా మారాయని డిప్యూటీ తహాశీల్దార్ కె.సన్యాసి నాయుడు పేర్కొన్నారు. సోమవారం నీలకంఠరాజపురం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను రైతులు వచ్చి పరిష్కరించుకోవడం హర్షణీయమన్నారు. గతంలో రైతు సమస్యలపై మండల కేంద్రానికి వెళ్ళాల్సి వచ్చేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సదస్సులు నిర్వహించడంతో వారికి సమయం, ఖర్చు తగ్గడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. నెల రోజులుగా మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు రైతుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. అలాగే రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను వీలైనంత త్వరలో పరిష్కరించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ వివి చినరామనాయుడు, ఉపసర్పంచ్ కె. పెదనాయుడు, మాజీ ఎంపిటిసి వి.జగ్గుబాబు, విఆర్‌వో సత్యవతి, సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతో ప్రజలకు మంచి రోజులు వచ్చాయి: మంత్రి



మక్కువ, జనవరి 6 ప్రభాతవార్త

మండలంలో నిర్మించిన 35 సిసి రహదారులను కాశీపట్నంలో రాష్ట్ర గిరిజన శాఖ స్త్రీ,శిశుశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అన్ని మంచి రోజులేనని అన్నారు. రాష్ట్రంలోనే వినూత్నమైన వంద రోజుల్లో వంద రోడ్ల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో గుంతలతో రోడ్లు దారుణమైన స్థితిలో ఉన్నాయని, అభివృద్ధి జరగలేదన్నారు. కూటమి ప్రభుగ్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పల్లెలు, పట్టణాలు తేడా చూడకుండా తారు రోడ్డు, సిసి రోడ్లును నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. గ్రామ కమిటీ గ్రామస్తులందరూ ఏకగ్రీవంగా కోరుకున్న విధంగానే రోడ్ల నిర్మాణం పనులు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ఆరు నెలల్లో మక్కువ మండలంలో 35 రోడ్లు పూర్తి చేశామన్నారు. పది కోట్లతో అయిదు బిటి రోడ్ల నిర్మాణం జరుగుతోందని, ఇంకా ఎక్కడైనా రోడ్లు లేని చోట్ల రోడ్ల నిర్మాణం చేపడతామని ఆమె అన్నారు. సాలూరు నియోజకవర్గానికి సుమారు ఎనభై కోట్లతో రోడ్ల నిర్మాణం పనులు పూర్తి చేశామని తెలిపారు. రూ.70 కోట్లతో నియోజకవర్గంలో కొత్తగా 110 అంగన్వాడీ సెంటర్లు ఏర్పాటు చేసి 63 అంగన్వాడీ టీచర్లు ఆయా ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మక్కువ మండడలానికి కోటి ఇరవై లక్షల రూపాయలతో 11 రోడ్లు మంజూరు చేయిస్తే, నేటికీ రోడ్లు ప్రాంభించకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఏ రా ష్ర ం ఇవ్వని నాలుగు వేలు పింఛన్ మన రాష్ట్ర ఇస్తోందని తెలిపారు. పేద, వృద్దుల, వికలాంగుల కష్టం తెలిసిన మనిషి చంద్రబాబునాయుడు అని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా కాశీపట్నం కేజీబివి పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై మాట్లాడారు. ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మక్కువ మండల తహాశీల్దార్ షేక్ ఇబ్రహీం, ఎంపిడివో డి.స్వరూపరాణి, పంచాయతీ రాజ్ డిఈ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ సభను విజయవంతం చేయండి..



విజయనగరం, జనవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి :

ఈనెల 8న తేదీన విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ మైదానంలో జరుగనున్న బహిరంగ సభను విజయవంతం చేసే క్రమంలో భాగంగా సోమవారం ఇక్కడి టీడీపీ కార్యాలయంలో విజయనగరం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు హాజరయ్యారు. ముందుగా ఆమె కూటమి నేతలతో పాటు తెలుగుదేశం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కూటమి పార్టీల నాయకులు సమన్వయం చేసుకుంటూ విజయనగరం నియోజకవర్గం తరపున అన్ని డివిజన్‌లు, గ్రామాల నుంచి భారీ సంఖ్యలో పార్టీల శ్రేణులు, ప్రజలు హాజరయ్యేలా చూడాలన్నారు. అనంతరం నిర్వహించిన నియోజకవర్గ సమావేశంలో ఎమ్మెల్యే అదితి గజపతిరాజు మాట్లాడుతూ విభజన హామీ అయిన విశాఖ రైల్వే జోన్, విశాఖ మెట్రో జోన్, అనకాపల్లిలో ఫారా ్మ సిటీ తదితర ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేసే సందర్భంగా జరిగే ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని సంక్రాంతి లోపు అన్ని డివిజన్‌లు, గ్రామాల పార్టీల నాయకులు అధిగమించేలా కార్యాచరణ పూర్తి చేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు ప్రసాదుల లక్ష్మీ వర ప్రసాద్, బొద్దల నరసింగరావు, గంటా పోలినాయుడు, పిళ్ళా విజయ్‌కుమార్,కర్రోతు నరసింగరావుతో పాటు డివిజన్, గ్రామ పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కార్పొరేటర్, ఎంపిటిసి, సర్పంచ్‌లు తదితరులు కూడా పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ దంపతులను సత్కరించిన ఎమ్మెల్యే



బొబ్బిలి, జనవరి 6 ప్రభాతవార్త

జిల్లా పరిధిలో బొబ్బిలిలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో సోమవారం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆయన సతీమణి ఏపి టూరిజం డైరెక్టర్ సుధారాజు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం స్వామి వారి పూలరంగిణి సేవలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొబ్బిలి ఎమె ్మల్యే బేబినాయన, ఎమ్మెల్సీ ఇందుకూరి దంపతులను శాలువతో ఘనంగా సత్కరించారు.

# రెవెన్యూ సదస్సులు




మెరకముడిదాం, జనవరి 6 ప్రభాతవార్త

గరుగుబిల్లి గ్రామంలో సోమవారం మండల రెవెన్యూ సదస్సు తహాశీల్దార్ ఆజూరఫీ జాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సుల్లో రైతుల నుంచి భూ సమస్యలు పరిష్కరించేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తహాశీల్దార్ తెలిపారు. మ్యుటేషన్లు, పోతి కేసులు సంబందిత రైతులు నుంచి వచ్చిన దరఖాస్తులను 40 రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డిటి, మండల సర్వేయర్ విలేజ్ సర్వేయర్ గ్రామ రెవెన్యూ అధికారి జగదీష్, సర్పంచ్ ఆవాల అప్పలనాయుడు, ఎంపిటిసి చందక చిరంజీవినాయుడు, మాజీ సర్పంచ్ కె. త్రినాథరావు, ఎస్‌టి సెల్ అధ్యక్షుడు వరపల శంకరరావు, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# కోడి పందాలు, పేకాట ఆడితే కఠిన చర్యలు : సిఐ



రామభద్రపురం, జనవరి 6 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో కోడి పందాలు పేకాట నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.నారాయణరావు హెచ్చరించారు. స్థానిక పోలీస్టేషన్లో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇటువంటి వారిపై ఇప్పటికే నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే గతంలో పేకాట కోడిపందాల్లో అరెస్టయిన వారిని గుర్తించి మండల మేజిస్ట్రేట్ వద్ద బైండోవర్ చేయడం జరుగుతుందని తెలిపారు. పేకాట, బెట్టింగ్‌లు, కోడిందాలు చట్టరీత్యా నేరమని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరూ పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పిజిఆర్ఎస్‌కు 121 ఆర్జీలు



పార్వతీపురం, జనవరి 6 ప్రభాతవార్త

సోమవారం కల్కెర్ కార్యాలయ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి 121 వినతులు అందాయి. వివిధ ప్రాంతాల నుంచ వచ్చిన ఆర్జీదారుల సమస్యలను సావదానంగా విని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర మాట్లాడుతూ ఆర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి బాధ్యతతో పనిచేసి, త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రతి ఆర్జీకి అర్థవంతమైన సమాధానం ఇవా ్వలని, ఆర్జీలను ఆడిటింగ్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆర్జీల పరిష్కారంలో క్షేత్రస్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పిజిఆర్ఎస్ ఆర్జీల పరిష్కార ప్రగతిపై ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, ఆర్జీలు రీ ఓపెన్ కాకుండా సరైన కారణాలను ఆర్జీదారునికి వివరించాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ, డిఆర్ఓ కె.హేమలత, అర్జీదారుల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ నోడల్ అధికారి డాక్టర్ ఎం.వినోద్‌కుమార్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు తరాల రైతులకు చావులే శరణ్యమా : గద్దె



చీపురుపల్లి, జనవరి 6 ప్రభాతవార్త :

మూడు తరాలుగా తాతల కాలం నాటి నుంచి భూములను సాగు చేసుకుంటూ జీవనాధారం చేసుకుంటున్న రైతులకు గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం కారణంగా చావులే శరణ్యంగా మిగిలాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గద్దెబాబూరావు అన్నారు. సోమవారం నాడు చీపురుపల్లి మండల అలజంగి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని బాధిత రైతుల బాధలను సంబందత రెవెన్యూ అధికారులకు వివరించారు. అలజంగి ఎలకల పేట గ్రామాలకు చెందిన పలువురు రైతులు పేరిపి సర్వే నెంబర్ 22లో సుమారు 138 ఎకరాల భూములను తాతల కాలం నుంచి సగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తాజాగా ఆ భూములన్నింటినీ నిషేదిత భూముల జాబితాలో చేర్చడం వల్ల రైతులు దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన సర్వేల కారణంగా గ్రా పరిధిలో గల భూములన్నీ మఠం పేరుతో ఉన్నందున నిషేధిత జాబితాలోకి వెళ్ళిపోయినట్లు తేటతెల్లమవ్వడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. మఠం పేరుతో ఉన్న ఆ భూములకి సాగు చేసుకంటున్న రైతులనే పూర్తి హక్కుదారులుగా గుర్తించి వారికి శాశ్వత ధృవపత్రాన్ని అందజేయాలని ఈ సందర్భంగా గద్దె సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ నాయకులు ఎంపిటిసి శనపతి శ్రీనివాసరావు, తహశీల్దార్ ఎం.రాజారావు, చీపురుపల్లి తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షుడు గివిడి నాగరాజు, రెవెన్యూ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం వద్ద ఓటర్ల జాబితా ప్రదర్శన



నెల్లిమర్ల, జనవరి 6 ప్రభాతవార్త :

సాధారణ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదుకు అందిన దరఖాస్తుల మేరకు తయారు చేసిన ఓటర్ల జాబితాను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నోటీస్ బోర్డులో సోమ వారం తహసీల్దార్ బి.సుదర్శనరావు ఆద్వర ్యంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ వివిఆర్ జగన్నాదరావు ప్రదర్శనగా ఉంచారు. ఆర్ఐ వేణుగోపాలరావు, ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ ప్రసన్నకుమార్, విఆర్ఓ రవికుమార్, మహేష్, భాస్కరరావుపాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి సభను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే



శృంగవరపుకోట, జనవరి 6 ప్రభాతవార్త

విశాఖలో ఈ నెల 8వ తేదీన జరగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రోడ్డుషో సభను విజయవంతం చేసేందుకు టీడీపీ శ్రేణులు సమాయత్తం కావాలని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఎస్.కోటలోని మండల టీడీపీ అధ్యక్షుడు జీ.ఎస్.నాయుడు అధ్యక్షతన ఆయన నివాసంలో టీడీపీ నాయకులతో కోళ్ళ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గానికి 125 బస్సులను కేటాయించారని అందువల్ల నియోజకవర్గం నుంచి పది వేల మందికి పైగా సభకు హాజరయ్యేలా జనసమీకరణ చేయాలని నిర్ణయించారు. ఇందుకు బూత్ లెవెల్ నుంచి జనసమీకరణ ప్రారంభించాలని నాయకులు కార్యకర్తలు సమాయత్తం కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్.కిరణ్, క్లస్టర్ ఇన్‌చార్జి కాపుగంటి వాఉ, ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు అనకాపల్లి చెల్లయ్య, పెదగాడ రాజు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి ఖోఖో పోటీలకు గరికివలస పాఠశాల విద్యార్థిని ఎంపిక



గుర్ల, జనవరి 6 ప్రభాతవార్త :

మండలంలో గరికవలస పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, శ్రీదేవి, పిడి మల్లికార్జునరావులు తెలిపారు. సోమవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి 13 వరకు మహారాష్ట్ర కోలపూర్లో జరుగుతు జాతీయ స్థాయి ఖోఖో పోటీలలో అండర్ 14 విభాగంలో ఆమె పాల్గొన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా, రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో టీం కెప్టెన్‌గా వ్యవహరించి ఉత్తమ ప్రతిభ కనబరిచి జట్టు గెలుపు కారణమైన మండల ధనలక్ష్మిని జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక కమిటీ ఎంపిక చేయడంతో విద్యార్థిని ఎంపిక పట్ల రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ కేసలి అప్పారావు మంల నేతలు, పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.

# అన్నా క్యాంటీన్‌కు స్థల పరిశీలన



కురుపాం, జనవరి 6 ప్రభాతవార్త :

కురుపాంలో అన్నా క్యాంటీన్ నిర్మాణానికి సోమవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో పేదల కోసం అన్నా క్యాంటీన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో అన్నా క్యాంటీన్ ఒకటని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఉమామహేశ్వరి, ఈవోపిఆర్‌డి రమేష్‌బాబు, తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్‌కుమార్, చందక రామకృష్ణ, ఆకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరంలో నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

విజయనగరం, జనవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి

జనవరి 7వ తేదీ మంగళవారం స్థానిక దక్కిని వీధి రామ మందిరం వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు 22వ డివిజన్ టీడీపీ నాయకుడు రౌతు శ్రీనివాసరావు (చంటి) ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ శిబిరాన్ని టీడీపీ సీనియర్ నాయకుడు పిళ్ళా విజయకుమార్ లాంఛనంగా ప్రారంభిస్తారని, టీడీపీ నాయకుడు అవనాపు విజయ్, టీడీపీ మహిళా నాయకురాలు అవనాపు భార్గవి జ్యోతి ప్రజ్వలన చేస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకూ జరిగే ఈ శిబిరంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు మంచు కుమార సా ్వమి, మంచు రవళి వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాసరావు కోరారు.

# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహణ

## తెలుగు యువత మండల అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు



నెల్లిమర్ల,జనవరి 6 ప్రభాతవార్త :

భూసమస్యల పరిష్కారానికే తమ కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నదని టిడిపి నాయకుడు, మండల తెలుగుయువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని మదుపాడలో సోమవారం జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. భూ యాజమాన్య హక్కు సమస్యలు, సరిహద్దు సమస్యలు, మ్యుటేషన్‌లు, ఆన్‌లైన్ నమోదు తదితర సమస్యల పరిష్కారానికి ఈ రెవెన్యూ సదస్సులు దోహదపడతాయని అన్నారు. ఈ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాసరావు సూచించారు. సమస్యలను వివరిస్తూ లిఖిత పూర్వక వినతి పత్రాలను తహసీల్దార్ కు అందజేస్తే వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన వివరించారు.సభకు ముందు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ బి.సుదర్శనరావు,నెల్లిమర్ల సబ్ రిజిస్ట్రార్ కె.రాజు, గ్రామ సర ్పంచ్ నల్లం అప్పారావు, అచ్చుతరావు,సుదర్శనరావు, రెవెన్యూ అధికారులు, మండల సర్వేయర్ టి.దివ్య మానస గామస్తులు, రైతులు పాల్గొన్నారు

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

# క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 21 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక



గరివిడి, జనవరి 6 ప్రభాతవార్త :

స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం జరిగిన క్యాంపస్ ఇంటరూ ్యల్లో అవంతి విద్యా సంస్థలకు చెందిన 21 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక య్యారు. అవంతి విద్యాసంస్థలుకి చెందిన 251 మంది బిటెక్ విద్యార్థులు ప్రాంగణ ఎంపికలకు హాజరవ్వగా వారిలో 21 మంది ఉద్యోగాలు పొందేందుకు అర్హత సాధించారు. ఎంపిక విద్యార్థులు ఏడాదిక మూడు లక్షల వేతనం ఉంటుందని కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు హైదరాబాద్‌కి చెందిన నెక్స్‌వోఏఐ కంపనీ హెచ్ఆర్ ఆపరేషన్స్ హర్షిత విద్యార్థులకు టెక్నికల్ పరీక్ష బృంద చర్చలు మౌఖిక ఇంటర్వ్యూ నిర్వహించి ప్రతిభగల విద్యార్థులను ఎంపిక చేశారు. క్యాంపస్ ఇంటర్వ్యూల్లో విద్యార్థులు ఎంపిక పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ బి.వి. రమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్, ప్లేస్‌మెంటు అధికారి అబిలాష్ తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

# గురువునాయుడు పేటలో జోరుగా సాగుతున్న పారిశుద్ధ్య పనులు

పాచిపెంట, జనవరి 6 ప్రభాతవార్త

మండలంలో గురువునాయుడుపేట గ్రామంలో గత రెండు రోజుల నుంచి వీధి కాలువల్లో పూడికతీతలు జోరుగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ జి.చిట్టెమ్మ మాట్లాడుతూ గ్రామంలో ఎవరి ఇంటి ముందు చెత్తను రోడ్డుపైన వేయకుండా చెత్త బుట్టలో చెత్త వేయాలని ఆమె గ్రామస్తులకు కోరారు. వీధుల్లో పర్యటిస్తూ వీధి కాలువలో చెత్త దూరంగా పారవేయాలని పారిశుద్ధ్య కార్మికుల ఆదేశించారు. వీధి కాలువలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె అన్నారు. వీధి కాలువల్లో చెత్తని పారవేయడం వల్ల కాలువల్లో మురికి నీరు నిలిచిపోవడం వల్ల క్రిమికీటకాలు ఉద్భవించడం వల్ల ప్రజల ఆరోగ్యానికి హానికరమవుతుందని తెలిపారు.

# అభివృద్ధి అంటే కూటమి ప్రభుత్వందే కళా

బొబ్బిలి:జనవరి6ప్రభాతవార్త:

అభివృద్ధిఅంటే కూటమిప్రభుత్వందే అని చీపురుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు తెలియజేసారు.సోమవారం కోటలోవిలేకర్లతో సమావేశం ఏర్పాటు చేసారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంద్రా అభివృద్ది ద్యేంగా మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వల్లేసాద్యమని అన్నారు. గతంలో పారిశ్రామిక వర్గాలు మళ్లీ జగన్ ప్రభుత్వరాదని లిఖిత పూర్వక పూచికత్తులు ఇవ్వగలరా అని మురాయిస్తూన్నాంటే అయన గతంలో ఎన్నోవిద్వంశాలు చేసారుమీకుతెలుసని అన్నారు.అభివృద్ధి పధకాలకు భూమిపూజ చేయడానికి మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ విచ్చేసిన బహిరంగసబకు మీరుంతా పెద్దఎత్తున వచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఇది ప్రభుత్వ ఁభ, ఎన్‌పిడిసి ,రైత్యే జోన్, నక్కపల్లి జరుగుకార్యక్రమాలకువిచ్చే చున్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్రనాయకులు అల్లాడ బాస్కరరావు ఉన్నారు.


బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda
మహారాణిపేట బ్రాంచ్
డోర్ నెం.13-26-2, అపరూప ఆర్కేడ్, మహారాణిపేట, విశాఖపట్నం-530002.
ఫోన్ : 0891-2706218, ఇ-మెయిల్ : vjvish@bankofbaroda.com

**ముందస్తు అమ్మకం ప్రకటన**

ఋణగ్రహీతలు : మెస్సర్స్ పూజిత పవర్‌లూమ్ ఇండస్ట్రీ, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు శ్రీమతి తురుబిల్లి దేవుడమ్మ (ప్రొప్రయిటర్), భర్త. తురుబిల్లి నరసింగ రావు, సర్వే నెం. 95-3-4, కంటకపల్లి గ్రామం, కొత్తవలస మండలం, విజయనగరం-535183. శ్రీమతి తురుబిల్లి దేవుడమ్మ (ప్రొప్రయిటర్), భర్త. తురుబిల్లి నరసింగ రావు, సర్వే నెం. 95-3-4, కంటకపల్లి గ్రామం, కొత్తవలస మండలం, విజయనగరం-535183.

హామీదారులు : 1) శ్రీ తురుబిల్లి నరసింగ రావు, తండ్రి. తురుబిల్లి రాము నాయుడు, డి.నెం.1-88, కంటకపల్లి, కొత్తవలస, విశాఖపట్నం-535240. 2) శ్రీ (లేటు) తురుబిల్లి వెంకట రమణ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న చట్టరీత్యా వారసులు : ఎ) శ్రీమతి తురుబిల్లి రమణమ్మ, భర్త. (లేటు) తురుబిల్లి వెంకట రమణ, ఇంటి నెం. 1-212-4/3, హస్మి నగర్, అలివేలుమంగమ్మ గుడి దగ్గర, పెందుర్తి, విశాఖపట్నం-530051. బి) శ్రీ తురుబిల్లి ఉదయ భాను, తండ్రి. (లేటు) తురుబిల్లి వెంకట రమణ, ఇంటి నెం. 1-212-4/3, హస్మి నగర్, అలివేలుమంగమ్మ గుడి దగ్గర, పెందుర్తి, విశాఖపట్నం-530051.

అయ్యా !

విషయం : సర్ఫేసి యాక్టు 2002 నందు చెప్పబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) క్రింద జారీచేసిన 30 రోజుల ముందస్తు అమ్మకం ప్రకటన

నేను బ్యాంక్ ఆఫ్ బరోడా, మహారాణిపేట బ్రాంచ్ వారి తరుపున మీకు తెలియజేయునది ఏమనగా మహారాణిపేట బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిగా ఈ దిగువ చెప్పిన తేదీల నందు ఈ దిగువ చెప్పిన సంబంధిత ఋణము యొక్క ఖాతాల ఋణగ్రహీత / తనఖాదారు మరియు హామీదారులను దిగువ చెప్పబడిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా మిమ్ములను కోరుతూ తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు జారీచేసినారని మీకు తెలియును.

తదుపరి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి తరుపున ప్రాతినిధ్యం వహిస్తూ మహారాణిపేట బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిగా తమకు చెల్లించవలసిన బకాయిలు కొరకు సదరు యాక్టులోని సెక్షన్ 13(4) ప్రకారం సెక్యూర్డు ఆస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసికొన్నారు మరియు సంబంధిత తేదీలలో సర్ఫేసి యాక్టు ప్రకారం తెలిపిన తేదీలలో స్వాధీనత ప్రకటనను సంబంధిత తేదీలలో వార్త (తెలుగు) మరియు ది టైమ్స్ ఆఫ్ ఇండియా (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో ప్రచురించినారు.

అందుచే సదరు యాక్టు నిబంధనల ప్రకారం 30 రోజుల ముందస్తు అమ్మకం ప్రకటన నోటీసును, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని రూలు 8(6) ప్రకారం అమ్మకంనకు ముందస్తు నోటీసును దిగువ తెలిపిన తేదీలలో చెల్లించవలసిన బకాయి మొత్తమును చెల్లించ వలసినదిగా కోరుతూ జారీచేయుచున్నాము.

ఇందుమూలముగా మీ అందరికి ఆఖరి సారిగా దిగువ తెలిపిన బకాయి సొమ్ము మొత్తం మరియు బకాయి మొత్తములు పూర్తిగా వసూలు అగునంతవరకు ఛార్జీలు, ఇతర ఖర్చులు ఏవైనా ఉంటే ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించుటకు మరియు ఆస్తులను బ్యాంకు నుండి విడిపించుకొనుటకు అవకాశము ఇచ్చినాము. అట్లు చేయుటలో విఫలమైనచో దిగువ ఏదైనా పద్ధతిలో ఆస్తులు అమ్మకం చేయబడును.

ఎ) ఇదేవిధమైన ఆస్తులతో వ్యవహరించు వారు లేదా ఆస్తులను కొనుగోలు చేయుటయందు ఆసక్తిగల వారి నుండి కొటేషన్‌లు ఆహ్వానించుట; లేదా
బి) ప్రజల నుండి టెండర్లు ఆహ్వానించుట; లేదా
సి) ఇ-పద్ధతితో సహా బహిరంగ వేలం నిర్వహించుట; లేదా
డి) ప్రైవేట్ ట్రీటి

సదరు యాక్టు / లేదా ఏదైనా అమలులో ఉన్న చట్టం ప్రకారం బ్యాంకు వారికి గల హక్కులకు భంగం లేకుండా ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీచేయబడినది.

| సౌకర్యం వివరములు | డిమాండ్ నోటీసు తేది | స్వాధీనత నోటీసు తేది | స్వాధీనత ప్రకటన ప్రచురించబడిన తేది |
|---|---|---|---|
| క్యాష్ క్రెడిట్ ఫెసిలిటీ 75550500000006 | 17.02.2024 | 22.05.2024 | 24.05.2024 |
| | తేది.10.02.2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం మరియు వడ్డీ + ఛార్జీలతో కలిపి చెల్లించవలెను. | | |
| తేది.10.02.2024 రూ.19,78,138/- (అక్షరాల పంతొమ్మిది లక్షల డెబ్భై ఎనిమిది వేల నూట ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే) ప్లస్ జమకూడని వడ్డీ రూ.20,017/- + వర్తించని వడ్డీ రూ.39,727.89 పై ప్లస్ తేది.11.02.2024 నుండి వడ్డీతో సహా చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలుతో కలిపి చెల్లించవలెను. | | | |
| టెర్మ్ లోన్ 75550600000997 75550600002261 | 17.02.2024 | 22.05.2024 | 24.05.2024 |
| | తేది.10.02.2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం మరియు వడ్డీ + ఛార్జీలతో కలిపి చెల్లించవలెను. | | |
| తేది.10.02.2024 రూ.47,20,214.08 పై (అక్షరాల నలభై ఏడు లక్షల ఇరవై వేల రెండు వందల పద్నాలుగు రూపాయల ఎనిమిది పైసలు మాత్రమే) ప్లస్ జమకూడని వడ్డీ రూ.79,489.73 పై + వర్తించని వడ్డీ రూ.62,897.81 పై ప్లస్ తేది.11.02.2024 నుండి వడ్డీతో సహా చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలుతో కలిపి చెల్లించవలెను. | | | |

స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం.1 : విజయనగరం, కొత్తవలస మండలం, కంటకాపల్లి గ్రామం వద్ద గల సర్వే నెం.95-3-ఎ ప్రకారం ఎకరా 0.40 సెంట్లు లేదా 1936 చ॥గ॥లు విస్తీర్ణంలోని భూమి మరియు ఇప్పటికే ఉన్న లేదా నిర్మించిన భవనం. హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం : చక్కా ప్రసాద్ మరియు ఇతరుల యొక్క తడి భూమి, పడమర : టి. నరసింగ రావు యొక్క తడి భూమి, ఉత్తరం : టి. నరసింగ రావు యొక్క తడి భూమి.

ఆస్తి నెం.2 : విజయనగరం, కొత్తవలస మండలం, కంటకాపల్లి గ్రామం, సర్వే నెం.95-7 వద్ద గల ఎకరా 0.51 సెంట్లు లేదా 2468.40 చ॥గ॥లు విస్తీర్ణంలోని భూమి మరియు ఇప్పటికే ఉన్న లేదా నిర్మించిన భవనం. హద్దులు : తూర్పు : టి. నరసింగ రావు యొక్క తడి భూమి, దక్షిణం : చక్కా ప్రసాద్ మరియు ఇతరుల యొక్క తడి భూమి, పడమర : టి. వెంకట రమణ, మదీన సన్యాసి రావు యొక్క తడి భూమి, ఉత్తరం : రోడ్డు.

తేది : 06.01.2025
స్థలం : విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

# ట్రాక్టర్ ట్రక్కును ఢీకొని తెదేపా నాయకుడు దుర్మరణం

రాజాం, జనవరి 6 ప్రభాతవార్త



కొద్ది సేపటికి ఇంటికి చేరతాడనగా నిండు ప్రాణాన్ని మృత్యువు బలి తీసుకుంది. మండలంలోని రాజయ్యపేటవద్ద ఆదివారం జరిగిన రహదారి ప్రమాదంలో కొండంపేటకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు గుడివాడ ఉత్తరకుమార్ (55) అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. సొంత పనిపై వేరేచోటుకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా రహదారిపై కలప లోడుతో ఆగి ఉన్న ట్రాక్టర్ ట్రక్కును చీకటిలో ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు ఎఎస్సై జనార్ధనరావు తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ కలప లోడుతో ట్రక్కును చీకట్లో పార్కింగ్ చేసి ఇంజన్ తీసుకెళ్లాడు. చీకట్లో ట్రక్కు కనిపించక ప్రమాదానికి దారి తీసింది. గ్రామంలో అందరికీ సుపరిచితుడు తెదేపా నాయకుడు ఉత్తరకుమార్ పార్టీ బలోపేతానికి చురుకైన పాత్రను పోషిస్తున్నారు. కొద్దిసేపట్లో ఇంటికి భోజనానికి వస్తున్నానని చెప్పిన భర్త, అంతలోనే అనంత వాయువుల్లో కలిసి పోయాడని తెలిసి భ్యా కుసుమకుమారి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఉత్తరకుమార్‌కు యశ్వంత్, వివేక్ ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు.



# మంచు కురిసే వేళలో...

కోటబొమ్మాళి, జనవరి 6 ప్రభాతవార్త

ఉదయం ఎనిమిదన్నర... ఏమిటీ ఇంకా వెలుతురు రాలేదు! నిద్ర లేచి కళ్లు నలుపుకుంటూ వాకిట్లో అడుగు పెడితే అంతా మంచు మయం. సోమవారం ఉదయం అంతటా పొగమంచు కమ్మేసింది. కోటబొమ్మాళి, కొత్తపేట గ్రామాలతో పాటు పరిసర గ్రామాల్లో రోడ్డెక్కితే ఎదురుగా ఏమొస్తుందో తెలియని విధంగా మంచు దారులను కమ్మేసింది. ఉదయం 5.30 గంటలకు ఒక మోస్తరుగా ప్రారంభమైన మంచు ఏడు గంటల నుంచి క్రమేపీ 8.30 గంటల వరకు పెరిగిపోయింది. ఇళ్లు, పంట పొలాలు, వాహనాలను మంచు ముంచెత్తింది. రోడ్లు మంచుతో నిండిపోవడంతో ఎదురుగా ఎవరొస్తున్నారు. ఏ వాహనం వస్తుందో తెలియని పరిస్థితుల్లో వాహన చోదకులు లైట్లు వేసుకుని మరీ వెళ్లాల్సి వచ్చింది. క్రమేపీ 9 గంటలకు తగ్గుముఖం పట్టి మంచు తెర తొలగింది. పంట పొలాలతో పాటు గ్రామాల్లో ఇళ్లను, దారులన మంచు కమ్మేయడంతో ఆహ్లాదకర ఇళ్లను, దారులను మంచు కమ్మేయడంతో ఆహ్లాదకర దృశ్యాలు కనువిందు చేశాయి.

# ఐటీడీఏ ప్రజా గ్రీవెన్స్‌కు 22 వినతులు

సీతంపేట, జనవరి 6 ప్రభాతవార్త



సీతంపేట ఐటీడీఏ ఎస్సార్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్‌లో 22 వినతులు వచ్చినట్లు ఏపీఓ జి.చిన్నబాబు తెలిపారు. ప్రజా గ్రీవెన్స్‌లో వచ్చిన వినతులపై ఆయా శాఖలకుచెందిన అధికారులు సమస్య పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ అన్నదొర, పీహెచ్‌ఓ గణేష్, సీడీపీఓ రంగలక్ష్మి, వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు.

# ప్రధానమంత్రి విశాఖ పర్యటన విజయవంతం చేయండి

సీతంపేట, జనవరి 6 ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ నెల 8న విశాఖపట్నంలో నిర్వహించు బహిరంగ సభను విజయవంతం చేయాలని పాలకొండ టీడీపీ నియోకవర్గ ఇన్‌చార్జ్ పడాల భూదేవి స్పష్టం చేశారు. తన కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామాల నుంచి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరయ్యేలా చూడాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లైబ్రరీ, కంప్యూటర్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

కొత్తూరు, జనవరి 6 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని వంశధార నదీ తీర గ్రామం వసప కస్తూర్బా గాంధీ బాలికా విద్యాల యంలో లైబ్రరీ, కంప్యూటర్ భవనాలు నిర్మాణానికి మంజూరైన రూ.41.60 లక్షల పనులకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉన్నత వ్యక్తులుగా తీర్చిది ద్దాలని కెజిబివి ప్రిన్సిపాల్ పల్ల రాధికతో పాటు ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. ఈ శంకు స్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వెంట ఎంపీడీఓ వి.నీరజ, వసప కెజిబివి ప్రిన్సి పాల్ పల్ల రాధిక, మండలస్థాయి అధికారులు, కొత్తూరు తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు, పార్టీ అభి మానులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, కెజిబివి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మార్పు బాలకృష్ణమ్మ సేవలు చిరస్మరణీయం

కవిటి, జనవరి 6 ప్రభాతవార్త




ఉపాధ్యాయుల జీవితాలలో వెలుగు కిరణం, ఫెడరేషన్‌కి ఊపిరిగా నిలిచి ఉద్యమాలతో ఉపాధ్యాయుల బ్రతుకు మార్చిన మార్పు బాలకృష్ణమ్మ సేవలు చిరస్మరణీయమని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 అధ్యక్షుడు బల్ల ధర్మారావు అన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కవిటి ప్రాంగణంలో మార్పు బాలకృష్ణమ్మ 12వ వర్ధంతి సమావేశం నిర్వహించి నివాళులు అర్పించారు. మార్పు బాలకృష్ణమ్మ చేసిన సేవలు కోసం ఉపాధ్యాయులు చక్కగా వివరించారు. ఏపీటీఎఫ్ సీనియర్ కార్యకర్తలు బల్లెడ లక్ష్మణమూర్తి, కొత్తపల్లి రంగారావు, మొర్రి గోపి, గుడియా వంశీ, శ్రీరామ్మూర్తి బిసాయి, పొల్లా వాసు, భార్గవ్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# అన్నదాన సేవార్ధం 50కిలోల బియ్యం వితరణ

కవిటి, జనవరి 6 ప్రభాతవార్త



కవిటి ఎస్‌విజె విద్యాసంస్థల విద్యార్థులు సోమవారం సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమంనకు ఉపాధ్యాయుల స్వహస్తాలతో ఆశ్రయం పొందుతున్న వయోవృద్ధుల అన్నదాన సేవార్ధం 50 కిలోల బియ్యాన్ని వితరణగా అందజేశారు. పలు సందర్భాల్లో అన్నదాన సేవార్ధం నిత్యం బియ్యంను వితరణగా సమర్పిస్తూ వృద్ధాశ్రమం సేవలో తరిస్తున్న ఎస్‌విజె విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయుల దాతృత్వానికి సీతయ్య ఫౌండేషన్ తరపున సంస్థ నిర్వాహకులు గుల్ల రమేష్, మోహన్‌లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మల్లీ ఆశ్రమ పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్

సీతంపేట, జనవరి 6 ప్రభాతవార్త



సీతంపేట ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మల్లీ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పాఠశాల హెచ్‌ఎం పాలక నారాయడు స్పష్టం చేశారు. పాఠశాల ఆవరణలో వృధాగా పడి ఉన్న స్థలాన్ని చదువును చేసి అవసరమైన కూరగాయలు సేంద్రీయ పద్ధతిలో సాగు చేసి విద్యార్థులకు వినియోగించడం జరుగుతుందన్నారు. టెన్త్‌క్లాస్ విద్యార్థులకు పరీక్షలు దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక తరగతులు నిర్వహించి శతశాతం ఉత్తీర్ణత సాధించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ఉర్లాంలో ఘనంగా ద్విగళ అష్టావధాన కార్యక్రమాలు

నరసన్నపేట, జనవరి 6 ప్రభాతవార్త



నరసన్నపేట మండలంలోని ఉర్లాం గ్రామంలో ద్విగళ అష్టావధానములు అద్భుతంగా నిర్వహించారు. ఉర్లాం సంస్థానంలో నిర్వహించే బంకుపల్లి రామచంద్రమూర్తి సంస్మరణార్ధం ఏర్పాటు చేశామని బంకుపల్లె శ్రీదివకార్ శర్మ, బంకుపల్లె సింహాచలశర్మ, కుటుంబ సభ్యులు తెలిపారు. ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన ద్విగళ కార్యక్రమం, మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు అష్టావధానములు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ అవధాన కార్యక్రమంలో అవధాన సభా సంచాలకులు, బంకుపల్లె రమేష్‌శర్మ అవధాని, డాక్టర్ బులుసు అపర్ణ (భీమడోలు), అవధాని సుసరాపు చంద్రవేఖరశర్మ (కోటబొమ్మాళి), అవధాని రంప సాయికుమార్‌శర్మ (మల్లిఖార్జునపురం) పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి పలు రంగాలకు చెందిన మేధావులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# మధ్యాహ్న భోజన పథకంతో కళాశాలలు కళకళ

వీరఘట్టం, జనవరి 6 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలలను బలోపేతంచ ఏసేందుకు వీలుగా ఈ నెల 4వ తేదీ నుంచి ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంతో కళాశాలలు కళకళలాడుతున్నాయి. వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.జి.ఎస్.వి త్రినాధ్, సీనియర్ అధ్యాపకులు మాచర్ల కుమారస్వామిల ఆధ్వర్యంలో ప్రముఖ రాజకీయ నాయకులతో ఎంతో అట్టహాసంగా ప్రారంభమైన ఈ పథకం ఎంతో దిగ్విజయంగా కొనసాగుతుంది. మధ్యాహ్న భోజనం పథకంతో విద్యార్థుల్లో ఆనందోత్సవాలు వెల్లి విరుస్తున్నాయి. నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించడంతో వారికి ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా ఎంతో లాభం చేకూర్చినట్లయ్యింది. ప్రతిరోజు క్రమం తప్పకుండా కళాశాలలకు వెళ్లాలనే కుతుహాలంతో పాటు క్రమశిక్షణతో విద్యనభ్యసించేందుకు దోహదపడుతుంది. ఏది ఏమైనా మధ్యాహ్న భోజనం పథకంతో భవిష్యత్తులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మరింత బలోపేతం కావడంతో పాటు విద్యార్థుల సంఖ్య మరింత రెట్టింపు అయ్యేందుకు ఆస్కారం ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# బాలల హక్కులకు శతశాతం భరోసాగా నిలవండి

## నూతన సంస్థ ఆవిష్కరణలో మాజీ స్పీకర్ తమ్మినేని

ఆముదాలవలస, జనవరి 6 ప్రభాతవార్త



బాలల హక్కుల పరిరక్షణకు శతశాతం భరోసాగా నిలవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. నూతనంగా చైల్డ్‌రైట్స్ అవేర్నెస్ ఫక్షరం పేరిట ప్రభుత్వ రిజిస్ట్రేషన్ లాంఛనాలు పూర్తి చేసుకున్న ఈ సంస్థ ప్రతినిధులు సోమవారం ఉదయం ఆముదాలవలసలోని ఆయన స్వగృహంలో ఆయన చేతుల మీదుగా రిబ్బన్ కత్తిరించి సంస్థ పేరు, లోగో ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో తమ్మినేని సీతారాం మాట్లాడుతూ బాలలపై రాష్ట్రంలో నిత్యం వెలుగులోకి వస్తున్న దాడులు, దండనలు, ఉల్లంఘనలు, లైంగిక కార్యకలాపాలను గమనిస్తే మరిన్ని నూతన బాలల హక్కులు వారి సంక్షేమానికి పోరాటాలు చేసేందుకు చైల్డ్‌రైట్స్ అవేర్నెస్ ఫోరం లాంటి సంస్థలు ముందుకొచ్చి ఆవిర్భావించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. బాలల హక్కులు, వారి సంక్షేమం అనేవి ప్రభుత్వేతర సంస్థల ప్రాతినిధ్యంలోనే సాకరమవుతాయని అన్నారు. ఇటువంటి పోరాట సంస్థల్లోని వ్యక్తులు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బాలల తరపున శక్తుల్లా వ్యవహరించి పిల్లలకు దిక్చూచిగా నిలవాలే తప్పా వ్యక్తిగత ఎదుగుదలకు, అజెండాలకు ప్రాధాన్యత ఇచ్చి సంస్థల ప్రతిష్టలను అప్రతిష్ట పాల్జేయవద్దని సూచించారు. ఇప్పుడే పరుడు పోసుకున్న చైల్డ్‌రైట్స్ అవేర్నెస్ ఫోరం అనతి కాలంలో సమాజంలో విరామ మెరుగక క్రమశిక్షణతో, చక్కని బాలల హక్కుల పరిరక్షణ సంస్థగా పేరు ప్రఖ్యాతలు గడించాలని ఆకాంక్షించారు. చైల్డ్‌రైట్స్ అవేర్నెస్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు జి.ధనలక్ష్మి మాట్లాడుతూ తమ సంస్థ రాష్ట్రంలోని ఏ బాలల హక్కుల సంఘానికి పోటీ కాదని, బాలల హక్కులు, వారి సంక్షేమంపై పోరాటాలే కీలకంగా పని చేస్తామని తెలిపారు. త్వరలోనే నిష్ణాతులైన ప్రభావశీలురు, న్యాయ కోవిదుల సారధ్యాన వివిధ కార్యవర్గాల నియామకానికి కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు తమ్మినేని చిరంజీవినాగ్, కిల్లి వెంకట సత్యన్నారాయణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషనన్ సభ్యులు గొండు సీతారాం, విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రోసెక్యూషన్స్ మెట్ట మల్లేశ్వరరావు, బాలల సంఘాల నాయకులు కొత్తకోట శ్రీనివాసరావు, బి.లవకుశ, బచ్చు లక్ష్మణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పటిష్టంగా భూముల రీసర్వే : తహాశీల్దార్

వీరఘట్టం, జనవరి 6 ప్రభాతవార్త



పటిష్టంగా భూముల రీసర్వేను చేపట్టనున్నట్లు తహాశీల్దార్ చందక సత్యనారాయణ అన్నారు. సోమవారం మండలంలోని తూడి గ్రామంలో నిర్వహించిన రీసర్వే గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా తూడి గ్రామంలో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రీసర్వే జరుగుతుందని ఏమైనా సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని ఆయన అన్నారు. ఎవరు ఆందోళన చెందవల్సిన అవసరం లేదని ఖచ్చితంగా రీసర్వే జరుగుతుందని ఆయన అన్నారు. డిటి ప్రసాదరావు, ఆర్ఐ లక్ష్మన్నాయుడుతో పాటు గ్రామపెద్దలు రౌతు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, కళాశాల విస్తరణపై సర్వత్రా హర్షం

కొత్తూరు, జనవరి 6 ప్రభాతవార్త



ప్రస్తుత రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో మధ్యాహ్న భోజన పథకం అమలుపై విద్యార్థులకు ఇచ్చిన హామీ గురించి పాఠకులకు విధతమే. ఈ నేపథ్యంలో ఇటీవల కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేసింది. పథకంలో భాగంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులతో పాటు ఇంటర్మీడియెట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన ఏర్పాట్లుపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. ఈ మేరకు మండల కేంద్రంలోని కొత్తూరు, నివగాం ప్రభుత్వ జూఇనయర్ కళాశాలల్లో సోమవారం ప్రారంభమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో చదువుకునే విద్యార్థులంతా పేద కుటుంబాలకు చెందిన వారేనని వారందరికీ తగిన సమయానికి పోషక విలువలతో కూడిన భోజనాన్ని అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. ఈపథకాన్ని ఇంటర్ విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలని ఎమ్మెల్యే ఎంజీఆర్ సూచించారు. అలాగే ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత వాసుల చిరకాల కోరికైన డిగ్రీ కళాశాల ఏర్పాటు గురించి ఆయన వివరిస్తూ ఎట్టి పరిస్థితుల్లోను వచ్చే ఏడాదిలోగా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి తీరుతానని ఇది నా బాధ్యత అని ఎమ్మెల్యే ఎంజీఆర్ అన్నారు. ఇదివరకే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుపుతూ నివేదికను చదివి వినిపించడం విశేషం. నియోజకవర్గ కేంద్రంలో తప్ప మరెక్కడా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు ఇంటర్ తర్వాత దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవడం తల్లిదండ్రులకు భారంగా మారిందనే చెప్పాలి. దీంతో పాటు ఇంటర్ తర్వాత సుదూర ప్రాంతాలకు వెళ్లి చదవడం ముఖ్యంగా ఆడపిల్లలకు మరింత కష్టమవుతుంది. ఇంటర్ తర్వాత ఆడపిల్లలు చదువుకు స్వస్తి పలికే సందర్భాలు ఎన్నో ఉన్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదనే చెప్పవచ్చు. సమస్యను గుర్తించిన స్థానిక ఎమ్మెల్యే ఎంజీఆర్ తన హయాంలో ఎలాగైనా డిగ్రీ కళాశాల ఏర్పాటుకు విశ్వప్రయత్నాలు చేయడం విశేషం. భౌగోళికంగా అన్ని రకాలుగా అన్ని అవకాశాలు కలిగినమండల కేంద్రం కొత్తూరులో డిగ్రీ కళాశాల ఎంతైనా అవసరమేనని ఎంజీఆర్ తెలిపారు. అంతకంటే ముందు కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్‌కు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం విద్యార్థుల నుంచి ఘన స్వాగతం లభించింది. అనంతరం ఎమ్మెల్యే ఎంజీఆర్ ఇంటర్ విద్యార్థులకు స్వయంగా మధ్యాహ్న భోజన వంటకాల వడ్డించారు. అలాగే నివగాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజన పథకంలో పాల్గొని వండిన వంటకాలను ఆయన ఆరగించారు. కార్యక్రమంలో కొత్తూరు ఎంపీడీఓ వి.నీరజ, కొత్తూరు తహశీల్దార్ రవిచంద్ర, కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బండారు రవికుమార్, కొత్తూరు జిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎ.గోవిందరావు, విశ్రాంత ఉపాధ్యాయులు ఎద్దు గోపాలదాస్‌నాయుడు, ఏఓ బి.వి.ఆర్ ప్రసాదరావు, స్థానిక తెలుగుదేశం నేతలు అగతముడి మాధవరావు, మాతల గాంధీ, టి.తిరుపతిరావు, సర్పంచ్ కె.శ్రీనివాసరావు, గెడ్డవలస కమలాకర్, ఆరుబోలు దశరథ, ఎద్దు దాసునాయుడు, బి.చక్రధర్‌లతో పాటు పలువురు తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన నిలిచేది 'వార్త' దినపత్రిక

## కాలింగ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని

ఆముదాలవలస, జనవరి 6 ప్రభాతవార్త



ప్రజల పక్షాన నిరంతరం నిలిచేది వార్తాపత్రిక అని కాలింగ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. సోమవారం తొగరాం గ్రామంలో వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజల పక్షాన నిరంతరం అక్షర రూపంలో ప్రజలకు ఉన్నతి ఉన్నట్టుగా చూపడంలో వార్తా దినపత్రిక నిరంతరం పని చేస్తుందని అన్నారు. వార్తా పత్రిక నేటికీ 28 సంవత్సరాలు నుంచి అక్షరం అనే ఆయుధంతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఘనత వార్తాపత్రికకు సాధ్యమన్నారు. వార్తలను నిర్భయంగా ఉన్నది ఉన్నట్లుగా ప్రజల పక్షాన నిలబడి అక్షర రూపంలో ప్రజల గుండెల్లో ఇప్పటికీ చిరస్థాయిగా నిలిచిందన్నారు. ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామమూర్తి మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా ఎవరైతే రాస్తారో ఆ పత్రికకు మనుగడ ఉంటుందన్నారు. ప్రజల సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు తెలిసినట్టుగా వార్తా పత్రిక సారధిగా నిలుస్తుందన్నారు. అందుకే వార్తపత్రిక ప్రజల దృష్టిలో గుర్తింపు పొందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొగరాం గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# ఎమ్మెల్యే బగ్గు చేతుల మీదుగా వార్త క్యాలెండర్ ఆవిష్కరణ

నరసన్నపేట, జనవరి 6 ప్రభాతవార్త



జాతీయ సంచలన వార్తల సమహారం వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి చేతుల మీదుగా సోమవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట, జలుమూరు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సిమ్మ చంద్ర, వెలమల రాజేందర్‌నాయుడు, లింగాలవలస సర్పంచ్ దుంగ స్వామిబాబు, నరసన్నపేట వైస్‌సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, టీడీపీ నాయకులు అడపా చంద్రశేఖరరావు, బెవర రాము, పూతి రమణ, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంది

## తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

ఆముదాలవలస, జనవరి 6 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర సాధన దిశగా పయనిస్తుందని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం ఆముదాలవలసలోని తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ముఖ్యంగా ఎన్నికల హామీలలో భాగంగా సామాజిక పింఛన్లను 3000 నుంచి 4000 రూపాయలకు పెంపు, 5 రూపా యలకే పేదలకు అన్నం పెట్టి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తెచ్చిందన్నారు. గత దీపావళి నుంచి ఏడాది మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు పంపిణీ కూడా ప్రారంభించిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అనుస రించిన వైఖరి కారణంగా ఖజనా ఖాళీ అయినప్పటికీ చంద్రబాబునాయుడు ముందు చూపు పరిపాలన దక్షతతో రాష్ట్రంలో పరిస్థితులు క్రమంగా చక్కబడుతున్నాయన్నారు. తాజాగా విద్యార్థులకు బడి భోజ నం పథకం జనసేన విజ్ఞప్తితో డొక్కా సీతమ్మ పేరిట ప్రారంభమైందన్నారు. మరోవైపు విశాఖతో రాష్ట్రం లో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందే విధంగా కార్యాచరణను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

**రామ్మోహన్‌నాయుడు నేతృత్వంలో ఉత్తరాంధ్ర మరింత అభివృద్ధి:**

మరోవైపు కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు నేతృత్వంలో ఉత్తరాంధ్ర ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఏర్పడిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ నెల 8వ తేదీన విశాఖపట్నం పర్యటనకు వస్తున్న నేపథ్యంలో ప్రజలలో మరింతగా ఆశావహ దృక్పదం ఏర్పడిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఖచ్చితంగా ఉత్తరాంధ్ర సమస్యలు పరిష్కారానికి, అభివృద్ధికి దోహదపడే విధంగా విశాఖ వేదికగా కీలకమైన ప్రకటనలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికీ కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వ సహాయ సహకారాలతో రాష్ట్రం ప్రగతిపథంలో పయనించడం ఖాయమన్నారు. అయినప్పటికీ పేదలకు ఐదు రూపాయలతో పట్టెడు అన్నం పెట్టలేకపోయిన గత వైసీపీ ప్రభుత్వ నాయకులు కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

# మా స్థలాన్ని పరిరక్షించండి

ఇచ్ఛాపురం, జనవరి 6 ప్రభాతవార్త



పలాస మండలం రామకృష్ణాపురంలో గల స్థలాన్ని పరిరక్షించాలని ఈదుపురం ఎంపీటీసీ ప్రతినిధి నర్తు ప్రేమ్‌కుమార్ యాదవ్ కోరారు. ఈ మేరకు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. తన తల్లి మాజీ సర్పంచ్ నర్తు పార్వతి, అమ్మమ్మ జుత్తు లక్ష్మమ్మ కలిసి స్థలాన్ని కొనుగోలు చేశారని అన్నారు. ఈ విషయమై వేరే వ్యక్తులు కోర్టును ఆశ్రయించడంతో కోర్టు స్టేటస్‌కో విధించిందని అన్నారు. ఇదిలా ఉండగా కొంత మంది వ్యక్తులు కోర్టు ఆదేశాలు ధిక్కరించి ఆక్రమణలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇదే విషయమై పోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశామని అన్నారు. స్థలాన్ని పరిరక్షించాలని కోరారు.



# కేశుపురంలో రెవెన్యూ సదస్సులు

ఇచ్ఛాపురం, జనవరి 6 ప్రభాతవార్త:

మండలం కేశుపురం పంచాయతీలో రెవెన్యూ సదస్సులునిర్వహించారు. పంచాయతీ పరిధిలో పొలాల్లో ఏడాది కాలంగా మట్టి దిబ్బలు పేరుకుపోయి సరిహద్దులు తెలియడం లేదని అన్నారు. కేశుపురం, సన్యాసిపుట్టుగ, నీలాపుపుట్టుగ రైతులకు పాత రికార్డుల ప్రకారం సర్వే చేయించి హద్దులు చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటరావు, మాజీ ఎంపీపీ ఢిల్లీరావు, సర్వేయర్ గోపి, విఆర్వో శంకర్, చల్ల దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్‌ను గర్భవతిని చేసిన వ్యక్తి అరెస్ట్... కోర్టుకు తరలింపు

ఆముదాలవలస, జనవరి 6 ప్రభాతవార్త



మైనర్ బాలికను ప్రేమ పేరుతో మోసగించి గర్భవతిని చేసిన కోటిపల్లి రాజును పోలీసులు అదుపులోకి తీసుకుని సోమవారం కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు డీస్పీ సిహెచ్.వివేకానంద తెలిపారు. సోమవారం స్టేషన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ నిందితుడు గత కొంత కాలంగా అమ్మాయిని ప్రేమ పేరుతో వంచించి గర్భవతిని చేశాడు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పోలీసులు ఆశ్రయించారు. పోలీసుల కథనం ప్రకారం నిందితుడు రాజు ప్రేమ పేరుతో పలుమార్లు కలుసుకున్న మాట వాస్తవమేనని ఆ పిల్లతో వివాహం చేసుకునేందుక తల్లిదండ్రులు ససేమిరా అనడంతో ఆమెను గర్భవతిని చేసి అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలిపారు. తల్లి కె.రాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడుపై పోస్కో కేసు నమోదు చేసినట్లు డిఎస్పీ తెలిపారు. రాజు నూడిల్స్ షాపులో పని చేసుకుంటున్నాడని తెలిపారు. మైనర్ బాలికను తల్లిదండ్రుల సహాయంతో పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించామన్నారు. ప్రభుత్వ పరంగా బాలికకు రావల్సిన అన్ని పథకాలను అందే విధంగా నివేదిక అందించనున్నారు. ఆయనతో పాటు సీఐ ఎస్సై సత్యనారాయణ, ఎస్సై సనపల బాలరాజు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

సోంపేట, జనవరి 6 ప్రభాతవార్త




సోంపేట పట్టణంలో కుమార్ జూనియర్ కళాశాలలో సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా మత్తు పదార్థాలు సేవించడం, రవాణా చేయడం, వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాల గురించి వివరించారు. అదే విధంగా రహదారుల మీద జరిగే భద్రత దృష్ట్యా రోడ్డు ప్రమాదాల కోసం అవగాహన కల్పించడం, హెల్మెట్ ధరించడం, సైబర్ నేరాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోంపేట ఎస్సై లవరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో గ్రామసభ, రెవెన్యూ సదస్సులు

సంతకవిటి, జనవరి 6 ప్రభాతవార్త



మండలంలో నారాయణ రాజపురం గ్రామాల్లో గ్రామసభ, రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు ఎటువంటి భూసమస్యలు ఉన్న తక్షణమే సమస్యను పరిష్కరింపబడుతుందని తహాశీల్దార్ సత్యం అన్నారు. అలాగే భూములు ఒకరిపేరిట ఒకరిది ఉన్నా దాన్ని సరి చేసుకోవచ్చని చెప్పడం జరిగింది. భూపట్టాల్లో తేడా ఉన్నా సమస్యను పరిష్కరించుకోవచ్చని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణ రాజపురం సర్పంచ్, మండల తహాశీల్దార్ సత్యం, సిబ్బంది, సర్వేయర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

7-1 pg 9.qxd:7-1 pg 9.qxd 1/1/02 6:05 AM Page 1



# పిల్లల్లో అంతరిక్ష రంగం పట్ల ఆసక్తి..



అంతరిక్షం.. చాలామంది పిల్లలు ఆసక్తి చూపే సబ్జెక్ట్ ఇది! అయితే ఆర్థిక స్థోమత లేక, సరైన గైడెన్స్ కరువై ఎంతో మంది విద్యార్థులు ఈ రంగాన్ని ఎంచుకోలేకపోతున్నారు. మరికొందరిలో ప్రాథమిక అవగాహన లేక స్టెమ్ అంటేనే భయపడుతున్నారు. అందుకే ఈ గ్యాప్‌ను పూరించడానికి కంకణం కట్టుకున్నారు ఐఏఎస్ అధికారిణి డాక్టర్ నిధి పటేల్. 2018 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆమె.. ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్ బిలాస్‌పూర్ జిల్లా అడిషనల్ డిప్యూటీ కమిషనర్ విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఉద్దేశ్యంతోనే అక్కడి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే చిన్నారులను శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ఓ "స్పేస్ ల్యాబ్‌కు శ్రీకారం చుట్టారామె. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కి నాయకత్వం వహిస్తున్న ఆమె... ఈ వేదికగా అక్కడి బాలబాలికల్లో అంతరిక్ష రంగం పట్ల ఆసక్తి చూపు తున్నారు. మరి, ఈ కార్యక్రమం గురించి నిధి ఏం చెబుతున్నారో తెలుసుకుందాం. ..

స్కూల్లో చెప్పే పాఠాల కంటే ప్రయోగాత్మక శిక్షణలో బోధించినప్పుడే పిల్లలకు సబ్జెక్టు గురించి లోతుగా అర్థమవుతుంది. ఇక భవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలనుకునే చిన్నారులకూ తాము ఎంపిక సబ్జెక్టుపై పట్టు పెరగాలంటే ప్రాథమిక అవగాహన ఉండటం ముఖ్యం. అలా అంతరిక్ష పరిశోధనను కెరీర్‌గా ఎంచుకోవడానికి విద్యార్థులకు ఈ రంగంపై కనీస అవగాహన కల్పించడమే తన లక్ష్యంగా పెట్టుకున్నారు కలెక్టర్ నిధి పటేల్.

**ఆలోచన అప్పుడే పుట్టింది!** ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్పూర్ జిల్లా అడిషనల్ డిప్యూటీ కమిషనర్ విధులు నిర్వర్తిస్తున్న నిధి.. ఈ ఆశయంతోనే అక్కడి ఘుమార్వీ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వోన్నత పాఠశాలలో ఓ 'స్పేస్ ల్యాబ్' ఏర్పాటు చేశారు. ఈ ఏడాది ఆరంభంలో నెలకొల్పిన ఈ ల్యాబ్కు మార్గదర్శకత్వం అందించారు. అంతేకాదు.. ఆ రాష్ట్రంలోనే తొలి స్పేస్ ల్యాబ్‌లో పేరుగాంచిన ఈ ప్రాజెక్ట్ వేదికగా వందల సంఖ్యలో యువత అంతరిక్ష రంగానికి సంబంధించిన ప్రాథమిక అవగాహన పెంచుతున్నట్లు చెబుతున్నారు. గతేడాది జులైలో చంద్రయాన్3 ప్రయోగం విజయవంతమైనప్పుడే స్పేస్ ల్యాబ్ ఆలోచన పుట్టింది. అయితే ఈ తరహా పొరుగు రాష్ట్రంలోనూ ప్రజలు ఆ తర్వాత తెలుసుకున్నా.. మరోవైపు ఇస్రో చేపడుతోన్న 'యువికా ప్రోగ్రామ్' ముఖ్యోద్దేశం కూడా యువతను అంతరిక్ష రంగంలో ప్రోత్సహించడమే! గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చిన్నారులు బడికెళ్లి పాఠాలు నేర్చుకోవడమే బరువుగా, బోరింగ్గా ఫీలవుతుంటారు. అలాంటి వారికి అంతరిక్ష రంగానికి సంబంధించిన ప్రాథమిక అంశాలను ప్రయోగాత్మకంగా పరిచయం చేస్తే.. వారిలో చదువు, పాఠశాల పట్ల ఆసక్తిని పెంచింది. వాళ్ల ఉత్తర్ణత శాతం కూడా పెరుగుతుంది. అలాగే సైన్స్ను పాఠాల రూపంలో చెబితే ఎవరికైనా బోరింగ్ గానే ఉంటుంది.. అదే ప్రయోగాత్మక శిక్షణలో నేర్పిస్తే కాన్సెప్ట్‌ను చక్కగా అర్థం చేసుకోవచ్చు. చేయగలరు.. సబ్జెక్టును నేర్చుకోవాలన్న ఆసక్తి కూడా వారిలో పెరుగుతుంది. స్పేస్ ల్యాబ్ ముఖ్యోద్దేశం కూడా ఇదే! అంటున్నారు నిధి.

**మినీ అంతరిక్షం!** ఈ ఏడాది ప్రారంభంలో ఈ ల్యాబ్కు శ్రీకారం చుట్టారు నిధి. ప్రయోగశాలలో ఎలాగైతే ప్రతి విషయాన్నీ ప్రయో గాత్మక పద్ధతుల్లో నేర్చుకుంటారో... స్పేస్ ల్యాబ్లోకి ప్రవేశించిన విద్యార్థులూ అంతరిక్షంలో గడిపిన సంతృప్తిని పొందుతారంటు న్నారీ కలెక్టరమ్మ. ఈ స్పేస్ ల్యాబ్ చిన్న సైజు అంతరిక్షాన్ని పోలి ఉంటుంది. టెలిస్కోప్స్, డ్రోన్లు, త్రీడీ ప్రింటర్స్, చంద్రయాన్ 3, ప్రగ్యాన్ రోవర్, మంగళ్యాన్, పీఎస్ఎల్వీ లాంచ్ వెహికల్స్ వంటి ఇస్రో ఇప్పటిదాకా చేపట్టిన వివిధ ప్రయోగాలకు సంబంధించిన నమూనాలెన్నో ఈ ల్యాబ్లో పొందుపరిచాం. ఈ ల్యాబ్లోకి అడుగుపెట్టిన ప్రతి విద్యార్థి కాసేపు రోదసిలో గడిపినట్లుగా ఫీలవుతుంటాడు. అలాగే రోబోటిక్స్, ఉపగ్రహాల ద్వారా వాతావరణ పరిస్థితుల్ని విశ్లేషించడం, వ్యవసాయ భూముల పర్యవేక్షణ, అత్యంత అధునాతనమైన సాంకేతికత.. తదితర అంశాల పైనా ఇక్కడి నిపుణులు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. ఇలా చిన్నారుల్లో అంతరిక్ష రంగం పట్ల ఆసక్తి పెంచేందుకు.. భవిష్యత్ శాస్త్రవేత్తలు, ఇంజినీర్లను తయారుచేసే లక్ష్యంతో మా స్పేస్ ల్యాబ్ పనిచేస్తోంది.. అంటున్నారు నిధి.




**వాళ్లకు 'ఇస్రోఖి టూర్!** ఈ ఏడాది కాలంలోనే ఇక్కడి వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 900 మంది విద్యార్థులు ఈ అంతరిక్ష ప్రయోగశాలను సందర్శించి స్ఫూర్తి పొందినట్లు చెబుతున్నారు. అంతేకాదు.. విద్యార్థులను ఏటా ఇస్రో సందర్శనార్థం తీసుకెళ్తున్నట్లూ చెబుతోన్న ఆమె.. ఈ ఏడాది జులైలో తొలి విడతలో భాగంగా పది మంది విద్యార్థులను అహ్మదాబాద్‌లోని స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ఎస్ఏసీ)కి తీసుకెళ్లడం కోసం.. అక్కడి శాస్త్రవేత్తలు, నిపుణులను కలిసి చర్చించే అవకాశం ఉంది. వివిధ రంగాల్లో స్థిరపడినా సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో ఐఏఎస్, ఐపీఎస్‌లుగా తమ కెరీర్‌ని మార్చుకుంటున్నారు ఎంతోమంది మహిళలు నిధి పటేల్ కూడా ఇదే కోవకు చెందుతారు. ఈమెది అహ్మదాబాద్. మొదట వృత్తిరీత్యా డాక్టర్ అయిన నిధి.. కలెక్టర్గా ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో 2017లో యూపీఎస్సీ పరీక్ష రాశారు. కోచింగ్ తీసుకోకుండానే తొలి ప్రయత్నంలోనే 34వ ర్యాంకు సాధించారు. తొమ్మిది నెలలు కష్టపడి చదివి ఆమె ఈ విజయం సాధించింది. 2018లో హిమాచల్ ప్రదేశ్‌లోని ఉనా జిల్లాలో సబ్ డివిజనల్‌గా తొలి పోస్టింగ్‌ను అందుకున్న ఆమె ప్రస్తుతం ఇక్కడి బిలాస్‌పూర్ జిల్లా అడిషనల్ డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. కావాలనే స్పేస్ ల్యాబ్స్ నెలకొల్పి.. ఇక్కడి గ్రామీణ విద్యార్థులను శాస్త్రసాంకేతిక రంగాల్లో ప్రోత్సహిస్తున్నారు. అంతరిక్ష రంగమంటే నాకూ ఆసక్తే. కానీ రోజుల్లో నేను స్కూల్లో చదువుకొనే ఇస్రోను సందర్శిస్తే అవకాశం నాకెప్పుడూ రాలేదు. అలాంటిది ఈ కాలపు పిల్లలకు దొరికిన వారు సద్వినియోగం చేసుకోవాలి. స్పేస్ సైన్స్ ఆసక్తి ఉన్న రంగమే కాదు.. ఉన్నత భవిష్యత్తు రంగం కూడా! ఇదే కాదు.. సంగీతం, డ్యాన్స్, పెయింటింగ్, నటన, సివిల్స్.. పిల్లలకు దేనిపై ఆసలు ఉంటే అందులో ప్రోత్సహించాల్సిన బాధ్యత అటు వారి తల్లిదండ్రులకు, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకూ ఉంది.. అప్పుడే వాళ్లు కోరుకున్న రంగాల్లో అద్భుతాలు ఉంటాయి. దేశ అభివృద్ధి పథంలో నడిపించగలుగుతారు.. అంటూ తన మాటల తోనూ నేటి

## తిరుప్పావై

**23వ పాశురము**



మారి మలై ముళ్ళల్ మన్నిక్కిడ
న్దుఅంగుమ్
శీరియశింగమఱివిత్తుత్తీ విళిత్తు
వేరిమయిర్ పొంగవెప్పాడుమ్
పేరుదఱి,
మూరి నిమిర్న్ను ముళంగి ప్పుఅప్పట్టు
పోదరుఉమాపోలే నీపూవై ప్పూవణ్ణా,
ఉన్
కోయిల్ నిన్ట్రింగనే పొందరుళి,
కోప్పుడైయ
శీరియ శింగాసనత్తిరున్దు. యామ్వన్ద
కారియ మారాయ్ న్దరుళేలో
రెమ్బావామ్

శౌర్యముగల సింహం పర్వతగుహలో నిదురించు చున్నది. అది మేల్కొన్నది. అటు ఇటు చూచింది. పరిమళ ముగల వెంట్రుకలను నిగుడుగా దులుపుకుంది. బాగుగా సాగింది. గర్జించింది. వెలుపలికి రా. శ్రేష్ఠమైన మనోహర మైన సింహాసనముపై కూర్చో. మేము వచ్చిన పనిని తెలు సుకో. మాపై దయచూపు.

ఫలం: "అధికారప్రాప్తి"

## రంగ వల్లి



15 చుక్కలు
3. వరసలు
3 వచ్చే వరకు సరి చుక్కలు



ఎం., సాయిజయంతి రెడ్డి
సైపురం, నెల్లూరు



16 చుక్కలు
4. వరసలు
అటు ఇటు వదిలి 4 వరకు



- వసంత
సీతారాంబాగ్



22చుక్కలు,
6 వరుసలు, ఇటు
అటు వదిలి 6 వరకు



లక్ష్మి ప్రసన్న బి.ఎన్.రెడ్డినగర్, హైద్రాబాద్

## ఆ నొప్పికి గమ్మీలు



పీరియడు ముందు 5 నుంచి 11 రోజుల మధ్య కనిపించే ప్రీమెన్స్ట్రువల్ సిండ్రోమ్‌వల్ల కోపం, ఒత్తిడి, ఆందోళన, మూడ్స్‌వింగ్స్, ఫుడ్ కేవింగ్స్, నిద్రలేమి లక్షణాలు మనల్ని చుట్టుముడతాయి. కండరాల అలసట, ఛాతీ నొప్పి, తలనొప్పి, యాక్నే, కడుపు ఉబ్బరం... కడుపు బాధి స్తుంది. వీటి నుంచి గమ్మీస్తో ఉపశమనం పొందొచ్చు. వీటిల్లోని సివిటమిన్ బ్లీడింగ్ సజావుగా అవడానికి సాయపడుతుంది. దాంతో నొప్పి తక్కువగా ఉంటుంది. మెగ్నీషియం, సల్ఫేట్ నిద్రలేమిని దూరం చేస్తుంది. వీటిలోని బి6 విటమిన్ అధిక ఆకలిని నియంత్రిస్తుందట. అయితే వీటిని వైద్యుల సలహా తీసుకోవడం మంచిది.

## బెల్లం మంచిదట..



తీపి తినాలనుకుంటే బదులు బెల్లాన్ని ఉపయోగిస్తుంటారు చాలా మంది. రుచితో పాటు ఆరోగ్యాన్నీ అందించే బెల్లం మన శరీరానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తుంది. నిపుణులు.

- ఇందులో కాల్షియం ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా ఉంచుతుంది. బెల్లంలో ఉండే ఇనుము, పాస్పరస్ రక్తహీనత ఎదురుకాకుండా చేస్తుంది. రక్తాన్ని శుద్ధి చేసే గుణం దీనికి ఉంది... గర్భిణులు బెల్లాన్ని తరచుగా ఆహారంలో తీసుకోవడం, అలర్జీల బారిన పడకుండా కాపాడుకోవచ్చు.
- చక్కెర బదులు బెల్లాన్ని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు అదుపులో ఉంటాయి.
- రోజుకో చిన్న బెల్లం ముక్క తినే మహిళల్లో నెలసరి సమస్యలు చాలా వరకు తగ్గుదల పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులో యాంటీఆక్సిడెంట్లూ ఎక్కువే ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. దీన్ని తీసుకుంటే మలబద్ధకం సమస్య ఉండదు.
- బెల్లం తింటే మెదడు చురుగ్గా పని చేస్తుంది. కంటి చూపు మెరుగుపడుతుంది... ఇది డీటాక్సిఫికేషన్ ఏజెంట్‌గా పనిచేసి కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. బరువూ నియంత్రణలో ఉంటుంది. నీరసంగా అనిపించినప్పుడు చిన్న బెల్లం ముక్క నోట్లో వేసుకుంటే తక్షణ శక్తి వస్తుంది. బెల్లంతో చిక్కీలు, స్వీట్లు, ఎనర్జీ బార్స్, ఉత్పత్తి తయారు చేసుకోవచ్చు. అలాగే పాలు, టీలలో చక్కెరకు బదులు బెల్లం వాడడం మంచిదంటున్నారు నిపుణులు.

## ఈ అలవాట్లతో అందం దెబ్బతింటుంది !




సౌందర్య పరంగా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా. ఇందుకు మనం పాటించే కొన్ని అలవాట్లే కారణమంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాంరండి..

**తరచుగా తాకుతున్నారా?** రోజూ వివిధ పనులు చేసే మన చేతులతో తలుపులు, డోర్ నాబ్స్, పెన్నులు, టేబుల్స్.. ఇలా రకరకాల వస్తువులను తాకుతాం. ఫలితంగా వాటిపై ఉన్నదుమ్ము, దూళి, దుమ్ము మొదలైనవన్నీ చేతులకు అంటుకుంటాయి. మళ్లీ అవే చేతులతో ముఖాన్ని కూడా తాకుతాం. ఫలితంగా చేతికి ఉన్న మురికి, చర్మం.. చర్మ రంధ్రాలలోకి చేరి చర్మ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. కాబట్టి పదే పదే ముఖాన్ని చేత్తో తాకకుండా జాగ్రత్తపడాలి. అలాగే ముఖం కడుక్కునే ముందు చేతుల్ని శుభ్రం చేసుకోవడమూ ముఖ్యమే!

**మేకప్ తొలగించుకోక పోయినా..** ప్రస్తుతం ప్రతిఒక్కరూ వాటర్‌ప్రూఫ్ మేకప్ ఉత్పత్తులను వినియోగించడానికే ఆసక్తి చూపిస్తున్నారు. అయితే ఇవి చర్మం మీద ఒక పల్చని పొరను ఏర్పరచి మేకప్ ఎక్కువ సమయం నిలిచి ఉండేలా చేస్తుంది. కాబట్టి ఇలాంటి ఉత్పత్తులను ఉపయోగించినప్పుడు మేకప్ త్వరగా తొలగించుకోవాలి. లేదంటే చర్మం నిర్జీవంగా మారడం, మొటిమలు రావడం.. తదితర చర్మ సమస్యలు తలెత్తుతాయి. అలాగే రాత్రి పడుకునే ముందు కూడా మేకప్ తొలగించుకోవడం ముఖ్యం.

**ఫోన్ ద్వారా..** పెద్దదిగా ఉంటే ఫోన్ల వల్ల కూడా చర్మ ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫోన్ మాట్లాడేటప్పుడు చెవి దగ్గర్నుంచి బుగ్గల దాకా చర్మానికి ఫోన్ స్క్రీన్ తాకుతుంటుంది. ఫలితంగా ముఖానికి ఉన్న మేకప్ ఫోన్ స్క్రీన్‌కు అంటుకుం టుంది. దానిని శుభ్రం చేయకపోతే కొన్ని వేల సంఖ్యలో సూక్ష్మ క్రిములు దానిపై చేర తాయి. తిరిగి అదే ఫోన్ చర్మాన్ని తాకినప్పుడు అవన్నీ చర్మరంధ్రాల్లోకి చేరి.. మొటిమలు, మృతకణాలకు కారణమవుతాయి. కాబట్టి ఫోన్ స్క్రీన్‌ని శుభ్రం చేయడంతో పాటు మాట్లాడేటప్పుడు కూడా ఫోన్ చర్మానికి తాకకుండా జాగ్రత్తపడాలి.



**ఈ అలవాట్లు కూడా..** . మాసిపోయినట్లు, పిల్లో కవర్లపై నిద్రించడం వల్ల వాటిపై ఉన్న చర్మరంధ్రాల్లో చేరి హాని చేస్తుంది. కాబట్టి వాటిని ఎప్పటికప్పుడే మార్చడం మంచిది. ముఖంపై ఉన్న మొటిమల్ని పదే పదే తాకడం వల్ల చర్మమంతా వ్యాపించే అవకాశాలుంటాయి. ఫలితంగా చర్మ ఆరోగ్యం మరింత దెబ్బతింటుంది.!! పెద్దవిగా ఉన్న చర్మ రంధ్రాలను చిన్నవిగా ఫౌండేషన్ లేదా కన్సీలర్ ఎక్కువ మొత్తంలో అప్లై చేయడం మంచిది కాదు. ఎందుకంటే ఇవి చర్మ రంధ్రాలను మూసేసి మొటిమలు రావడానికి కారణం అవుతుంది. అధికంగా ఉన్న ఆహారపదార్థాలు ఎక్కువగా తీసుకున్నా చర్మ ఆరోగ్యం దెబ్బతింటుంది.

## అమ్మ మాట ఆనంద బాట !

చిట్టితల్లి ఏం చేస్తోంది... ఆమ్ తింటావా? లాల పోసుకుంటావా? బంగారుకొండ ఎంత ముద్దుగా ఉన్నావో... నెలల బిడ్డతో అమ్మనే ఇలా మాట్లాడుతుంది. బిడ్డకు ఇవన్నీ అర్థం అవుతాయో లేదో తెలియదు కానీ అమ్మ మాత్రం తన ప్రేమనంతా మాటల్లోకి తెచ్చేస్తుంది. వాళ్ళుచేసే చిన్న చిన్న పనులకూ సంబరపడిపోతుంటుంది. మరి ఇంత స్వచ్ఛమైన ప్రేమ... వట్టిగా పోతుందా? ఇదే బిడ్డలో ఆనంద హార్మోన్ల శాతాన్ని పెంచుతుందట. తొలిఏడాదిలో తల్లి బిడ్డతో మాట్లాడే ఈ మాటలు, "వాళ్లను అనుకరిస్తూ చేసే సరదా పనులు.... పసిపిల్లల్లో ఆక్సిటోసిన్ హార్మోన్ల ఉత్పత్తిని పెంచడం యూనివర్సిటీ కాలేజ్ లండన్ పరిశోధనలో వెల్లడైంది. ఇదే భవిష్యత్తులో వారు దృఢమైన సామాజిక బంధాలను ఏర్పరచుకోవడంలోనూ, ఎమోషనల్ డెవలప్ మెంట్‌లో కూడా కీలకపాత్ర పోషించడం. మధ్యలో, తల్లికీ, , నమ్మకం పెంపొందడానికి ఈ చర్యలు సాయపడ తాయట. ఈ రిసెర్చ్ కోసం 39నెలల వయసుగల బిడ్డలున్న 62మంది అమ్మలను ఎంపిక చేశారు. బిడ్డలతో " వాళ్ల సహజంగా ఎలా మాట్లాడతారో, అలానే మాట్లాడతారో. సంబంధిత వీడియో రికార్డు. చేశారు. బిడ్డల ఆలోచనలు, భావోద్వేగాలు, ఇష్టాలను తల్లులు తమతో ఎంత బాగా వ్యక్తపరుస్తున్నారో చెప్పారు. పిల్లల్లో ఆక్సిటోసిన్ హార్మోను ఎక్కువగా పేర్కొన్నారు గడపడానికి, మాట్లాడడానికి ప్రయత్నించాలి అయితే, ప్రసవనం తర కుంగుబాటుతో బాధపడే తల్లులు తమ పిల్లలతో సంతోషంగా గడపలేకపోతున్నారట.



## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా : ఎడిటర్, 'చెలి' వార్త, నం.396,
లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.
e mail: cheli@ vaartha.com

## నూనె పీల్చని జొన్న మురుకులు



మురుకులు ఎంతో మంది ఎన్నోరకాలుగా చేస్తారు. బియ్యప్పిండి, మినప్పిండి, పెసర పిండి.. ఇలా చాలా వెరైటీలు ఉన్నాయి. వేటికవే బాగా ఉంటాయి. జొన్నపిండి ఇంకా మంచిది కదా అని.. నేనలా ప్రయత్నించి చూశాను. చక్కగా కుదిరాయి. చాలా సులువు కూడా. ఎలా చేయాలంటే. జొన్న పిండిలో నువ్వులు, వేరుశనగ పొడి, వాము, పచ్చిమిర్చి ముద్ద, ఉప్పు, రెండు చెంచాల వెన్న వేసి.. కొన్ని నీళ్లతో పిండి కలిపి.. కాగుతున్న నూనెలో మురుకులు ఒత్తుకోవాలి. ఇవి రుచిగానూ ఉంటాయి నూనె కూడా ఎక్కువ పీల్చవు. మూడు కప్పుల జొన్నపిండికి అర కప్పు నువ్వులు, ఒక కప్పు వేరుశనగ గుళ్లు, ఒక టేబుల్ స్పూన్ వాము, మూడు పచ్చిమిర్చి అవసరమోతాయి. వేరుశనగ గుళ్లము వేయించి పొట్టు తీసి, గ్రైండ్ చేయాలి. పిల్లలు చిప్స్ లాంటి స్నాక్స్ తింటే. వాటిలో ఉంటే ప్రిజర్వేటి వల్ల జబ్బులపాలవుతారు. ఇలాంటి చిరుతిళ్లు పెడితే ఆరోగ్యంగా, పుష్టిగా ఉంటారు. ముఖ్యంగా మధుమేహంతో బాధపడేవారికి ఇవేంతో ఉపశమనం కలిగిస్తుంది. మా పిల్లలూ, మనవరాళ్లే కాదు.. వాళ్ల స్నేహితులు కూడా నేను చేసే ఇలాంటి చిరుతిళ్లు ఇంకా కావాలంటూ ఇష్టంగా తింటుంటే. నేను కూడా సంతోషంగా మళ్లీ మళ్లీ చేస్తున్నాను. ఈ జొన్న మురుకులు మీరూ ఒకసారి చేసి చూడండి.

7-1-TERA PAGE 8.qxd:7-1-TERA PAGE 8.qxd 1/1/02 6:08 AM Page 1



# ఇండస్ట్రీలో టాలెంట్‌తో పాటు ప్రవర్తన అవసరం

మెగాస్టార్ చిరంజీవి

ఆప్త(అమెరికన్ ప్రొగ్రెసివ్ తెలుగు అసోసియషన్) బిజినెస్ కాన్ఫరెన్స్ మీటింగ్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకి మెగా స్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇంకా ఈ కార్యక్రమంలో సూపూ కోటాన్, సాగర్ లగ్గిశెట్టి, రమేష్ తూము, మధు వల్లి, చంద్ర నల్లం, శ్రీనివాస్ చందు, శ్రీనివాస్ చిమట, విగయ్ గుడిసేవ, బాబీ అడ్డా, చలమశెట్టి అనీల్(గోపి) తదితరులు పాల్గొన్నారు. ఈ




సందర్భంగా.. మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, ఆప్త(అమెరికన్ ప్రొగ్రెసివ్ తెలుగు అసోసియేషన్) వారి ఆధ్వర్యంలో నడుస్తోన్న కేటలిస్ట్ ప్రోగ్రామ్ దేశవిదేశాల నుంచి ఎందరో హాజరయ్యారు. యంగ్ ఎంటర్‌ప్రెన్యూరర్స్‌ని ఎంకరేజ్ చేయటానికి అందరూ ఇక్కడకు రావటం ఎంతో ఆనందంగా ఉంది. ఒకరికొకరు చేదోడువాదోడుగా ఉంటే వచ్చే రిజల్ట్ చాలా గొప్పగా ఉంటుంది. ఇలాంటి ఫలితం మన ప్రాంతం, మన రాష్ట్రం, మనదేశం, మనం ఉండే ఇతర దేశాలకు ఉపయోగ పడుతుందనే విశాలమైన దృక్పథంతో ఈవెంట్‌ను నిర్వహించారు. ఇక్కడున్న వారందరినీ నా ఆప్తులుగా భావిస్తున్నాను. ఇక్కడున్న వారందరూ నా కుటుంబసభ్యులు. ప్రతీ ఒక్కరిలో నాపై వారికున్న అభిమానం, తెలుగు మీదున్న అభిమానం, దేశం మీదున్న అభిమానం కనిపిస్తోంది. నాకు గొప్ప స్వాగతాన్ని ఇచ్చిన వారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. అమెరికా నుంచి ఇంత మంది ఇక్కడకు వస్తారా? అని అందరూ అనుకుంటారు. కానీ అందరి అనుమానాలను పటాపంచలు చేస్తూ ఇంత మంది ఇక్కడకు రావటం అనేది గొప్ప విషయం. ఈ కమిటీలో ఉన్న అందరూ ఎంతో ఉత్సాహంగా ముందడుగు వేయటం ఎంతో మంది యంగ్‌స్టర్స్‌కి కొత్త శక్తిని ఇచ్చి వారు ఉన్నత శిఖరాలకు ఎదగటానికి ఉపయోగపడుతుంది. అమెరికాలో ఉన్న మనం బాగుండటం కాదు, మన తెలుగు వారందరూ బాగుండాలనే సదుద్దేశంతో ఆప్త వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగటం విశేషం. ఈవెంట్‌ను సక్సెస్ చేసిన సూపూ కోటాన్, సాగర్ లగ్గిశెట్టి, రమేష్ తూము, మధు వల్లి, చంద్ర నల్లం, శ్రీనివాస్‌చందు, శ్రీనివాస్ చిమట, విగయ్ సహా అందరికీ అభినందనలు. ఇలాంటి సభల్లో ఏం మాట్లాడాలనే దానిపై నాకు అవగాహన లేదు. అయితే ఎంటర్‌ప్రెన్యూమెంట్ అనేది చాలా మందిలో మనం కాలేజీలకు వెళ్లి చదవకుండానే మన మనసుల్లో అలాగే ఉండిపోయింది. నేను నో వేర్.. అనే స్థాయి నుంచి సమ్ వేర్ అనే స్థాయికి వచ్చానంటే నన్ను నేను మలుచుకున్న విధానం బట్టి, ప్రతికూల పరిస్థితులను దాటి అనుకూల పరిస్థితులను ఏర్పాటు చేసుకుని, ఎలా ఎదుగుతూ వచ్చాననేది చెబితే చాలు.. చాలా మందిని ఆలోచింప చేస్తుందనిపించింది. నేను ఓ సాధారణ మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని. చిన్నప్పటి నుంచి ఆటలంటే ఆసక్తితో బాల్ బాడ్మింటన్‌కు వెళ్లాను అక్కడ బాల్ నా కంటికి తగిలి వాచిపోయింది. తర్వాత వాలీ బాల్ ఆట ఆడుదామని వెళితే అక్కడ కూడా బాల్ తగిలి వేళ్లు వంగిపోయాయి. క్రికెట్‌కు వెళితే బాల్ బొటనవేలుకి తగిలి వాచిపోయింది. దీంతో గేమ్స్ అచ్చిరాదనిపిస్తున్న తరుణంలో ఎన్‌సీసీలో జాయిన్ అయ్యాను. బీకాం ఫైనల్ ఇయర్‌లో ఢిల్లీలోని రాష్ట్రపతి రోడ్డుపై సైన్యంతో కలిసి కవాతు చేశాను.

# 'గేమ్ ఛేంజర్'లో రామ్ చరణ్ పాత్ర భేష్




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్‌ఛేంజర్'. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈమూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. ఇప్పటికే చిత్ర యూనిట్ ప్రమోషన్స్ కార్యక్రమాల్లో జోరు పెంచింది. క్రమంలో ప్రముఖ నటుడు ఎస్ జే సూర్య మీడియాతోముచ్చటించారు. ఆయన చెప్పిన విశేషాలివే..

**'గేమ్ చేంజర్' అవకాశం ఎలా వచ్చింది? శంకర్ గారితో పని చేయడం ఎలా అనిపించింది?** శంకర్ నన్ను గేమ్ చేంజర్ కోసం పిలిచారు. గేమ్ చేంజర్ సెట్‌లో ఆయన చెప్పింది చెప్పినట్టుగా చేసు కుంటూ వెళ్లాను. నాపర్ఫామెన్స్ చూసి శంకర్ ఇంప్రెస్ అయ్యారు. ఈ సినిమాలో నటనను చూసే నాకు ఇండియన్ 2లో అవకాశం ఇచ్చారు.

**రామ్ చరణ్ గారితో వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ఎలా ఉంది?** రామ్ చరణ్ అద్భుతమైన నటులు. ఆయన గ్లోబల్ స్టార్‌గా ఎదిగారు. ఆ స్టార్‌లో ఓ గొప్ప నటులున్నారు. ఈ చిత్రంలో ఆయన డిఫరెంట్ షేడ్స్‌లో కనిపిస్తారు. ఐఏఎస్ ఆఫీసర్‌గా ఎంతో హుందాగా కనిపిస్తారు. అప్పన్న పాత్ర అయితే లైఫ్ టైం గుర్తుండిపోయేలా ఉంటుంది. ఆ అప్పన్న పాత్రలో రామ్ చరణ్ అద్భుతంగా నటించారు.

**గేమ్ చేంజర్‌లో పని చేస్తున్నప్పుడు మీలో ఉన్న దర్శకుడు ఎప్పుడైనా బయటకు వచ్చారా?** ప్లేయర్‌గా ఆడుతున్నప్పుడు ఆట మీద దృష్టి పెట్టాలి. పక్క చూపులు చూడకూడదు. నటుడిగా ఉన్నప్పుడు కేవలం నటుడిగానే ఆలోచించాలి. అయినా శంకర్‌కి సలహాలు, సూచనలు ఇచ్చే స్థాయి నాకు లేదు. ఆయన చాలా విజనరీ డైరెక్టర్.

**చాలా రోజుల తరువాత ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పవన్ కళ్యాణ్‌ని కలిశారు కదా?.. ఆ ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పండి?** మన డిప్యూటీసీఎం పవన్‌కళ్యాణ్ మా ఈవెంట్‌కు రావడం చాలా ఆనందంగా అనిపించింది. ఆయన నా గురించి మాట్లాడుతూ ఉంటే నాకు చెప్పలేని ఆనందం కలిగింది. నోట మాట రాలేదు. ఆయన్ను హత్తుకున్నప్పుడు నాకు తెలియని ఆనందం కలిగింది.

**'గేమ్ చేంజర్' చిత్రం ఎలా ఉండ బోతోంది?** ఓ నిజాయితీగా ఐఏఎస్ ఆఫీసర్‌కి, అవినీత పరుడైన రాజకీయ నాయకుడికి మధ్య జరిగే వార్‌ను గేమ్ ఛేంజర్‌లో చూపిస్తారు. ఈ రెండు పాత్రల మధ్య సీన్లను ఎలా చిత్రీకరించారు. ఎంత బాగా కథనాన్ని శంకర్ రాశారు అన్నది మీరు థియేటర్లోనే చూడాల్సింది.

**'గేమ్ చేంజర్' ప్రయాణంలో మీకు సవాలుగా అనిపించిన అంశం ఏంటి?** గేమ్ చేంజర్ సెట్‌కు వచ్చే ముందు నేను చాలా ప్రిపేర్ అయ్యేవాడిని. దర్శకుడికి ఏం కావాలి? సీన్ ఎలా ఉండాలి? డైలాగ్ ఎలా చెప్పాలి? అనే విషయంలో చాలా ప్రిపేర్ అయ్యేవాడిని. కానీ డబ్బింగ్ చెప్పే టప్పుడు చాలా కష్టంగా అనిపించింది.

# రామ్ చరణ్, దిల్ రాజు ఆర్థిక సహాయం

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన తాజా సినిమా గేమ్ ఛేంజర్. ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేనాని, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా శనివారం రాజమహేంద్రవరంలో ప్రీరిలీజ్ వేడుక ఘనంగా జరిగింది. ఈవేడుకకు కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన ఆరవ మణికంఠ (23), తోకాడ చరణ్ (22) అనే ఇద్దరు హాజరయ్యారు. వాళ్లిద్దరూ బైకు మీద ఇంటికి తిరిగి వెళుతున్న టైంలో వడిశలేరులో ప్రమాదవశాత్తు ఒక వ్యాన్ డీ కొట్టడంతో మరణించారు.అభిమానుల మృతిపై రామ్ చరణ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆ ఘటన గురించి తెలిసిన వెంటనే అభిమానుల ఇంటికి సన్నిహితులను తన మనుషులను పంపించి ధైర్యం చెప్పించారు. కుటుంబాలకు చెరొక ఐదు లక్షల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. రామ్ చరణ్ మాట్లాడుతూ, ఈవెంట్ దగ్గరకు వచ్చిన అభిమానులు సురక్షితంగా ఇంటికి వెళ్లాలని కోరుకుంటాం. మన ఏపీ డిప్యూటీ సీఎం, బాబాయ్ పవన్ కల్యాణ్ కోరుకునేది కూడా అదే. ఇటువంటి ఘటన జరగడం దురదృష్టకరం. ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే నిర్మాత దిల్‌రాజు మీడియా సమక్షంలో వెంటనే స్పందించారు. ఆయన మాట్లాడుతూ గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా ఘనంగా జరిగింది. ఆ విషయంపై మేం సంతోషంగా ఉన్న సమయంలో ఇలా ఇద్దరు అభిమానులు తిరుగు ప్రయాణంలో జరిగిన ప్రమాదంలో చనిపోవటం ఎంతో బాధాకరం. వారి కుటుంబాలకు నేను అండగా ఉంటాను. నా వంతుగా వారి కుటుంబాలకు చెరో రూ.5లక్షల ఆర్థికసాయాన్ని అందిస్తున్నాను. ఇలాంటి ఘటన జరిగినప్పుడు కుటుంబాల్లో ఎంత బాధ ఉంటుందో అర్థం చేసుకోగలను. వారికి నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను అన్నారు.





# బిఏ రాజు 65వ జయంతి

తెలుగు సినీ పరిశ్రమలో 40 ఏళ్ళ పాటు నంబర్ వన్ స్థానంలో సినీ జర్నలిస్టుగా, పిఆర్ఓగా, సినీ వార పత్రిక, వెబ్సైట్ అధినేతగా,నిర్మాతగా అందరికీ తలలో నాలుకగా వ్యవహరించిన బిఏ రాజు (జనవరి 7న) 65వ జయంతి సందర్భంగా ఒక స్పెషల్ స్టోరీ చూద్దాం.సూపర్ స్టార్ కృష్ణ వద్ద పబ్లిసిటీ వ్యవహారాలను చూసే పిఆర్ఓగా సినీ కేరీర్‌ని ఆరంభించిన బిఏరాజు ఆ తరువాత ఆయన ప్రోత్సహంతోనే సినీ పాత్రికేయుడిగా రాణించారు. ఆంధ్రజ్యోతి, జ్యోతి చిత్ర, ఉదయం, శివరంజని, వంటి దిన, వార పత్రికలలో వివిధ హోదాలలో పనిచేసి అనంతరం తన సతీమణి బి జయ సహచర్యంతో 1994లో సూపర్ హిట్ వార పత్రిక స్థాపించి, తెలుగు సినీ వార్తాపత్రికలలో సంచలనం సృష్టించారు. ఆయన మరణం వరకు ఒక్క సంచిక మిస్సవకుండా 27 సంవత్సరాలపాటు పత్రికను దిగ్విజయంగా నిర్వహించారు అంటే ఆయన అఖుంటిత దీక్ష ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు.



కేవలం సినీ జర్నలిస్టుగానే కాకుండా అగ్ర దర్శకులకు, హీరోలకు, హీరోయిన్లకు గైడ్ లైన్స్ ఇస్తూ వారి సినీ కెరీర్‌కి మార్గదర్శకుడిగా నిలిచారు రాజు. సుమారు 1500 చిత్రాలకు పైగా పబ్లిసిటీ ఇంఛార్జిగా పని చేసిన బిఏ రాజు ఆయా చిత్రాల విజయాలకు దోహదపడ్డారు. చిత్ర పరిశ్రమలో చిన్నా పెద్దా అనే తేడాలేకుండా ప్రతి ఒక్కరితో ఆత్మీయ అనుబంధాన్ని ఏర్పర్చుకుని అజాత శత్రువుగా పేరు తెచ్చుకున్నారు బి.ఏ.రాజు. తెలుగు సినీ రంగం హైదరాబాద్ బదిలీ కావడంతో 2001లో సూపర్ హిట్ అడ్మిస్ట్రేషన్ ఆఫీస్ కూడా హైదరాబాద్‌కు షిఫ్ట్ చేశారు. ఆ ఏడాదే అయన నిర్మాతగా, ఆయన భార్య బి జయ దర్శకురాలిగా ప్రేమలో పావని కళ్యాణ్ అనే చిత్రంతో ఆర్జే సినిమాస్ బ్యానర్ మీద నిర్మాణ రంగంలోకి ప్రవేశించారు.చంటిగాడు, ప్రేమికులు, గుండమ్మ మనవడు, సవాల్, లవ్లీ, వైశాఖం వంటి విజయవంతమైన చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించారు. రాజు ప్రారంభించిన ఇండస్ట్రీ హిట్ వెబ్ సైట్ ద్వారా, దాదాపు 7లక్షల మంది ఫాలోవర్స్ కలిగిన ఎంతో పాపులర్‌అయిన ఆయన ఎక్స్ అకౌంట్ ద్వారా పరిశ్రమకు సంబంధించిన వార్తా విశేషాలు ఎప్పటికప్పుడు ఆయన బృందం, బిఏరాజు టీం ద్వారా అందిస్తున్నారు. ఆర్ జే సినిమాస్ ద్వారా ఆయన తనయుడు శివకుమార్ బి కూడా నిర్మాతగా త్వరలో ప్రముఖ హీరోలతో చిత్రాలను ప్రకటించనున్నారు. చిత్ర పరిశ్రమ ప్రముఖులందరితో అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నప్పటికీ... ముఖ్యంగా ఎవర్ గ్రీన్ సూపర్ స్టార్ కృష్ణ, సూపర్ స్టార్ మహేష్ బాబులతో రాజుకి మంచి అనుబంధం ఉండేది.

# 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోనప్స్' గ్లింప్స్

రాకింగ్ స్టార్ యష్.. కె.జి.యఫ్ ఫ్రాంఛైజీ చిత్రాలతో గ్లోబల్ రేంజ్ స్టార్ డమ్‌ను సొంతం చేసుకున్న కథానాయకుడు. ఈ సినిమాతో అన్నీ రికార్డులను క్రాస్ చేసి సరికొత్త రికార్డులను క్రియేట్ చేశారు యష్. తాజాగా ఈయన కథానాయకుడిగా నటిస్తోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోనప్స్'. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. రా లుక్‌తో కనిపిస్తోన్న పోస్టర్‌లో తెలియని రహస్యమేదో దాగుందని అర్థమవుతుంది. యష్ పుట్టినరోజు సందర్భంగా ఓ సర్‌ప్రైజ్ ఉంటుందని మేకర్స్ పోస్టర్ ద్వారా ప్రకటిం చారు. యష్ తన సోషల్ మీడియాలో పోస్టర్‌ను పోస్ట్ చేసి, అతన్ని పరిచయం చేయబోతున్నాం అంటూ రాశారు. పోస్టర్‌ను గమనిస్తే టక్సెడో, ఫెడోరా డ్రెస్‌లో యష్ ఓ వింటేజ్ కారుని అనుకుని స్టైల్‌గా సిగరెట్ తాగుతున్నారు. 'అతని అంతులేని ఉనికి మీ అస్తిత్వానికి సంక్షోభం' అనే ట్యాగ్ లైన్ అతని నిగూఢమైన ప్రయాణాన్ని తెలియజేస్తోంది. పోస్టర్ ఇంటర్నేషనల్ లుక్‌లో కనిపిస్తోంది. యష్ రాబోతున్న సినిమా 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోనప్స్'పై అంచనాలను పెంచుతోంది. చీకటి, నిగూఢంగా దాగిన అర్థం అనేవి కఠినమైన, చక్కటి కథనాన్ని తెలియజేస్తుంది. యష్ పుట్టినరోజు సందర్భంగా జనవరి 8 ఉదయం 10 గంటల 25 నిమిషాలకు సర్‌ప్రైజనిస్తామిన ఈ సందర్భంగా మేకర్స్ తెలియజేశారు. టాక్సిక్..ఫెయిరీ టేల్ గ్రోనప్స్నది డిఫరెంట్ జోనర్‌లో ఇంటెన్స్ కథతో రూపొందిన సినిమాగా తెలుస్తోంది. కథానాయకుడికి సంబంధించిన విషయాలను తెలియజేస్తామంటూ చెప్పిన అన్‌లీషింగ్ హిమ్ లైన్ చూస్తుంటే హీరో పాత్రలోని పవర్, సంక్లిష్టతను తెలియజేస్తోంది. అస్తిత్త సంక్షోభం అనేది రొటీన్ కథలా కాకుండా సరిహద్దులను దాటే కథగా తెలుస్తోంది. రాకింగ్ స్టార్ యష్ పుట్టినరోజు దగ్గర పడుతుండటంతో 2025లో రాబోతున్న ఈ భారీ బడ్జెట్ మూవీ కోసం అభిమానులు సహా అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోనప్స్' చిత్రాన్ని గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో కె.వి.ఎన్.ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకాలపై వెంకట్ కె.నారాయణ, యష్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని భారీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నారు మేకర్స్.






# 'ఇలాంటి సినిమా మీరెప్పుడూ చూసుండరు' ట్రైలర్ రిలీజ్

రాజా కృష్ణప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న తాజా చిత్రం ఇలాంటి సినిమా మీరెప్పుడూ చూసుండరు. తెలుగులోనే కాదు ప్రపంచ సినిమా చరిత్రలోనే ఎవరు చేయని విధంగా ఒకే షాట్లో సినిమా మొత్తాన్ని తెరకెక్కించి అందరిని ఆశ్చర్యశకితులను చేశాడు ప్రొడ్యూసర్, రైటర్, డైరెక్టర్, హీరో. అంతే కాకుండా ఇంతవరకు ఎవరు చేయలేని రీతిలో ట్రయిలర్‌ను సైతం ఎంతో వినుత్నంగా, ఎంతో వైవిధ్యభరితంగా కట్ చేసి.. సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తున్నారు. ఎంతో గ్రాండ్‌గా జరిగిన ట్రయిలర్ రిలీజ్ ఈవెంట్‌కు సంబంధించి విశేషాలు తెలుసుకుందాం. ఈ సందర్భంగా హీరో సూపర్ రాజా మాట్లాడారు. ట్రయిలర్ లాంచ్ ఈవెంట్ కు వచ్చిన మీడియా మిత్రులకు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా తనకోసం మహబూబాబాద్, నెల్లూరు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సినిమాను తెరకెక్కించడమే కాదు ప్రమోషన్స్ కూడా చాలా వినూత్నంగా చేసినట్లు వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 17 నగరాల్లో 924 ప్రమోషన్లు చేసినట్లు తెలిపారు. సినిమా గురించి కరపత్రాలను ప్రింట్ కొట్టించి, జనాలకు పంచారు. ఇలాంటి ప్రమోషన్లు ఎప్పుడూ చూసి ఉండరు అన్న రీతిలో ప్రమోషన్స్ చేసినట్లు హీరో సూపర్ రాజా తెలిపారు. సినిమా కోసం తన శ్రమను కష్టాన్ని తాపత్రాన్ని చూసి సామాన్య ప్రేక్షకులు నేడు అభిమానులుగా మారారని, తాను నటించిన సినిమా విడుదల కాక ముందుకే అభిమానుల్ని ఏర్పాటు చేసుకున్న ఘనత తనకే చెల్లిందని వివరించారు. ఇంత వినూత్నంగా ఉన్నా ట్రయిలర్ కోసం ప్రత్యేకమైన స్క్రిప్టు రాసి షూట్ చేసిన క్రెడిట్ కూడా తమకే సొంతమని చెప్పారు. ఇక సినిమా అంతా సింగిల్ షాట్లో షూట్ చేసినట్టు.. ఇలాంటి ప్రయోగం ఇంతవరకు ఎవరు చేయలేదని చెప్పారు. అయితే ఆక్టింగ్‌లో మెథడ్ ఆక్టింగ్ ఉంటుంది అని, అది తెలుగు లో చిరంజీవి, మోహన్ బాబు, తమిళ్‌లో రజినీకాంత్ మద్రాస్ ఫిలిం ఇన్స్టిట్యూట్‌లో నేర్చుకుని ఆక్ట్ చేసారు. ప్రపంచంలో చాలామంది నటులు ఆ మెథడ్‌నే ఫాలో అవుతారని, అయితే ఆ సిస్టం సింగల్ షాట్ సినిమాకి పని చేయదు, షాట్ బై షాట్ సినిమా కి పని చేస్తుందని, ఈ సినిమా కోసం సూపర్ రాజా ఒక కొత్త యాక్టింగ్ స్టైల్ ని కనిపెట్టారని తెలిపారు. ఈ ప్రయోగాన్ని ఎంతో అద్భుతంగా తెరపై ప్రతిబింబించేలా చిత్రీకరించినట్లు సూపర్ రాజా వెల్లడించారు. ఈ సినిమాలో హీరో సూపర్ రాజాతో పాటు ముఖ్యమైన పాత్రలో కనిపించిన థియేటర్ ఆర్టిస్ట్ వంశీ గోనె మాట్లాడుతూ దాదాపు 100 నిమిషాల నిడివి ఉండే ఈ సింగల్ షార్ట్ ఎక్స్పరి మెంట్ మూవీలో తనకు పాత్ర చేసే అవకాశం రావడం అదృష్టమని, అందుకు కారణమైన సూపర్ రాజాకు కృతజ్ఞతలు తెలిపారు.



# 'కన్నప్ప'లో పార్వతీ మాతగా కాజల్ అగర్వాల్

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి వస్తున్న అప్డేట్లు అందరిలోనూ ఆసక్తిని పెంచేస్తున్నాయి. ఇక ప్రతీ సోమవారం ఒక అప్డేట్ ఇస్తూ 'కన్నప్ప'ని జనాల్లోకి మరింత తీసుకువెళ్తున్నారు. ఈ క్రమంలో పార్వతీ మాతగా నటించిన కాజల్ అగర్వాల్ లుక్‌ను రీసెంట్‌గా కన్నప్ప టీం రివీల్ చేసింది. ఇప్పటికే ఈ సినిమాలోని విభిన్న పాత్రలను పోషించిన దిగ్గజ నటీనటుల పోస్టర్‌లను రిలీజ్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ చిత్రం నుంచి మోహన్ బాబు, మోహన్ లాల్, మధుబాల, శరత్ కుమార్, దేవరాజ్, హీరోయిన్ ప్రీతి ముకుందన్ పాత్రలకు సంబంధించిన లుక్‌నురివీల్ చేశారు. తాజాగా కాజల్ అగర్వాల్ కారెక్టర్‌ను రివీల్ చేశారు. పార్వతీ దేవీగా కాజల్ అగర్వాల్ కన్నప్ప చిత్రంలో ఆడియెన్స్‌ను మెప్పించనున్నారు. ముల్లోకాలు ఏలే తల్లి.. భక్తుల్ని ఆదుకునే త్రిశక్తి.. శ్రీకాళ హస్తిలో వెలసిని శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక అంటూ పార్వతీ మాతను విశ్లేషిస్తూ కాజల్ అగర్వాల్ లుక్‌ను రివీల్ చేశారు. ఈలుక్‌ను చూస్తుంటే కాజల్ కెరీర్ బెస్ట్ కారెక్టర్ కాబోతోందని అనిపిస్తోంది. దైవత్వం ఉట్టి పడేలా ఈ లుక్ కనిపిస్తోంది. కన్నప్ప చిత్రంలో డా.మోహన్ బాబు, మోహన్ లాల్, ప్రభాస్, బ్రహ్మానందం, బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ లాంటి భారీ తారాగణం నటిస్తుంది. ఎంతో అంకితభావంతో విష్ణు మంచు కన్నప్ప పాత్రను పోషిస్తున్నారు. మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్ట్‌చేస్తున్నారు. కన్నప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చే విజువల్ వండర్‌గా ఏప్రిల్ 25, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# 'కానిస్టేబుల్' టీజర్ రిలీజ్

క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్ కాన్సెప్ట్‌లకు ఆడియెన్స్ ఎప్పుడూ మొగ్గు చూపుతూనే ఉంటారు. అలాంటి ఓ ఇంటెన్స్ జానర్ మూవీతో వరుణ్ సందేశ్ రాబోతున్నారు. వరుణ్ సందేశ్ హీరోగా ఆర్యన్ సుభాన్ ఎస్‌కె దర్శకత్వంలో జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై బలగం జగదీష్ నిర్మిస్తున్న చిత్రం కానిస్టేబుల్. ఈ చిత్రంతో మధులిక వారణాసి హీరోయిన్‌గా పరిచయం కానున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను ప్రముఖ దర్శకుడు త్రినాథరావు నక్కిన రిలీజ్ చేశారు. ఈ టీజర్ చూస్తుంటే సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ మూమెంట్స్ ఇచ్చేలా ఉంది. ఓ అమ్మాయి అతి దారుణంగా హత్యకు గురవ్వడం, ఆ హత్యను ఛేదించే పోలీస్ కానిస్టేబుల్ పాత్రలో వరుణ్ సందేశ్ కనిపించబోతున్నారని టీజర్ చూస్తే తెలుస్తోంది. ఇక ఈ టీజర్‌లోని విజువల్స్, ఆర్ఆర్ క్రైమ్, థ్రిల్లర్ జానర్‌కు తగ్గట్టుగా ఉన్నాయి. ఈ టీజర్‌తో ఒక్కసారిగా అంచనాలు పెంచేసింది చిత్రయూనిట్. నాలుగు భాషల్లో ఈ టీజర్ అందుబాటులో ఉంది. ఈ టీజర్‌ను రిలీజ్ చేసిన అనంతరం ప్రముఖ దర్శకుడు త్రినాథరావు నక్కిన మాట్లాడుతూ, కానిస్టేబుల్ టీజర్ ఉత్కంఠభరితంగా ఉంది. వరుణ్ సందేశ్ కానిస్టేబుల్‌గా ఓ డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రాబోతున్నారని అర్థం అవుతోంది. ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలి. వరుణ్ సందేశ్‌కు మరింత మంచి పేరు రావాలి. దర్శక, నిర్మాతలు ఇలాంటి డిఫరెంట్ కంటెంట్‌తో సినిమాలు చేసి సక్సెస్‌కొట్టాలి. త్వరలోనే ఈ చిత్రం ఆడియెన్స్ ముందుకు వస్తుంది. తప్పకుండా చూసి సక్సెస్ చేయండి అని అన్నారు. వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, మా టీజర్‌ను విడుదల చేసిన త్రినాథరావు నక్కినకి థాంక్స్. నేను ఆయనతో చేసిన ప్రియతమా నీవచట కుశలమా అనే చిత్రం నాకు చాలాఇష్టం. కానిస్టేబుల్ టీజర్ అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను. నాలుగుభాషల్లో ఈ మూవీ టీజర్ రాబోతోంది. అందరూ చూసి ఆదరించండి అని అన్నారు. దర్శకుడు ఆర్యన్ సుభాన్ మాట్లాడుతూ, మా మూవీ కానిస్టేబుల్ టీజర్‌ను రిలీజ్ చేసిన డైరెక్టర్ త్రినాథరావు నక్కినకి థాంక్స్. నన్ను నమ్మి నాకు అవకాశం ఇచ్చిన మా హీరో వరుణ్ సందేశ్, మా నిర్మాత బలగం జగదీష్‌కి థాంక్స్ అని అన్నారు. నిర్మాత బలగం జగదీష్ మాట్లాడుతూ, ఈ రోజు నాకు ఎంతో ముఖ్యమైన రోజు. మా అమ్మ చనిపోయిన రోజు ఇది. ఈ రోజునే మా సినిమా టీజర్‌ను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. మా టీజర్‌ను రిలీజ్ చేసిన త్రినాథరావు నక్కినకి థాంక్స్. మా హీరో వరుణ్ సందేశ్‌కు ఈ చిత్రం కమ్ బ్యాక్ అవుతుందని నా గట్టి నమ్మకం. మా సినిమా టీజర్‌ను చూసి అందరూ ఆదరించండి అని అన్నారు. నటీనటులు: వరుణ్ సందేశ్, మధులిక వారణాసి, దువ్వాసి మోహన్, సూర్య, రవి వర్మ, మురళీధర్ గౌడ్, బలగం జగదీష్, ప్రభావతి, కల్పలత, నిత్య శ్రీ, శ్రీ భవ్య తదితరులు. సాంకేతిక బృందం: బ్యానర్: జాగృతి మూవీ మేకర్స్,నిర్మాత: బలగం జగదీష్, కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: ఆర్యన్ సుభాన్ ఎస్‌కె. సహనిర్మాత: బి నికిత జగదీష్, కుపేంద్ర పవర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: మిట్టపల్లి జగ్గయ్య, సీహెచ్ రాజ్ కుమార్, కెమెరా: హజరత్ షేక్ (వలి).



7-1pg10.qxdo/p:7-1pg10.qxd 1/1/02 6:03 AM Page 1



# బ్రిస్బేన్ ఓపెన్ టోర్నీ విజేత సబలెంకా





టైటిల్‌తో సీజన్ ప్రారంభించిన టెన్నిస్ స్టార్

**ఢిల్లీ:** గత ఏడాదిని ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్‌తో ముగించిన బెలారస్ టెన్నిస్ స్టార్ సబలెంకా కొత్త ఏడాదిని టైటిల్‌తో ఆరంభించింది. బ్రిస్బేన్‌లో ముగిసిన మహిళల టెన్నిస్ సంఘం (డబ్ల్యూ టీఏ) బ్రిస్బేన్ ఓపెన్-500 టోర్నీలో టాప్ సీడ్ సబలెంకా విజేతగా నిలిచింది. హోరాహోరీగా సాగిన సింగిల్స్ ఫైనల్లో సబలెంకా 4-6, 6-3, 6-2తో ప్రపంచ 107వ ర్యాంకర్, రష్యాకు చెందిన క్వాలిఫయర్ పొలీనా కుదెర్మెతోవాపై గెలిచింది. విజేతగా నిలిచిన సబలెంకాకు 1,92,475 డాలర్ల ( భారత్ కరెన్సీలో 1 కోటీ 65 లక్షల రూపాయలు) ప్రైజ్ మనీతోపాటు 500 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. కుదెర్మెతోవాతో జరిగిన తుదిపోరులో సబలెంకా తొలి సెట్టు కోల్పోయినా, నెమ్మదిగా తేరుకొని ఆ తర్వాత వరుసగా రెండు సెట్లను సొంతం చేసుకుంది. 1 గంట 47 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సబలెంకా ఐదు ఏస్లు సంధించింది. తన సర్వీసును మూడుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీసును ఆరు సార్లు బ్రేక్ చేసింది. కుదెర్‌మెతోవా ఆరు ఏస్‌లు సంధించినా, తొమ్మిది డబుల్ ఫాల్ట్‌లు చేసి మూల్యం చెల్లించుకుంది. టోర్నీ మొత్తంలో కేవలం ఒక సెట్టును కోల్పోయిన సబలెంకా తాజా విజయంతో కెరీర్‌లో 18వ సింగిల్స్ టైటిల్ను దక్కించుకుంది. సీజన్ తొలి గ్రాండ్ స్లామ్ టోర్నమెంట్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సబలెంకా డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగనుంది.

## ఎటిపి టెన్నిస్ టోర్నీలో మెయిన్ డ్రాకు సుమిత్ అర్హత



**ఢిల్లీ:** న్యూజిలాండ్‌లోని ఏఎస్‌బీ క్లాసిక్ అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) టోర్నీలో భారత టెన్నిస్ స్టార్ సుమిత్ నాగల్ మెయిన్ డ్రాకు అర్హత సాధించాడు. అక్లాండ్‌లో జరిగిన అర్హత రౌండ్ పోరులో నాగల్ 76 (5), 63తో ఫ్రాన్స్‌కు చెందిన అడ్రియన్ మనారినోపై అద్భుత విజయం సాధించాడు. ఏటీపీ ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం 98వ ర్యాంక్‌లో ఉన్న నాగల్ తనకంటే మెరుగైన ర్యాంక్ (66)లో ఉన్న అడ్రియన్‌ను మట్టి కరిపించాడు. ఇటీవల పలు జరిగిన పలు టోర్నీల్లో మొదటి రౌండ్లలోనే నిష్క్రమించిన నాగల్, సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు ముందు మెరుగైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు.



## ఐర్లాండ్‌తో వన్డే సిరీస్‌కు భారత జట్టు

### కెప్టెన్‌గా స్మృతి మంధాన

**ఢిల్లీ:** భారత్, ఐర్లాండ్ మధ్య రాజ్‌కోట్‌లో మహిళల మూడు వన్డే సిరీస్ జరగనుంది. ఈ మహిళల వన్డే మ్యాచ్‌లన్నీ రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా స్టేడియంలో జరుగుతాయి. జనవరి 10 నుంచి రాజ్‌కోట్‌లో భారత్, ఐర్లాండ్ మధ్య సిరీస్ జరగనుంది. ఆ తర్వాత చివరి రెండు మ్యాచ్‌లు జనవరి 12, 15 తేదీల్లో జరగనున్నాయి. ఐర్లాండ్‌తో జరిగే వన్డేల సిరీస్‌కు భారత మహిళా జట్టు ఖరారైంది. స్మృతి మంధాన కెప్టెన్సీలోని ఈ సిరీస్‌కు దీప్తి శర్మ వైస్ కెప్టెన్‌గా ఎంపికైంది. టీమిండియా రెగ్యులర్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్, స్టార్ బౌలర్ రేణుకా సింగ్ ఠాకూర్‌లను ఈ సిరీస్‌కు దూరంగా ఉంచారు. భారత్ ఇటీవల స్వదేశంలో వెస్టిండీస్‌తో వన్డే, టీ20 సిరీస్‌లు ఆడి రెండింటిలోనూ విజయం సాధించింది. వీరి స్థానంలో సయాలీ సత్‌ఘరే కొత్త ముఖాన్ని చేర్చారు. ముంబైకి చెందిన ఈ ఆల్‌రౌండర్, గత ఏడాది ఇండియా ఎతో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లింది. సయాలీతో పాటు రాఘవి బిషప్ కూడా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసే అవకాశం ఉంది. వెస్టిండీస్‌తో ఆడిన టీమిండియా ఆటగాళ్ల నుంచి హర్మన్‌ప్రీత్, రేణుక మాత్రమే తప్పుకున్నారు. గత నెలలో వెస్టిండీస్‌తో స్వదేశంలో జరిగిన సిరీస్‌లో హర్మన్‌ప్రీత్ మోకాలికి గాయమైంది. ఈ గాయం కారణంగా ఆమె తొలి రెండు టీ20 మ్యాచ్‌లు ఆడలేకపోయింది. ఆమె మూడో టీ20లో తిరిగి జట్టులోకి వచ్చింది. ఆ తర్వాత 3 మ్యాచ్‌ల సిరీస్‌లో జట్టుకు నాయకత్వం వహించింది. కాగా ఈ ఏడాది మహిళల ప్రపంచ కప్-2025కి భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. దీనికి ముందు స్వదేశంలో రెండు వన్డే సిరీస్‌లు ఆడాల్సి ఉంది. వీటిలో ఐర్లాండ్ మొదటిది. ఆ తర్వాత ఫిబ్రవరిలో జరిగే మహిళల ప్రీమియర్ లీగ్‌లో ఆటగాళ్లు బిజీ కానున్నారు. ఇక జూన్, జూలైలో టీ20, వన్డే సిరీస్‌ల కోసం ఇంగ్లండ్‌లో పర్యటించాల్సి ఉంది. తదుపరి సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌ని కలిగి ఉంది. దీని తర్వాత ప్రపంచ కప్‌నకు భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. అక్టోబర్‌లో ఈ టోర్నీ జరగాల్సి ఉంది. ఇక భారత మహిళల క్రికెట్ జట్టులో స్మృతి మంధాన (కెప్టెన్), దీప్తి శర్మ (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, ఉమా చెత్రీ (కీపర్), రిచా ఘోష్ (కీపర్), తేజల్ హస్బ్నిస్, రాఘవి బిష్త్, మిన్ను మణి, ప్రియా మిశ్రా, తనుజా కన్వర్, టిటాస్ సాధు , సైమా ఠాకోర్, సయాలీ సత్ఘరే ఉన్నారు.

# జీరోలైన స్టార్ ప్లేయర్స్

### సిడ్నీ ఘోర వైఫల్యంపై పోస్టుమార్టం

### టీమిండియా ఓటమికి బాధ్యులెవరు?

**ఢిల్లీ:** వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు కీలకమైన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా సిడ్నీలో ఆస్ట్రేలియా 3-1 తేడాతో విజయం సాధించింది. ఈ సిరీస్‌ను నిలబెట్టుకోవడంలో టీమిండియా ఘోరంగా విఫలమైంది. జట్టు పేలవ ప్రదర్శనకు బ్యాటింగ్ విభాగమే ప్రధాన కారణం. మొత్తం సిరీస్‌లో టీమిండియా పేసర్లు ఇచ్చిన ఫైట్‌ను బ్యాటింగ్ విభాగం ఇవ్వలేదు. తద్వారా ఈ ప్రతిష్టాత్మక సిరీస్‌ను వరుసగా



మూడోసారి గెలుచుకోవడంలో భారత జట్టు విఫలమైంది. ఈసారి సిడ్నీ టెస్టులో వైఫల్యంపై పోస్టుమార్టం జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో భారత్ ఓపెనర్లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. జైస్వాల్, కేఎల్ రాహుల్ రెండు ఇన్నింగ్స్‌లోనూ శుభారంభం అందించలేకపోయారు. యశస్వి 10, 22 పరుగులు చేయగా, రాహుల్ 4, 13 పరుగులు మాత్రమే చేశారు. కాగా, ఈ సిరీస్‌లో రాహుల్ ఓపెనర్‌గా ఆకట్టుకోగా, అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు యశస్వి. అతడు ఐదు టెస్టుల్లో 391 పరుగులు చేశాడు. స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లి కూడా సిడ్నీలో అట్లర్ ఫ్లాప్ అయ్యాడు. ఈ మ్యాచులో 17, 6 పరుగులు మాత్రమే చేసి ఆస్ట్రేలియాకు ఆధిపత్యం చెలాయించే అవకాశం ఇచ్చాడు. పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో కోహ్లి సెంచరీ చేసినా, ఆ తర్వాత నిలకడను కొనసాగించలేకపోయాడు. ఈ క్రమంలో సిరీస్లో 23.75 సగటుతో 190 పరుగులు మాత్రమే చేశాడు. ఈ యావరేజ్ కోహ్లి ఆటతీరు క్షీణించడాన్ని చూపిస్తోంది. న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరిగిన టెస్టు సిరీస్‌లో కూడా కోహ్లి ఆకట్టుకోలేదు. ఇక కెప్టెన్ రోహిత్ శర్మ సిడ్నీలో రెగ్యులర్‌గా ఆడకపోవడం చర్చనీయాంశమైంది. అయితే ప్లేయింగ్ ఎలెవన్లో రోహిత్ స్థానంలో వచ్చిన శుభమన్ గిల్ అద్భుతంగా ఏమీ రాణించలేకపోయాడు. వన్ డౌన్ తర్వాత మొదటి ఇన్నింగ్స్‌లో 20 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 13 పరుగులు మాత్రమే చేశాడు. శుభమన్ విఫలమవడంతో భారత జట్టులో ఒత్తిడి మరింత పెరిగింది. మూడు టెస్టులు ఆడే అవకాశం లభించినా కానీ 93 పరుగులు మాత్రమే చేశాడు. ఇక అనుభవజ్ఞుడైన ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సిడ్నీలో పూర్తిగా విఫలమయ్యాడు. బంతితో లేదా బ్యాట్‌తో ఎలాంటి ప్రత్యేక ముద్ర వేయలేకపోయాడు. ఒక్క వికెట్ కూడా తీయలేదు. తొలి ఇన్నింగ్స్‌లో 26 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 13 పరుగులు చేశాడు. మూడో రోజు జడేజా కేవలం 5 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ కూడా నిష్ఫలంగా మారిపోయాడు. ఆయన మొత్తం 26 పరుగులు మాత్రమే చేశాడు. మూడో రోజు నాల్గో ఇన్నింగ్స్‌లో ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాను భారత్ బాగా కోల్పోయింది. అతడు ఫిట్‌గా లేనందున బౌలింగ్‌కు దూరంగా ఉంటంతో, ఆస్ట్రేలియా తన లక్ష్యాన్ని సులభంగా ఛేదించింది. రెండో రోజు లంచ్ విరామం తర్వాత బుమ్రా మైదానంలోకి రాలేదు. మరుసటి రోజు బ్యాటింగ్‌కు వచ్చిన ఖాతా తెరవలేదు. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు తీశాడు. బుమ్రా తన మొత్తం ఆస్ట్రేలియా పర్యటనలో ఈ సిరీస్‌లో 32 వికెట్లు పడగొట్టాడు. ఇది అత్యధికం. పెర్త్ టెస్టులో జట్టుకు నాయకత్వం వహించగా, భారత్ 295 పరుగుల తేడాతో విజయం సాధించింది. రోహిత్ గైర్హాజరీలో బుమ్రా సిడ్నీలో తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇప్పుడు వీటన్నింటినీ భారత్ క్రికెట్ బోర్డు పరిశీలనలోకి తీసుకుని టీమిండియాలో పలు కీలక మార్పులు చేసే దిశగా కసరత్తు చేస్తోంది.



## దేశవాళీ వన్డే టోర్నీ చివరి లీగ్‌లో..

## విజయంతో ముగించిన హైదరాబాద్

### 8 వికెట్ల తేడాతో అరుణాచల్ ఓటమి

**ఢిల్లీ:** విజయ్ హజారే ట్రోఫీ దేశవాళీ వన్డే క్రికెట్ టోర్నమెంట్‌ను హైదరాబాద్ జట్టు విజయంతో ముగించింది. అహ్మదాబాద్‌లో జరిగిన గ్రూప్ సి చివరి లీగ్ మ్యాచ్‌లో హైదరాబాద్ 8 వికెట్ల తేడాతో అరుణాచల్‌ప్రదేశ్ జట్టును ఓడించింది. టాస్‌గెలిచిన హైదరాబాద్ బౌలింగ్ ఎంచుకోగా తొలుత బ్యాటింగ్‌కు దిగిన అరుణాచల్‌ప్రదేశ్ 28.3 ఓవర్లలో 96 పరుగులకే కుప్పకూలింది. హైదరాబాద్ ఎడంచేతి వాటం స్పిన్నర్లు తనయ్ త్యాగరాజన్ 32 పరుగులిచ్చి 5 వికెట్లు, గంగం అనికేత్ 14 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టి అరుణాచల్‌ప్రదేశ్‌ను దెబ్బ కొట్టారు. మరో వికెట్ పేసర్ చామా మిలిందుకు లభించింది. అరుణాచల్ జట్టుతో సిద్ధార్థ బలోడి (29; 5 ఫోర్లు), ధ్రువ్ సోని (20; 3 ఫోర్లు), బిక్కి కుమార్ (15; 3 ఫోర్లు) మినహా ఇతర బ్యాటర్లు విఫలమయ్యారు. 97 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన హైదరాబాద్ 12 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 100 పరుగులు చేసి గెలిచింది. తన్మయ్ అగర్వాల్ (19 బంతుల్లో 22; 3 ఫోర్లు, 1 సిక్స్), కనాలా నితేశ్ (16 బంతుల్లో 15; 2 ఫోర్లు) అవుటయ్యారు. పట్కారి నితేశ్ (31 బంతుల్లో 29 నాటౌట్; 3 ఫోర్లు, 1 సిక్స్), హిమతేజ (12 బంతుల్లో 21 నాటౌట్; 1 ఫోర్, 2 సిక్సులు) అజేయంగా నిలిచారు. తనయ్ త్యాగరాజన్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. కాగా ఎనిమిది జట్లున్న గ్రూప్ సిలో హైదరాబాద్ జట్టు 7 మ్యాచ్‌లు ఆడగా, 4 ఇంటిలో గెలిచి, 3 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. 16 పాయింట్లతో 4వ స్థానంలో నిలిచి నాకౌట్ దశకు అర్హత సాధించలేకపోయింది. నాగాలాండ్, పుదుచ్చేరి, కర్ణాటక, అరుణాచల్‌ప్రదేశ్ జట్లపై నెగ్గిన హైదరాబాద్, ముంబై, సౌరాష్ట్ర, పంజాబ్ జట్ల చేతుల్లో ఓడిపోయింది. ఓవరాల్‌గా ఈ టోర్నీలో హైదరాబాద్ తరపున బ్యాటింగ్ విభాగంలో అరవెల్లి అవనీశ్‌రావు 241 పరుగులు, 1 సెంచరీ, 2 అర్ధ సెంచరీలు, తన్మయ్ అగార్వాల్ 227 పరుగులు, 2 అర్ధ సెంచరీలు, వరుణ్‌గౌడ్ 203 పరుగులు, 1 సెంచరీ, 1 అర్ధ సెంచరీ చేసి ఆకట్టుకున్నారు. ఇక హైదరాబాద్ జట్టు బౌలింగ్ విషయానికి వస్తే చామా మిలింద్ 12 వికెట్లు, తనయ్ త్యాగరాజన్ 11 వికెట్లు పడగొట్టగా, అనికేత్, శరణు నిశాంత్, ముదస్సిర్ 7 వికెట్లు చొప్పున దక్కించుకున్నారు.

# ఐటీ ఉద్యోగులకు టాప్ 2 కంపెనీల షాక్



**ముంబై, జనవరి 6:** దేశంలో రెండవ అతిపెద్ద ఐటి సేవల సంస్థ ఇన్ఫోసిస్ వార్షిక వేతనాల పెంపును ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికానికి వాయిదా వేసింది. బెంగళూరుకు చెందిన ఈ కంపెనీ చివరి సారిగా 2023 నవంబరులో జీతాల పెంపును అమలు చేసింది. సాధారణంగా సంవత్సరం ప్రారంభంలో అమలు కావాల్సిన వేతన పెంపు ఆలస్యం కావడం ప్రపంచ డిమాండ్ వాతావరణంలో ప్రత్యేకించి ఐటి సేవల రంగంలో విస్తృత అనిశ్చితిని ప్రతిబింబిస్తోంది. బలహీనమైన విచక్షణ వ్యయం, క్లయింట్ బడ్జెట్ల ఆలస్యం, కొనసాగుతున్న స్థూల ఆర్థిక అనిశ్చితితో ఐటి కంపెనీలు ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఇలాంటి వాతావరణంలో పోటీ కంపెనీలపై హెచ్‌సిఎల్ టెక్, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, ఎల్అండ్‌టి టెక్ సర్వీసెస్ కూడా ఖర్చులను తగ్గించుకునేందుకు, లాభదాయకతను కొనసాగించడానికి రెండవ త్రైమాసికంలో జీతం ఇంక్రిమెంట్‌లను దాటవేశాయి. నాలుగవ త్రైమాసికంలో అక్టోబరు 17న దశల వారీగా వేతనాల పెంపుదలకు ప్లాన్ చేస్తున్నట్లు ఇన్ఫోసిస్ తెలిపింది. అందులో కొంత భాగం జనవరిలో అమలులోకి వస్తుందని, మిగిలినది ఏప్రిల్‌లో అమలులోకి వస్తుందని రెండవ త్రైమాసిక ఫలితాల తర్వాత విలేకరుల సమావేశంలో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జయేష్ సంఘ్‌రాజ్కా తెలిపారు. రెండవ త్రైమాసికంలో ఇన్ఫోసిస్ నికర లాభం త్రైమాసికానికి 2.2శాతం పెరిగి రూ.6,506 కోట్లకు చేరుకుంది. తక్కువ ఆన్‌సైట్ ఖర్చులు, మెరుగైన వినియోగ రేట్లు, మెరుగైన కార్యాచరణ సామర్థ్యాల కారణంగా మార్జిన్‌లు 10 బేసిస్ పాయింట్ల మేర మెరుగయ్యాయి. సాధారణంగా ఐటి రంగంలో పనిచేసే ఉద్యోగులకు మంచి జీతాలు ఉంటాయి. అయితే ఇక్కడ కూడా ఉన్నతస్థాయి అధికారులకు, ప్రారంభ స్థాయి ఉద్యోగులకు మధ్య వేతనాల పెంపు విషయంలో భారీ వ్యత్యాసాలు ఉన్నాయి.

# ఇన్వెస్టర్ల సంపద రూ.12 లక్షల కోట్లు ఆవిరి

**ముంబై, జనవరి 6:** దలాల్ స్ట్రీట్‌లలో మరోసారి వైరస్ భయాలు మొదలయ్యా యి. దేశంలో హెచ్‌ఎంపీఏ కేసులు వెలుగు చూసిన వేళ సూచీలు అమ్మకాలు ఎదుర్కొన్నాయి. ఆసియా మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు సూచీల ను పడేశాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 1400 పాయింట్ల మేర పతనం అవ్వగా.. నిఫ్టీ 250కి చేరింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈ లో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ నెలను దాదాపు రూ.12 లక్షల కోట్ల మేర క్షీణించి రూ.439 లక్షల కోట్లకు చేరింది. బెంగళూరులో ఇద్దరు చిన్నారుల్లో హెచ్ఎంపీవీని గుర్తుచేసుకున్న తరుణంలో సూచి పతనమయింది. అనంతరం భారీ నష్టాల్లోకి ఇదే 17081.62 పాయింట్ల కనిష్టాన్ని తాకిన సూచి,



చివరికి 1258.12పాయింట్ల నష్టపోయి 77,964.99 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీసైతం 388.70 పాయింట్లు నష్టపోయి 23,616.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 3 పైసలు క్షీణించి రూ.85.82గా ఉంది. టైటాన్, సన్‌ఫార్మా షేర్లు మినహా అన్ని కంపెనీల షేర్లూ నష్టాల్లో ముగి సాయి. టాటా స్టీల్, ఎన్‌టిపిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంక్, పవర్ గ్రిడ్ కార్పొ రేషన్ షేర్లు విభాగం నష్టపోయాయి. బంగారం చెన్ను 2845 వద్ద కొనసాగుతోంది. చైనాలో వెలుగుచూసిన హ్యూమన్ మెటానిమో వైరస్ కేసులు భారత్‌లోనూ నమోదుకావడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. బెంగళూరులో 2, గుజరాత్‌లో ఒక కేసు నమోదైనట్లు వార్తలు రావడం కలకలం రేపింది. ఈ వార్తలు ప్రధానంగా సూచీలను పడేశాయి. ఆసియా మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు కూడా మన మార్కెట్లపై ప్రభావం చూపుతున్నాయి. ఆ రోజుల్లో అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు స్వీకరించనున్న చైనా సహా దేశాలపై టారిఫ్ భయం. దీంతో జపాన్ నిక్కీ, హాంకాంగ్, షాంఘై మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. హెచ్ఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్, ఐటీసీ, టాటా స్టీల్ పతనమయ్యాయి.

# సిమెంట్‌పై జిఎస్‌టిని 18శాతానికి తగ్గించాలి



**న్యూఢిల్లీ, జనవరి 6:** దేశంలో నిర్మాణ రంగంలో సామగ్రి విని యోగం పెంచేందుకు ప్రభుత్వం సిమెంట్ జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతం తగ్గించాలని జేకే లక్ష్మీ సిమెంట్ విడుదల చేసింది. వచ్చే నెలలో ప్రవేశపెట్టబోయే 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో దీనికి సంబంధించిన విధానపరమైన చర్యలు కంపెనీ ప్రెసిడెంట్, డైరెక్టర్ అరుణ్ శుక్లా చెప్పారు. దేశీయంగా నిర్మాణాలకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు సిమెంట్ తయారీ పెంచాల్సిన అవసరం ఏర్పడింది. ఇది సగటున 78 శాతం వార్షిక రేటుతో పెరుగుతుందని ఆయన తెలిపారు. ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన అరుణ్ శుక్లా, సిమెంట్‌పై జీఎస్టీని తగ్గించాలనే డిమాండ్ చాలా కాలంగా పెండింగ్‌లో ఉంది. భారత ఆర్థికవ్యవస్థ తోడ్పడే ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను నిర్మించేందుకు సిమెంట్ అవసరం. ప్రస్తుతం ఉన్న సిమెంట్ వినియోగాన్ని పెంచాలని, అందుకోసం అమలు చేయాల్సిన అత్యధిక జీఎస్టీ నుంచి 18 ఏళ్లకు పరిమితం చేయడం జరిగిందని అరుణ్ శుక్లా వివరించారు. సిమెంట్ కాంక్రీట్ రోడ్లు ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయి. భవిష్యత్తులో ఇవి తారు రోడ్ల కంటే ఎక్కువ ఖర్చుతో కూడుకున్నవిగా మారనున్నాయని ఆయన అన్నారు. కాబట్టి పాలసీ విధానాల్లో మార్పులు చేసి సిమెంట్ వినియోగాన్ని పెంచే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# పర్సనల్ లోన్‌పై మారిన రూల్స్

**న్యూఢిల్లీ, జనవరి 6:** బ్యాంకింగ్ సేవలు డిజిటలైజేషన్ వేగంగా జరగటంతో ప్రజలకు ప్రస్తుతం లోన్స్ నుంచి పెట్టుబడుల వరకు అన్ని ఆర్థికపరమైన అంశాలు నిమిషాల్లో పూర్తి చేసుకుంటున్నారు. ఈ క్రమంలో చాలా మంది సులువుగా రుణ సౌకర్యాలను పొందుతున్న సంగతి తెలిసిందే. తాజాగా పర్సనల్ లోన్స్‌కి సంబంధించిన రూల్స్‌లో రిజర్వు బ్యాంక్ కీలక మార్పులను చేసింది. దీని వల్ల ఏకకాలంలో అనేక పర్సనల్ లోన్స్ పొందుతున్న వ్యక్తులకు ఇబ్బందులు పెరగవచ్చని తెలుస్తోంది. మార్చబడిన రూల్స్ ప్రకారం రుణం ఇచ్చే బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలు అటువంటి ఖాతాదారుల క్రెడిట్ బ్యూరో రికార్డులను 15 రోజుల్లోగా అప్‌డేట్ చేయాల్సి ఉంటుందని రిజర్వు బ్యాంక్ వెల్లడించింది. గతంలో ఫైనాన్షియల్ సంస్థలు వీటిని నెలకు ఒకసారి అప్ డేట్ చేసేవి. ప్రస్తుతం కొత్త నిబంధనలు రుణగ్రహీతల నష్టాన్ని బాగా అంచనా వేసేందుకు దోహదపడుతోందని ఆర్బీఐ వెల్లడించింది. పర్సనల్ లోన్స్ విషయంలో ఒకటి కంటే ఎక్కువ రుణాలను కలిగి ఉన్న వ్యక్తి సదరు ఈఎంఐలు వేరువేరు తేదీల్లో ఉంటాయి. ఈ క్రమంలో వాయిదా చెల్లించటంలో విఫలమైనప్పుడు దీనికి సంబంధించిన సమాచారాన్ని నెలకు ఒకసారి క్రెడిట్ రికార్డుల్లోకి ఎక్కించటం ద్వారా ఆర్థిక సంస్థలు సమాచారాన్ని పొందటానికి 40 రోజులు సమయం పడుతుంది. దీనివల్ల వ్యక్తులు ఈ సమయంలో మరో ఫైనాన్స్ సంస్థ నుంచి ఈ కాలంలో రుణం పొందే అవకాశం ఉన్నందున ఆర్థిక సంస్థలపై ప్రభావం ఉంటుందని రిజర్వు బ్యాంక్ భావిస్తోంది. అందుకే తరుచుగా పర్సనల్ లోన్స్ తీసుకునే వ్యక్తుల విషయంలో వివరాలను 15 రోజులకు ఒకసారి అప్‌డేట్ చేయుటం వల్ల జాప్యాలు తగ్గి డిఫాల్టర్ల వివరాలను బ్యాంకులు లేదా ఫైనాన్స్ సంస్థలు వెంటనే పొందటానికి వీలు ఉంటుందని, తద్వారా సకాలంలో సరైన నిర్ణయాలు తీసుకోగలవని రిజర్వు బ్యాంక్ భావిస్తోంది. వాస్తవానికి రుణాలను అందించే ఆర్థిక సంస్థలకు ఇది పెద్ద ప్రయోజనంగా చెప్పుకోవచ్చు. ఎందుకంటే చాలా మంది రుణగ్రహీతలు పాత రుణాలను చెల్లించటం కోసం కొత్తగా మరో సంస్థ నుంచి రుణాన్ని పొందుతుంటారు. దీనిని ఎవర్ గ్రీనింగ్ అని పిలుస్తుంటారు. ఇలాంటి వ్యక్తులు రుణ చెల్లింపుల విషయంలో డిఫాల్ట్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.




# స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ ఐపిఒ షురూ

**ముంబై, జనవరి 6:** స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ కంపెనీ ఐపీవో సోమవారం సాధారణ పెట్టుబడిదారుల కోసం తెరుచుకుంది. అయితే కేవలం కొన్ని గంటల్లోనే షేర్ల కొనుగోలుకు భారీగా దరఖాస్తులు రావటంతో తొలిరోజే పెట్టుబడిదారుల నుంచి భారీగా డిమాండ్ కనిపించింది. మొదటి రోజు మధ్యాహ్నం 12 గంటల వరకు బెట్టింగ్‌ల సంఖ్య కంటే 5 రెట్లు ఎక్కువ పొందింది. ఇదే క్రమంలో గ్రేమార్కెట్లో కంపెనీ షేర్ల పనితీరును పరిశీలిస్తే ఒక్కో షేరుపై రూ.140 ప్రీమియం ధర పలుకుతోంది. జనవరి 8 వరకు బెట్టింగ్ వేసే ఇన్వెస్టర్ల కోసం అందుబాటులో ఉండనుంది. తాజాగా కంపెనీ తన ఐపీవో కోసం షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను ఒక్కో షేరుకు రూ.133 నుంచి రూ.140గా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కంపెనీ తన ఐపీవో లాట్ పరిమాణాన్ని 107 షేర్లుగా నిర్ణయించింది. ఐపీవోలో పాల్గొనాలనుకుంటున్న ఇన్వెస్టర్లు ఒక లాట్ కొనుగోలు కోసం కనీసం రూ.14,980 పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి తన మూలధన అవసరాల కోసం రూ.410.05 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. అయితే ఇందులో రూ.210 కోట్లను తాజా ఈక్విటీ ద్వారా రైజ్ చేయాలని నిర్ణయించగా.. మిగిలిన మెత్తాన్ని ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయించటం ద్వారా రైజ్ చేయాలని చూస్తోంది.




# వాణిజ్యం

## ఎంఎస్‌ఎంఇలకు తక్షణ రుణపరపతి

**న్యూఢిల్లీ, జనవరి 6:** ప్రభుత్వ బ్యాంక్ యాజమాన్యంలోని పంజాబ్ అండ్ సింధ్ తన డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా క్రెడిట్ సౌకర్యాలను పెంచాలని భావిస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల నుంచి ఎంఎస్ఎం రంగానికి రూ.25 లక్షల వరకు తక్షణ రుణ వసతి ప్రారంభించాలని యోచిస్తోంది. బ్యాంక్ ఇప్పటికే డిజిటల్ హోమ్ లోన్, వెహికల్ లోన్ స్కీమ్‌లను ప్రవేశపెట్టింది. ఈ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న 15 నిమిషాల్లోనే సూత్రప్రాయ ఆమోదం ఇస్తోంది. దీన్ని ఎంఎస్ఎంఈ రంగానికి కూడా విస్తరించనుంది. రిటైల్ విజయవంతంగా తక్షణ రుణ సదుపాయాన్ని అందిస్తాం. దీని తర్వాత మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్ఎంఈ)లకు రూ.25 లక్షల వరకు రుణ పరిమితితో అం




దించాలని కోరుకుంటున్నాం. ఈ ఆటోమేటెడ్ లోన్ విధానం ద్వారా ప్రాసెసింగ్, దశలో మాన్యువల్ జోక్యాన్ని తొలగిస్తుంది. వేగంగా, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరుస్తుందని పంజాబ్ అండ్ సింధ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవి మెహ్రా చెప్పారు. ఈ ప్రక్రియ అమలుకు అవసరమైన చర్యలు దాదాపు సిద్ధమయ్యాయి. ఈ నెలాఖరు నుంచి అందుబాటులోకి తీసుకొస్తామని రవి మెహ్రా అన్నారు. వచ్చే నెల నుంచి డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా కిసాన్ క్రెడిట్ కార్డు (కేసీసీ) అందించడం, రెన్యూవల్ ప్రక్రియను ప్రారంభించే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ క్రెడిట్ కార్డు కింద ఒక రైతుకు పూచీకత్తు రూ.2 లక్షల వరకు ఆయన రుణాలివ్వనున్నట్టు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.